ఆంధ్రసచిత్రవ... త్రిక

కథకళి నాట్యం



17-2-60

25 న.పై




బాతులమంద

—ఫొటో. ఎన్. రామకృష్ణ.

ఫిబ్రవరి 24వ తేదీన

ఆంధ్ర ప్రదేశమంతటా విడుదల




వాహినీవారి

రాజమకుటం

నిర్మాత...దర్శకుడు..బి.యన్.రెడ్డి

ఎన్.టి.రామారావు....రాజసులోచన....
కన్నాంబ....గుమ్మడి....రాజనాల....పద్మనాభం
వంగర మొదలగువారు నటించినది..............



కథ,సంభాషణలు	పాటలు	సంగీతం	కెమేరా	కళ
డి.వి.నరసరాజు	కృష్ణశాస్త్రి,కొసరాజు	వేణు	బి.ఎన్.కొండారెడ్డి	ఎ.కె.శేఖర్,వాలి

స్టూడియో... విజయ.వాహిని

ఆంధ్ర సచిత్ర
వారపత్రిక

విషయానుక్రమణిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 23

17-2-60
బుధవారం

వికారి మాఘ బహుళ పంచమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి
మదరాసు-1.

ముఖచిత్రం

రాజసులోచన.

ఉత్తరాలు

సెక్సు సమస్య

చంద్రగారి "సెక్సు సమస్య" వ్యాసాలు, మా అభిమాన వారపత్రికను వింత కాంతిని, పాఠకులకు అభిరుచిని కల్గించి, అభిమానాన్ని పొందినవి. ఇటువంటి రచనలు కొందరికి అసహ్యంగా కనిపించవచ్చు. కాని సంఘంలోని కొంత ప్రశ్న ఇటువంటి వ్యాసాలతోనే అంతమవుతుంది. సంఘంలో వ్యభిచారం, అతిచారం ఎక్కువగా జరుగుటకు కారణం, చాలావరకు స్త్రీ పురుషులలో "సెక్సువిజ్ఞానం" లేకపోవడమే! ఆంధ్రపత్రిక యూనివర్సిటీల మొదలు, చిన్న-చిన్న గ్రామముల వరకు విజ్ఞానాన్ని, వినోదాన్ని వెదజల్లుతోంది. సెక్సు పుస్తకములు చదువుటకు సాధారణ ప్రజలకు, పాటక జనులకు తీరిక వుండదు, సాహసమూ ఉండదు! అటువంటివారు పత్రికల ద్వారా, సెక్సువిజ్ఞానాన్ని అలవర్చుకొనుటకు ఈ వ్యాసములు తోడ్పడుతాయి.

కృష్ణన్ నాగళ్ళ,
(బిర్లా హాస్టలు, హిందూ యూనివర్సిటీ) వారణాసి.

* * *

సెక్సు సమస్యమీద మీరు ప్రచురిస్తున్న వ్యాసాలు చాలా బాగున్నవి. వ్యాసములు విజ్ఞానదాయకముగా నున్నవి. వ్యాసము దుపయోగించిన భాష సరళమై ఉన్నతస్థాయిలో నున్నది.

అయ్యగారి పట్టాభిరామం,
రాజమండ్రి.

* * *

అజ్ఞానంలో పొరబాటుగా ప్రవర్తించే స్త్రీ పురుషులు నేర్చుకోవలసిన విషయాలను వ్రాసి ప్రతిఘటించిన చంద్రకు నా కృతజ్ఞతాపూర్వక అభినందనాలు. మొదటివారంతో నే అయిపోయిందని మనస్సు చివుక్కుమంది. మొత్తం మూడు వ్యాసాలు ప్రచురించడం ముదావహం.

ధమిడిపాటి చిరంజీవిరావు,
అమలాపురం.

* * *

ఆంధ్రపత్రికలో సెక్సు సమస్యను గూర్చి వ్యాసములు ప్రచురించినందుకు మేము కృతజ్ఞులము. చాలమంది యువతీయువకులు తమ జీవితాలలో పొరపాటు పడి జీవితపరమార్థము తెలుసుకోలేక సతమతమవుతున్నారు. కావున ఆంధ్రపత్రికలో 'సెక్సుసమస్య' అను వ్యాసములు వ్రాసి పంపిన చంద్రగారు అభినందనీయులు. ఏదైనను ఆంధ్రపత్రిక నైతికముగా, రాజకీయముగా, భాషావిషయికముగా అన్ని రంగములలోను ఆంధ్రప్రజానీకానికి సేవ చేస్తున్నందుకు చాల సంతోషము.

ఎన్ బృందావనపట్నాయక్
బరంపురం.

(52 పేజీ చూడండి)

న్యూఢిల్లీ లేఖ

కృష్ణ

కేరళలో పరాజయం ఎవరిది?
చైనా కొత్తపన్నాగాల సన్నాహాలు
అవినీతి దర్యాప్తుసంఘం - దేశముఖ్ సూచన

రెండు గొప్పసంఘటనలు ఇటీవల జరిగాయి. ఒకటి — కేరళలో కమ్యూనిస్టుల పరాజయం. రెండు — బర్మా చైనా సరిహద్దు వివాదపరిష్కారం.

కేరళ ఎన్నికలు కమ్యూనిజంపై ప్రజాస్వామ్య విజయాన్ని నిరూపించాయి. ఈ విజయకీర్తి ప్రధానంగా చెందవలసింది శ్రీమతి ఇందిరా గాంధీకి. భారతదేశ శ్రేయస్సును, ముఖ్యంగా ప్రజాస్వామ్య పరిరక్షణను ధ్యేయంగా పెట్టుకుని ఆమె ధైర్యసాహసాలతో వ్యవహరించి ఉండకపోతే శ్రీ నంబూద్రిపాద్ కేరళను ఇంకా పరిపాలిస్తూ వుండేవారు. కమ్యూనిజమ్‌ను కేరళలో శాశ్వతంగా స్థాపించడానికి ప్రయత్నాలు నిరాఘాటంగా చేస్తూ వుండేవారు.

కేరళ ఎన్నికలలో పరాజయం పొందినది కమ్యూనిజం ఒక్కటే కాదు. ఏ కూటమిలోనూ చేరరాదని ప్రధాని నెహ్రూ అవలంబించిన విధానంకూడా పరాస్తమైనది. అంటే కాంగ్రెసు విధానానికే పరాజయమన్నమాట. ఇదివరకు ఎన్నడూ లేని రీతిలో కాంగ్రెసు దీపస్తంభాన్ని నుంచో పెట్టి ఎన్నికల్లో గెలిపించగలిగిన స్థితిలో ఉండేది. ఈ రోజున ప్రజా సోషలిస్టులతోనో, పచ్చి మతవాదులైన ముస్లింలీగ్ వారితోనో ఏకమైతేనే తప్ప గెలవలేని పరిస్థితి ఏర్పడింది.

కేంద్రంలోనూ, దేశంబయటా ఏ రాజకీయ కూటమిలోనూ చేరరాదనే సిద్ధాంతానికి ముఖ్యప్రతినిధి శ్రీ నెహ్రూ. కాని 1959 లో మొదటిసారిగా ఒరిస్సాలో ఈ విధానాన్ని కొంచెం పక్కకు పెట్టి వ్యవహరించవలసి వచ్చింది. కేరళలో పూర్తిగా ఆ విధానానికి స్వస్తి చెప్పవలసివచ్చింది. ఎన్నికలకోసం ఏర్పడిన కూటాలు ఎన్నికలతో అంతరించవు; ప్రభుత్వంలో వాటాలు పంచి ఇవ్వటానికి దారితీస్తాయి. కేరళ శాసనసభలో కాంగ్రెసు అధికసంఖ్యాబలం సంపాదించిందన్న మాట నిజమే. ప్రజాసోషలిస్టులు కమ్యూనిస్టులతో కలవరన్నమాట కూడా నిజమే. కాని ఒడంబడికల్ని మన్నించాల్సిన బాధ్యత ఉంది గదా! ఐక్యసంఘటనగా తనతో ఏకమైన పార్టీలతో ఎన్నికల ఒడంబడిక లేకపోతే కాంగ్రెస్ చేసుకునిఉంటే వాటిని మన్నించి తీరక తప్పదు.


*   *   *

చైనా ప్రధాని చౌ ఎన్ లై చైనా — బర్మా సరిహద్దు తగాదా పరిష్కారానికి చాలా అమోఘమైన తెలివితేటలు ఉపయోగించారు. ఇండోనీషియాలోని చైనా ప్రజల తగాదా విషయంలోకూడా ఇట్టి ఒడంబడిక కుదుర్చుకున్నారు. ఈ రెండు ఒడంబడికలనూ పాశ్చాత్యదేశాలు, భారతదేశమూ చాలా జాగ్రత్తగా గమనించవలసిన ఒడంబడికలు.

రష్యా చైనాలమధ్య లుకలుకలు పుట్టాయని పశ్చిమరాజ్యాలలో కట్టుకథలు నేక పుట్టుకొస్తున్నాయి. భారతదేశానికి, బర్మా, ఇండోనీషియాలకు కృశ్చేవ్ రావడం కూడా అందరూ, ముఖ్యంగా కొందరు కాంగ్రెసువాదులు సంతోషకారణంగా భావిస్తున్నారు. రష్యా ప్రధాని తమ స్నేహితుడనే ఇంకా ఈ కాంగ్రెసువాదుల నమ్మకం.

చౌ ఎన్ లై బర్మా, ఇండోనీషియాలతో విభేదాలు పరిష్కరించుకొని కృశ్చేవ్ పర్యటనకు గల ప్రాధాన్యాన్ని తగ్గించివేశారు. 'మాతోనే కాదు, బర్మా ఇండోనీషియాలతో కూడా చైనా కయ్యానికి కాలు దువ్వుతోంది' అని భారతదేశం నలుగురితోనూ చెప్పుకుని సానుభూతి సంపాదించుకోడానికి వీలులేకుండా, ఆయన చేశారు.

తగాదాను పరిష్కారం చేసుకోవడంలో చైనా ఎలాంటి విధానం అనుసరిస్తుందో కూడా చౌ ఎన్ లై ద్వారా ప్రత్యక్షంగా చూపించారు. ఇండోనీషియా విషయంలో తన వాదం బలహీనంగా ఉండటం కనిపెట్టారాయన. స్వదేశానికి రాగోరుతున్న "అవాంఛనీయులైన" చైనీయులను తీసుకురావటానికి ఆయన రెండు నౌకల్ని కూడా పంపించారు. కాని బర్మాలో చూడండి. తనకు అనుకూలమైన షరతులనే నిర్ధించి మరీ తగాదా పరిష్కరించుకున్నారు. ఇప్పుడు భారత — బర్మా సరిహద్దుల్ని కూడా జాగ్రత్తగా రక్షించుకోవలసిన అదనపుబాధ్యత ఏర్పడింది మనకి.



ఈ నెల 11 నుండి అయిదురోజుల పాటు భారతదేశం దర్శిస్తున్న సోవియెట్ ప్రధాని కృశ్చేవ్.

కేరళ ఎన్నికలలో ప్రజాస్వామికపక్షాల విజయం

కమ్యూనిస్టు ప్రభుత్వంలోని ఏడుగురు మంత్రుల ఓటమి

కేరళ ఎన్నికలలో కమ్యూనిస్టులు పూర్తిగా ఓడిపోయి కాంగ్రెస్, పి. ఎస్. పి. సమితి పెద్దమెజారిటీలో గెలిచింది. ఇంతకుముందు ఉన్న కమ్యూనిస్టు ప్రభుత్వంలోని ఏడుగురుమంత్రులు ఓడిపోయారు. ఈ ఎన్నికలవల్ల పోయిన సంవత్సరంలో రాష్ట్రపతి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దుచేయడం సమంజసమని తెలిసిపోయింది. కాంగ్రెసుకు మొత్తంసీట్లలో సగం, అంటే 63, వచ్చాయి. ఇంతకుముందు కాంగ్రెస్ నుండి వెళ్ళిపోయి స్వతంత్రుడుగా పోటీ చేసిన ఒక అభ్యర్థి కూడా తిరిగి కాంగ్రెస్‌లో చేరదలచినట్లు తెలుస్తోంది. పి. ఎస్. పి. కి 20 సీట్లు, ముస్లింలీగ్ కు 11 సీట్లు వచ్చాయి.

ఇక కమ్యూనిస్టుపార్టీకి 26 సీట్లు, వారుబలపరచిన స్వతంత్రులకు 3 సీట్లు వచ్చాయి. ఆర్. ఎస్. పి. అభ్యర్థి ఒకడు గెలిచాడు. గెలిచిన ఇద్దరు స్వతంత్రులలోనూ పైనచెప్పిన మాజీ కాంగ్రెస్ సభ్యుడు ఒకడు.

ఫలితాలను జాగ్రత్తగా పరిశీలిస్తే కొన్ని విషయాలు తెలుస్తాయి. కాంగ్రెస్ పోటీచేసిన సీట్లలో ముప్పావుకు కొంచెం పైన గెలిచింది. పి. ఎస్. పి. సుమారు నూటికి అరవై పాళ్ళు గెలిచింది. కమ్యూనిస్టులు వారు పోటీచేసిన 102 సీట్లలోనూ సుమారు పావు మాత్రమే గెలిచారు. కాని వారికి మొత్తం లభించినవోట్లు పోయిన ఎన్నికలలోకన్నా చాలా ఎక్కువ వచ్చాయి. పోయినసారి ఇరవై లక్షలకు కొంచెం పైనవస్తే ఈమారు స్వతంత్రులతోపాటు సుమారు ముప్పైఅయిదున్నర లక్షలు వచ్చాయి.

మొత్తం ఓట్లసంఖ్యలు పరిశీలిస్తే మరికొన్ని విషయాలు గమనించవచ్చు. కాంగ్రెసు సమితికి దీనిలో 58% లభించాయి. అంటే స్పష్టమైన 'మెజారిటీ ఓట్లు' వచ్చాయన్నమాట. కమ్యూనిస్టుపక్షం వారికి మొత్తం 43% ఓట్లు లభించాయి. ఇంకొకవిషయం ఏమిటంటే కాంగ్రెసు పోటీచేసిన సీట్లసంఖ్య 80 మాత్రమే. అంటే కమ్యూనిస్టు పార్టీకన్నా నాలుగవవంతు తక్కువ అన్నమాట. అయినప్పటికీ కమ్యూనిస్టులకన్నా రెండులక్షలఓట్లు, అంటే సుమారు పధ్నాలుగవ వంతు మాత్రమే తక్కువ వచ్చాయి. పి. ఎస్. పి. మొదలయిన పార్టీల ఓట్లు ఇక్కడ లెక్కలోకి తీసుకోనబడలేదు.

మొత్తానికి ఈ యెన్నికలు, కమ్యూనిస్టులబలం ఏమాత్రం తగ్గలేదనీ ఇకమీదనైనా సరిగ్గా నడుచుకోకపోతే ప్రజాస్వామిక పక్షాలైన కాంగ్రెసు పి. ఎస్. పి.లకు మళ్లీ అవకాశం దొరకకపోవచ్చుననీ, స్పష్టంగా సూచిస్తున్నాయి.

పార్టీ	పోటీచేసిన సీట్లు	గెలిచిన సీట్లు	ఓట్లసంఖ్య
1. కాంగ్రెస్	80	63	27.91 294
2 పి. ఎస్. పి.	33	20	11,46.029
3. ముస్లింలీగ్	13	11	3,99,925
4. కమ్యూనిస్టులు	102	26	29,75,[illegible]9
5. క. బలపరచిన స్వతంత్రులు	23	3	5.74.877
6, ఆర్. ఎస్. పి.	18	1	1,06,137
7. కె. ఎస్. పి.	14	0	5,938
8. లోహియా సోషలిస్ట్	4	0	21,297
9. జనసంఘు	3	0	5,277
10. స్వతంత్రులు	19	2	77,725

న్యూఢిల్లీ లేఖ

రష్యా చైనాలమధ్య ఇప్పుడప్పుడే చీలికలు రావటానికి అవకాశంలేదని ఇక్కడ కొందరు భావిస్తున్నారు. క్రుష్చేవ్ కు పాశ్చాత్య రాజ్యాలతో ఉన్న తగాదాలన్నీ పరిష్కారమైన తర్వాతగాని ఈ చీలికలు పొడచూపవు. అయితే ఇంకా బెర్లిన్ సమస్యయైనా పరిష్కారం కాలేదుమరి.

అది అలా ఉంచండి. ప్రధానమైన విధానాలకు సంబంధించినంతవరకూ, చైనా తన మాట నిచేటట్లు క్రుష్చేవ్ చేసుకోగలిగాడా ఇంతవరకూ? లేదు. అమెరికాతో రాజీ పడవాలంటే మొదట చాంగ్ కైషేక్ నుసాగనంపాలనీ, క్వెమాయ్‌లాంటి చిన్న చిన్న దీవులనేకాక ఫార్మోజాను కూడా తమకు అప్పగించాల్సిందేనని చైనా పట్టుపడుతున్నది. సాక్షాత్తు నాజీవాదమని చెప్పలేముగాని, యుద్ధానికి ముందటి నాజీవాదం లాంటిదేదో చైనావారిని ఆవేశించినట్లు కనిపిస్తోంది. ఆసియానంతట్నీ తమ పలుకుబడిలోకి తెచ్చుకోవాలని వారిఆశ. ఈ పరిస్థితిలో క్రుష్చేవ్ భారతదేశానికి చేయగల సహాయం ఏముంది? ఆయన చూచి చూచి మరీ మాట్లాడుతున్నారు. చైనా మనస్సు నొప్పించగల ఒక్కమాట, చైనా అపార్థం చేసుకోగల ఒక్కమాట ఆయనింతవరకూ అనలేదు. ఆయనసభలో కులాసాగా పాడవచ్చు. సరదాగా నవ్వుతూ, నవ్విస్తూ కబుర్లు చెప్పవచ్చు. మూడవ ప్రపంచాలకు డబ్బు సహాయం చేస్తామనవచ్చు. కాని అంతర్జాతీయ కమ్యూనిజంకు సంబంధించినంతవరకూ ఒక్క సిద్ధాంతాన్ని కూడా ఆయన వదులుకోరు. చైనాతో స్నేహసంబంధాలను చెడగొట్టుకోరు.

క్రుష్చేవ్ ఏదో ఒరగబెడతారని శ్రీ నెహ్రూ భావిస్తుంటే అది అడియాస.

చైనా కిమిన్నాస్తిగా ఊరుకుంది అంటే అదంతా శ్రీ నెహ్రూ రాజనీతిజ్ఞతా ఫలితమని కాదు. ఇప్పటివరకు శీతకాలం. మంచిమంచుకాలం. అందుకని చైనా కదలటానికి వీలులేక ఊరుకుంది. ఇప్పుడే వసంతాగమన సూచనలు కనిపిస్తున్నాయి. మంచుకరుగుతుంది. నేపాల్, భూటాన్, సిక్కింలతో నిబద్ధ సంధిని

(64 వ పేజీచూడండి)

హైదరాబాదు విశేషాలు

ప్రభుత్వనిర్వహణలో ఎవరిది పైచెయ్యి?

మంత్రులదా? అధికారులదా?

ప్రభుత్వ పరిపాలనలో మంత్రి మాట ఆఖరుమాట కావాలా? లేక ఐ. సి. ఎస్ అధికారి చెప్పినట్లే మంత్రి వినాలా? అనే రగడ ఈ మధ్య ఆంధ్ర రాజధానిలో కొంతకాలము నడిచింది. తుదకు అది అధికారి నిష్క్రమణకు ఎల్లా కారణమవుతోందో తెలుసుకుందాము. వాస్తవానికి ఎవరి హద్దుల్లో వారు ఉండి ప్రవర్తించినట్లయితే ఈ వ్యవహారము ఇలా శ్రుతిమించి రాగాన పడేదిగాదు. ఇంతకు పూర్వము ఉండిన ముఖ్యమంత్రి రివిన్యూ బోర్డులో ఉంటూ ఉండిన ఒక బోర్డు సభ్యుణ్ని 'గట్టి మనిషి' అని ప్రతి ముఖ్యమైన విచారణ సంఘములోను వేస్తూ వచ్చారు. ప్రభుత్వపు ఖర్చులు ఎల్లా తగ్గించాలో చెప్పవలసిన సంఘములో ఆయనకు స్థానము ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఎంత పెంచాలి అని తేల్చవలసిన సంఘములో కూడా ఆయనను వేశారు. ఆయన చిత్తశుద్ధిగల వ్యక్తి కావచ్చు. సమర్థుడైన పరిపాలనా దక్షుడు కావచ్చు. దాన్ని ఎవరూ కాదనరు. అయితే వచ్చే చిక్కంతా ఒక్క చోటే వస్తోంది. 'లోకాన్ని మరమ్మత్తు చేసే సద్గుణ పుంజమంతా నా సొత్తే, మిగతా వాళ్ళంతా ఎందుకూ కొరగారు' అనే అహం మనిషిలో ఎప్పుడైతే బలిసిందో అప్పుడు ఆ మనిషికి సవ్యాపసవ్యాలు, న్యాయాన్యాయాలు గోచరించవు.

ఉద్యోగి వ్రాసిన ప్రతి కాగితముమీద గ్రుడ్డిగా సంతకము పెట్టడానికే అయితే, దానికి మంత్రి అనేవాడు ఒకడు ఉండనవసరము లేదు. లేదూ—మంత్రులు తమ రాగద్వేషాలను పరిపాలనలో ప్రతిఫలింపచెయ్యడానికి ఉద్యోగులను ఒక సాధనంగా ఉపయోగింప చూస్తేనూ అట్టి ఉద్యోగుల ఉనికివల్ల ఉపయోగము లేదు. మంత్రి అయినవాడు మంత్రిగా అధికార స్వీకారము చేసే రోజున 'రాగద్వేష రహితముగాను నిష్పాక్షికముగాను ప్రజలను పాలిస్తాను' అని ప్రమాణస్వీకారం చేస్తాడు. సాధారణముగా ఆ ప్రమాణాలకు మంత్రులు ఎంతవరకు కట్టుబడి ఉంటారో వారి అంతరంగానికే బాగా తెలుసు. ప్రభుత్వవిధానాలను నిర్ణయించడము మంత్రిమండలివిధి. మంత్రులు నిర్ణయించిన విధా



రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డి సాధించిన విజయాలను ప్రశంసిస్తూ ఈనెల 1 వ తేదీన హైదరాబాదులో ప్రత్యేక సభ జరిపారు. రాష్ట్రప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డి 'అభినందన గ్రంథం' సమర్పిస్తూ ప్రసంగిస్తున్నప్పటిదృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, సభాపతి శ్రీ కాశేశ్వరరావు, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇతరప్రముఖులు సభకు హాజరైనారు.

శరీరమంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

ఎంతో మెత్తనైన క్యూటికూరా టాల్కం
పౌడరును రాసుకొంటే దేహమునకు
అంటి ఉంది మిమ్మల్ని రోజంతా
తాజాగా మరియు హాయిగా ఉండేలా
ఉంచుతుంది. ఉపశమనము, సవ్వోళ్ళా
హాము మరియు చల్లదనము చేకూర్చే
క్యూటికూరా ఎంతో మెత్తగా ఉండి

చెమటను పీలుస్తుంది. ఇది ఉండలు కట్టి
రాలిపోదు మరియు ఎట్టి అసౌఖ్యమును
కలిగించదు. చర్మ రక్షక ఔషధములు
చేర్చబడి, తేలికైన సువాసనగల యీ
పౌడరు చెమట వాసన లేకుండా
చేస్తుంది. క్యూటికూరా టాల్కం
పౌడరును నేడే మీ షాపులో కొనండి.



డబ్బా ధర
రు.1,75 నయా పైసలు

క్యూటికూరా

కుటుంబములో అందరూ వాడదగిన
సర్వోపయుక్తమైన టాల్కం పౌడరు

★ హైదరాబాదు విశేషాలు ★


తాను స్వతంత్రముగా అమలు చెయ్యడము ప్రభుత్వ కార్యదర్శుల, శాఖాధిపతుల పని. వారిపని వీరు చేస్తామన్నా, వీరిపని వారు చేస్తామన్నా ఎవరివిధిని వారు నిర్వర్తించిన వారు కాజాలరు. పైగా సంఘర్షణ తప్పదు.

ఒకతరహా ఉద్యోగులను వాణిజ్యపన్నుల అధికార్లుగా పైకి వెయ్యవచ్చునా? లేదా? ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటివలె అద్దె కొంపలలో ఎంతకాలము ఉంచాలి? క్రొత్త భవనాలు కట్టాలా? వద్దా? ఈ రెండు విషయాల్లో రెవిన్యూబోర్డు సభ్యులొకరు ఒక అభిప్రాయాన్ని వ్రాసి ఆర్థికమంత్రి ఆమోదానికి పంపించారట. మంత్రిగారు బోర్డుసభ్యుని అభిప్రాయముతో ఏకీభవించలేదు. తాను వ్రాసినదాన్ని ఆమోదించడమే మంత్రి కర్తవ్యమనీ, దాన్ని అంగీకరించ తలుచుకోకపోతే తనను పిలిపించి మరీ ఆ పని చెయ్యాలనీ, అందునిమిత్తము తనకు దర్శనము ఈ సందర్భములో ఇప్పించాలనీ బోర్డు సభ్యులు తెలుపుకున్నారట. అందుకు మంత్రి అంగీకరించలేదు. చివరకు తనమాట చెల్లలేదని తనను కేంద్రప్రభుత్వ ఉద్యోగానికన్నా పోనివ్వాలనీ, లేదా ఉపకారవేతనము అయినా ఇప్పించాలనీ ఆయన ప్రభుత్వానికి విన్నవించుకొని ముందుగా రెండుమాసాలు సెలవుపై వెళ్ళిపోయారట.

ఎంతటి చండశాసనుడైనా నలుగురినీ కూడగట్టుకుని వ్యవహరిస్తేనేగాని పరిపాలన సాగదు. కలిసిగొట్టుతనము లేకపోతే ఎంతటి ప్రతిభ అయినా అది వక్రమార్గమే పడుతుంది. తప్పుమార్గాన పోతుంది. ఎంత ఉద్దండునికైనా 'నువ్వు చేసినది తప్పు' అని చెప్పగల ధైర్యము ఉండటము ప్రశంసనీయమే. కాని తనుపట్టిన కుందేటికి మూడే కాళ్లు అనే ధోరణి ఎన్నటికీ మంచిదిగాదు. తగాదాపడిన రివిన్యూబోర్డు సభ్యుడు బుషిమేశు రిజర్వాయరు నిర్మాణము కాలహరణములోను, ఉద్యోగులలో ఆంధ్ర తెలంగాణా భేదాలు పెరగడములోను, వాణిజ్యపన్నుల పన్నుల్లో నిబంధనల అక్రమ పవరణకు దారితీసి వాణిజ్య ప్రపంచాన్ని ప్రభుత్వముపైకి దండెత్తించటములోను, నిర్దాక్షిణ్యముగా సిబ్బందిని తగించాలని వివిధ శాఖాధిపతుల ఆగ్రహానికి గురికావడము లోను ప్రధానకారకులని లాబీవర్గాల్లో పుకార్లు వ్యాపిస్తున్నాయి. తను చెప్పిన మాటను మంత్రి వినలేదని, కినుకపూని తనను పంపించెయ్యండని భీష్మించుకున్న పెద్దమనిషి తన క్రిందివారుకూడా తనమార్గాన్నే అనుసరిస్తే ఈపాటికి ప్రభుత్వయంత్రాంగము అంతా ఖాళీ అయివుండేదని గమనించి ఉండాల్సింది. ఇకనైనా ఈయన్ని ప్రభుత్వమే కేంద్రానికి పంపించెయ్యడము మంచిదని ఒకమంత్రి మంత్రిమండలి సమావేశంలో ప్రతిపాదించగా అప్పటి ముఖ్యమంత్రి అడ్డుపడ్డారని ప్రతీతి. ఇప్పుడు తనంతట తానే ఆ ఉద్యోగి వెళ్ళిపోతున్నాననీ, పంపించెయ్యమనీ కోరుతున్నారు. తను చంకను దస్త్రము పెట్టుకొనివెడితే మంత్రి చేత సంతకము సులభముగా పెట్టించుకు రాగలను అనే ధోరణి ఉద్యోగికి ఎన్నడూ మంత్రిఅయినవాడు రానియ్యగూడదు. ఎంతటి ఉద్యోగికైనా అలివిమాలిన చనవు ఇచ్చి చంక కెక్కించుకుంటే ఫలితమిలాగే ఉంటుందని మంత్రులు గుణపాఠము నేర్చుకుంటే మంచిది. ఈ ఉదంతమువల్ల మంత్రులు, ఉద్యోగులు ఎవరిహద్దుల్లో వారు వ్యవహరించడము ఎప్పటికీ మంచిదని తేలుతోంది

అధికారుల అలసత

ప్రభుత్వాధినేతలు వెదికలమించి ప్రకటిస్తున్న సామ్యవాదవ్యవస్థో, శ్రేయోరాజ్యమో, నవసమాజ నిర్మాణమో కావాలంటే పెద్దఅధికారుల పాత పెత్తందారీ ధోరణి పోవాలి. కాలప్రభావాన్ని గుర్తించి



గడచిన నెల 30 వ తేదీ సర్వోదయ దినంనాడు మదరాసులో కాలధర్మం చెందిన సుప్రసిద్ధ గాంధీయవాది, ఆర్థికవేత్త, నిర్మాణకార్యకర్త, కొంతకాలం "యంగ్ ఇండియా" సంపాదకులు, ఎన్నోసార్లు కారాగారవాసం చేసిన గొప్పదేశభక్తులు, డా॥ జె. సి. కుమారప్ప. వీరి వయస్సు 69 స॥.


ప్రభుత్వ వ్యవహార నిబంధనలు మార్చాలి. ప్రజలసమస్యల పరిష్కారములో సానుభూతి అనేది ఏకోశానఅయినా ఉండాలి. ఓ అర్జీని దాఖలుచేసుకున్న మాసమే దాని వెంట సూదిలో దారములాగే కూడా పోతేనేగాని అది ఒక కొలిక్కి రాని పరిస్థితి పోవాలి. సచివాలయములోను, రివిన్యూ బోర్డులోను వ్యవహారసరళి మారాలి. రివిన్యూ బోర్డులో కాగితాలు ఏండ్లతరబడి నిద్రపోతూవుంటాయని, జాప్యాన్ని అంతము చెయ్యమనీ, ప్రభుత్వ అధిపతులు చేసిన, చేస్తున్న హెచ్చరికలు హెచ్చరికలుగానే నిలిచిపోయాయి. రివిన్యూబోర్డును రద్దుచేసి ప్రాంతీయ కమీషనర్లను నియమిస్తే దీనికొక పరిష్కారమార్గము అని ఒక ప్రతిపాదన వున్నది. ఈమార్పు ఇప్పుడే తెచ్చి కమీషనర్లుగా వీళ్లను మారిస్తే కలెక్టర్ల అజమాయిషీ తగ్గుతుందనీ, ఈ కమీషనర్లు, వాళ్ళసిబ్బంది స్థిమితపడేసరికి వచ్చేఎన్నికలు దగ్గరపడతాయనీ, పుణ్యకాలం కాస్తా ఇలాగే గడచిపోయి ప్రజలకు ప్రయోజనము ఉండకపోవచ్చును అనీ, కొత్తమంత్రివర్గము అభిప్రాయపడుతున్నట్లు అనుకుంటున్నారు. ఏది ఏమయినా ప్రజలసమస్యలఎడల బోర్డువారి దృక్పథము, స్వభావము మార్చక గత్యంతరము లేదు. బోర్డువిధులను, నిబంధనలను అభ్యుదయ ప్రణాళికల దృష్ట్యా వాస్తవ పరిజ్ఞానముతో పరిదిద్దకపోతే 'అభ్యుదయము—రెవిన్యూబోర్డు' అనే ఈ రెండుపదాలు పరిపడని సంగతులు కాగలవు.

* * *

కోస్తా జిల్లాలు

'ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము ఏర్పడినప్పటినుంచి కోస్తా జిల్లాలంటే ప్రభుత్వము చిన్నచూపు చూస్తోంది అనే అభిప్రాయము అక్కడి ప్రజల్లో ఏకారణమువల్లనైతేనేమి ఏర్పడింది. అట్టి అభిప్రాయానికి ఇక తావు ఉండబోదు' అని కొత్తమంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ పూసపాటివిజయరామగజపతిరాజు ఆ ప్రాంత ప్రజలకు అభయమిచ్చారు. అంతేగాక శ్రీ పి. వి. జి. రాజు మరోఅడుగు ముందుకేసి ఇంగ్లండును ఏలిన మంత్రివర్గాలకు ఇక్కడి మంత్రివర్గాలకు పోలికలు చెప్పారు. చర్చిల్ రాజ్యము చేసినప్పుడు అది కన్సర్వేటివుపక్షమువారి రాజ్యమైనా చర్చిల్ ప్రభుత్వమేనని ప్రజలు అనుకున్నారనీ, అదేవిధంగా శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గము అయినా దాన్ని సంజీవరెడ్డి ప్రభుత్వమేనని ప్రజలు అనుకున్నారనీ చెప్పారు. తరువాత శ్రీ అట్లీ ప్రధానమంత్రి అయినప్పుడు దాన్ని కార్మికపక్ష మంత్రివర్గముగా అనుకున్నారుగాని అట్లీ మంత్రివర్గము అనలేదనీ, అల్లాగే ఇప్పటి మంత్రివర్గము శ్రీ సంజీవయ్య మంత్రివర్గముగా గాక కాంగ్రెస్ పక్ష మంత్రివర్గ

గడచిననెల హైదరాబాద్‌లో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ



శివిసమ్రాట్ సత్యనారాయణగారి నుండి
కప్పగంతుల సత్యనారాయణగారి వరకూ
30 మంది అకాడమీయులను ఈ ఫొటోలో చూడవచ్చును.

హైదరాబాదు విశేషాలు

ముగా, వెనకపడ్డతనము ఏ జిల్లాల్లో ఈనాడు సమభాగములో వర్తిస్తుందని ఒక సన్మాన సభలో వివరించారు.

దానికి బదులుగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి కొందరు ప్రముఖులు ప్రాంతీయ తత్వాలను రేకెత్తిస్తున్నారనీ, నాగార్జునసాగరం, కృష్ణాబ్యారేజ్, గుంటూరు, విశాఖపట్నం వైద్యకళాశాలలు ఎవరికోసము ఎవరు ఇచ్చినవనీ, రాజధానిలో తమకు జరిగిన ఒక సన్మాన సభలో చెప్పారు. దానికి బదులుగా శ్రీ అల్లూరి కర్నూలులో తనకు చేసిన సన్మాన సందర్భములో మాటాడుతూ ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టినదీ, రెచ్చగొట్టుతున్నదీ తాము మటుకు కాదనీ, ప్రాంతీయ తత్వాన్ని తాము అభిమానించేవారము అయితే ఆదిలో కర్నూలు రాజధాని అవడానికి, మొదటిసారి శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అవడానికి, ఇప్పుడు శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి అవడానికి కారకులయ్యేవారము గాదని సమాధానము ఇచ్చారు. నాటి నిర్మాతకు దేశానికి ఇప్పుడు కావలసిన ప్రసాదము గాంధీగారు చెప్పినట్లు కుల, మత, శాఖా తత్వాలేననీ వాటికి తావు ఇవ్వకుండా చూసుకోవాలనీ, శ్రీ అల్లూరి హెచ్చరించారు. కోస్తా జిల్లాలపై చిన్న చూపు మాకారనే భావము సార్థముగా ప్రజలలో ఉన్నదని [illegible]గించి ఇక ముందు అట్టి భావానికి తావు ఇవ్వకూడదు అనే తామంటున్నదనీ చెప్పారు.

కోస్తా జిల్లాల్లో అట్టి అనుమానాలు ఏర్పడినవని, అందుకు కోస్తా నాయకులు చెప్పే కారణాలు కొన్ని ఇవి—గోదావరి వరదలు 1958 నుంచి కొంచెం మించుమించు ప్రతి ఏటా మహా ప్రళయముగా వస్తుంటే వరదకట్టలు బలపరగడానికి మంజూరు చేసిన నాలుగు కోట్లు ఎవరో వద్దన్నారనే మిషచేత పని ప్రారంభము అవుతుండగా ఆపు చేయించారు. గోదావరి ఆనకట్ట తలుపులు ఎత్తు పెంచడానికి వంద రూపాయలు లాంఛనముగా బడ్జెట్‌లో మంజూరు చేసి, తీరా సిబ్బందిని మంజూరు చేయవచ్చేసరికి కుంటికాలు అడ్డు పెట్టారు. బుడమేరు రిజర్వాయరు కావాలని బుడమేరు ఏటా చేసే హంగామాకు ఇదొక్కటే పరిష్కారమార్గము అని ప్రజలు నెత్తిన నోరు పెట్టుకు ఆందోళన చేస్తే ఏవో పొంతనంలేని సాంకేతిక కారణాలు చెప్పి వాయిదా వేశారు. విజయవాడలో కొత్త ఆసుపత్రికి కీర్తిశేషులు శ్రీ కళా వెంకటరావు పునాదిరాయి వేస్తే, గుంటూరులో ఉన్న ఆసుపత్రి చాలు' అని ఆ రాయిని పీకించి పారవేశారు. శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో అనేక పథకాలు అలనా, పాలనా లేకుండా మూలపడి ఉన్నాయి. బాపట్ల నుంచి పశువైద్య కళాశాలను తిరుపతికి తరలించుకు వెళ్లారు. ప్రాంతీయ తత్వములో, అక్కడొకటి ఉంటే ఇక్కడొకటి ఉండాలనే వాదము సరిగాదు. ప్రజల అవసరాలనుబట్టి, జనాభానుబట్టి, వాళ్లు చెల్లించే పన్నులనుబట్టి, వెనకబడ్డతనాన్ని చూసి అవసరాలు తీర్చాలి. గాని కేవలం ప్రాంతీయ దృష్టి లేకగొట్టినవాళ్లకు అదే వాళ్ల గొంతుకలమీదికి తెస్తుంది. ఈ దృష్టితోనే నూతన మంత్రివర్గము విజయవాడలో కొత్త ఆసుపత్రిని కట్టడానికి తీర్మానించినది. కర్నూలులో వైద్య కళాశాల, ఆసుపత్రి, అనంతపురంలో ఆసుపత్రి బాగుపడుతున్నాయి. తిరుపతికి కూడా ఆసుపత్రి, కొత్త వైద్యకళాశాల ఈ ఏడే వస్తున్నవి. వరంగల్లులో ఆసుపత్రి, కళాశాల బాగుపడుతున్నవి. నిజామాబాదులో, రాజ

(62 వ పేజీ చూడండి)

శమంతకమణికోసం

పి. నరసింగరావు



గోదావరి లంక పొగాకు చుట్ట ఘాటుగా పీలుస్తూ "ఇది కాకపోతే మరొకటి. అంతకంటే గొప్పది వాళ్ళు అన్నదానికల్లా ఒప్పుకుని చేసియ్యడానికి మనవాడికి ఏం తక్కువే? రాజాలాటి సంబంధం వస్తుంది" అన్నారు ఒక చేత్తో మీసం మెలివేస్తూ, వాలు కుర్చీలో కూర్చున్న రిటైర్డు తాసిల్దారు వెంకట్రామయ్యగారు.

"వస్తే రావొచ్చు. కాని అబ్బాయి మాత్రం ఆ అమ్మాయిని తప్ప మరొకరిని ససేమిరా చేసుకోనంటున్నాడు" అంది సుందరమ్మ పమిటకొంగుతో తడిచేతులు తుడుచుకుంటూ.

'ఏడిశాడు వెధవాయి. పెళ్ళికూతుర్ను చూసేసరికి ఇలా ఐస్‌క్రీంలా కరిగిపోతే ఎలా? కావాలంటే ఆ అమ్మాయిని తలదన్నే వాళ్ళను తీసుకువస్తా".

"మీరు ఎన్ని చెప్పండి. ఆ అమ్మాయికి ఎవరూ సాటిరారు. సాక్షాత్తూ లక్ష్మీదేవిలా ఉంది. ఆరోగ్యం, అందం, వాటికి తగ్గ గుణం! పైగా ఇంటర్ చదువుతూంది. మా పింతల్లి కూతురు చెప్పినట్లు అలాంటి అమ్మాయిని కోడలుగా పొందాలంటే పూర్వజన్మసుకృతం ఉండాలి"

"అబ్బ కట్టిపెడుదూ నీ భట్రాజు పొగడ్తలు! ఏ మనస్సైతే కాకిపిల్లకూడా అందంగానే ఉంటుంది. ఇంతకూ నచ్చితేసరి ఆకాశానికి ఎత్తివేయడం, లేకపోతే పాతాళానికి అణచివేయడం నీకు ఉన్నదేగా!

"ఏమో బాబూ ఏమైనా అనండి. మీతో వాదించడం నాతరం కాదు. కాని కట్నం కోసం అంతపట్టుదల దేనికి? మనకేం లేదా కాదా? మీపుణ్యం ఉంటుంది. ఈ సంబంధం మాత్రం కాదనకండి" అంది సుందరమ్మ భర్తను ప్రాధేయపడుతూ.

"ఆ...ఆ... నీ సిఫార్సు తక్కువేందనే ఆలోచిస్తున్నా. వెధవది అన్నిటికీ తొందరే! వాడికన్న మిన్న నీగోలే ఎక్కువగా ఉంది" అంటూ విసుక్కుని వెంకట్రామయ్యగారు లేచి, దండెం మీద కండువాతీసి భుజాన వేసుకుని, చేతికర్ర విలాసంగా త్రిప్పుకుంటూ షికారుకు వెళ్ళిపోయారు

భర్త వెళ్ళిన వంకే అయోమయంగా చూస్తూ సుందరమ్మ కుర్చీలో కూలబడింది.

* * *

సత్యనారాయణ వెంకట్రామయ్యగారి ఏకైకపుత్రుడు. బి. ఏ. పాసై కలకత్తాలో రైల్వే ఉద్యోగం చేస్తున్నాడు. పాతికేళ్ళ నిండకుండానే అతని పెళ్ళికి తల్లిదండ్రులు తొందరపడుతున్నారు. అతనూ వివాహానికి సుముఖంగానే ఉన్నాడు. నాలుగైదు సంబంధాలు చూడటం జరిగింది కాని ఏదీ కుదరలేదు. సత్యానికి కావలసినది, అమ్మాయి ఆరోగ్యం. రూపం, గుణం! వెంకట్రామయ్యగారికి కావలసింది, ఘనమైన కట్నం, లాంఛనాలు, వంశం, కులం గోత్రం వగైరా వగైరాలు. ఈ విభిన్న దృక్పథాల మధ్య పొత్తు కుదరలేదు. ఇలా ఉండగా విశాఖపట్నంలో ఎవరో దూరబ్బంధువుల ద్వారా సత్యానికి మంచి సంబంధం వచ్చింది. టెలిగ్రాం ఇచ్చి సత్యాన్ని పిలిపించారు. వచ్చాడు. పెద్దల సమక్షంలో పెళ్ళిచూపులు లాంఛన ప్రాయంగా జరిగాయి. వధూవరుల ఈడూ జోడూ బాగుందని ఉభయపక్షాలు తీర్మానించారు

వెంకట్రామయ్యగారు భార్యతో సహా తిరుగురైల్లో స్వస్థలానికి ప్రయాణమయ్యారు. సత్యం మాత్రం ఆ దినం ఆ మర్నాడు తన స్నేహితులవద్ద గడుపుదామనే తలంపుతో ఆ ఊరిలోనే ఉండిపోయాడు. ఆ మర్నాడు అనుకోకుండా, కాలేజీ వద్ద ఒకసారి, సాయంత్రం సినిమాహాలువద్ద మరొకసారి సత్యం మళ్ళీ ఆ అమ్మాయిని చూడటం తటస్థపడింది. దాంతో ఆమె రూపం అతని హృదయఫలకంమీద గాఢంగా ముద్రింపబడింది. చంద్రబింబంలాంటి ఆమె వదనం, ఆ లేతపెదవులపై తొణికిసలాడే వెన్నెల వెలుగువంటి చిరునవ్వు, మంచిముత్యాలను వెక్కిరించే తీరైన పలువరుస, విశాలమైన కళ్లూ, సూక్ష్మబుద్ధిని తెలియజేసే సూది ముక్కూ, పిరుదులవరకూ వేలాడే అందమైన జడా అతన్ని ఎంతగానో ఆకర్షించాయి. కథానాయికలో ఉండవలసిన లక్షణాలన్నీ ఆమెలో మూర్తీభవించాయని గర్వపడ్డాడు. అందులో తనని చూసి గుర్తించి, మునిసిగ్గుతో చూపులు మరలించుకుని, తల వంచుకుని క్షణకాలం అచేతనంగా నిల్చున్న ఆమె సుకుమార సుందర స్వరూపం అతని కన్నులకు ప్రతిక్షణం జ్ఞాపకంవచ్చి వేధిస్తూంది.

ఏ జన్మలో చేసుకున్న సుకృతంవల్లనో 'శమంతకమణి' అని పిలువబడే ఆ అందాల రాసి, అపరంజిబొమ్మ తన అర్ధాంగి కాబోతూందని మురిసిపోయాడు! తన అదృష్టాన్ని తానే అభినందించుకున్నాడు. తన ఆశయాలకు, ఆశలకు తగ్గ అమ్మాయి లభించిందని అమితంగా సంతోషపడ్డాడు. ఎన్నో తియ్యటి కలలు కన్నాడు. ఏవేవో ఊహ

★ శమంతకమణి కోసం ★

గానాలు చేసేడు.

కాని ఏం ప్రయోజనం? 'దేముడు వరమిచ్చినా పూజారి వరమివ్వడన్న'ట్లు వెంకట్రామయ్యగారు తాము అడిగినదానికి ఒక్క కానీ తక్కువైతే పనికిరాదన్నారు. తనకు అమ్మాయి బాగా నచ్చిందని తెలిసికూడా కట్నం విషయంలో తండ్రి అంత ఖండితంగా నిర్మొహమాటంగా వ్యవహరించేసరికి సత్యం చాలా బాధపడ్డాడు. అసలు అతనికి అదొక విద్యుద్ఘాతం! పట్టరాని కోపం వచ్చింది. తండ్రిని ధిక్కరించైనా ఆమెనే పెండ్లి చేసుకుందామనుకున్నాడు. కాని వెంకట్రామయ్యగారు ఎంత కోపిష్ఠి, మొండిపట్టుదల గలవారో, సత్యం అంత శాంతం, ధారాళబుద్ధీ కలవాడు. అంతేకాక లౌకిక జ్ఞానం తెలిసిన వివేకవంతుడు. తొందరపడి తండ్రితో తెగతెంపులు చేసుకుంటేమాత్రం ఏం ప్రయోజనం? ఆడపెళ్ళివారికి తనపై దురభిప్రాయం ఏర్పడవచ్చు. అంతేకాక శుభకార్యానికి ముందు అలాంటి తీవ్రమైన తగవులూ, మనస్పర్థలూ, అశుభానికి, అసౌఖ్యానికి దారితీయవచ్చు. పైగా నలుగురిలో తలవంపులు, ఈ వృద్ధాప్యంలో అమాయకురాలైన మాతృమూర్తికి తీరని అశాంతి!

అంచేత ఇవన్నీ నిదానంగా ఆలోచించి, కాస్త ఆలస్యమైనా, ఈ విషయాలన్నీ శాంతియుతంగానే పరిష్కారమై ఉభయుల పెద్దల అంగీకారంతోనే తన వివాహం జరుపుకుంటే అన్నివిధాలా మంచిదనే అభిప్రాయానికి వచ్చేడు.

* * *

"ఏరా సత్యం మొన్న విశాఖపట్నంవెళ్లి చూసుకొచ్చిన సంబంధమైనా స్థిరపడిందా లేదా?" అన్నాడు సత్యం మేనమామ గోపాలం.

గోపాలం వయస్సులో పెద్దవాడైనా అతనిలో ఇంకా కుర్రతనం పోలేదు. చాలా హుషారుగా ఉంటాడు. పైగా సత్యం అంటే ఎంతో అభిమానం.

మామయ్య అడిగిన ప్రశ్నకు "లేదు. నాన్న ఇష్టపడలేదు" అని నిరుత్సాహంగా జవాబిచ్చేడు సత్యం.

"అదేమిటిరా! ఆ అమ్మాయి ఫోటోలో అంత బాగుంది! ఇంతకూ చేసుకునేది నువ్వా, మీ నాన్నా?"

"అదే మావయ్యా అర్థంకాక చస్తున్నా"

"అసలు ఇంతకూ మీ నాన్నకు నచ్చక పోవడానికి కారణం?"

"ఆ... వేరే ఏముంది? కట్నం చాలదనే. వాళ్లు రెండు వేలు చూపించేరు. నాన్న అలా పనికిరాదని ఐదువేలు చూపించేరు. వాళ్లు అంత తూగలేమన్నారు. దాంతో అంతా పుసిగిపోయింది."

"ఎంతగడించి పోగుచేసినా మీ నాన్నకు ఇంకా డబ్బుమీద వ్యామోహం పోలేదురా! ఇంతకూ నాకే, నీకు ఈడైన పిల్ల ఉండి ఉంటే, మీ నాన్నను మూడు చెరువుల నీళ్లూ తాగించి రోగం కుదిర్చేవాణ్ని. కాని ఏం లాభం?"

"ఏంచెయ్యడం మామయ్యా. అయిన సరి అంతే. వస్తా నాకు టైము అయింది. ఇంకా ఇంటికివెళ్లి పెట్టె బేడా పట్టుకుని స్టేషన్‌కు పోవాలి" అన్నాడు సత్యం వాచీ చూసుకుంటూ.

అంతలో 'ఏమోయ్ సత్యం! అయితే మళ్ళీ దసరాలకేనా రావడం?' అని అత్తయ్య అడిగిన ప్రశ్నకు 'ఆ' అని ముక్తసరిగా జవాబుచెప్పి, పిల్ల చేతిలో ఓ పది రూపాయిలు పెట్టి హడావుడిగా బయటపడ్డాడు.

సత్యం కలకత్తా తిరిగివచ్చి యథావిధిగా ఆఫీసుకు వెళ్తున్నాడన్నమాటే గాని అతని మనస్సుమాత్రం అక్కడ లేదు. రోజులు చాలా నిరుత్సాహంగా, భారంగా గడుస్తున్నాయి. అతనికి పట్టుకున్న బాధల్లా, తన కుటుంబంలో ఏ కలతలూ, కలహాలూ రాకుండా 'శమంతకమణిని' ఎలా తనదాన్ని చేసుకోవడమన్నదే. నిజానికి అంతవరకూ, ఎన్నడూ ఏ విషయంలోనూ తండ్రిని ఎదిరించలేదు. సర్వీసుకు పోవడంనుంచి చాలా సాఫీగానే గడిచింది. ఒకవేళ వివాహ సందర్భంలో మాత్రం తను తండ్రిని తొందరపడి ఎదిరిస్తేమాత్రం ఏం ప్రయోజనం? ఏమైనా ఎదిరించడానికి అతని మనస్సు ఒప్పుకోలేదు. ఇక ఈ విషయం మంచిగా ఎలా సాధించాలో ఎంత కొట్టుకున్నా అతనికి ఉపాయమేదీ తట్టలేదు.

కాని బాగా ఆలోచించిన తరువాత ఎందుకైనా మంచిదని తాను ఆమెనే తప్పక వివాహం చేసుకుంటానని, కొద్దినెలలు నిరీక్షిస్తే ఈలోగా తన తండ్రి మనస్సు మారుతుందని శమంతకమణి పెద్దలకు ఒక జాబురాసి పడేశాడు. వాళ్లకు కూడా, సత్యం అన్నివిధాలా నచ్చడంనుంచి అనుకూలమైన జవాబేరాసేరు. దాంతో సత్యం కొంత స్థిమితపడ్డాడు.

* * *

సత్యం కలకత్తాలో ఎవరింట్లో అద్దెకు ఉంటున్నాడో ఆయనకూడా సత్యం పనిచేస్తున్న ఆఫీసులోనే పనిచేస్తున్నారు. ఆయనకు మగపిల్లలు లేకపోయినా ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. వాళ్లిద్దరూ అక్కడే ఇంటర్ చదువుతున్నారు. సత్యం ప్రవర్తన ఆ పెద్దమనిషికి బాగా నచ్చడంనుంచీ, దానికితోడు సత్యం తనకంటె వయస్సులో బాగా చిన్నవాడవడంనుంచీ కన్నకొడుకులా ఎంతో అభిమానంగా చూసుకుంటున్నాడు. కొద్దికాలంలోనే సత్యం ఆ బెంగాలీ కుటుంబానికి ఆత్మీయుడయ్యాడు. ఇక ఆ ఇద్దరు అమ్మాయిలు కూడా సత్యాన్ని తమ తోబుట్టువులా భావించి చాలా చనువుగా మసలుకుంటున్నారు.

ఆశగా ఆత్రుతగా ఎదురుచూసిన దసరా దగ్గరపడింది. సెలవులు వృథాపోకుండా వాటికి తోడు మరో పదిహేనురోజులు ముందుగానే సెలవుతీసుకుని ముసలాయన సకుటుంబంగా దక్షిణదేశయాత్ర చెయ్యాలని ఏర్పాట్లు చేసుకున్నాడు. సత్యంకూడా వాళ్లతోనే ప్రయాణం స్థిరపరచుకున్నాడు. అంతేకాక ముసలాయనను సకుటుంబంగా తోవలోనే ఉన్న తమ ఊళ్లోదిగి నాలుగు రోజులు తమ ఆతిథ్యం స్వీకరించమని బలవంతపెట్టేడు.

వాళ్లు కాదనలేక దిగేరు. 'అంతచిన్న ఊళ్లో చూడ్డానికి ఏముంది? ఈ నాలుగు రోజులు హాయిగా విశ్రాంతి తీసుకుంటాం' అని వృద్ధదంపతులు ఎటూ అంత తిరక్కపోయినా, ఆ ఇద్దరు అమ్మాయిలూ మాత్రం, ఊళ్లో చూడవలసిన ప్రదేశాలన్నీ సత్యంతో యథేచ్ఛగా, ఉత్సాహంగా వెళ్లి చూస్తున్నారు. ఒకటి రెండు తెలుగుసినిమాలకు కూడా వెళ్లేరు. ఇక ఇంట్లో ఉన్నప్పుడు కూడా సంగీతం, సాహిత్యం, లలితకళలు, ఆచార వ్యవహారాలు, అలాన్నీ ఒకరివి ఒకరు తెలుసుకుంటున్నారు. బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఆ ముసలి దంపతులు కూడా మధ్య మధ్య వాదనలలో పాలుపంచుకుంటున్నారు.

వాళ్లు మాట్లాడుకుంటున్నది బెంగాలీలోనో ఇంగ్లీషులోనో కావడంవల్ల సుందరమ్మకు ఏమీ బోధపడకపోయినా, వాళ్ల ఉత్సాహం, కలుపుగోరుతనం చూసి మెచ్చుకుంది. సుందరమ్మ చదువుకోకపోయినా చాలా విశాలభావాలు కలది. అంతే కాకుండా సత్యంవలన ఇదివరలో అనేకసార్లు ఆ బెంగాలీకుటుంబం మంచితనం గురించి విన్నదవడంవలన, వాళ్లను దగ్గర బంధువులకన్నా హెచ్చుగా ఆదరిస్తూంది. పనిపాటల్లో ఆ అమ్మాయిలు సహాయం చెయ్యబోయినా వద్దని వారించింది.

ఇక ఎటొచ్చీ వెంకట్రామయ్యగారికి మాత్రం ఇదంతా అసహ్యంగా ఉంది. ఆయన చాలా సంకుచితభావాలు కలవారే కాక ఒట్టి అనుమానం మనిషి. దానికితోడు పెళ్లి కావలసిన సత్యం, ఎదిగిన పరాయి అమ్మాయిలతో అంతచనువుగా తిరగడం ఆయనకు చాలాకష్టమనిపించింది. పైకిగట్టిగా ఏమీ అనలేక లోలోనే మరింత బాధపడిపోతున్నారు. అందుకే అతిథులతో తనకేమీ సంబంధంలేనట్లు ముభావంగా గడుపుతున్నారు.

ఆ సాయంత్రం ఒక్క వెంకట్రామయ్యగారు తప్ప మిగిలిన అందరూ కలిసి ఆ ఊరికి మూడుమైళ్ళ దూరంలోఉన్న శివాలయం చూడడానికి వెళ్ళేరు.

భావముక్తాలు

సెలయేటి జవరాలి
జలవేణి సరులలో
లలితగంధము లీను
కలువ పువ్వమ్మనై
మొలిచితేనో!

సింగొమ్మగుమురులో
కలకలార్భటితోడ
వలపు పాటలు పాడు
పులుగు చిన్నారినై
పుట్టితేనో!

ఆకాశవీథిలో
అభిరామ కాంతితో
ఆణిముత్తెము వంటి
అందాల చుక్కనై
అమరితేనో!

జలదమార్గమ్ములో
చలి వెల్లుదాపులో
మిలమిలా మెరిసేటి
తెలిమబ్బు తునకనై
నిలిచితేనో!

—వి. పురుషోత్తం

వెంకట్రామయ్యగారుఒంటరిగాకూర్చొని తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

అంతలో గోపాలంవచ్చి "ఏమిటోయ్ బావా! మనసత్యం రాత్రీ పగలు అనక ఎదిగిన ఆ ఇద్దరు బెంగాలీ అమ్మాయిలను వెంటబెట్టుకుని తెగ తిప్పేస్తున్నాడూ" అన్నాడు తన మామూలు హాస్యధోరణిలో.

'అవునోయ్ నేనూ తీవ్రంగా ఆలోచిస్తున్నా! మనకళ్ళముందే ఇంత నిర్భయంగా విచ్చలవిడిగా తిరుగుతూంటే ఇక ఆ కలకత్తాలో ఏం అఘోరిస్తున్నారో చూశావా ఏడిశావా?" అన్నారు బాధగా.

గోపాలం పైకి హాస్యధోరణిలో తేలిగ్గా మాట్లాడే రకంలా కనుపించినా చాలాలోతు గుండెమనిషి. దానికితోడు అఖండమైన తెలివితేటలు, లౌకికజ్ఞానం ఉన్నాయి. అందుకే అంతకుముందే సత్యంవలన ఆ బెంగాలీ కుటుంబంగురించి పూర్తిగా విన్నా, తనకేమీ తెలియనట్లు, తనకూ ఏదో అనుమానమున్నట్లు "అయితే ఇంకా వాళ్ళు ఎంతకాలం ఇక్కడ తిష్ఠవేస్తారు." అన్నాడు అమాయకంగా.

"ఈ శనివారందాకా. ఆతరవాత మద్రాసీ, మధుర, రామేశ్వరం వెళతారట. వాళ్ళతో తోకలా మనవాడూ తయారౌతున్నాడు."

"పోనీవెళ్ళనీ వాడికేం పాస్ ఉండనే ఉంది, వాళ్ళతోబాటే నాలుగూళ్లు తిరిగి వస్తాడు."

"ఎప్పుడు ఏంకాకేం తెలుసు అన్నట్లు నీకేం వెళ్లమంటావు. నామట్టుకు వీడివాలకం వ్యవహారం చూస్తూంటే, కొసకు మనకు దక్కకుండా పోతాడేమో అని భయంపట్టుకుంది" అంటూ ఆపైన కొడుకు విషయంలో తనకు ఇటీవల ఏర్పడిన అనుమానాలన్నీ బావమరిది చెవులో వేసేరు.

గోపాలం అంతా ఓపిగ్గా విని, ఆయన అన్నదానికల్లా ఔనంటూ, కొసకు "నిజమేనోయ్ బావా. మునుపటి రోజులుకావు. నువ్వు చెప్పినట్లు జాగ్రత్త పడవలసిందే! వాడురాగానే నావద్దకుపంపు. నేర్పుగా బుజ్జగించి వాడిచేతే విషయం వెళ్లకక్కిస్తా. నువ్వుమాత్రం తొందరపడి ఈ విషయంలో పలదిస అడిగేవో అంతా చెడిపోతుంది సుమీ" అని బావగారిని హెచ్చరించి బయటపడ్డాడు.

* * *

"ఏంమామయ్యా అర్జంటుగా రమ్మన్నావుట" అన్నాడు సత్యం ఆత్రుతగా గుమ్మంలో అడుగుపెడుతూనే.

"రా...రా...మేడమీదకు వెళ్ళి మాట్లాడుకుందాం" అని గోపాలం అతన్ని మేడమీదకు తీసుకువెళ్ళి "అట్నే మరేం లేదురా నువ్వు ఆ అమ్మాయిలతో మరీ చనువుగా తిరుగుతున్నావని మీ నాన్న నొచ్చుకుంటున్నాడు" అన్నాడు.

దాంతో సత్యానికి ఒళ్ళు మండింది. "అన్నీ తెలిసి ఉండికూడా నువ్వు ఇలా అంటే ఏం చెప్పేది!" అన్నాడు తీక్షణంగా.

"అబ్బ నాకు నమ్మకంలేక కాదురా. మీ నాన్నే తల్లకిందులై పోతున్నాడు"

"అయితే అవనీ, నాకేం! పాపం వాళ్లు వచ్చి రెండురోజులైందో లేదో అప్పుడే అవమానాలూ! అపనిందలూ! అసలు ఈ 'అనుమానం' అనే జబ్బున్న వ్యక్తులు అంతా ఇంతే! ఆఖరికి అన్నాచెల్లెలూ సరదాగా కలిసి తిరుగుతున్నా, ఏవేవో ఊహాగానాలతో చిలవలూ పలవలూ కల్పించి

★ శమంతకమణి కోసం ★

ప్రచారం చేస్తారు. ఛీ...ఛీ..." అన్నాడు కోపంగా.

"ఇంత స్వల్ప విషయానికి అంతబాధపడ తావెందుకురా? ఇంతకూ ఆ విశాఖపట్నం సంబంధంగురించి ఏం ఆలోచించావ్? నీ మనస్సులోనిమాట చెప్పాలిసుమా"

"నీదగ్గర దాపరిక మేముంది మామా. నేను ఆ అమ్మాయినితప్ప మరొకరిని వివాహం చేసుకోదలచుకో లేదు. ఇక తను అన్న దానికి కానీ తక్కువైతే నాన్నగారు ఆ సంబంధానికి ఒప్పుకోరు. వాళ్ళుఅంత ఎలాగూ ఇచ్చుకో లేరు. అందుకే తాడో పేడో తేల్చు కుందామనుకుంటున్నా. కాని ఏమీ పాలు పోవటం లేదు"

"అయితే నువ్వు ఇప్పుడు వాళ్ళతోపాటు మద్రాసు వెళ్తావా?"

"అవ్వే వాళ్ళు బలవంతి పెడుతున్నారు కాని, నాకు అసలు వెళ్ళాలనే లేదు"

"సరేఅయితే నీపెళ్ళి సమస్య గోళ్ళతో మీటేస్తా నాకేంఇస్తావు?"

"అది నువ్వనుకుంత తేలిక కాదు మావయ్యా"

"అబ్బ ఒక వేళ సాధించానే అనుకో"

"అంతకన్నానా! ఉభయపక్షాల అంగీకారంతో నువ్వీసమస్యను పరిష్కరించ గలిగితే నువ్వు ఏం అడిగినా ఇస్తా. అంతే కాక జీవితాంతం నీకు ఋణపడి ఉంటా."

"సరే నాకేమీ ఇవ్వక్కరలేదులే కాని నేను చెప్పినట్లు నువ్వు అంతా చెయ్యాలి"

'ఓ' అని సత్యం ఉత్సాహంగా అంగీకరించడంతో ఇద్దరూ చాలాసేపు ఏకాంతంలో మాట్లాడుకున్నారు.

* * *

ఎవరైతే తామే అతితెలివైన వాళ్ళమనే అహంభావంతో విర్రవీగుతూ ఉంటారో అలాంటివాళ్ళే తేలిగ్గా బుట్టలో పడతారు. ఎవరు ఉచితం. అనుచితం అన్న విచక్షణలేకుండా, మొండిపట్టుదలతో మూర్ఖంగా ప్రవర్తిస్తారో అలాంటివాళ్లనే, ఒక్కొక్కప్పుడు 'పరిస్థితులు' 'విధి' ఆ పట్టు వదిలి తలవంచుకు నేటట్లు చేస్తాయి. లేదా నిర్దాక్షిణ్యంగా నాశనంచేస్తాయి.

వెంకట్రామయ్యగారి విషయంలో సరిగ్గా అలాగే జరిగింది.

ఆ ఉదయం, అయినా, గోపాలం చాలా సేపు తర్జనభర్జనలు చేసినతరువాత ఒక నిర్ణయానికివచ్చి. సత్యాన్నిపిలిచి "నువ్వువాళ్ళతో ఇప్పట్లో వెళ్ళడానికి వీలుపడదు. రాజమండ్రి పెళ్ళిచూపులకు వెళ్ళాలి" అన్నారు. దాంతో సత్యం మండిపడుతూ, "ఈ పెళ్ళిచూపులకు అంతు అన్నదిలేదా? నాకు పెళ్ళీ ఒద్దు గిళ్ళీవద్దు" వాళ్లతో వెళ్లి తీరాలి" అన్నాడు.

తండ్రీకొడుకులమధ్య చాలాసేపు ఘర్షణ జరిగింది.

బావమరిదిని వెనకేసుకుని గోపాలం, మేనల్లుడికి నచ్చచెప్పడానికి ప్రయత్నించాడు. కాని సత్యం మొండిఎక్కి కూర్చున్నాడు.

ఇదివరల్లో తనముందు మాట్లాడడానికే జంకేకొడుకు, ఎదురుతిరిగి 'విశాలత్వం నాకేం' అన్న ధోరణిలో మాట్లాడే సరికి వెంకట్రామయ్యగారు తల్లకిందులయ్యారు. పాపం అప్పటికిగాని తనది మేకపోతు గాంభీర్యమని ఆయనగుర్తించలేదు.

అయినా ఇంకో కొస్తవింకంగా, "అయితే ఏ బెంగాలీ అమ్మాయినో చేసుకుంటానందూ" అన్నారు హేళనగా తనకొడుకులోని అక్కసు వెళ్లగక్కుతూ.

"ఆ...అవసరమనిపిస్తే నిక్షేపంలా చేసుకుంటా. ఏం తప్పా?" అని తండ్రిని నిలదీసి అడిగాడు.


దాంతో వెంకట్రామయ్యగారి కాళ్లూ చేతులూ చల్లబడ్డాయి. కొడుకును శాంత పరుద్దామని సుందరమ్మ ఎంత ప్రయత్నించినా వ్యర్థమైంది, పాపం! ఆ బెంగాలీ కుటుంబమంతా, తండ్రీకొడుకులమధ్య ఘర్షణ దేనికి జరుగుతూందో అర్థమవక సతమతమౌతున్నారు.

ఇంకా ఊరుకుని లాభంలేదని, గోపాలం, బావగారిని దూరంగా తీసుకువెళ్లి "ఇక ఉపేక్షించి లాభంలేదు. ముందు విశాఖపట్నం వైరుచేసి వాళ్లను పిలిపించి ముహూర్తం పెట్టించు. లేదా రేపు వాడు వాళ్లతో ఉడాయిస్తాడు. పాపిష్టి మనుష్య యౌవనం! ఆ తరువాత ఏంచేస్తాడో? ఏమౌతుందో? ఎవరికి తెలుసు?" అన్నాడు.

"ఆ సంబంధంమాత్రం ఇప్పుడు చేసుకుంటాడని నమ్మకమేమిటి? ఇంతకూ వాళ్లు ఐదు వేలు ఇవ్వ లేరుట."

"నీలాంటివాడే చమత్కారంలేని సంధి మంత్రం అన్నట్లు ముష్టిమూకు వేలకోపం నిక్షేపంలాంటి కొడుకుని కొకుండా చేసు

(62-వ పేజీ చూడండి)



వెలుగు

టి. దుర్గాసింగ్

మా బడికి పండుగ సెలవులిచ్చారు. ఆ రోజునే బస్సులో మా ఊరు బయలుదేరేను.

ఇలు చేరుకునేసరికి చెల్లాయి పద్మ, నేను రావడం చూచి "అమ్మా!-అన్నయ్య వస్తున్నాడే" అని కేకలువేస్తూ నా దగ్గరకు పరుగెత్తుకు వచ్చింది. నా చేతిలోవున్న సంచీ ఆమె కందించి చిరునవ్వుతో గుమ్మం ఎక్కాను.

అమ్మ లోపలినుండి వస్తూ, చెంబుతో నీళ్లు తెచ్చి అందించి "ఏరా నాయనా! అలా చిక్కిపోయావేమిటి—ఇంట్లో కులాసాగా వుందా?" అని అందరి తల్లుల మాదిరిగా ఆప్యాయంగా అడిగింది.

బాగున్నానని తలవూపేను. ఆమె నన్ను తదేకంగా చూస్తూ క్షణంలో కళ్ళలోకి నీళ్లు తెచ్చుకొని, చీరకొంగుతో తుడుచుకుంది. నాకీ సంఘటన క్రొత్తకాదు. ఊరు వస్తున్నప్పుడల్లా ఆమె అలాగే దుఃఖిస్తుంది. నా కాళ్లు చేతులు కడుక్కోడం అయిన తరువాత అంతా లోపలకు వెళ్ళేం. అమ్మ వసుండే వంటింట్లోకి వెళ్ళింది. పద్మ ఇంతట్లో ఎక్కడికి పోయిందో తెలియదు. బహుశా నేను తెచ్చిన మిఠాయి పని పడుతూ వుంటుంది.

కొంతసేపు విశ్రాంతి తీసుకోవాలని దగ్గరలోవున్న నులకమంచంమీద నడుం వాల్చేను. ఒక ఈగ 'గీయ్...' మంటూ రొద చేస్తూవుంటే 'ఎక్కడా?' అని నాలుగు గోడలూ పరికించి చూస్తూవున్నాను. గదికి ఒకమూల రెండు గోడలమధ్య ఒక సాలెపట్టు (గూడు) వుంది. అందులో ఒక ఈగ చిక్కుకొని గోల చేస్తూ వుంది. ఆహారం పడిందని అలసి సాలెపురుగు ఈగను సమీపించి దాన్ని తన విషపు దారముతో బంధిస్తూంది. నేను వెంటనే లేచి సాలెగూడును చెదరగొట్టేను. సాలెపురుగు పారిపోయింది. ఈగ ఎగిరిపోయింది. నేను మంచంమీద వాలిపోయేను.

నేనిప్పుడు చేసిన పని 'మంచిదా? కాదా?' అని చర్చించుకోసాగేను. ఒక ప్రాణి ఆపదలో వున్నప్పుడు రక్షించడం ధర్మం. అలాంటప్పుడు మరొక ప్రాణి బ్రతకడానికి కావలసిన ఆహారం చెడగొట్టటం పాపం కాదా? నా చిన్నబుర్రకు ఈ పెద్ద సమస్య ఎటూ తేలలేదు.

ఇంతట్లో "భోజనానికి లేవరా! మీ నాన్న సాయంత్రం వరకూ రారు" అంది మా అమ్మ వచ్చి.

నేను వంటింట్లోకి వచ్చి పీటమీద కూర్చున్నాను. పద్మ ఎక్కడనుండి వచ్చిందో, పరుగునవచ్చి నన్ను ఆనుకుంటూ కూర్చొని "నాకూ వడ్డించవే అమ్మా! అన్నయ్యా, నేనూ తింటాం," అంది ముద్దుగా.

అమ్మ వడ్డించింది విస్తట్లో. నేనూ, చెల్లాయి ఆరగించడానికి ఉపక్రమించేం.

"అన్నయ్యా! మరేం, లక్ష్మి వాళ్ళ నాన్నకూ, మనకూ మాటలు లేవు. తెలిసిందా? వాళ్ళెవరూ మనయింటికి రావడం లేదు. మనం పోవడం లేదు," అంది వున్నట్టుండి.

'ఏమి జరిగింది' అన్నట్లుగా అమ్మవైపు చూచేను. అమ్మ జరిగిందంతా చెప్పింది.

లక్ష్మి తండ్రి శంకరయ్యకూ, మా నాన్నకూ పొలాలు వైశాల్యం విషయంలో తగాదాలు వచ్చేయట, మా నాన్న కేసులో న్యాయం జరగలేదట. ఊళ్ళోని కొంతమంది పెద్దమనుష్యులు, చివరకు కరణంగారు కూడా శంకరయ్య పక్షమేనట. అందుకే నాన్న వాళ్ళమీద మండిపడుతున్నారట. ఇది అమ్మ చెప్పిన మాటల్లోని సారాంశం.

అంతా వింటూ అన్నం సహించక అక్కడనుండి లేచి వెళ్ళిపోయేను. అమ్మ ఏమీ అనలేదు. చూస్తూ వూరుకుంది. ఆమెకు నా మనస్తత్వం బాగా తెలుసు.

మళ్ళావచ్చి మంచంమీద నడుం వాల్చేను. అమ్మ చెప్పినదంతా తలచుకుంటూ, ఎటూ పాలుపోక దొర్లుతున్నాను. బయటకు పోవడానికి మనస్కరించలేదు. చూస్తూ వుండగానే సాయంత్రమయింది. అలాగే రాత్రి అయింది. నాన్న యింకా రాలేదు. చెల్లాయి నేనూ భోంచేశాం. లాంతరు ముందు కూర్చొని ఆ రోజు దినపత్రిక చూస్తూ వున్నాను.

"ఏరా! ఎప్పుడు రావడం? చదువుకుంటున్నావా? చదువుకో" అంటూ అడుగుతూండానే నాన్న లోపలకు వెళ్ళిపోయేరు. ఆయనను మా పాలేరు బాలయ్య మరిఇద్దరు ఎవరో లావుగా, బలంగా వున్నవారు అనుసరించేరు. పత్రిక చేతిలోనే వుంది, మనస్సుమట్టుకు అక్కడ లేదు.

గోడమీదబల్లి లాంతరు వెలుతురును చేరి,

★ వెలుగు ★

ఆనందంతో విహరిస్తున్న ఉసుళ్ళను, రెక్కల పురుగుల్ని పట్టుకొని భక్షిస్తూవుంది. లేచి బల్లిని బెదిరించేను. అది మాయమయింది లాంతర్ని కోపంతో ఆర్పేసేను దీనిమూలంగా నేకదా. పురుగులు ఇక్కడ చేరడం, బల్లి వాటిని తినడం జరిగిందని.

అలా లాంతరు ఆర్పేసి నిద్రపోదామని చివరి గదిలోకి వెళ్ళేను. గది తలుపులు వేసి వున్నాయ్. లోపలనుండి మెల్లగా మాటలు వినబడ్తూ వుంటే. ఏమిటో అని చెవిగోడకు నిక్కించి వింటున్నాను.

అది నాన్నగొంతుక "అదేం కుదరదు. వందరూపాయలు ఇప్పుడు ఇస్తాను. ఆపని జాగ్రత్తగా జరిపేరంటే మరో వంద. ఏమంటావ్ రంగడూ"

"చిత్తం బాబుగారూ"

"జాగ్రత్తగా జరగాలిసుమా! మనో కంటికి కనిపించకుండా..."

"మాస్టారుగా మాటిడాక ఎల్లుండి తెల్లారి కల్లా శంకరయ్య బూడిద మిగులుతుంది," అన్నాడు ఒకతను. "వాళ్ళ కుటుంబాన్ని మామతో సహా కాల్చేస్తాం" అన్నాడు మరొకడు.

నన్ను భయం ఆవరించింది. కాళ్ళు వణికేయి. నాన్నను యీ మహానీచకృత్యాన్నుండి వారించాలనుకున్నాను. కాని యిది సమయం కాదని వూరుకున్నా. అక్కడ మరి నిలవడం బాగుండదని మరోగదికి పోయి నిద్రపోవడానికి ప్రయత్నించేను. చాల సేపటికి నిద్రవచ్చింది. ఆ నిద్రలో ఒక చిన్న కల.

ఒక చక్కటికోలను. ఆకోలనులో రకరకాలైన కలువ పువ్వులున్నాయ్. నీళ్ళలో రంగురంగుల చేపలెన్నో ఎగిరెగిరిలో పలికిపోతూ ఎంతో హాయిగా ఆడుకుంటున్నాయి. వాటికేం తెలుసు, ఒడ్డున తమకోరకు కొంగ కాచుకు వుందని.

కోలను ఒడ్డున ఒక కొంగ నిలబడివుంది. అది చూడ్డానికి తెల్లగా అందంగా వుంది. అది చేపలను తినాలని వాళ్ల రాకకోరకు వేచివుంది. దానికేం తెలుసు, తనకోరకు పిట్టలవేటగాడు చెట్టువెనక వేచివున్నాడని.

అక్కడకు దగ్గర్లోనే పిట్టలవేటగాడొకడు పొంచివున్నాడు,

చెలాయి నన్నువచ్చి లేపడంతో కల అంతటితో ఆగిపోయింది 'ఈకల అర్థమేమిటి?' "తెల్లారిపోయిందిలే, నాన్న అప్పుడే బయటకు వెళ్లిపోయేడు కూడాను," అంది పద్మ.

లేచి కాలకృత్యాలు తీర్చుకొని, కాగితంలో ముఖ్యమైన కొన్ని విషయాలు వ్రాసి, సరాసరి శంకరయ్యగారింటికి తెగించిబయలు దేరేను.

బయట అరుగుమీద శంకరయ్య, ఆ వూళ్ళో పెద్దమనుష్యులుగా చెలామణి అవుతున్న వెంకట్రావు, కన్నయ్యా కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. మరి యిద్దరు పాలేర్లు నిలబడివున్నారు.

నేను రావడం చూచి "ఓహో! రాముంగాడి కొడుకు వస్తున్నాడు. తమతో పోట్లాడానికేమో!" అన్నాడు వెంకట్రావ్ వెటకారంగా. అందరూ నవ్వేరు.

"ఏడిసేను మూగవెధవ! ఆడేం చేస్తాడు," అన్నాడు కన్నయ్య. నేను వాళ్లదగ్గరగా పోయి శంకరయ్యకు నమస్కరించి. వ్రాసి తెచ్చిన కాగితాన్ని అందించేను. ఆయన గర్వంగా మీసాలు తిప్పుతూ. మరోకచేతో కాగితాన్ని అందుకొన్నాడు.

అందులో నేను ఇలా వ్రాశాను.

'శంకరయ్య మామగారికి నమస్కరించి చెప్పుచున్నది: మీరు ఎంతో సిరిసంపదా కలవారు, గౌరవనీయులు, కీర్తిపరులు, వూళ్ళో పెద్దమనిషిగా పరిగణించబడినవారు. అన్నింటికంటె మిన్నగా విద్యావంతులు. మీతో పోల్చుకుంటే మానాన్న ఎందులోనూ సరితూగడు.

నిజంగా విద్యావిహీనుడు మానాన్న. అహంకారం తప్ప ఆలోచనాశక్తి లేదు. పగతో ఎటువంటిపాపకృత్యానికైనా చేయడానికి వెనకాడడు.

మరి మీరు విద్యావంతులు. విజ్ఞానవంతులు. ఏదిన్యాయం? ఏది ధర్మం? అన్న పదాలకు అర్థం తెలిసినవారు. పెద్దలు మీరు, పిన్నవాడిని నేను. నేను మీకు హితవులు చెప్పదగిన వాడిని కాను. కాకపోయినా నేను మీకు ఒక మనవి చేస్తున్నాను.

ఈ రోజు రాత్రి మీ కుటుంబాన్నంతా నాశనం చేయడానికి సిద్ధమయ్యేడు నాన్న. మీరు రక్షించుకోండి నాన్నను మాకు దక్కించండి. రెండు కుటుంబాలు కలసి ఎప్పటివలె సుఖంగా వుండేటట్లు చేయండి. నాటివారికి ఆదర్శప్రాయులుకండి. ఇదే నా ప్రార్థన.

శంకరయ్యగారు కాగితం పూర్తిగా చదివి నట్టుంది. ఆయన కళ్ళు చెమ్మగిలేయి. చేతులు వణుకుతున్నాయి. నేను ఎందుకున్నామంచిదని ఆయన చేతిలో వున్న కాగితాన్ని లాక్కొని ముక్కముక్కలుగా చించి వేసేను.


ఆయన నావైపు ఆశ్చర్యంగా చూచి, అంతటిలో ఎంతో ఆనందంతో లేచివచ్చి నన్ను కౌగలించుకొని "నీవు సామాన్యుడివి కావురా! దేవాంతకుడివి! నాకు వెలుగు చూపేవే" అని కళ్ళు తుడుచుకొని "రా, లోపలికి పోదాం. కాఫీ త్రాగి వెడుదువు గాని" అంటూ నా భుజంమీద చేయివేసి లోనికి తీసుకుపోయేడు.

నాకు అమితమైన ఆనందం కలిగింది, ఇంత త్వరగా శంకరయ్య ఇలా మారిపోతాడని తలచకపోవడమే అందుకు కారణం.

పెద్దమనుష్యులు తెల్లపోయేరు, సమస్య తేలిక్క తేలిపోయినందుకు.

* * *

సెలవులన్నీ యిట్టే అయిపోయేయి. నేను మా 'మూగ—చెవిటి' బడికి ఆరోజున ఆనందంతో బయలుదేరేను. బస్సుదగ్గర మా నాన్న, చెలాయి పద్మ, మేనమామ శంకరయ్య, అత్త వీడ్కోలిచ్చారు. ★



"కాఫీకి తెలుగు చెబితేనే మా అమ్మాయి విస్తా!"

ఈ. ఎతిరాజ్, నాగార్జునసాగర్.

22



సమాజసేవకు ముప్ఫయి అయిదేళ్లుగా జీవితం అంకితంచేసిన సాధ్వీమణి, భారత దేశ మంత్రివర్గంలో మంత్రిత్వ గౌరవం పొందిన తొలి ముస్లిం మహిళ, 'మసూమా' అనే పదానికి అమాయకత్వం అనే అర్థం ఉన్నా — [illegible], ప్రతిభ పాటవాల మూర్తి, ఆకర్షణీయమైన విగ్రహమూర్తి, భాగ్యనగర సంస్కృతి ప్రసూనం శ్రీమతి మసూమా బేగం.

జననం 1902, షష్టిపూర్తి సమీపిస్తున్నా, సంఘసేవలో ఆమె చూపే ఉత్సాహము పడుచువారిలో కూడా కనిపించదు.

శ్రీమతి మసూమా బేగం తల్లి శ్రీమతి ఖదీజా బేగం, తొలి ముస్లిం పట్టభద్రురాలు. తండ్రి శ్రీ ఖదీవ్ జంగ్. వైద్యశాఖలో ఉప డైరెక్టరుగా పనిచేశారు. ఆమె భర్త శ్రీ॥ శ్రీ॥ డాక్టర్ హుసేన్ అలీఖాన్ ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఆంగ్ల భాషకు ఆచార్యపీఠము వహించి డా॥ బూర్గుల రామకృష్ణ రావుగంటి మేటికులకు గురువుగా గణన కెక్కారు. ఆమె సోదరులు శ్రీ అలీ యావర్ జంగ్ హైదరాబాద్ లో విద్యా మంత్రిగా వుండి, తరువాత ఈజిప్టు, యుగోస్లావియా లో భారత రాయబార పదవి నిర్వహించిన వారు. పరిపాలనా దక్షత ఆమెకు ఉగ్గుతో పెట్టినట్లు కనిపిస్తుంది. వారి వంశములో శ్రీ అకిల్ జంగ్ పి. డబ్ల్యు. డి. మంత్రిగాను, శ్రీ మెహ్దీయార్ జంగ్ విద్యా మంత్రిగాను, నవాబ్ జైన్ యార్ జంగ్ పి. డబ్ల్యు. డి. మంత్రిగాను పనిచేశారు. నిన్న మొన్నటిదాకా మంత్రి పదవిని నిర్వహించిన శ్రీ మెహ్దీ నవాజ్ జంగ్ కూడా ఆమెకు దగ్గర బంధువు.

1921 లోనే శ్రీమతి మసూమా బేగం విద్యా ప్రచారసంస్థ అంజుమాన్ కు అధ్యక్షురాలు అయ్యారు. 1927 లో అఖిల భారత మహిళా సంస్థకు హైదరాబాదులో శాఖను పెట్టి దానికి కార్యదర్శినిగా, అధ్యక్షురాలుగా వివిధహోదాల్లో సేవ చేశారు. అఖిల భారత మహిళాసభకు ఉపాధ్యక్షురాలుగా పనిచేశారు. అనేక సమాజసేవాసంస్థల్లో ఆమె ప్రధానపాత్రను వహించారు.

1952 లో హైదరాబాద్ లోని షాలిబండా నియోజకవర్గమునుంచి శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ ను, 1957 లో పథర్ ఘట్టీ నుంచి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అక్బర్ హుస్సేన్ ను ఓడించి, శాసనసభకు ఎన్నికయి, "కొండరాళ్లను, బండరాళ్ళను అవలీలగా తొలగించుకోగల ప్రజ్ఞ ఈమె సొమ్ము. ఈమె అబలకాదు, సబల" అనే ప్రశంస పొందారు. తెలంగాణా ప్రాంతీయసంఘానికి ఆమె ఉపాధ్యక్షురాలు. ఉస్మానియా విశ్వకళాపరిషత్ సెనేట్ లోనూ, ఆర్థిక స్థాయీ సంఘంలోనూ సభ్యురాలు. 1955 లో కొలంబోలో జరిగిన అంతర్జాతీయ మహిళా మిత్రమండలి సమావేశానికి భారతదేశంనుంచి వెళ్లిన పరిశీలక బృందానికి ఆమె నాయకత్వం వహించారు 1958 లో రష్యాకూడా వెళ్ళి వచ్చారు. 1959 లో మహిళామండలి సమాఖ్య సమావేశసందర్భములో భారతరాయబారవర్గానికి నాయకత్వం వహించారు. ప్రపంచములో ద్వేషమును, అసూయను, నిర్మూలించడానికి ఐక్యరాజ్య సమితి నియమించిన ఒక సంఘములో ఆమె సభ్యురాలు.

తెలుగు సంతకం చక్కగా చేయుస్తే, ఇప్పుడు తెలుగు నేర్వ శ్రద్ధ చూపిస్తున్నారు. ఆమెపాండిత్యము ఎంతవరకు వచ్చిందంటే "The paper will de laid on the table of the House" అంటే 'సభా వేదికపై కాగితాలు ఉంచబడుతాయి' అనడము సవ్యమైన అనువాదమా — సభా వేదిక అంటే అధ్యక్షులు కూర్చునే ఉన్నతస్థానము గాదా?" అని శంకను వెల్లడిచేశారు.

సంఘ సంక్షేమశాఖను శ్రీమతి మసూమా బేగం ఎంచి ప్రజ్ఞతో, ఉపజ్ఞతో, సమర్థతతో నిర్వహించగలరని ఆశించవచ్చు. ★

కథ కన్న కథ

అటుక తమాషా

(మొదటి బహుమతి రూ 10)

మావారు ఆవూరు ట్రాన్స్‌ఫరు అయిన కొత్తలో జరిగిన సంగతి. మేము దిగిన ఇంట్లో రెండో పోర్షనులో ఇంకో ఆఫీసరు గారు వుండేవారు. వాళ్ళకి ఒకే అబ్బాయి. పది నెలలవాడు. మేము వెళ్ళిన మరునాడు వాళ్ళ ఇంట్లోనుండి వాళ్ళ బాబు ఏడుపు గట్టిగా వినిపించి 15 నిముషాలలో గుక్కపట్టి ఏడవటం వినిపించింది. ఎందుకో అంత ఏడుస్తున్నాడని వాళ్ళ ఇంట్లోకి వెళ్ళాను. ఆవిడ ఎక్కడా కనబడలేదు. ఏడుస్తున్న పిల్లవాణ్ణి ఎత్తుకుని ఆవిణ్ణి పిలిచాను. పలకలేదు. అయిదు నిముషాల కొకసారి ఆయన లోపలికి చూడటం మొదలుపెట్టినారు. వాకిట్లో ఇంకో నలుగురు కూర్చుని మాట్లాడుకొంటున్నారు. నేను వంటింట్లోకి వెళ్ళి ఆవిడని గట్టిగా పిలిచాను. 'ఇక్కడున్నానండీ" అని పైనుండి వినిపించింది. తలెత్తి చూస్తే అటకమీద కూర్చుని వున్నారు భయం భయంగా. ఎల్లాగో కిందకి దింపించాను. అసలు సంగతేమని అడిగితే, తేలిన దేమంటే వాళ్ళ స్టోరురూము అటకపైన. అక్కడికి అత్తగారు ఎక్కి ఏమి కావాలన్నా తీసిస్తారుట. ఆవిడ అప్పుడు ఇంట్లో లేరు. ఎవరో వస్తే కాఫీ కావలన్నారుట. అగ్గిపెట్టె అయిపోతే దానికోసం ఎక్కిందిట. దిగడానికి భయంవేసి దానిమీద ముడుచుకుని కూర్చున్నారుట హడిలిపోతూను. ఆయనేమో కాఫీ తెస్తోందని మాటి మాటికి ఇంట్లోకి చూస్తున్నారుట. పిల్లవాడేమో గుక్కపట్టి ఏడుస్తున్నాడుట. నాకు అటక ఎక్కడ చూసినా ఈ సంగతే జ్ఞాపకం వస్తూ వుంటుంది.

డా॥ లీలావతి, కదిరి.

గాడిదల మంద

(రెండవ బహుమతి రూ 5)

దసరా సెలవుల్లో మా స్నేహితుల మంతా ఒకరోజు సాయంకాలము అలవాటుగా షికారుకు బయలుదేరాము. మాలో హాస్యగాడు, తెలివైనవాడు ఒకడు ఉన్నాడు. మేము కబుర్లు చెప్పుకుంటూ, నవ్వుకుంటూ నడుస్తున్నాము.

అంతలో అతని స్నేహితుడు ఒకడు కనబడి అతనిని పిలిచాడు. మేము మామూలుగా నడుస్తూనే ఉన్నాము. అతను ఆవచ్చిన వానితో మాట్లాడి అతనిని పంపించే సరికి కొంత వెనుకపడ్డాడు. అందుచేత అతను పరుగెత్తుకొని వచ్చి మాలో చేరాడు. అప్పుడు నేను "అది ఏమిట్రా అలా గాడిదలా పరుగెత్తావు?" అంటే "సరేలే కనుకనే మందలో, చేరాను" అన్నాడు.

ఆమాట విని మేమందరము సిగ్గుపడ్డాము. అప్పుడు ఇంకొకడు "ఇది ఎక్కడ సంపాదించావురా?" అంటే "ఒకసారి తిమ్మన మహాకవి తన మిత్రులతో వెడుతుండగా ఇలాగే జరిగింది. అప్పుడతను 'మందలో చేరాను' అని అన్నాడు. అదే నేనూ అన్నాను." అని అన్నాడు.

"స్వామి" తణుకు.

పెళ్ళి చూపులు

(రెండవ బహుమతి రూ 5)

ఒకరోజు మా అమ్మా, నాన్నగారూ మా అక్కయ్య పెళ్ళి విషయం చర్చించుకుంటున్నారు. "అందం మాత్రం చూస్తే చాలదు! తక్కినవన్నీ బాగుండద్దూ?" అంది మా అమ్మ మాటల సందర్భంలో. "మరే అందుకే కదూ! నన్ను రెండు సార్లు చూసుకుని మరీ చేసుకున్నావ్?" అన్నారు మా నాన్నగారు వెక్కిరింపుగా నవ్వుతూ. "అదేమి"టని నేను గుచ్చి గుచ్చి అడగ్గా మా అమ్మ ఇలా చెప్పింది:

"మీ నాన్నగారు మొదటిసారి పెళ్ళి చూపులకు వచ్చినప్పుడు నేను సిగ్గుపడ తలెత్తి చూడలేదు. తీరా ముహూర్తం నిశ్చయమైందని తెలియగానే నేను తాతగారి (మా అమ్మ నాన్నగారు) దగ్గరకు వెళ్ళి ఆరోజున-అంటే పెళ్ళి చూపుల రోజున, పెళ్ళికొడుకుని చూడలేదనీ, మళ్ళీ చూడాలనీ చెప్పాను. ఇది విన్న తాతగారు కోపంతో మండిపడినా, తప్పని సరి కనుక నన్నే ఏలూరు తీసుకెళ్ళి, మీ నాన్నగార్ని మళ్ళీ చూపించారు. అది జరిగిన సంగతి" అంటూ ముగించింది మా అమ్మ నవ్వుతూ.

వి. రోహిణీకుమారి, గుంటూరు.

* * *

"నీకు అనుభవం చాలదు"

(రెండవబహుమతి రూ. 5)

ఇది ఏడారేండ్లనాటి సంఘటన కాని, నాకు ఇప్పటికీ రైలు ఎక్కేటప్పటికి జ్ఞాపకం రాకమానదు. నేను బొంబాయి నుంచి, మద్రాసు నా పరీక్షకొరకు బయలుదేరాను. రైలింక ఐదునిమిషాలకు కదులుతుందనగా అదరా బాదరా సామానుతో రైలెక్కాను. తలతిప్పి చూచేప్పటికి, అప్పటికే ఒకఆవిడ పక్క పరచుకొని పేపరు చదువుకుంటూ కూర్చుంది. ఇద్దరం మద్రాసు వెళ్ళేవాళ్ళమే కనుక సరదాగా కబుర్లలోకి దిగాం.

తెల్లవారిన దగ్గరనుండి, ఆవిడ ఎందుకో అస్తమాను బాత్ రూమ్‌లోనికి వెళ్ళి వస్తోంది. నాకు మనస్సులో కంగారు పుట్టింది. "ఏమండీ అలా ఉన్నారు ఒంట్లో బాగు లేదా" అన్నదానికి ఆమె "అవునమ్మా. భరించలేని వికారంగా ఉన్నది. ఇప్పటికి నాలుగు వాంతులు చేసుకున్నాను. ఏమో ఎందుకో దింపుతుందో. కారణం తెలియలేదు" అంది. "ఒక స్పెన్సరు సోడా తాగండి" అన్నాను. తెచ్చి ఇప్పించాను. పక్క స్టేషనులో రైలుదిగి ఆవిడ వద్దంటూన్నా గార్డుదగ్గరకువెళ్ళి అన్నీ వివరించాను. వచ్చేస్టేషనులో వచ్చిచూచి మందు ఇస్తానన్నాడు. రెండు, మూడు స్టేషనులు వెళ్ళిపోయాయి కాని రాలేదు. నేనే మళ్ళీ వెళ్ళాను. గార్డు కొంచెము వయస్సుమీరిన మనిషి. ఒకసారి తన కళ్ళద్దాలలోంచి నన్ను ఎగాదిగా చూచి, 'వయస్సెంత ఉంటుంది" అన్నాడు. "మిడిలేజి" అన్నాను. దాంతో ఒకనవ్వు నవ్వి "నీకు అనుభవం చాలదమ్మ. నేను పెండ్లి అయినవాడిని. పిల్లలున్నారు, మరేం ఫరవాలేదు ఒక్కసోడా తాగించు. కొంచెం రిలీఫ్‌గా ఉంటుంది. పాపం, నువ్వు పెళ్ళికానిపిల్లవి. నీకేం తెలుస్తుంది," అని నవ్వాడు. అప్పటికి కాని నాకు ఏమీ తట్టలేదు. నా తెలివి తక్కువకు సిగ్గుపడి, కిక్కురుమనకుండా వెనక్కి వచ్చి వేస్తూ, ఎందుకైనా మంచిదని స్టేషనులో బేల్ వానిదగ్గర ఒక నిమ్మకాయ బద్ద పుచ్చుకొని కంపార్టుమెంటు ఎక్కాను. ఆమెకు నిమ్మకాయబద్ద ఇచ్చి "నాలికమీద అయిదారుచుక్కలు పిండుకొండి. వికారం పోతుంది. అని చెప్పాను. భగవంతుని దయవల్లా, నా నిమ్మకాయవల్లా, కొంతసేపటికి ఆమె, మామూలుగా పడుకుంది. సాయంత్రానికి మద్రాసు వచ్చివేశాం. నేను దిగి సామానంతా దింపించుకొని, ఆమెకో వస్తానంటూ, కంపార్టుమెంటుడోర చేత్తో పట్టుకున్నాను. అనుకోకుండా అక్కడనే ఉన్న, రిజర్వేషను కార్డుమీద నా దృష్టి పడింది దానిమీద. మిస్ పద్మజరావు అని ఉంది.

ఇవటూరి అనసూయాశంకర్,
హైదరాబాదు.

హరివంశము

హారీత శివశర్మ

హా అంభోనిధి చొచ్చాడు. శంభుడు తుషారాద్రి పైకి ఎగబ్రాకాడు. ఉద్యన్మకరందగుర్భిన సమగ్రమైన ఉత్ఫుల్ల పంకజగర్భంలో దూరి పంకజాసనుడు దాక్కున్నాడు. ఎందుకోసం ఈ దేవుళ్ళంత ఇట్లా చేశారో, ఆసంవత్సరం వ్రేపల్లెమీదకు దాడి వచ్చిన గ్రీష్మతాపాన్ని అనుభవించిన వారికి గాని అర్థంకాలేదు. అంతకుముందు నడచిన వసంతంలో వ్రేపల్లె ఎంతో శోభాయమానంగా వుంది. గోపాంగనలు చెవులలో తలలలో మల్లెపూవులు పెట్టుకున్నారు. వాసంతీకుసుమాలను అవతంసాలలో ధరించారు. సీమంతసీమలను శ్రీసంపన్నాలైన పాటలీపుష్పాలతో కైసేసుకున్నారు. ఆ తర్వాత గ్రీష్మం ఇంతక్రూరుడుగా వచ్చి వ్రేపల్లెలో పుష్పసామగ్ర్యన్నీ మాడ్చివేస్తుందని వారికి అప్పుడు తెలియలేదు.

ఆ గడిచిన వసంతం వ్రేతబాలకులకు కూడా మహోత్సవదాయకంగా గడిచిపోయింది. చిలుకతూకట్లు తూగాడగా, చల్దిచిక్కాలు కట్టుకొని, పిల్లగోలలు ధరించి, కిర్రుచెప్పులు తొడుక్కొని, సన్నని నల్లని గోచీలు పెట్టుకొని, చేరువ పొలాల్లోకి పశువులను మేతకోసం తోలుకుపోయారు. యశోద చూస్తూవుండగా రోహిణికూడా రామకృష్ణులను తక్కటి పిల్లవదారకులలాగానే అలంకరించి పొలాలకు పంపించింది. అక్కడ వాళ్ళు చేసిన అల్లరులే అల్లరులు; చెట్లు ఎక్కడం; కోతికొమ్మచ్చులాడటం; వేణువుతో పాటలు పాడటం; తోడేళ్ళను తోలడం; కూతలు వేయడం; తేనెపట్టులను చెల్లాచెదురు చేయడం; తేనెనుపిండి తోటిగోపకులకు పోయడం; మధురభక్తముచే కళులారగించడం; ఇట్లా సకలమనోజ్ఞ ఖేలనరసంలో ఆ వసంతం అంతా బాలయాదవులు తేలియాడారు. ఊరివారికి రామకృష్ణుల గోలతగ్గింది. వారి ఆటలు చూచి గోపవృద్ధులు చాలా సంతోషించారు. ఆ సంతోషాన్నంతా భస్మంచేస్తూ ఈ గ్రీష్మం చనుదెంచింది.

అంతటి ఆనందదాయకమైన వసంతాన్ని ఇంతటి కటిదమైన గ్రీష్మం గ్రసిస్తుందని ఎవ్వరనుకున్నారు? ఘర్మసమయభారం అసంభావ్యమై మనుష్యులను ఇంకిస్తుందని, నదులను ఇగిర్చివేస్తుందని, చెట్లను మోడులనుచేస్తుందని, నేలలను పగుళ్ళు పగుస్తుందని, సర్వస్థావరజంగమాత్మకజీవలోకాన్ని అసహ్యమైన తాపంలో ముంచివేస్తుందని ఎవరు అనుకున్నారు? ఆ గ్రీష్మంయొక్క తాపోద్ధతి ఎవరికీ సహించరానిదిగా వుంది. సప్తసముద్రలను త్రాగి త్రాగి, తాపం ఆపలేక బడబాగ్ని వ్రేపల్లెమీదకు దండు ఎత్తి వచ్చినట్లు వుంది. పరమశివుడు కాలకూటవిషాగ్నిని కంఠమందు ధరించాడే గాని, ఆయన తలమీద గంగకు, జటాభారంలోని చంద్రరేఖకు, ఆ తాపం కొలదిని అపహం చేతకాకపోయినందువల్ల, ఆగరళాగ్నిని లోకశివంకరుడైన శంకరుడు క్రక్కివేయగా, అది వ్రేపల్లెమీదకు ఎత్తివచ్చినట్లు వుంది. ప్రళయవేళలో పుట్టిన అగ్నిని బ్రహ్మదేవుడు మింగివేస్తాడని వినడమేగాని, ఇప్పుడు ఆ అగ్నిని ఆయన నోటపట్టలేక, తబ్బిబ్బుకాగా, ఆ అగ్ని వ్రేపల్లెమీదకు విజృంభించి వస్తున్నట్లు గ్రీష్మం మండిపోయింది. ప్రపంచస్థితికి మూలకారణభూత సర్వతత్త్వాలను పమయించి అగ్నితత్త్వం ఒక్కటే పెక్కువ పెరిగి వికృతంతో అక్కటికం లేనిదై గోకులంమీద విరుచుకుపడుతోందా అన్నట్లు సర్వగోపాలకబృందారకలోకము ఆ వేసగికాకలకు తాళుకోలేక భయంపడిపోయింది. బాలయాదవులకు పూర్వం వృద్ధయాదవులు చేసి ఇచ్చిన వేణువులే గాని క్రొత్తవేణువు అంటూ సృష్టి అయ్యే వీలు లేకుండా, అరణ్యాలలో దావాగ్నులు రగిలి వేణువనాలన్నీ తగులబడిపోయినాయి. చెట్లు నాశనమైనాయి. కృష్ణుడికి వేణువు అంటే ప్రాణప్రదం; బలరాముడికి నాగలి వుంటే ఇంకోటి ఏది అక్కరలేదు; ఈ వేసగి కాకలు పాతకొత్తవేణువులు లభించే ఆశ, కొత్త నాగలిదొరికే ఆశ, వారిలో లుప్తమైపోయింది.

ఆ వచ్చిన గ్రీష్మం తను ఒక్కటే రాలేదు. ఆ చివినుండి ఈ చివిదాకా కొసేకృష్ణప్రభంజనాలను వెంటబెట్టుకు



★ హరివంశం ★

వచ్చింది. అనిలానికి, అనలానికి వున్న సహవాసం అంటే ఏమిటో అప్పుడుగాని వ్రేపల్లెజనులకు అర్థం కాలేదు. ఎక్కడ చూచినా నీళ్ళు దొరక్కపోవడంచేత ఆ గ్రీష్మతపం రగిల్చిన దావాగ్నులలో తగులబడి విరళాలై వనాలు బయళ్లుగా ఏర్పడి, ఆ బయళ్ళలో ఎత్తుగా జ్వలితారణ్యక ధూమశిఖిశిఖాపంక్తి తటిల్లతలై మెరయగా, పొగలు మేఘాకృతులు కాగా, దిశాంతలలో ఎండమావులు ప్రబ్బగా, ఆ పూర్ణజలభ్రాంతిని కల్పించగా, వ్రేతలు, గోపికలు, ఆశపడి ముందుకుపోయి, నీళ్లుఅందక, ఆశవిరిగి, హతాశులై, దప్పిపడిన నోళ్ళతో, కష్టపడిన శరీరాలతో, చెప్పరాని బాధలకు తమ్ముతాము అప్పగించుకొని, తిప్పలుపడ్డారు. ఇండ్లలో వుండిచూస్తే, దూరంగాకన్పిస్తున్న ధూపదోహలము లైన మేఘమాలికలు కన్పించి, వ్రేతలలో వర్షాగమభ్రాంతిని కల్పిస్తున్నవిగాని, అదిభ్రాంతి అని తేలగానే వాళ్ళు తిరిగి దుఃఖాక్రాంతులవుతున్నారు. గ్రీష్మరాజుయొక్క ప్రతాపం భిన్నప్రకారాలుగా ఆకారాలుదాల్చి విక్రాంతిని పొందుతున్నందువల్ల వాళ్లు ఆక్రాంతులై ఆక్రోశిస్తున్నారు.

ఆ గ్రీష్మంలో పగళ్లు పగళ్లుగా లేవు. రాత్రులు రాత్రులుగా లేవు. అహోరాత్రం ఏకగ్రీష్మంగా సాగిపోతున్నది. సూర్యుడికి లోకసాక్షి అని, లోకరక్షకుడని. దుర్గసదమనుడని వున్న పేర్లన్నీ పట్టిపోయినాయి. అతని వేయికిరణాలు కొరకంచులై వ్రేపల్లెను వేగించాయి. వ్రేపల్లెను వ్రేపల్లె తప్తాంబరీషంలాగా క్రాగిపోయింది. సూర్యునికిరణాలు కంటికి అగుపించని తక్షకజాతి సర్పాలాగా వచ్చి తమ్ముకరచినట్లే వ్రేతలు బాధపడ్డారు. లేకపోతే చల్లని రాత్రులలోకూడా శరీరాలు అంతగా తాపాన్ని చెందవలసిన అవసరం వారికి కన్పించలేదు. సూర్యుని కిరణాలలో ప్రాణశక్తికి, జీవశక్తికి బదులు, ఇప్పుడు దుర్విషహమైన విషశక్తి ఏదో విజృంభిస్తున్నట్లు వుంది. లేకపోతే వ్రజస్థాన సమీపారణ్యాలు బయళ్లు కావలసిన అవసరంలేదు. పచ్చనిఆకు మాడిపోవలసిన గతిలేదు. గడ్డిభూములు పురుగుపట్టినట్లు తుడిచిపెట్టుకు పోవలసిన అవసరంరాదు. ఆంపొదుగులు ప్రిదిలిపోవలసిన తీరువిర్పడదు. యమునలో నీళ్లువున్నా, అవి సలసల క్రాగిపోతున్నాయి. పశువులకు నీరుసంగతి ఎవరు ఆలోచించారు? మనుష్యులకే నీరుదొరకడంలేదు. పశువులకు మేతలేదు. మనుష్యులకు తిండలేదు. మగవాళ్లు కట్టెలుకట్టుకుపోయి మధురలో అమ్మి నాల్గు డబ్బులుతెస్తేకద్దు; లేకపోతేలేదు. వేసంగి విక్రమిస్తున్నకొద్ది పరిస్థితి మరీ అసహ్యమైపోతోంది. అయినా అచోటు విడిచిపోదమన్న బుద్ధి పెద్దవాళ్ళకు కల్గడంలేదు. వాళ్ళకు వ్రజస్థానంమీద అంత మక్కువ పేరుకుపోయింది. మచ్చిక పేర్మిచేత అపట్టును వాళ్లు వదలిపెట్టలేకుండా వున్నారు. ఎవరికి ఏమి చెయ్యాలో తోచడంలేదు.

ఒకరోజున కృష్ణుడు, బలరామునితో ఈ విషయం ఆలోచన చేశాడు. ఈ ముదుసళ్ళ వర్తనం శ్రీకృష్ణుడికి ఎంతమాత్రం నచ్చలేదు. అసలు ఇంతకాలం ఒక్కచోట వుండటమే అతనికి వెగటుగా

వుంది. అందుచేత బలరాముతో ఏకాంతంలో శ్రీకృష్ణుడు ఇట్లా వాదన చేశాడు: "బలదేవా! మనం పుట్టి బుద్ధి ఎరిగింది మొదలు ఇక్కడే నివాసంగా మనవాళ్ళు వుంటున్నారు. పెద్దకాలం ఒక్క చోట వుండటం ప్రకృతికి ప్రశస్తం కాదంటారు. ఇక మనవాళ్లు ఇంకో చోటికి కదలడం మంచిది. ఈ వేసంగి చూస్తే అంతభీకరంగా మాడ్చివేస్తోంది పశువులు నశిస్తున్నాయి. అయినా మన ముదుసళ్లకు కనువిప్పు కల్గడంలేదు. ఇక ఇక్కడ నివసించడం దుఃఖావహమే గాని సుఖావహం ఎంతమాత్రం కాదు. అడవుల వంక చూస్తామా అవి అనగీతాలై నాశనం అయిపోయినాయి. తృణకాపాలు క్షీణాలయినాయి గోపకులు మధితపాదపుల జీవనం వెళ్ళబుచ్చవలసివస్తోంది. వనాలు ఆకొలని కొలాలుగా తయారైనాయి. గోవాటాలు కూడా పరివృత్తి గర్గలనిర్గళితాలై చెడిపోతున్నాయి. ఇక్కడి అరణ్యాలు అలోప్యదకాలు. అల్పకతుములు, నిరాశ్రయాలు అయి చెడిపోయినాయి విశ్రామ స్థలాలు కన్పించక వ్రేతలు అలమటిస్తున్నారు. చెట్లు అకర్మణ్యాలై నిరానందాలు, నిరాస్వాదాలూ, నిష్ప్రయోజనాలూ, నిర్వాహంగాలూ, నిర్వ్యంజనాలు, శూన్యాలు అయి ఉత్పాదనమాత్రయోగ్యాలుగా వున్నాయి. ఆ చెట్లు కొట్టుకొని తప్ప ఇంకోవిధంగా బ్రతుకు గడిచేట్లు లేదు. శైలాలకు భూషణం ఘోషం, ఘోషాలకు భూషణం వనం; వనాలకు భూషణాలు గోవులు; ఆ గోవులు ఇక్కడ ఇప్పుడు నిరాశ్రయాలై అల్లాడిపోతున్నాయి. ఇంకోవనం చూసుకోవడం కంటె ఇప్పుడు ఇంకో మార్గం లేదు. అదీగాక వ్రజస్థానీయులకు ఒక్క ఊరేమిటి? ఒక ఇల్లేమిటి? వాళ్లు చక్రచారణులుగా తిరగడమే పద్ధతి. వారికి ఒక నికేతనం అంటూ వుంటుందని ఎక్కడ విన్నాం? కాబట్టి ఇక్కడినుంచి మనవాళ్లను లేవదీయక తప్పదు. ఇక్కడ సుఖం లేదు; ఆనందం లేదు; సంపత్తు లేదు."

బలరాముడు కృష్ణుడు చెప్పిన మాటలన్నీ విన్నాడు. అతనికి కూడా ఆమాటలు నిజమే ననిపించాయి. అయితే ఈస్థానాన్ని వదిలితే, ఇంకో స్థానం. యోగ్యమైంది, ఎక్కడవుంది? అసలు ఈ ముగుసళ్లను కదలేయడం ఎట్లా? ఆలోచనలు బలదేవునికి ఈ తెగలేదు. "నీవు చెప్పినదంతా నిజమే. కాని మార్గాంతరం ఏమిటి?" అని బలదేవుడు శ్రీకృష్ణుణ్ణి ప్రశ్నించాడు.

కృష్ణుడు తను అన్నీ ఆలోచించే ఈ మాటలు చెబుతున్నానన్నాడు. "బలదేవా! నువ్వు బృందావనం అంటూ ఒకవనం వున్నదన్నమాటే వినలేదా?" అని అడిగాడు. "ఆ వనం రమ్యమైందని, పర్యాప్తమైందని తృణసంస్తరం అయిందని మనవాళ్ళు అనుకుంటూ వుండగా ఎప్పుడూ వినలేదా?" అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్నలకు బలరాముడు ఏమి ప్రత్యుత్తరం చెబుతాడో చూద్దామని కూడా కృష్ణుడు ఆగలేదు. బృందావనాన్ని గూర్చి తాను విన్నవన్నీ అన్నకు తెలియజేస్తూ ఇట్లా అన్నాడు: "రామా! ఆవనం సాధువృక్షఫలోదకం; వనం అనేదానికి వుండవలసిన లక్షణాలన్నీ దానికి వున్నాయి. ఈ మాటలు మనవాళ్లు ఎప్పుడూ చెప్పుకుంటూనే వుంటారు. అక్కడ కదంబవృక్షాలు ఎక్కువగా వుంటాయిట; నల్లకానుగలు గుములుగా వుంటాయిట; ఈ వ్రజస్థానం వున్నట్లే అది కూడా యమునాతీరంలోనే వుందిట; అది సర్వఋతునిలయం అని, స్నిగ్ధశీతానిలవనం అని చెప్పుకుంటారు. గోపికలు అక్కడ సుఖంగా సంచరించవచ్చు. మనం హాయిగా ఆడుకోవచ్చు; అక్కడ గోవర్ధన పర్వతం వుందిట; దీర్ఘశిఖరాలతో ఆ పర్వతం నందనంలో మందరంలాగా అందంగా వుంటుందని కొందరు వ్రేతలు చెప్పుకుంటూవుంటే విన్నాను. ఇవన్నీ ఏమిటి గాని బలదేవా! అక్కడ ఒక చెట్టు వుందిట, భాండీరం; భాండీరం దాని పేరనుకో, అది మర్రిచెట్టు; దాని కొమ్మలు ఏమనుకున్నావు అట్లా దిక్కుల్ని అంగలుకుంటూ వుంటాయిట; దాని వైశాల్యం ఒక యోజనం అంటున్నారు. నువ్వు నమ్ము నమ్మకపో అన్నయ్యా! అది ఆకాశంలో నీలమేఘం అన్నట్లు వుంటుంది. ఇంకా అక్కడ చాలా వున్నాయిలే! కాళింది అనే మడుగు; రకరకాల పూలచెట్లు! చెట్టునిండా పూలు; పూలమీంచి చల్లని గాలులు; ఆ గాలులలో తేలలువూచే పచ్చికబయళ్ళు; బయళ్లలో ఆవులకు కావలసినంత మేత; పంటలకు మంచి నేలలు. ఒకటేమిటి? అసలు బృందావనం వంటి వనంలేదు; గోవర్ధనం వంటి పర్వతంలేదు, భాండీరం వంటి చెట్టులేదు. కాళిందివంటి మడుగులేదు. ఈ మాటలన్నీ ఈ ముగసళ్లు అనుకునేవే. కాని అక్కడికి కదలరు. నేను వీళ్లను కదులుస్తా చూడు."

"ఎట్లా కదులుస్తావురా! మనం పిల్లవాళ్ళం కదా! మాట మనం చెబితే వింటారా? అదీగాక నందగోపయ్య అమ్మతో యశోదమ్మతో రహస్యంగా బృందావనాన్ని గురించి గుసగుసలాడుతూ వుంటే ఒకరోజున విన్నాను. ఆమాటలు వింటే నాకు భయం వెయ్యలేదనుకో! గోపయ్యకు రాక్షసులంటే భయంరా! అదె చెబుతున్నాడు. అక్కడ కేశి అనే రాక్షసుడు వున్నాట్ట; ఆయనకు ఆ సంగతి ఎవరో చెప్పారట; అందుకే అక్కడకు కదలడం అంటే ఆయనకు భయంగా వుందని అమ్మతో అన్నాడు."

కృష్ణుడు బలరాముణ్ణి చూచి అదో విచిత్రంగా నవ్వాడు. ఎట్లా కదులుస్తానో చూస్తావుగా అన్న అర్థం అందులో వుంది. అంతేకాదు. బలరాముడికి అందులో అంతకన్నా ఎక్కువ అయిన అర్థం ఏదో గోచరించినట్లు వుంది. ఆ నవ్వు చూచినంతలో అతని ముఖంలో విచిత్రమైన దివ్యమైన మార్పు వచ్చింది. కృష్ణుడికి అసాధ్యమైంది ఏదీ లేదనే భావం అతనిముఖంలో అప్పుడు కొట్టవచ్చినట్లు ఏర్పడింది. ఆ తర్వాత ఆ కృష్ణుడు ఏమిచేశాడో వ్రేపల్లె పల్లీయులు తెలియరాకుండా అనుభవించారు. వ్రేపల్లె సమీప దేశాలలో ఎక్కడచూచినా తోడేళ్ళబాధ ఎక్కువైపోయింది. అసలే కాలం అకాలంగా వుంది. ఇందులో ఈబాధ యేమిటో వారికి అర్థం కాలేదు. ఎక్కడచూచినా రక్తమాంసవసాసిక్తులైన తోడేళ్లు రెచ్చిపోతున్నాయి. అన్ని తోడేళ్లు ఎక్కడినుంచి వచ్చాయో అర్థంకాక జనం బాధపడ్డారు. వాటివల్ల వ్రేపల్లెకు ఎన్నరాని పీడ పట్టినట్టుగా వుంది. ఆతోడేళ్లు తోడేళ్లుగా లేవు. సింహాలో, పిశాచాలో, అన్నట్లు వున్నాయి. గోపాలగోకులగోవత్స భయంకరంగా ప్రదీప్తాకృతులై అవి మందలో అంతటా విజృంభిస్తున్నాయి. వాటిని చంపుదామా అంటే వీలులేకుండా వుంది. అవి పదులుగా, ఏబదులుగా, వందలుగా గుములుకట్టుకొని కాని తిరగడంలేదు. వ్రేతలకు వాటిని తాడడానికి ఎపం కన్పించడం లేదు. ఆవు తప్పిపోయిందంటే అది ఏ తోడేలు పాలనో పడిందనే అర్థం. కావళ్ళు వేసుకొని బయటి మనుషులు ఎక్కడికన్నా పోదామా అంటే భయం; ఆ వాళ్ళు అట్లా నీళ్లదొరుకుతాయేమో నని యమునవైపుకు పోవడమేగాని తిరిగిరావడం అరుదు, అందుచేత ఎవ్వరూ ఇళ్ళు కదలడం లేదు.

వ్రేపల్లెలో ఒక ఆంబోతువుంది. అది పెద్దపర్వతంఅంత వుంటుంది. పులులకు దాన్ని చూస్తే హడలు. సింహాలు దాని రంకెవినగానే పారిపోతాయి. అటువంటి ఆంబోతు ఒక రోజున కన్పించలేదు. ఆ తరువాత వ్రేపల్లెకు అనతిదూరంలో ఆకాశంలో రాబందులు ఆడాయి. అందరికీ ఆంబోతు ఏమైందో అర్థమైంది.

క్రమంగా దినం దినం ఒక గండంగా తయారైపోయింది. తోడేళ్లకు ఇప్పుడు ఇది రాత్రి అనిలేదు; ఇది పగలని లేదు. మరి ఇప్పుడు రాత్రివేళల్లో పులుల బొబ్బరింపులు; సింహాల గర్జనలు; వ్రేపల్లె యావత్తూ నరకకూపం అన్నట్లుగా వుంది. గోరుచుట్టు మీద రోకటిపోటులాగా, వీటి అన్నింటితోడు ఎక్కడినుంచి వచ్చిపడ్డారో వ్రేపల్లెమీదకు మహాగహోలయినవరాహాలు వచ్చిపడ్డాయి. వీధుల్లో క్రోడాడాయి. గోపప్రవరులకు వ్రజస్థానంలో నివాసం పరమ అసహ్యమైపోయింది. రాత్రి వేళల్లో పశువులకే కాదు— పసిపిల్లలను రక్షించుకోవడం కూడా కష్టమైపోతోంది. ఏ రాత్రి వేళనో ఒక తోడేలు వచ్చి ఏ పిల్లవాడినో నోట కరచుకు పోతుంది. రోజురోజుకు ఈ తోడేళ్లు మరీ భయంకరాకారాలు దాలుస్తున్నాయి. ధూమ్రవర్ణమైన అంగాలతో, పలుగు వంటి కోరలతో, రాక్షసుల గోళ్లవంటి చెవులతో రాత్రివేళల భీకర గర్జ

తిరిగి ఆశ్చర్యముగా పూర్తి స్వస్థత చేకూరుతుంది !



పిల్ ఫర్ - ప్రూఫ్ మూతతోను. క్రొత్త ఎఱ్ఱ లేబిల్ తోను యిప్పుడు సరఫరా చేయబడు చున్నది.

వాటర్ బరీస్ కాంపౌండ్ టానిక్కును ప్రపంచములో ఆరోగ్యమును వాంఛించు పిన్నలు పెద్దలు అందరూకూడా ఆరోగ్యము విచ్చుటలో సాటిలేనిదని పేరొందుటచే విడువక వాడుచున్నారు.

వాటర్ బరీస్ కాంపౌండ్‌లో ముఖ్యమైన పోషక పదార్థములు కలసియుండుటచే సౌఖ్యప్రదమగు జీవితమును ప్రసాదించి మీ కుటుంబమునకు అవసరమైన అదనపు శక్తిని చేకూర్చును

వాటర్ బరీస్ కాంపౌండ్ ఎడతెగని దగ్గు, పడిశములు, శ్వాసకోశపు రుగ్మతలను నివారించును. వ్యాధినుండి త్వరితముగా కోలుకొనుటకు డాక్టర్లు దీనిని సిఫారసు చేయుచున్నారు.



ఇప్పుడు వాడుకలో లేని ఎఱ్ఱరాపర్

ఆరోగ్యమునకు హితమైన

వాటర్‌బరీస్ కాంపౌండ్

★ హరివంశం

నలతో వ్రేపల్లెలో ధైర్యం అనే వస్తువు దొరక్కుండా కొల్లగొట్టేస్తున్నాయి.

ఆ బాధలు పడలేక ఒక రోజున ఘోషం ఘోషం స్త్రీపుంసంగా సభచేసి, ఏమి చేయడమా అని ఆలోచన జరిపింది. మంతనం చేసింది. అందరికీ అప్పుడు తట్టిన ఆలోచన ఒక్కటే. బృంద వనం చేరుకుంటే బ్రతికిపోతాము అని. ముందు ఒక్కరు బృందావనం అంటే తర్వాత అంత బృందావనమే అన్నారు. నందుడు మాట్లాడలేదు. ఊరి పెద్ద ఆయన ఆయెను. వృద్ధవ్రేతలు "ఏమయ్యా! గోపయ్యా! నీ అభిప్రాయం ఏమిటి?" అన్నారు. "ఇంతకు ముందుగూడా ఇక్కడ మూడు ఉత్పాతాలు జరిగాయి. దానికితోడు ఈ వేసంగి ఇట్లా వచ్చి మనల్ని గోకివేసింది. ఇక మనుష్యులం మాత్రం మిగిలాము. ఇంతలో ఈ తోడేళ్ల ఉత్పాతం. ఇక ఇక్కడ వుండకూడదు. అసలు పూర్వం జరిగిన ఉత్పాతాలను చూచకొనే ఇక్కడనుంచి మనం కదిలిపోవలసింది. కాని ఈ పాసం అచ్చివచ్చిందని ఓర్చుకొని కూర్చున్నాము. ఇప్పుడు ఓర్చుకోలేము. కూర్చోలేము. ఏమంటావు?" అన్నారు.

నందుడు పాలోచనుడయినాడు. ఇక్కడ ఈ బెడద సహించరానిదిగా వుంది. అక్కడికి బృందావనానికి పోదామా అంటే, వసుదేవుడుగారేమో అక్కడ రాక్షసులు వున్నారని హెచ్చరించారు. పైగా గర్గని హెచ్చరిక గూడా నందుని మనస్సులో మెదులుతోంది. అంతా ముందుగోయి వెనుక నుయ్యిగా వుంది. ఏది మాట్లాడానికీ తోచకుండా వుంది. అయినా ఇట్లా చెప్పి చూద్దామనుకున్నాడు! చెప్పాడు. "మీ ఆలోచన బాగానే వుంది. బృందావనం మంచిచోటని అంతా ఎరిగిన విషయమే. కాని అక్కడ రాక్షసులు వున్నారని కూడా వింటున్నాము. అందుచేత ఈ విషయాన్నిగుర్చి ఇంకా కొంచెంలోతుగా ఆలోచించడం యోగ్యమేమోనని నాకు అనిపిస్తోంది."

ఒక్క వ్రేత అప్పుడు ఇల్లా అన్నాడు. "ఇంకా ఆలోచించడం ఏమిటి? ఈ ఆలోచనలో లోతేమిటి? ఈ ప్రొద్దే ఇక్కడినుంచి కదలాలి. ఇక్కడ ఇక ఒక్కదినం, ఒక్క ముహూర్తం, ఒక్క గడియా, ఒక్క క్షణం, వుండేందుకు వీల్లేదు. ఎంతసేపు ఇక్కడ వుంటే, అంత సేగ కలుగుతుంది. ఏదో ఒకటి ఇప్పుడే తేల్చిచెప్పు."

నందుడికి పరిస్థితి ప్రాణసంకటంగా వుంది. ఏమిచెప్పమో తోచలేదు. నందుడు సామాన్యులకు భయపడే మనిషి కాడు. ఇప్పుడు బృందావనగమనం అంటే అతనికి భయమేమో అని వ్రేతలంతా అనుకున్నారు. నందునికి ఏమి తోచకపోవడంవల్ల వారికీ ఏమీ తోచనట్లే అయింది. ఇది ఏదో తీరనిసమస్య వారికి త్రిన పడినట్లయింది. "నందయ్యా! మేము చెప్పవలసింది చెప్పాము. ఇక మమ్మల్ని ముంచుతావో, తేలుస్తావో, ఆభారం అంతా నీది" అన్నారు వృద్ధవ్రేతలు.

నందుడు ఆలోచించాడు. అతనికి ఏమీ పాలుపోలేదు. "సరే అట్లా యమునవైపుకు పోయి ఒంటరిగాకూర్చొని ఈ ఆలోచనను తెగవేస్తా" నని వృద్ధవ్రేతలకు చెప్పి బయలుదేరాడు. ఇప్పుడు ఈ బృందావనగమనభయంతో తనమనస్సు బాధపడుతున్నట్లే యమున గూడా సూర్యతాపభయంచేత భయపడుతోంది. ఈ వేసగి కాకలకు వ్రేపల్లె చిక్కిపోయినట్లే యమున గూడా సూర్యుని వేడికి తట్టుకోలేక బక్కచిక్కి పోయింది. సూర్యుడికి యమున ఎవరు? కూతురు. ఆ తండ్రికి ఆ కూతురు మీద దయలేదు. ఆమెను గూడా తన తీవ్రకరాతపనంచేత బాధపెట్టి ఆ తండ్రి గాసి చెందిస్తున్నాడు. లోకంలో ఒకొక్క తండ్రితీరే అంత! ఈ వ్రేపల్లె తన్ను తండ్రినిగా భావిస్తున్నది. తనవల్ల గూడా ఈ వ్రేపల్లె సూర్యునివలన యమునవలె బాధపడవలసిందేనా! ఇప్పుడు తన్ను ఆవేశించిన ఈభయం తన ఒక్కనిదేనా? అందరిదీని! వసుదేవుడుగారు పూరికే హెచ్చరిస్తారా? ఆయన ఏదని పూరికే చేయడు. ఏమాట పూరికే చెప్పడు.

ఈ బాధలో నందునికి గోపాలి సంగతి జ్ఞాపకం వచ్చింది. అది ఏమి బాధలు పడుతున్నదో అనుకున్నాడు. ఆ బ్రాహ్మణుడు దాన్ని సరిగ్గా చూస్తున్నాడా అనుకున్నాడు. దాన్ని ఆ బ్రాహ్మణుడికి ఇచ్చి కొనిదేశాలకు పంపించాము; ఏమౌతున్నదో అనుకున్నాడు. ఇప్పుడు వ్రేతలుగూడా మందలతో కొనిదేశాలకు పోదామంటున్నారు. ఏమౌతుందో అనుకున్నాడు. అంతలో హఠాత్తుగా అతని ఆలోచనలు ఆగిపోయినాయి. ఎవరో వెనుకగా వచ్చి తనమీద చేయివేశారు. ఆ చేయి తగలగానే, వేసగికాకలు తనకు దూరం అయినట్లు వున్నాయి. మనస్సు శాంతిని పొందినట్లు వుంది. ఎవరా అని నందుడు వెనక్కు తిరిగి చూచాడు అతనికి దివ్యవర్చస్వియైన నారదుడు కన్పించాడు.

నందుడు నారదునికి సాగిలపడి మ్రొక్కాడు. "స్వామీ! ఆలోచనలో మునిగివుండి అపచారం చేశాను. పూరిలోకి పోదాం రండి" అన్నాడు. నారదుడు "నందా! నీభక్తి మాకు వచ్చింది. మేము ఇప్పుడు ఊరిలోనికి రాము. నీ ఆలోచన యేమో వినిపోదామని ఇక్కడ ఆగాము" అన్నాడు. "స్వామి! వినడం ఏమిటి? తీర్చాలి" అన్నాడు నందుడు. వ్రేపల్లెకు పట్టినమహాసమస్య నంతా నందుడు నారదునికి సవిస్తరంగా విన్నవించుకున్నాడు.

"నందా! అందుకేనోయ్! అంతా వ్రేతలను వెఱ్ఱివాళ్ళంటున్నారు. ఇంట్లో దేవుణ్ణి పెట్టుకొని మనస్సును బాధపెట్టుకునే వాళ్ళు మీరుకాక ఇంకా ఎవ్వరుంటారు!"

"అదేమిటి? స్వామి?"

"కాకపోతే అంతలంతలుగా తోడేళ్లు వచ్చిపడ్డా యంటున్నావు గదా! ఎక్కడినుంచి వస్తాయి? ఆకాశంనుంచి వూడిపడ్డా యంటావా?"

"అట్లాగే కన్పిస్తున్నది బాబూ! ఇవి మామూలు తోడేళ్ళుగా గూడా లేవు."

"అదే నేనుగూడా అంటున్నది. అవి మామూలు తోడేళ్ళు కావు. కావు కనుకనే మీరు బృందావనం చేరుకోవలసి వుంది. భగవంతుని అభిలాష అట్లా వుంది."

" స్వామి! ఇప్పటికి రెండుసార్లు భగవంతు డన్నారు! ఇంట్లోభగవంతు డన్నారు! నాకుఇదియేమిటో అర్థంకాకుండా వుంది."

' సరేలే! పూతనవధ జరిగితే అర్థంకాలేదు. శకటాసురుణ్ణి చంపినప్పుడు అర్థంకాలేదు. యమళార్జున భంజనం జరగ్గా అర్థం కాలేదు. ఇప్పుడు ఈ వృకదర్శనంతో మాత్రం అర్థం అవుతుందని ఎట్లా అనుకుంటాము?"

" స్వామి! స్వామి! ఏమిటి అంటున్నారు." నందుడు దిగ్భ్రాంతి చెందాడు. పూర్తిగా స్తంభితుడైపోయినాడు. నారదుని వంక ఏకదీక్షగా చూస్తూ అట్లాగే నిలుచుండి పోయినాడు.

' ఔను! నందా! ఔను; భగవంతుడు లీలామానుషవేషం ధరించి మీ మందలో తిరుగుతున్నాడు. ఆ కొడుకు లీలలు చూచుకొనే యోగం ఆ వసుదేవునికి మాత్రం పట్టలేదు. దేవకి భగవంతుణ్ణి గర్భవాసంలో మోసింది, ప్రసవించింది, కాని "నా తండ్రీ!" అని చుబుకొన్ని ముద్దుపెట్టుకొనగా నోచుకోలేదు. సరే! నువ్వు ఆలస్యంచేయక, బృందావనానికి బయలుదేరు. ఇది అంతా ఆయన లీలా విలాసం. అన్నింటికీ ఆయనే వున్నాడు."

" అదా సంగతి! ఇప్పుడు నాకు అంతా అర్థం అవుతోంది."

ఏమిటి అర్థం అవుతున్నది?"

" స్వామి! వసుదేవునిగారి భయం.'

" ఈ మాట ఎక్కడా అనక. నీలో దాచుకో. అది భగవంతుని ఇషం."

" అంతే! అంతే!" ★



ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని క్రొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!

గోకుల్ శాంటోల్ టాయిలెట్ పౌడరు

శుద్ధమైన చందనపు చెక్కల పొడరుతో (మైక్రోనైజ్డ్) చాల ఇంపైన టాల్కుం చేర్పబడి, తయారుకాబడిన పౌడరు. మీ ముఖ కాంతిలో మెరుగు చూపుట, చెమటను అపుట, చాలకాలము వాసన యుండుట దీని ముఖ్య విశేషములు. చెమట పొక్కులను అపుచేయును.

గోకుల్ శాండల్‌వుడ్ టాయిలెట్ పౌడరు :

శుద్ధమైన చందనపు చెక్కలనుండి తయారుకాబడిన పౌడరు ఫేస్ పౌడరులకు వలయునంత సున్నితము చేయబడినది

గోకుల్ బ్యూటి పౌడరు :

పరిశుభ్రమైన పసుపుకొమ్ముల నుండి తయారుకాబడిన పౌడరు. వివిధ ఛాయలలో గలవు. మీ ముఖవర్చస్సును పెంపొందించునట్టియు క్రిమి సంహారక సంబంధమగు నట్టియు గుణములు గలది దీని సువాసన గంటలతరబడి నిలచియుండును

టి.యస్.ఆర్ & కో., కుంబకోణమ్

C. L. Mani

కళాప్రియులు 'ఖళి' అనే
కళాకేళి - 'కథకళి'

శ్యామ్‌సుందర్ చౌధురీ

అఖిలభారతంలోనూ అనేక నాట్యకళా రీతులు వికసించాయి. అందులో 'నృత్య నాటకా' రీతులు విశేషమైనవి. కేరళ నాట్యం కేవలం అటువంటి 'నృత్యనాటకా' రీతికి చెందినదే. పదిహారవశతాబ్దపు తొలి అర్ధభాగంలో ఈ రీతి ప్రభవించింది.

...ఇలా కథ చెప్పుకుంటూ వస్తే అది 'కథకళి' అని చటుక్కున చెప్పేసి చెప్పింది వినేసి ఊరుకోవచ్చు.

తొట్ట తొలినుండీ తుట్టతుదదాకా పూర్వం 'కథకళి' నృత్యనాటకలన్నీ 'రామాయణం' కథావస్తువుగాగలవే. శ్రీరాముని లీలావిలాసాలు ప్రదర్శిస్తూ కథకళి ప్రముఖ నృత్యనాటకగా ప్రవర్ధిల్లింది. ఇప్పటికీ 'రామనాటకం' అనే పేరకూడా దానికి వాడుకలో ఉంది.

'కథకళి'ని గురించి ఒకముక్కలో చెబితే కొందరికి అర్థమైనట్లు మరికొందరికి కానే కాదు. ఆ ఒక్క ముక్కలోనూ అది "అభినయనృత్యాల ద్వారా దృశ్యకావ్యాన్ని అనువదించడం" అని చెప్పవచ్చు. నృత్యానుకూలంగా పలికించే వివిధ స్వరలయ వాద్యాల ననుసరించి వాచికమూ, అభినయమూ ముచ్చటగా ఉంటాయి. అడుగులు, హస్తముద్రలు, ముఖభంగిమలు ఇటు వాచకానికి అటు స్వరలయలకూ సంధానంచేసి భావానికి రూపకల్పన చేస్తాయి.

రస, భావాలకు అనుగుణంగా గమన సౌందర్యం సంతరించుకున్న నాట్యరీతి అఖిలభారతంలోనూ కథకళి. నేపథ్యగాయకుడు పాడే కృతిలోని భావాన్ని విడమరచి వివరించడమే అందులో అంగచాలనమూ, అభినయమూనూ. అభినయించి చూపడానికి అనువయ్యేరీతిలో కేవలం ఈ కృతుల, పదాల రచన జరిగింది. కొన్ని మహోన్నతభావాలు అభినయంలో కుదరక పోవడమే ఇందుకొక కారణం. నిర్దిష్టంగా ముద్రలు ఉన్నంతవరకే పదాలలో పదాలవాడకం ఉంటుంది.

కథకళి నర్తకుడు ముఖ్యంగా ప్రదర్శించవలసిన అభినయాలూ ముద్రలూ ఇవి:

(1) వస్తువును గాని, నటనావిశేషాన్ని గాని ప్రదర్శించే 64 ప్రధాన హస్తముద్రలు (2) 9 రకాల శిరోభినయాలు, (3) 11 విధాల దృక్కులనాభినయం (4) 6 రీతుల భ్రుకుటీ విలాసాలు.

ఇక ఈ నృత్యనాటకాలలో ప్రవేశించే పాత్రలు సాత్విక, రాజసిక, తామసిక అని మూడు రకాలు.


కథకళి నాట్యానికి అమర్చే నేపథ్యసంగీతం దానివిశిష్టతకొక సంకేతం! మలబార్‌లో ప్రసిద్ధి చెందిన చెండ అనే పెద్దడోలు ప్రకంపన ధ్వనిపుటించి వింతగా తోస్తుంది. ఇది గాక దీనితోపాటు మద్దెం. చంగలం (తాళాలు) ఎలతాలం, అనేవాద్యాలూ, గాత్రము. రెండు వాయులీనాలు కూడా వాద్యబృందంలో ఉంటాయి.

మంబాగలో కళావినోదం ఎరా కొష్టసంగుకున్నారు. అందుకు కథకళి నాట్యప్రదర్శనలే నిదర్శనం. సామాన్యంగా సూర్యాస్తమయంతో మొదలయ్యే ఈ వినోదాలు సూర్యోదయపర్యంతం సాగుతూనే ఉంటాయి.

ఇందుకొక పద్ధతి ఆచారమూ ఉన్నాయి సూర్యాస్తమయం కాగానే దేవళపు డోలు మీద (చండా) చుట్టుపట్లకు వినిపించే ప్రకంపన ధ్వనులు కేకత్తించి రాత్రి తొమ్మిది, పదిగంటలదాకా ఆలానే మోగిస్తారు. ఆ తరువాత దక్షిణాభిముఖమై ఉండే రంగస్థలంమీద పెద్ద ఇత్తడి దీపపు కొమ్మెలో నాలుగువత్తుల నూనె పోసి జ్యోతి వెలిగిస్తారు. దాంతో వాద్యసంగీతం ప్రారంభమౌతుంది. గోష్ఠిగానం మొదలవుతుంది తరువాత సంస్కృతంలోనూ, మలయాళంలోనూ మంగళ గీతాలు ఆలపిస్తారు. అప్పుడే సర్వాలంకార అలంకారాలతో ఉండే తెర తొలగుతుంది. ఈ తెరను 'తిరశీల' అంటారు.

నేపథ్య వాద్య సంగీత స్వరలయానుసారంగా అప్పుడు నర్తకులు నాట్యం ప్రారంభిస్తారు! దేవతాస్తుతిగా వందన శ్లోకాలు ఇష్టదేవతారాధనకు 'తోడాయం' అనే ప్రార్థన గీతం కళాకారులు గానం చేస్తారు.

అటుతర్వాత ప్రవేశించే ప్రధాన నర్తకుడు కథనం ప్రారంభిస్తాడు. దీనికి 'లయ' ప్రాణ



"దుశ్శాసనవధ" కథకళి నాట్యంలో శ్రీ కృష్ణరాయబార ఘట్టం: శ్రీ కృష్ణుడు, దుర్యోధనుడు.



“దుశ్శాసనవధ” నాట్యంలో భీముడు దుశ్శాసనుని రొమ్ముచీల్చుట,

★ కేరళ కళాకేళి కథకళి ★

వాయువు శీఘ్రంగ లయతిరంగిణిపొరలి పారుతుంది. తదనుగుణంగా, అంగ. హస్త, రస (ముఖ) అభినయాలు నర్తకిగాని, నర్తకుడుగాని ప్రదర్శించాలి. ప్రదర్శిస్తారు. 'కథనం' అంటే మరేంలేదు. రామాయణమో, మహాభారతమో అభినయించడమన్నమాటే!


వివిధ భావోద్వేగాలకూ అనుగుణంగా అభినయం సాగుతుంది.

కాగా 'కథకళి' నాట్యం రక్తికట్టాలంటే రహస్యం ఒక్కటే ఉంది. నర్తకులు గాయకులు. వాద్యగాళ్ళు ఈముగ్గురికి అన్ని విధాల ఐక్యత కుదరాలి.

మరో చిన్న రహస్యం కూడా ఉంది. సర్వాంగలమీదనే గాక మనస్సుమీద కూడా సంయమనం ఉండాలి. ఈ నాట్యాభ్యాసానికి కనీసం ఏడు సంవత్సరాలు పడుతుంది.

కథకళి నర్తకుల దుస్తులు చాలా పాతగ ఉన్నా ఎంతో దర్పంగా నిండుగ ఉంటాయి.

ఆహార్యం ఒక వింతసంతరణ. ఇందులో కనువిందైన కమనీయారీతులున్నాయి. సున్నము, జిగురుగా ఉడికించిన బియ్యపుపిండీ కలిపి ముఖంమీద తెల్ల రేఖలు అవసరమైన చోట తీర్చి దిద్దుతారు. వీటిని 'చుట్టి' లంటారు. దీనివలన పాత్రల స్వభావాలు మరింత ప్రస్ఫుటమౌతాయి. సామాన్యంగా ఆహార్యం, అలంకరణకు మూడుగంటలు పడుతుంది



'హంససందేశం'లో దమయంతి, చెలికత్తె, బంగారుహంస

ఫోటోలు: కె. ఆర్. చారి, గుంటూరు.

ముఖకళికలు. ఇతరముద్రలు 'నవరసా'లను సరసంగా పోషిస్తాయి.

భారతీయుల సాంస్కృతిక వారసత్వానికి కేరళ సమర్పించిన దివ్యకళా విశేషం 'కథకళి' నాట్యం.

సంప్రదాయసిద్ధమైన నాట్యరీతినిమార్చకుండానే ఆధునిక కళాకారులు కథకళి నాట్యంలో దుస్తులు, సంగీతం మొదలయిన పరికరాలలో కొన్ని కొత్తరీతులు ప్రవేశపెట్టడం అత్యావసరం. అప్పుడే 'కథకళి' నాట్యం నేటి కళాప్రియులకు రక్తికడుతుంది. కాగా స్త్రీ స్వాతంత్ర్యం, సమానత్వం అన్నిరంగములలోను అవసరమైన ఈ కాలంలో ముఖ్యంగా 'కథకళి' రంగస్థలంపై స్త్రీలుకూడా ప్రవేశించడం అత్యావసరం. ఇదివరకు స్త్రీ పాత్రలు కూడా పురుషులే ధరించేవారు. ఇకముందు నారీమణులుకూడా కథకళి నర్తకీమణులు కావాలి. అప్పుడే కథకళి కళాకేళి కళాప్రియులు 'భళీ' అనేలా తయారవుతుంది. ★

ఒకడు తన మిత్రునితో:

“ఏమిటోనోయ్, ఈమధ్య పెద్దపెద్దవాళ్ళంతా వరసగా పోతున్నారు పాపం!

మిత్రుడు: “మాగేనోచ్. నాకూ ఈమధ్య ఒంట్లో బాగుండడంలేదు.”

ఎస్. ఎల్. మద్రాస్.



దయ్యం

అంగర వెంకట కృష్ణారావు

మాటకి విలువుందా? అందంటారు పెద్దలు. అలా చెప్పిన పెద్దల్లో ఎందరు మాట నిలబెట్టుకుంటారో...' అనుకుంటూ వార్తాపత్రిక తిరగవేస్తున్నాడు వైకుంఠం.

పత్రికలో శీర్షిక - కళ్యాణపురంలో మంగళవారం ఐదో తేదీ రాత్రి సత్యవాది బైరాగిరావుగారింట్లో దొంగలు పడ్డారు. మూడు వేలు నగదు పోయింది. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు—'

'డబ్బుతే, డబ్బుతే. డబ్బుతే' అని పరుగెడుతూంది రైలుబండీ. వైకుంఠం కోటు లోపలి జేబు తడుముకున్నాడు. తాళాలు భద్రంగానే వున్నాయి. కాళ్ళతో సూటుకేసు తడిమాడు. దాని వెనకభాగం ముందుకే వుంది. 'ఏం భయం! నేనొక్కడినేనా? వీల్లేదూ' అనుకున్నాడు. అదొక చిన్న సెకెండుక్లాస్ పెట్టె. దాంట్లో వైకుంఠం కాక మరిద్దరున్నారు.

'ఎందాకా వెళతారండీ?' ప్రశ్నించాడొకర్ని.

'చిక్కోలు...'

'ఎగులోపునే చేరుతుంది. తమరో?' రెండో ఆయన్ని అడిగేడు.

'బెర్హంపూర్...'

'ఇహనేం రాత్రి పదింటివరకూ మనం వొకళ్ళకొకరు సాయం...' అన్నాడు చిరునవ్వుతో. కాని లోపల భయంగానే వుంది.

'ఏం భయమండీ చిక్కోల్లోనో, బెర్హంపూర్లోనో యెవళ్ళో యెక్కుతారు' రెండో ఆయన.

'కాదా మరి మనమేం రిజర్వు చేయించుకున్నామా యీ పెట్టె!' అని తన మాటను తనే నవ్వుకున్నాడు. కాని అతన్ని భయం పీకుతూంది.

'సత్యవాది బైరాగిరావు గారింట్లోనే దోచుకున్నారూ...కాలం కాలిపోతోంది. కాని రాత్రి పది దాటిన తరువాత యెవరూ పెట్టెలో యెక్కకపోతే — మనమే వొంటరి ప్రయాణంఅన్నమాట...' మూతి బిగించి కనుబొమలు యెగరేశాడు. వాటితో బాటు నామాలుకూడా యెగిరాయి. సూటుకేసులో బోలెడు డబ్బుంది. బంగారం, వెండీ కూడా...

పంజపడింది. చిక్కోలు వచ్చింది. ఆ పెట్టెలోంచి వొకరు దిగిపోయేరు. ఎవ్వరూ యెక్కలేదు. బండి వైకుంఠం గుండెల్లో కూసి కదిలింది. పక్క పెట్టెలోకి మారిపోదామనుకున్నాడు. అందులో జాగా లేదు. అందులో మళయాళీలున్నారు. వాళ్ళు పిల్లా పిచికాతోసహా పెట్టె అంతా ఆక్రమించుకున్నారు.

'అంతా నీతులు చెప్పేవాళ్ళే; మాటకి విలువకట్టేవాళ్ళే. తమదాకా వస్తేగాని తరువు తెలీదు. మాటనిలబెట్టుకోవాలని యెవరికుండదు? కాని నిత్యవ్యవహారంలో ప్రతి మనిషీ మాట తప్పుతూనే వుంటాడు. అలా కాక అంతా సత్యహరిశ్చంద్రులైతే యీ సృష్టి యేనాడో స్తంభించిపోయేది.

'తికిట తికిట తికిట తికిట...' పరుగెడుతూంది రైలు. చింతకీల్లు కీచుమంటున్నాయి. లోకం దొంగలా చీకటి కంబళీ కప్పుకుంది. రాకాసిబొగ్గు రవ్వలూ, మిణుగుర్లూ కలిసిపోయేయి.

వైకుంఠం సజ్జలోంచి కారేజీ తీసేడు.

'రెండు పూరీలు ఫలహారం చెయ్యండి' బరంపురం ఆయనతో అన్నాడు

'ఎందుకండీ. బయల్దేరే ముందు, భోంచేశా. రైల్లో తినే అలవాటు లేదు...'

'తీసుకోండి...అలా అనకండి. మడిగా చేయించినవే మావారు. ఒంటరిగా యేదీ తినలేనండీ—ఇంట్లో గోడా పక్కని మరొకరైనా వుంటేగాని తిన్ను.' పూరీలు కూర వేరే ఆకులో పెట్టి అందించేడు.

'మా తాతగారి హయాంలో యీ ప్రాంతాలకి వచ్చాం. వారి తండ్రిగారూ, అంటే మా ముత్తాతగారన్నమాట—చెన్నపట్నంలో వుండేవారు. ఆయన గొప్ప దేశభక్తుడు. గాంధిగారికి కుడిభుజంలా పనిచేశారట. ఆ రోజుల్లో మాయిల్లు సత్రంలా వుండేదట. డబ్బంతా కాంగ్రెసువాళ్ళకింద మంచినీళ్ళప్రాయంగా ఖర్చు చేశారట. ఆస్తి పాడుచేశారని అజ్ఞానంకొద్దీ మనం అనుకుంటాంగాని, వాళ్ళు చేసిన పుణ్యమే అనే యివాళ యింత తినగలుగుతున్నాం......'

'నిజమే. తమరేం చేస్తున్నారండీ..?'

'ఆఁ యేదో పేరుకి బంగారం వర్తకం. కాని కిట్టుబడి తక్కువండీ...'

'బిజినెస్ మీద వెడుతున్నారా కలకత్తా...'

వైకుంఠం ఆలోచించేడు. 'ఆఁ యేదో అలాగే అనుకోండి. అదొక నెపం. కలకత్తాలో మా చెల్లెలుంది. ఆమెను చూద్దామని. అసలని ముఖ్యం...మా నాయనగారు చాలా కష్టపడ్డారండి, యీ ప్రాంతాలకి వచ్చాకా.

అప్పుడు కనిపెంతుండేవాడని. ఏదో ఆ శ్రియఃపతి దయవల్ల యీనాడు తిరిగి సంసారం సాఫీగా లాగుతున్నా.'

'ఇక్కడ మీకు స్వంతిల్లుందా...?'

వైకుంఠం తిరిగి ఆలోచించేడు.

'మీ రెందులో పని చేస్తున్నారండి?'

'కొంచెం భూవసతి వుంది. స్వయంగా చూసుకుంటున్నా.'

వైకుంఠం కుదుటపడ్డాడు.

'మా యిల్లు నేను స్వయంగా కట్టించానండి. ఎవరో స్నేహితులంటూ వచ్చి మొహమాట పెడుతూంటారండీ. అప్పిస్తారంటారు. లేదంటే కోపాలు. మరి రెండు పూరీలు వొడ్డిస్తా...'

'చాలండి. పోతుల్లా వున్నాయి పూరీలు.'

'ఇవా? బాగా అన్నారు. మా ముత్తాత గారి హయాంలో...' నిట్టూరుస్తూ పొలబారి పుక్కిరి బిక్కిరై తలమీద కొట్టుకున్నాడు. రైలు దడదడా దడదడా వెడిపోతూంది. కన్నీళ్ళు చుంపలతో తుడుచుకున్నాడు. 'చూశారూ, యెలా పొలమారిందో. మనం పెద్దల్ని తల్చుకుంటే వాళ్ళు మన్ని తల్చుకొంటారు... ఏమంటారు...'

అప్పనంగా దొరికిన పూరీలు నోట్లో కుక్కుకుంటే బరంపురం ఆయనకి నోరు పెకలడం లేదు. ఔనన్నట్టు తలమాత్రం బాగా ఆడించాడు.

'గాంధీగారు మద్రాసు వచ్చినప్పుడల్లా మా ముత్తాతగారింట్లో దిగేవారు అది యిల్లు కాదనుకోండి. సత్యం. ఆ కావేటిరంగడి కటాక్షంవల్ల బాగా కలిసున్న రోజులవి. ఆ పూరీలముందు యీ పూరీలు లెక్కా? వొడ్డించనా మరి రెండు—'

'నాకు పూరీలు పడవండి. వేడి చేస్తాయి.'

'సరే సరే.. ఒస్తారా - అప్పుడప్పుడు. నాదసలే జాలిగుండె. కాదనలేను. ఎంతో కొంతో రాయింపుకునైనా యివ్వాలి. లేదంటే కోపాలు. ఇహ అప్పిస్తే సరంగా, అసలు మాటలా వుంచండి. వొడ్డీ యివ్వరండి, అలా వొపదిళ్ళు మన తలాఖా కిందున్నాయి.'

వైకుంఠానికి నోట్లో పూరీలతో మాట సరిగా రావడం లేదు. కళ్ళు పెద్దవి చేశాడు. పట్టెనామాలు బిగుసుకున్నాయి. ఆ బిగుసుకున్న నామాల్లో చాలా సంసారాలు బిగుసుకుపోయేయి. సమయం వచ్చినప్పుడల్లా యింకా బిగిస్తూనే వున్నాడు నామాలు, వైకుంఠం.

బరంపురం వచ్చింది. పూరీలుతిన్న పెద్దమనిషి దిగి వెళిపోయేడు. వైకుంఠం తలుపు దగ్గరనుంచుని ఆశగా యిటూ అటూ చూశాడు. ఎవ్వరూ రాలేదు. చేతిగడియారం పది చూపిస్తూంది. స్టేషనులో దీపాలు స్టేషను దాటాక యెంత చీకటిగావుందో తెలియ

జేస్తున్నాయి. బండికూసి కదిలింది. వైకుంఠానికి కళ్ళల్లో తిప్పినట్టయింది. ఒంటరిగా నిరాశగా, దిగులుగా బెర్తుమీద కూలబడ్డాడు. తోటివాళ్ళని తిట్టుకున్నాడు. ఊపిరి బిగించిన నాళాల్లో తనే బిగుసుకు పోయినట్టుంది.

రైలు నిముష నిముషానికీ జోరందుకుంటూంది. గర్జాలు పెడుతూంది. ఉండుండి యేదో చిన్న వంతెనవచ్చి ఆకాశం బద్దలవంత చప్పుడు చెపుతూంది.

తను మాట తప్పేడు. తనొక్కడేనా! తనలా ఎందరో మాట తప్పుతున్నారు. ఈ రోజు పెద్ద ఆస్తులున్న పెద్ద మనుషులంతా మాట తప్పకుండానే ఆస్తులు పెంచారా! తనూ అలాగే. లక్ష్మీపతికిచ్చిన మాట తప్పేడు.

రైలు పరుగెడుతూంది. బైట చీకటి. దూరంగా యేవో మినుకు మినుకు దీపాలు కిటికీ అద్దంలోంచి అగుపిస్తున్నాయి. అప్పుడప్పుడు మాయమౌతున్నాయి. ఏమిటో, అద్దం అతని తలసింగిలో మనిషి కాస్తున్నట్టుంది. గొంగళిమో! అద్దంలోంచి ప్రశాంతంగా చూస్తున్నాడు. అద్దానికి నొక్కిన ముక్కు చప్పిడిగా, తల చెంకరపోతూ చింపిరి జుత్తు గాలికి కదుల్తూ— మనిషా కాదా. వైకుంఠం ఎవరది అని అరవబోయాడు. భయంచేత మాట పూర్తిగా రాలేదు. వచ్చిన కొద్ది శబ్దం రైలు గోలలో వినపడలేదు. ఉండిండి ధైర్యం చేసి కిటికీకి దగ్గరికి వెళ్ళి కళ్ళింతలు చేసుకున్నాడు. తిరిగి బెర్తుమీద కూలబడ్డాడు. మాట తప్పి, మాట తప్పి, మాట తప్పి' రైలు చప్పుడు.

వైకుంఠం పిల్లకిలా పడుకుని కళ్ళు మూసుకున్నాడు. రైలు గడగడం పోగడం లీలగా తెలుస్తూనే వుంది.

చిరిగిపోయినపంచ, గుమ్మ కట్టినకొళ్ళు, మాసినగడ్డం, చింపిరిజుత్తు; కళ్ళల్లో కొన ప్రాణం ఊగిసలాడుతూంది.

'వైకుంఠం! నీకింత తొందరేం వచ్చింది. అంతా యిస్తా. ప్రాధేయ పడుతున్నా. నూ ముల మాడపోతున్నాం పిల్లా పాపా...'

వైకుంఠం మొహం బిగించేడు. మొహంతోబాటు నాళాలు కూడా బిగిసేయి లక్ష్మీపతి మొరపెడుతూ వుచ్చాలా.

'మాటతప్పి, మాట తప్పి. మాట తప్పి' రైలు వెడిపోతూంది గాలిలా.

'లక్ష్మీపతీ! నువ్వు రాకుమార. ఒక చిల్లి కానీ కూడా యివ్వను ఏది నీ ఆబ్బా. అధికారం దుర్వినియోగం చేసి ప్రభుత్వం కళ్ళల్లో కారంజల్లి సంపాదించావు.'

'నిజమే. ఆ లక్షరూపాయిలూ పాపపు మాట. ఆ మాటంతా నువ్వే వాడిగట్టుకుంటావా! ఆమాట తెలిసి యిలు సోదా చేయ్యడానికి వచ్చిన అధికార్లకి జడిసి అదినీకిచ్చా. పోనీ, సగం నాకియ్య. పిల్లలు తిండిలేక అలమటించిపోతున్నారు. నీ పేరు చెప్పుకుంటాం...'

వైకుంఠం చలించలేదు

వాళ్ళిద్దరూ యిరుగు పొరుగు. అన్నదమ్ముల్లా మెలిగేరు. ఇద్దరిదీ ప్రజల్ని దోచుకోడమే వృత్తి. లక్ష్మీపతి లంచాలద్వారా లక్షసుమారార్జించేడు. పై అధికార్లకి తెలిసిపోయింది. హఠాత్తుగా ఇల్లు సోదా చెయ్యడానికి వచ్చేరు. ఆ వ్యంతరం లేక బంగారం, వెండి. నగదు అంతా సుమారు లక్ష పెరటి గోడమీంచి వైకుంఠం యింట్లోకి దాటేం చేశు. ప్రభుత్వంనుంచి శిక్ష తప్పించుకున్నాడు. తరవాత వెళ్ళి వైకుంఠాన్ని అడిగితే, అతను వైకుంఠంవేపు మొహం తిప్పి నాళాలు బిగించేడు.

అది మొదలు పదేళ్ళపైగా వైకుంఠం కాళ్ళు చుట్టూ లక్ష్మీపతి తిరిగేడు. సగం యిమ్మన్నాడు. పావు యిమ్మన్నాడు. అతడి భార్యపోయింది. పిల్లలు చదువు లాగిపోయేయి ఇల్లు అస్థిపంజరంలా వుంది. తనూ పిల్లలూ కళ్ళుగుంట చేత పుచ్చుకుని వీధులంట పడ్డారు. వైకుంఠం చలించలేదు అతనికి చిల్లి కానీ యివ్వలేదు. అప్పటికి సుమారు నెలనుంచి లక్ష్మీపతి జాడలేదు.

లక్ష్మీపతి చచ్చిపోయి వుంటాడు. ఆకలికి తాళలేక చచ్చిపోయివుంటాడు యే చెట్టు కిందో. అతను చచ్చిపోయే టప్పుడు, ఆకలి పెను ఆర్తారావం అతడి మొహమ్మీద స్థిరంగా వుండిపోయి వుంటుంది.

రైలు వేగంవల్ల విపరీతంగా ఊగుతూంది. పట్టాలు తప్పించుకుని, గతుకల్లోంచి రాళ్ళమీంచి పరుగెడుతున్నట్టుంది. చెవుల్లో వొకటే హోరు. గైం గైం, ఘుంయ్ ఘుంయ్, గైం గైం ఘుంయ్ ఘుంయ్...అహాహాహాహా హాత్ ఉహుహుహుహుహు...హూత ...... ఇహ్హీహ్హా...టెన్ రేకుమీద వడగళ్ళుపడ్డట్టు. నీటిలో యేవో పక్షుల్ని కూలినట్టు, గాజు పెంకులు ఛళ్ళున పగిలినట్టు, ప్రతిశబ్దం యిచ్చేగదుల్లో యెవరో 'హో'రని యేడ్చినట్టు, ఘొల్లు తిప్పకుండా పకపకా నవ్వినట్టు, ఒక శబ్దాలు. మధ్యమధ్య 'వైకుంఠం!' ఎవరిదో కేక. ఉరిమినట్టు గొంతిక. 'వైకుంఠం నన్ను మోసం చేసావా—అహ్హాహ్హా...పదేళ్ళు యినిన్ను ఉపేక్షించానా... నీ వల్లగుండెల్లో నిద్రపోతా—హో హో హో...నిన్ను సర్వం నాశనంచేసా— నేను బ్రహ్మరాక్షసిని— నీకోసం మళ్ళీ పరుగెడుతున్నా రైల్లోంచి బైటకి గిరాటేస్తా— జాగ్రత్త...' పిడుగు జారి పెంకులన్నీ మీద పడి పోయినట్టయింది వైకుంఠానికి. అతనికి జ్వరం వచ్చింది. లేచాడు.

రైలు వెళిపోతూంది. తను నడ్డి పెట్టె గోంఘరి అయిపోయింది! చీకటి సముద్రంలో, సముద్రంలో తుఫానులో కొట్టుకుపోతూంది. కొలాయి గదిలోకి వెళ్ళవలసి వచ్చింది. వణుకుతూ గడితలుపుతీసి కూలబడ్డాడు. ఎదురుగా వెంట వెంటనే అద్దంలో మొహం. మాసినగడ్డం చింపిరి జుత్తు. చిప్పడవలు అగ్నిగుండాల్లాకళ్ళు— లక్ష్మీపతి! వైకుంఠం కూలబడిలేచాడు. తిరిగి అద్దంలో స్పష్టంగా అదే మొహం 'నీమాటు కోసు పట్టుకుపోతున్నా—' అద్దంలో లక్ష్మీపతి అన్నాడు. వైకుంఠం గబగబ బైటకొచ్చాడు తొటుపడుతూ. అదిగో పిశాచమై లక్ష్మీపతి కిటికీలోంచి పెట్టె పట్టుకు పోతున్నాడు—పట్టుకో—పట్టుకో— వైకుంఠం బైటకి దూకేశాడు అంతే!

రైలు ఆగిపోయింది. పక్క పెట్టెలో వాళ్ళేవరో గొలుసు లాగేరు. గార్డు వచ్చేడు. జనం గుంపు కూడేరు.

మూడురోజులు పోయేకా ఆస్పత్రిలో వైకుంఠానికి తెలివి వచ్చింది. వైకుంఠం చావలేదు. బాగా దెబ్బలు తగిలేయి. రెండు కాళ్ళా విరిగిపోయేయి వైద్యం తనకు తెలుసు పట్టుకుపోతూంటే దాన్ని నాగిందపెంలో క్రింద పడిపోయానన్నాడు. దివ్యం యెలావుందంటే చెప్పలేడు.

వైకుంఠం ఆస్పత్రి మంచంమీంచి యింట్లో మంచంమీదపడ్డాడు. భూతవైద్యం చేయించుకున్నాడు. వ్యాపారం కొడుక్కి వప్పజెప్పి భోజనం దగ్గరనుంచి అన్నీ మంచంమీదే చేస్తున్నాడు.

సంవత్సరం తిరిగింది. ఒకనాడు వైకుంఠాన్ని చూడ్డానికి వచ్చాడు లక్ష్మీపతి. మాసినగడ్డంతో, చిప్పవడలతో, కళ్ళల్లో ఆకలిభావంతో చెయ్యిజాపి అడిగాడు యేంతోస్తే అదే యిమ్మని. ★

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

[గతవారం తరువాయి]

16

పల్లెటూరు ఉండ్రాజవరం. సాయంత్రం అయిదుగంటలు దాటింది. దీక్షితులు పంచె మోకాళ్లపైకి ఎగగట్టి చొక్కా తొడుక్కొని కండువా భుజాన వేసుకొని, అడుగు చెప్పులు చప్పుడుచేస్తూ పొలంవైపు నడిచాడు. పిల్లకాల్వ దాటి తోటతోపులమధ్యనుంచి ఏర్పడిన మట్టి దారిమీద వడి వడిగా అడుగు వేశాడు.

మలుపువచ్చి గట్టుదాటి, తమ పొలం చేరాడు దీక్షితులు. పాలేరు పొలం చివరగుడిసె ప్రక్క గేదకు, ఆవుకు గడ్డివేస్తూ, ఆవు దూడతో ఆడుకొంటున్నాడు. గుడిసె ప్రక్కనే వేసిన నారింజ బత్తాయి చెట్లు గుత్తులపళ్లు కాస్తూ భారంగా నిలుచున్నాయి. గేదను తట్టి, ఆవును నిమిరి, దూడను చుంబించి శివరాం ఎదుగుతున్న చేలవైపు పరీక్షగా చూశాడు. ఈఏడు వానలు సరిగా పడ్డాయని పంటకు నష్టం తెచ్చే తుఫానులు లేకుంటే పుష్కలంగా ధాన్యం పండగలదని ఆశించాడు. సాయంత్రం బడి విడిచాక దీక్షితులు ప్రతిదినం పొలంవైపు ఓసారి నడిచి పంటల పొలాలు చూసుకువస్తేకాని సంతృప్తి పొందేవాడు కాడు.

పాలేరు ఆవుపాలు పితికాడు. దూడను వదిలేసి ఆవుదగ్గరకు పోనిచ్చాడు. మిగిలిన పాలు త్రాగడానికి. తెల్లగా తోమిన ఇత్తడి చెంబునిండా నురగ క్రక్కుతున్న పాలు పదిలంగా ఉండేలా చిన్న ఉట్టిలో ఉంచాడు.

సూర్యాస్తమయం కాగానే సంధ్యారుణ రాగం విరిసి మాయమైంది. కనుచీకటి పడింది. దీక్షితులు ఇంటికి పోదామని బయలుదేరాడు. పాలేరు పాలచెంబు పట్టుకొని వెనుకనే నడుస్తున్నాడు. తోటతోపులు దాటి ముందుకురాగానే పిల్లకాల్వలోంచి బురదపాము దారికడ్డుగా పాకిపోయింది. ఈతతుప్పల పుట్టలోంచి పాము తన పడగ పైకి ఎత్తి తొంగిచూసి, మనుష్యుల పదధ్వని విని లోనికిపోయింది. కప్పలు బురదలోంచి బెక బెక మంటున్నాయి. మిణుగురు పురుగులు గాలిలో ఎగురుతూ మెరుస్తున్నాయి.

పాలేరు ఇరుగుపొరుగు పొలం యజమానుల పంటలగురించి చెప్పుకుపోతున్నాడు, కరణంగారి మొక్కజొన్న చేను విరగకాసిందని.

పంచాయితీబోర్డు అధ్యక్షుడుగారి పొలంలోని గడ్డిమోపులో చాలభాగం దొంగతనం చేయబడిందని, చౌదరిగారు యీఏడు పొలంనిండా పెసలు, మినుములు చల్లేశాడని, యీఏడు ధాన్యం ధర పెరుగుతుందని తణుకు వెళ్ళొచ్చిన నాయుడుగారన్నారని పాలేరు కబుర్ల పురాణం విప్పాడు.

చదువు మానేసినందుకు దీక్షితులు విచారించలేదు. పల్లెటూరి జీవితంలో, ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెబుతూ సరదాగా కాలక్షేపంచేసి, యింటికివచ్చి సేద్యం చేసుకొని, వచ్చేధనంలో కుటుంబాన్ని సంతృప్తికరముగా, లేమి అనేమాట వినిపించకుండా తండ్రి సలహాలతో నడిపిస్తున్నాడు దీక్షితులు. చదువుకున్నదైనా లక్ష్మి నవనాగరికపు నాజూకు మోజులు లేక నిరాడంబరంగా భర్తయిష్టాలకు తలఒగ్గుతూ అతని కనుసన్నలలో మసలడమే ఎంతో ఆనందముగా భావిస్తోంది. తల్లితండ్రులు, సూర్యారావు, కామాక్షమ్మ, వృద్ధులై సంసారభారమంతా దీక్షితులుకు లక్ష్మికి అప్పజెప్పి, తోటి ముసలివాళ్లతో, ఇంట్లో ఉన్న బ్రహ్మయ్యగారితో పుక్కిటికబుర్లు చెప్పుకుంటూ దైవనామస్మరణతో అవసానకాలం గడపాలని నిర్ణయించుకొన్నారు. కామాక్షమ్మ అప్పుడప్పుడు అత్తగారి ఠీవి అవలంబించినా కోడలుమాత్రం గుర్తించకుండా మసులుకొనేది. స్త్రీ సహజమైన అత్తగారిపెత్తనం తనకు ఎక్కువకష్టం కలిగించనందున లక్ష్మికూడా ఆమె మాటకు పట్టించుకోక వినయంగా మసలుతోంది. దీక్షితులు అన్ని విషయాలు గమనిస్తున్నా ఘర్షణ లేనంతవరకు ఉదాసీనంగానే ఉంటూ అన్ని విషయాలు చక్కబెట్టుకొనేవాడు.

చీకటిపడినా ప్రక్కయింటి కుర్రాళ్లతో దీక్షితులు రెండోతమ్ముడు సుందర్ గోటీబిళ్ల ఆడుతున్నాడు. చెల్లెలు ఉష వారి ఇంటి పిల్లలను యింట్లోకి రమ్మంటూ కేకవేస్తోంది. దీక్షితులును చూడగానే భయంతో సుందర్, ఉష యింట్లో దూరబడ్డారు.

వీధిగుమ్మం కిరువైపుల రెండుగదుల లాంటి వరండాలు, పైని తాటాకుల కప్పుతో అమర్చబడిఉన్నాయి. ఒకవైపు గది వరండాలో సూర్యారావు, కామాక్షమ్మ తమ సంసారసరంజామా అంతా పెట్టుకొన్నారు. మరొకవైపు గది వరండా బ్రహ్మయ్యగారికి యిచ్చేశారు. ఒక నెల రోజులనుంచీ బ్రహ్మయ్యగారు నరాల పటుత్వంతగ్గి కాళ్లు చేతులు ఎక్కువగా మెదపలేక మంచంమీదే కాలం గడపసాగారు. బ్రహ్మయ్యగారికి అస్వస్థతగా ఉందని లక్ష్మి, దీక్షితులుకూడా శివరాంకు ఉత్తరము వ్రాశారు. ఒకసారి రమ్మంటూ. దీక్షితులు యింటికి రాగానే శివరాం వ్రాసిన ఉత్తరం అందిచ్చింది లక్ష్మి.

'లాయరు శివరాం గారి ఉత్తరమా!' ఉత్తరం అందుకుంటూ నవ్వాడు దీక్షితులు.

మామూలు సంసార జీవితంలోంచి, సాధారణ గుమాస్తాల బ్రతుకుల్లోంచి. జీవితోన్నత్యానిక పోరాటంసాగించి, ప్రఖ్యాత [illegible] లేఖకుడై ప్రతిభగల లాయరై పెద్దనగరంలో పలుకుబడిగల పెద్దగా మారేడని లక్ష్మి గర్వంగా భర్తముందు అనడం, దీక్షితులు భార్యను హేళన చెయ్యడం పరిపాటి.

కవరు చించి, ఉత్తరం చదివాడు దీక్షితులు. 'మీ లాయరు సోదరుడు దీపావళికి మనయింట్లో దిగుతాడట!' ఉత్తరం మడిచి, దానితో లక్ష్మి బుగ్గమీద కొట్టాడు.

'ఆవిషయం మీరు చెప్పకముందే తెలుసు!' నవ్వింది లక్ష్మి.

అన్నగారివద్దనుంచి భర్తపేర వచ్చిన ఉత్తరంచూసి నీళ్లతో కవరువిప్పి లోపల ఉత్తరంచూసి తిరిగి అంటించేసింది లక్ష్మి ఏమీ ఎరుగనట్లు. మరో రెండు రోజుల్లోనే అన్నయ్య వస్తాడని ఆశించింది.

'అయితే అన్నగారువస్తే. యింట్లో ఉన్న మినుములు, పెసల బస్తాలు ఖాళీచేసేస్తుందన్నమాట చెల్లెలు పిండివంటలు చేసి!" పకపక నవ్వాడు దీక్షితులు.

'మా అన్నయ్య మీలాంటి బకాసురుడు కాదండీ!' కొంటెగా వెక్కిరించింది లక్ష్మి.

'అయితే రాకరాక వచ్చే అన్నయ్యకు ఏం బహుమతి యిస్తావు?'.

'అది బావగారి బాధ్యత!'

‘అయితే చెల్లెలు గారి బాధ్యత భర్తదగ్గర, అన్నయ్య దగ్గర బహుమతులు పొందడమే నన్నమాట!’

‘అంతే!’...కలకల నవ్వింది లక్ష్మి.

‘ఏమండీ.... పండుగకు నాకేం చీర తెస్తారు?....ప్రక్కయింటి సీత తణుకు నుంచి తెల్లసిల్కు కనకాంబరం పూలచీర తెప్పించుకుంది......ఎంతో బాగుంది!’

‘ఓహో యీ ఉపోద్ఘాతం అది కావాలనా... మన బాణసంచా ఖర్చు పూర్తయ్యాక డబ్బు మిగిలితే......’

మాటలు నమిలేసి, అనవసరమైన సంసారం ఖర్చునుంచి దూరం కావాలంటూ, భోజనాలు సిద్ధం చెయ్యమని కోపం అభినయిస్తూ కసిరాడు దీక్షితులు. కాళ్లు చేతులు కడుక్కుందుకు దొడ్లోకి వెళ్లాడు. భర్తకు తువ్వాలు సబ్బు అందిచ్చింది లక్ష్మి.

సుందర్, ఉష హరికేను లైటు ముందు కూర్చుని పాఠాలు చదువుతున్నారు శ్రద్ధ అభినయిస్తూ. బడిలోని మేస్టారు యింట్లో కూడా ఎప్పుడూ కనిపిస్తూండడం సుందర్‌కు, ఉషకు స్వేచ్ఛగా ఉండడానికి కొంచెం కంటకంగానే ఉంటుంది. ఎటొచ్చి సాయంత్రం, ప్రాతఃకాలం,
దీక్షితులు పనిమీద ఊళ్ళోకి వెళ్ళినప్పుడు నదిసె దగ్గర చనువుతీసుకొని అల్లరిచేస్తూ ఆడుకోడం వాళ్ళ అలవాటు.

తణుకు హైస్కూల్లో చదువుతున్న పాత్రుడు, దీక్షితుని మొదటి తమ్ముడు సైకిలు యింట్లో పెడుతూ పుస్తకాలసంచి ఊపుకుంటూ హుషారుగా లోపలికి వచ్చాడు. రోజూ ఆటలు ఆడుకొని చీకటి పడుతుండగా, సైకిలు త్రొక్కుకుంటూ మామూలుగా యింటికివచ్చే పాత్రుణ్ణిచూసి దీక్షితులు ఏమీ ప్రశ్నించలేదు.

దీక్షితులు తండ్రి రుద్రాక్షతావళంతో రామజపం పూర్తిచేసికొని భార్యా సహితంగా, పిల్లలపంక్తిని కూర్చుని, కోపలి వంటకాలు భుజించడానికి వచ్చారు. తండ్రి కొడుకులు ఊరులోని రాజకీయాలు, పంటల రీతులు సంభాషణల్లో దొర్లించారు. పాత్రుడు మధ్యలో తన స్కూలులోని వింతలు విశేషాలు వల్లించాడు. ఉష, సుందర్, మూగనోముపట్టినట్లు భయభక్తులతో వదినెను సంజ్ఞలుచేస్తూ కావలసినది అడిగి వేయించుకు తిన్నారు. లక్ష్మి అన్నయ్య దీపావళికి తమయింటికి వస్తున్నాడని విని సూర్యారావు చాలా ఆనందించాడు. అతని రాకవల్ల తమయింటి పరపతికూడా యిరుగు పొరుగు జనంలో పెరుగుతుందని సంతృప్తిపడ్డాడు.

వార్ధక్యం వచ్చిన సూర్యారావుకి, బ్రహ్మయ్యగారికి వేదాంతతత్వం ప్రబలి, మనస్సులు కలిసిపోయాయి. భోజనాలయ్యాక పేకాడుతూ కూర్చోవడం, తరువాత ఓపికఉంటే ఊళ్ళోకి షికారువెళ్ళి స్నేహితులతో కాస్త కాలక్షేపంచేసి, యింటికివచ్చి, సుష్టుగా భోజనాలు చేసుకొని, చుట్టకాలుస్తూ, పొడుం పీలుస్తూ, పిల్లలకు పాఠాలు చెప్పి పడుకోడం మామూలు వారికి. బ్రహ్మయ్యగారు మంచం పట్టాక కొద్దిగా ఓపికతో తిరుగుతున్న సూర్యారావు అప్పుడప్పుడు ఆయనదగ్గర చేరి మాటలాడేవాడు. లక్ష్మి యింటిపనులన్నీ సర్దుకుంటూ బ్రహ్మయ్యగారికి కూడ సేవ చేస్తోంది.

భోజనాలు ముగిశాక, సూర్యారావు, దీక్షితులు బ్రహ్మయ్యగారిదగ్గర చేరారు. ఊళ్ళోని ఆయుర్వేదడాక్టరు యిచ్చిన భస్మం తేనెలో కలిపి మందు అందిచ్చాడు దీక్షితులు.

శివరాం రాక చెప్పాడు. బ్రహ్మయ్యగారి ఆనందం తరంగాలుగా హృదయంలో కదలి పెల్లుబికింది. చాలాకాలానికి పెద్దవాడై పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్న మనుమణ్ణి చూసుకుంటా ననుకుంటూ. వెంకటేశ్వర్లు మాత్రం వీలైనప్పుడల్లా నెలకైనా ఒక్కసారి వచ్చి బ్రహ్మయ్యగారిని చూసి, ఏదో డబ్బు కావాలంటూ పట్టుకుపోతూనే వున్నాడు. ఒక్క లాయరువృత్తికోసం అడిగిన ధనసహాయం తప్ప శివరాం తన బాధలు ఎప్పుడూ బ్రహ్మయ్యగారితో చెప్పుకోనేలేదు. స్వార్థత్యాగంతో, ప్రాపంచికమైన కోర్కెలు చంపుకొని యౌవనంలోనే ఒక విచిత్రమైన వైరాగ్యం ఏర్పరచుకుని బ్రతుకుతున్న శివరాంపై జాలివేసింది బ్రహ్మయ్యగారికి. తన అంత్యదశ దగ్గరకు వచ్చినట్లున్నా శివరాంను ఒక గృహస్థుడిగా చూడలేక పోతున్నాననే చింత బ్రహ్మయ్యగారిని వేధించసాగింది.



“నీకోసం ఇప్పుడు చూపకే”

చిత్రం: కోకా జానకి, కాకినాడ.

బ్రహ్మయ్యగారితో కాస్సేపు మాట్లాడి ఆయనకు విశ్రాంతి యివ్వాలనుకుంటూ, తండ్రీ కొడుకులు ఆయన గదినుంచి నిష్క్రమించారు.

దీక్షితులు తన పడకగదిలోకి పోయి, పరిశుభ్రంగా అమర్చిన పరుపుమీద ఒత్తిగిలి, భార్య తయారుగా ఉంచిన తాంబూలం నమిలి, కోడిగుడ్డు దీపం ముందు తెలుగు నవల ఒకటి చదవడం మొదలుపెట్టాడు. భోషాణంమీద కూర్చుని, హరికేను లైటుముందు తనపాఠాలు వల్లెవేసుకొంటున్నాడు పాత్రుడు. సుందర్, ఉష, మరొక దీపం ముందు కూర్చుని పుస్తకాలు తెరుచుకొనే నిద్రలో జోగుతున్నారు. వంటింటిపనులు పూర్తిచేసికొని తడి చేతులతో బయటకు వచ్చిన లక్ష్మి వేళాకోళంగా సుందర్‌ను, ఉషను మొట్టి మెలుకువ తెప్పించి వాళ్ళ ప్రక్కమీద పడుకోబెట్టింది. సుబ్బారావుగారు తన నవారుమంచంమీద పడుకుని భార్య సాగదీసుకుంటూ ఆశ్చర్యంగా చెబుతున్న పొరిగింటి కథలు వింటున్నాడు ఊకొడుతూ. లక్ష్మి బ్రహ్మయ్యగారి మంచంవద్దకు వెళ్లి వేన్నీళ్ల చెంబు ముక్కాలిపీటమీద పెట్టి, కోడిగ్రుడ్డుదీపం బాగా చిన్నదిచేసి, నిద్రపోతున్న బ్రహ్మయ్యగారి వక్షంమీద దుప్పటి పూర్తిగా కప్పి బయటికి వచ్చింది. ఇంట్లో ప్రక్కభాగంలో అద్దెకుంటున్న పంచాయితీ బోర్డు గుమాస్తా భార్య బయటికి వచ్చి ఉబుసుపోకకబుర్లు మొదలెట్టింది లక్ష్మితో. ఆనాడు వండుకొన్న వంటకాలు, పొరుగింటి స్త్రీల గాజుల జతలు, క్రొత్త చీరలు, ఆమె పిల్లల పెళ్ళిళ్ళ కష్టాలు, కట్నాల విడ్డూరాలు అత్తల సాధింపులు గురించి నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకోసాగారు. ‘ఏమిటా నవ్వంటూ’ గట్టిగా కసిరేడు పాత్రుడు తన పాఠాలు తలకెక్కటంలేదంటూ, లక్ష్మి కబుర్లకు స్వస్తిచెప్పి పడకగదిలో దూరింది.

దీక్షితులు నవలాపఠనంలో నిమగ్నుడై కిరసనాయిలు లేక కొడిగడుతున్న దీపం సంగతే పట్టించలేదు.

‘ఏమిటండీ......యీ గ్రుడ్డి వెలుగులో చదువు?...కళ్ళుపాడై పోవూ?’ భర్త నెత్తిమీద కొట్టింది మృదువుగా లక్ష్మి. చేతిలోని పుస్తకం మూసి లాగేస్తూ.

‘కళ్ళుపాడైపోతే కళ్ళజోడు పెట్టుకుంటా. కళ్ళజోడు పెట్టుకొంటే ఇంకా అందంగా ఉంటా. ఇంకా అందంగా ఉంటే మా ఆవిడకు ఎంతసంతోషమో!’ పకపక నవ్వాడు దీక్షితులు.

‘ఆఁ...ఉన్న అందం చాలక...లేని

అన్వేషణ

అందంకూడా ఎందుకు?' సాగదీసుకుంటూ లక్ష్మి ప్రక్క మీద కూర్చుంటూ.

ఉతికిన తెల్లటి చీరలో, తురుముకున్న మొగలుపువ్వు ఘుమఘుమలలో, దీపం ఆరిపోతున్న మసక వెలుగునీడల్లో ఆరు నెలల గర్భంతో నిండుగా ఉన్న లక్ష్మి తనకంటె ఎంతో అందంగా కనిపించింది దీక్షితులుకు.

'ఒప్పుకుంటా... నాకంటె నువ్వు అందగత్తెవే!' లక్ష్మి చుబుకాన్ని గిల్లాడు దీక్షితులు. నవ్వింది లక్ష్మి.

'మొగలుపువ్వు ఎక్కడిదీ?'

'కోరిక కలిగి పాలేరుచేత తెప్పించుకున్నా యీ వేళ!'

'రాత్రి మొగలుపువ్వు పెట్టుకుంటే, సర్పాలు చేరుతాయి జాగ్రత్త!'

'నాకేం భయం లేదు!... అబ్బ! నిద్ర వస్తోందండీ!' అంటూ దీక్షితులును ప్రక్కకు గెంటి దుప్పటి కప్పుకుని ఒరిగింది లక్ష్మి.

కోడిగ్రుడ్డుదీపం ఆ దంపతుల ఎదురుగా తన విధ్యుక్తధర్మం నిర్వర్తించుకుంటూ కిటికీలోంచి వచ్చి గాలిలో ఆరిపోయింది.

ఉదయం బద్ధకంగా లక్ష్మి లేచేసరికే కామాక్షమ్మ దంతధావనం పూర్తిచేసుకుని దాసిచేత ఇంటి కసువులు పురమాయించింది. పెద్ద వసారాలో ఉన్న కోడలు అన్నగారు వచ్చే సమయంలో గర్భంతో ఉన్న కోడలిని కష్టపెడుతున్నట్లు అతనికి కనిపించనీయకుండా వార్ధక్యం వచ్చినా తనే గృహవిషయాలన్నీ నిర్వహిస్తున్నట్లు కనిపించాలనే చిన్న కోరిక కలిగింది కామాక్షమ్మకు. వంటింట్లోకి వెళ్ళి ఆరోజు చెయ్యవలసిన వంటకాలగురించి ఒక నిర్ణయానికి వచ్చేసింది. ఉదయాన్నే లేచి ఇంటి విషయాలు పట్టించుకుంటున్న అత్తగారిని చూసి ఆశ్చర్యపోయింది లక్ష్మి.

'బరువుగా వున్న యిల్లాలవు... ఈ పండుగరోజుల్లోనైనా కొంత విశ్రాంతి తీసుకోవమ్మా... మామూలు రోజుల్లో చాకిరీ ఎలాగ తప్పదూ!' సాగదీసుకుంటూ నవ్వింది చమత్కారంగా కామాక్షమ్మ.

బ్రహ్మయ్యగారికి బాగా ప్రొద్దెక్కాక మెలకువ వచ్చింది. మంచంమీద కూర్చునే [illegible] ఆయన ముఖప్రక్షాళనం జరిపించాడు. మందు తీసుకుని ఆరోజు ముసుముసు నాగలడనే ఉత్సాహం కలిగి కొత్త వోపిక తెచ్చుకుని ఖులాసాగా మాట్లాడడం మొదలుపెట్టారు అందరితో.

దాసీమనిషి ఆ తాటాకుకప్పుల మట్టి గదులు రెండు పేడతో అలికి ముగ్గులు పెట్టింది. కప్పుల వెదురుబొంగులనూ అంటిపెట్టుకున్న

బూజాలు గలిపి శుభ్రం చేసింది. తాటాకుల గదుల వరండాతర్వాత ఉన్న పెరడులో ఒకవైపు చామంతి మొక్కలు పూలుపూసి ఊగుతున్నాయి. ఆనందంగా పసుపు రాసుకొన్న ముత్తయిదువుల్లా బంతి మొక్కలు ఆకులరెమ్మలు విస్తృతం చేసుకుని మొగ్గలు వేసుకుంటున్నాయి. అరటి నున్నటి తొడలతో కసరత్తు చేస్తున్న వ్యక్తుల్లా ఆకుల చేతులు ఆడిస్తూ, ఉచ్ఛ్వాస నిశ్వాసాలలో చెమట బిందువులతో సగనిగలాడుతున్నాయి. పెరటితర్వాత ఉన్న పెంకుటిల్లు ముందు వరండాలో సుందర్, ఉష తలో క్రొత్త పుస్తకాలకు అట్టలు వేసుకొంటున్నారు.

దీక్షితులు స్నానాదికార్యక్రమాలు ముగించుకొని ఊళ్లోకి వెళ్ళారు, పిల్ల కొల్వాకు దక్షిణానవున్న పొలాలు అమ్మితేనన్న మునసబును కలుసుకొని ధరలు కనుక్కొంటా మని. పాత్రుడు చల్దిభోజనం చేసి, ప్రక్క వీధిలోని తోటివిద్యార్థుల ఇంటికి వెళ్ళాడు తారాజువ్వల తయారీ పరిశీలించాలని.

బ్రహ్మయ్యగారు ఆలోచనల్లో మునిగి తేలుతున్నారు. పదకొండు పన్నెండు గంటలకు నిడదవోలు వచ్చే రైలుదిగి బహుశా ఏ మూడుగంటలకైనా తప్పక మనుమడు శివరాం రాగలడని అనుకుంటున్నారు. శివరామ్ రాగానే తనకో క్రొత్త సుల్లుపంచె. లక్ష్మికి ఒక క్రొత్త సిల్కుచీర, బావమరదికి సూటు తప్పకుండా తెస్తాడు. తన ప్రక్కనే కూర్చుని ఇంతకాలం తాను నగరంలో చేసిన ఘనకార్యాలు, ధనిక యజమానులనెలా ఎదిరించింది, నిత్యము తనవద్దకువచ్చే పార్టీల కోర్టు వివాదాలు హాస్యంగా చెబుతాడు. తాను ఇంతవరకు గీసినచిత్రాలు ఒక్కొక్కటే చూపిస్తాడు. సుందర్, ఉషవచ్చి వాటిలో కొన్ని బలవంతంగా తమకిమ్మని వేధించి శివరాందగ్గరనుంచిపట్టుకుపోతారు. గడ్డం పెరిగి వడలిపోయిన వంకాయలా రక్తంలేక పాలిపోయిన వదనంతో రాలిపోయే పండులా మంచంపట్టిన తనవృద్ధ్యం శివరాంను ఆకర్షిస్తుంది. కబుర్లు చెబుతూనే పెన్సిలుతీసి కాగితంమీద తనచిత్రాన్ని గీసేస్తాడు. ఉట్టిగీతలలో ఆకృతిలోని సర్వభావాలు పట్టించే ఆ బొమ్మ తనకు ఎంతో ఆనందం కలిగిస్తుంది...ఆ బొమ్మ గొప్పతనానికి ఏ చిత్రలేఖన ప్రదర్శనల్లో ఎటువంటి బహుమతి లభిస్తుందో...ఆ బొమ్మ అమ్మకుండా శివరాం ఇంట్లోనే ఫోటో కట్టించుకు పెట్టుకొంటాడు. ఎరుపు తెలుపు వర్ణాలలో ఆ బొమ్మకు సౌందర్యం ఆపాదించి 'బ్రహ్మజ్యోతి' అని శివరాం నామకరణం చేస్తాడు. మనుమడి భావోద్వేగానికి తనకు పరవశత కల్గుతుంది...వస్తాడు శివరాం...వస్తాడు తప్పకుండా...ఆనందబాష్పాలు జలజల రాల్చారు బ్రహ్మయ్యగారు.

పన్నెండు గంటలకే భోంచేసి, దీక్షితులు పాత్రుడు తణుకు బయలుదేరారు, సైకిలు మీద. స్టేషనుకువెళ్ళి శివరాంను కలుసుకుని తీసుకురావడమే కాకుండా, మర్నాటి దీపావళి పండుగకు బాణసంచా తేవాలని ఉద్యుక్తులయ్యారు. దీక్షితులు సంవత్సరంలో అన్ని పండుగలూ నిర్లక్ష్యంచేసి ఒక్క దీపావళికే ఆనందిస్తాడు. బాణాసంచా కాల్చడమంటే అతనికి ఎంతో యిష్టం. రకరకాల బాణసంచా యింటికి తెచ్చి తెల్లవారేవరకు ఊరంతా సందడి కలిగేలా కాలుస్తుండడం అతని కలవాటు. సంసారబాధ్యతలు నెత్తిమీదపడాక, స్వతంత్రించి తండ్రి అనుమతి లేకుండానే దీపావళి వస్తే యిష్టం వచ్చినట్లు ఖర్చు చేసేస్తాడు. దీక్షితులు కొడుకు సరదాలకు తానెందుకు అడ్డు రావాలనే పుత్రప్రేమతో సూర్యారావుగారు ఊరుకుంటారు. అన్నగారి ఉత్సాహాన్ని పాత్రుడు ప్రక్కనుంచి ద్విగుణీకృతం చేస్తాడు. ఆ సంవత్సరము శివరాం కూడా వస్తాండటంవల్ల యింకా ఘనంగా దీపావళి పండుగ చెయ్యాలని నిశ్చయించారు. దీక్షితులు పాత్రుడు చిన్నపిల్లలైన సుందర్కు ఉషకుమాత్రం క్రొత్తబట్టలు కుట్టించి, తమకా క్రొత్తబట్టలకయ్యే ఖర్చుకూడా బాణసంచాకు ఖర్చుపెట్టాలని తీర్మానించారు అన్నదమ్ములు.

దీక్షితులు పంచె సైకిలు కట్టుకట్టి ముందు తమ్ముణ్ణి కూర్చోపెట్టుకొని హుషారుగా రోడ్డుమీద త్రొక్కేస్తున్నాడు. ఊరి మంగలి యింకా పొదిపుచ్చుకొని తిరుగుతూ దీక్షితులుకు నమస్కరించాడు. బడిలోని పిల్లలు, దీక్షితులు సైకిలు త్రొక్కడం చూసి చాటుగా ముసిముసినవ్వులు నవ్వుతున్నారు. గంపలో చిగురులు ఏరుకొనిపోతున్న పాలేరు భార్య సగౌరవంగా పరదాగా మారింది అన్నదమ్ములవైపు. ఇరుప్రక్కల బ్రహ్మజెముడు డొంకలు, జిల్లేడుపొదలు ఈతతుప్పలతో ఉన్న ఎరుపురంగు బూడిద రోడ్డు ఎత్తుపల్లాలలో సైకిలును కుదిపేస్తోంది.

కాళ్ళకసరత్తు వేగం సైకిలు చక్రాలను గిరగిర త్రిప్పేసింది. ఒక అరగంటలో తణుకు చేరారు అన్నదమ్ములు. పన్నెండుగంటలకు నిడదవోలు వచ్చే మెయిలుబండి ప్రయాణీకులను తెచ్చిన నరసాపురం రైలులోంచి శివరాం దిగిన జాడ కనిపించలేదు. బహుశా రాత్రి బండికి రావచ్చునని ఆశించారు అన్నదమ్ములు. ఈలోగా పట్నంలో స్నేహితులను కలుసుకొని పిచ్చాపాటి మాట్లాడుకుంటూ కాలం గడిపి, దుకాణాల్లో ఏభయి రూపాయిలు వెచ్చించి తారాజువ్వలు, వెలక్కాయలు, పిడుకలు, బొట్లు, చిచ్చుబుడ్లు, పిల్లలకు కావలసిన కాకరవత్తులు, మతాబులు, కప్పగంతులు అగ్గిపెట్లు, విష్ణుచక్రాలు, పాముమంగులు కొన్నారు అన్నదమ్ములు. బాణసంచా బుట్టల్లో కట్టించి స్నేహితులింట్లో పెట్టి, తిరిగి రైలుస్టేషను వెళ్లారు రాత్రి. ఎనిమిది గంటల రైలుబండిలోకూడ శివరాం కనిపించలేదు. ఎందుకురాలేదో ఏమిటో అనుకుంటూ అన్నదమ్ములు నిరుత్సాహపడి నీరసంగా సైకిలు త్రొక్కుకుంటూ, బాణసంచా సామానుల బుట్టలు సైకిలు వెనుకకట్టి, మౌనంగా యిల్లుచేరుకొన్నారు. రాత్రి తొమ్మిది గంటలకు వీధిలోనే నిలుచుని భర్తరాకకై నిరీక్షిస్తోంది లక్ష్మి. అన్నదమ్ములు సైకిలుమీదదిగారుబుట్టలతో. జట్కాకూడా వస్తుందని ఆశించింది లక్ష్మి. జట్కాలో దిగే అన్నయ్యను ఆదరణతో ఆహ్వానించాలని నిలుచున్న లక్ష్మికి ఆశాభంగమయింది.

★

(ఇంకా వుంది)

వికవికలు

సిక్‌లీవుమీద ఉన్న ఒక గుమాస్తాని గుఱ్ఱపు పందాల దగ్గర చూచి, సిక్‌లీవు అతనికి గ్రాంటు చేసిన ఆఫీసరిలా అన్నాడు.

"ఏం మిస్టర్, తలనొప్పి జ్వరము అని సిక్‌లీవు పెట్టి ఈ పందాలదగ్గర తిరుగుతున్నావు?"

'అబ్బే లేదండి. నాకు ట్రీటు మెంటు చేసే డాక్టరు ఒక నిముషంగూడ డిస్పెన్సరీలో ఉండడు. ఆయనకు గుఱ్ఱపు పందాలంటే ఇష్టం. అందుకని ఇందమ్మట ఉన్నాడేమోనని వెతుకుతున్నాను." అని ఆ సిక్ గుమాస్తా సమాధానమిచ్చాడు!!

—బొడ్డుపల్లి కృష్ణావధాని, కొవ్వూరు.

దగ్గర్లో వున్న గుళ్లో గంటల గణగణలు—ఎదురింటి రేడియోలోంచి దిక్కుల్ని చీల్చే శాస్త్రీయసంగీతాలాపన – పక్కింటి ముసలమ్మ శాపనార్థాలు (ఆమెమీద కత్తికట్టి ఎవరో చిన్న గుడ్డముక్క దారిలో పడేసి ముడి చెరగొట్టినందుకు) ఇటుపక్కింటి ఇల్లాలుకు పనిమనిషికి మధ్య జరుగుతున్న ద్వంద్వ యుద్ధంతాలూకు మధురస్వరాలు—ఇవన్నీ నలువైపులనుండి బయలుదేరి ఒక్కుమ్మడిగా రజని చెవులమీద దండెత్తి, విశ్వప్రయత్నంమీద విజయం సాధించాయంటే ఆమె ఎంతటి ప్రగాఢ సుషుప్తిలో మునిగి వుందో మీరే వూహించుకోండి. కళ్ళు తెరవగానే, ఏనాడో ముదిరిన ఉదయసూర్య కిరణాలు చురుక్కున పొడిచాయి. తుళ్ళిపడిలేచి అలారం గడియారంవంక చూస్తే ఏడున్నరైంది. ఛీ!...మొద్దులా నిద్రపోయిందన్నమాటతను. ప్రతిరోజూ అమ్మతోబాటు తనూ మేలుకునేది. దీనికంతకూ మూలకారణం అక్కయ్యే! నిన్న రాత్రి రెండుగంటలసేపు వాదించుకున్నా ఒకరి అభిప్రాయం ఒకరు ఒప్పుకోలేదు.

'మరో నాలుగేళ్ళలో మనం చంద్రమండలం చూడబోతున్నాం' అంది మాలతి. రజని ఆశ్చర్యంతో ఛటుక్కున నిటారుగా కూర్చుంది

'ఏమిటేమిటి? చంద్రుడిదగ్గరకా? మనం? ఎలా?' ఎవరో 'చీమకు చేటంత చెవులున్నాయ'న్నట్టనిపించింది రజనికి.

మాలతి రాకెట్ గురించి వివరించి, అది విశ్వాంతర యానం ఎలా చేయగలదో సాక్షాత్కరించింది రజని తలఅడ్డంగా వూపింది. 'చంద్రమండలానికి వెళ్ళడం మేమిటి నా తల కాయ! అసలు చంద్రుడు ఓ దేవత—నిన్న కథలో నువ్వే చెప్పావు, దేవతల్ని చూడాలంటే విమానంమీద వెళ్ళకూడదు. అది సగం దారిలో పడిపోతుంది. రోజూ తపస్సు చేస్తే దేవతలు కనిపిస్తారు' అంది కళ్లు పెద్దవి చేస్తూ రజని. ఏదో పరధ్యానంగా ఆలోచిస్తున్న రజని నాన్న ఈ మాటలువిని చిన్నగా నవ్వితే, మాలతి అట్టహాసంగా 'అరి నీ తెలివిమండ' అన్నట్టు నవ్వింది. మాలతి ఆ వుదయం సైన్సు మేష్టారు చెప్పిన చంద్ర మండలయాత్రను ఓపిగ్గా వివరించింది. రజని 'ససేమిరా' ఒప్పుకోనంది. ఆ పిన్న ప్రశ్నలూ జవాబులూ 'నీకుతెలకోయ లేదంటే' 'నీకు మెదడు లేదని' నిందారోపణలు. ఇలా రాత్రి పన్నెండుదాకా వెళ్ళి నిలిచింది.

'అబ్బ! అర్ధరాత్రిదాకా ఏమిటే గోల? రజనీ! నోరు మూసుకుని పడుకో! నోరెత్తావంటే వీపు చీరేస్తాను! అదిరించింది అమ్మ. రజనికి నిజంగా ఏడుపొచ్చింది. అక్కయ్య మాత్రం గర్వంగా విజయసూచకంగా చిరునవ్వు నవ్వింది. వెళ్ళిపడుకుందన్నమాటే కాని కళ్ళుమాత్రం మూతలుపడలేదు. పౌర్ణమినాడు రాత్రి పెదవాళ్ళు భోంచేస్తే చంద్రుడికోపం వస్తుందని ఈఅమ్మ చెప్పింది. అతనికి ఇరవైయేడుగురు భార్యలున్నారని ఈ అమ్మే నమ్మించింది. నెలకోసారి అందరితోనూ కలిసి ఆడుకుంటాడని ఈ అమ్మే ఒప్పించింది. అలాంటప్పుడు ఏదో అసంబద్ధంగా మాట్లాడుతూన్న ఆ అక్కయ్యను నాలుగు చీవాట్లు వేయకూడదూ? ఊహూ... అదేం లేదు. తనవీపు చీరేస్తుందట—వెనకటికి నృసింహస్వామి ఎవడో రాక్షసుడి కడుపు చీరేసినట్టు. గడియారం వినుక్కుంటూ 'అబ్బ! ఒంటిగంటైంది! ఇంకా



నిద్రపోలేదూ?' అంది... నిద్రలోకూడా కలలు-తనూ. అక్కయ్య గంధమంటగానికి ఏనుగుమీద ఎగిరిపోతుంటే చంద్రుడు శూలంతో పొడవటానికి వచ్చాడు.

'మీ ఇద్దర్లో ఎవర్నో ఒకర్ని పొడిచి చంపేస్తాను — ఎవరు ముందుకు వస్తారో చెప్పండి. లేకపోతే నేనే కళ్ళు మూసుకుని ఎవర్నో ఒకర్ని...'

'అమ్మో! అక్కయ్యపోతే నేను వుండలేను నన్నే ఎందుకో' అంది రజని. అతరువాత అంతా చీకటి-కల కరిగిపోయింది. రజని మేలుకుని చూస్తే అక్కయ్య తన పక్కనే హాయిగా నిద్రపోతోంది......రజని లేచి కృష్ణుడి పటానికి నమస్కరించింది. తలిదండ్రులు నేర్పిన అలవాట్లలో అదొకటి. ఆ దేవా ఎలాంటి చిక్కుల్లోనూ చిక్కుకోకుండా సురక్షితంగా గడవాలన్న ఆకాంక్ష.

రజని గబగబ మేడ దిగి వచ్చింది. తను మొండిగా వాదించినందుకు అక్కయ్య ఎంతో బాధపడి వుంటుంది. ఆమె వాదన సరైందని ఒప్పేసుకోవాలి, ఆమె కెప్పుడూ ఎదురు చెప్పకూడదు. అతరువాత నిన్నటికలను వివరించి చంద్రుడి దగ్గర శూలం వుంటుందో లేదో కనుక్కోవాలి. అక్కయ్య ఎదురుపడింది. అప్పుడే స్నానం చేసిమరి యాళీపిల్లలా జుట్టు చివర చిన్న ముడివేసింది. కళ్ళల్లో చిలిపి చిరునవ్వులపోకలు - తలనిండా రకరకాలపూలు - రజని ముక్కుమీద వేలేసుకుంది.

'అక్కయ్యా! ఇవేళ పిడుగుల్తో వర్షం కురవక మానదు.' అంది.

'శీతకాలంలో వర్షం కురవట మేమిటి! అయినా వాతావరణ పరిశోధకులకు తెలియని ఈ గొప్ప సంగతి మందమతివైన నీకెలా తెలిసింది చెప్మా?' అంటూ చెవి చిన్నగా మెలేసింది అక్కయ్య.

'పొద్దున్నే ఈబోణీ ఏమిటి కాని. ముందు సంగతి విను. నువ్వు ఏడు గంటలదాకా నిద్రలో వుంటావు అలాంటిది నాకంటె ముందుగా లేచావు ఈ చలికాలంలో లక్షవరహాలిచ్చినా నువ్వు స్నానం చెయ్యవు. లెక్కల్లో గుండు సున్నా వస్తూంటుంది కనక ఒక్కక్షణంకూడా పూరుకోక పలకమీద ఏవో చేస్తూనే వుంటావు...'

'ఒసే రజనీ! నికింకా తెలియదుగా మోలు! ఇవేళ బావొస్తున్నాడే!' అంది అమ్మ వంటింట్లోంచి. అక్కయ్య చిరునవ్వుతో గదంతా నింపేసి కదలిపోయింది. రజని ఆశ్చర్యపోతూ అమ్మ దగ్గరకు పరుగెత్తింది.

'అమ్మా! ఎవరే ఆబావ? మంచివాడేనా?' అంది అమాయకంగా.

'నీకు జ్ఞాపకం వుండదు. అప్పటికి నీకు ఏడాదిన్నర. సత్యంబావ మనింట్లోనే వుండేవాడు. అక్కయ్యకుబాగా తెలుసు. నువ్వంటే ఎంతో ఇష్టం అతనికి. ఎత్తుకుని తిరిగేవాడు. చూస్తావుగా!'


రజనికి సమాధానం తృప్తి కలిగించలేదు. ఏవో పూహాగానాలుచేస్తూ పళ్ళపొడి తీసుకుని దొడ్లోకి పోయింది

'అక్కయ్యకు బాగా తెలుసు' అన్న అమ్మ మాటలు మాలతి చెవుల్లో మళ్ళీ వినిపించాయి. అప్పటికి తనకు ఎనిమిదేళ్ళు. బావ ఎర్రగా, సన్నంగా వుండేవాడు. తనకంటె ఏడేళ్ళు పెద్ద-చిత్రంగా కబురు చెప్పేవాడు. నవ్వుతుంటే వెలుతురు భరించలేనివాడిలా కళ్లు చిట్లించేవాడు. అందంలో వుండే ప్రాముఖ్యతను గుర్తించే వయసు, తర్కజ్ఞానం మాలతికి ఆనాడు లేవు కనక, ఈనాడు నెమరువేసుకుంటోంది. తనకు తెలియకుండా జడచివర రాళ్ళు, కర్రముక్కలు కట్టడం-మొట్టికాయలు మొట్టడం-పుస్తకాలు దాచేసి ఏడిపించటం - అతని లీలల్లో ఇవికొన్ని. ఇవన్నీ, ఇద్దర్నీ సాన్నిహిత్యంలోకి తీసుకువచ్చాయి. ఒనాడు సత్యం డాక్టరుగారింట్లోంచి దొంగతనంగా పువ్వులు కోసుకొచ్చి దండకట్టి మాలతి మెళ్లో వేసి'నువ్వు నా పెళ్ళానివి'అన్నాడు. అందులో ఏదో పొరపాటు వుందనిమాత్రం ఆమెకు తెలుసు. తిన్నగా వెళ్లి అమ్మతో ఫిర్యాదు చేసింది.

'హారిపిడుగు! వుండు! వాళ్ళమ్మతో చెప్తాను.' అంది అమ్మ. మాలతి స్కూలు ఫైనలు పూర్తిచేయగానే ఇద్దరికీ పెళ్ళి చేసేయాలని ఇరుపక్షాల వారూ ఒడంబడిక చేసుకున్నారు. తరువాత రెండు నెలలకు రెండు కుటుంబాలమధ్య కలహాలు తలెత్తాయి క్రమంగా సత్యం మాలతి ఇంటికి రావటం మానుకున్నాడు. మరో రెండు నెలలకు అమ్మ, నాన్నతో సత్యం మరోవూరు వెళ్ళిపోయాడు.

ఆ తరువాత ఇన్నే

ఆర్.యం.చిదంబరం



సత్యంలో సత్యోదయం

రావటం! మాలతి స్కూలు ఫైనల్లో వుంది కూడా!

దొడ్లో ముఖం కడుక్కుంటున్న రజని కళ్లు అటూ యిటూ కదిలాయి. రంగురంగుల పువ్వుల్తో కలకలలాడుతూ వుండాల్సిన తోటంతా బోడిగావుంది. రజని కోపంతో తల నిలువునా ఆడించింది. అక్కయ్య తనతో సంప్రదించకుండా పువ్వులన్నీ కోసేసి తల్లో తురుముకుంది. 'ఇప్పుడర్థమైంది. అన్ని పువ్వులు దాని తల్లో ఎక్కణ్ణుంచీ వచ్చాయాని ఆశ్చర్యపోయాను.' అనుకుంది. దూరంగా ఆకులచాటున దాక్కున్న రెండు పువ్వులుమాత్రం మాలతి దృష్టినుండి తప్పించుకున్నాయి. కాని రజని చూసింది. లోపలికి పరుగెత్తింది.

'ఈ రెండు పువ్వులూ వదిలేశారే మండి రాణిగారు! ఇవికూడా తీసుకుని అలంకరించుకోండి-మరీ బాగుంటారు' అంది వ్యంగ్యంతో. కాని రజని కోపాగ్ని కొకరపువ్వొత్తిలో నిప్పురవ్వలాంటిది. మాలతి నిర్లక్ష్యంగా నవ్వింది. ఆ వేళ క్లాసులో చిన్న పోటీ వుంది. శుభ్రంగా, మంచిబట్టలు వేసుకుని, నవ్వుమొహంతో ఆ వేళ ఎవరు వస్తే వాళ్లకు ఏదైనా బహుమతి యిస్తానని క్లాసుటీచరు ప్రకటించింది. ఇప్పుడెలా? తతిమా అమ్మాయిలందరూ తలనిండా పూలు పెట్టుకు వస్తారు-రజని సంగతిసందర్భాలు వివరించింది. ఏనాడూ లేనిది మాలతి ఆమె కోరికను నిరాకరించింది.

'దానికేం? నీటుగా రావాలన్నారు, అంతేగా! మంచిపరికిణీ కట్టుకుని, జాకెట్టు తొడుక్కుని వెళ్లు-ఆ బహుమతి నిన్ను వెదుక్కుంటూ వస్తుంది.'

'ఔరా! ఎంతగా మారిపోయింది ఈ అక్కయ్య? ఇదంతా ఆ బావను చూటానికి ముందు - ఇక చూసిన తరువాత ప్రపంచం తల్లక్రిందులౌతుంది గామోలు!' అని పళపటపట కొరికింది రజని - తరువాత నెప్పెట్టి ఆ ప్రయత్నం మానుకుంది.

నాన్నగారు ఆఫీసుకు వెళ్ళిపోయారు.

గడియారం తొమ్మిది కొట్టింది.

రజని స్కూలుకు రెడీగా వుంది. మాలతి మాత్రం 'స్కూలు' అనేది వుందని మరచి అటూ యిటూ తిరుగుతోంది. సరే! అనుకున్నట్లు వీధిలో టాక్సీ ఆగింది. అందులోంచి బావ దిగాడు.

'ఇతనేనా నీ ముద్దులబావ?' అనడుగుదామని రజని వెనక్కు తిరిగింది. ఏదీ? అక్కయ్యేది? నిమిషమాత్రం కూడా యిక్కడే వుంది? పెట్టె - బెడ్డింగు - లెదర్ కేస్ - బాగ్ - ఫ్లాస్కు - అన్నీ అరుగుమీదికి - ఆ తరువాత అమ్మ ఆజ్ఞ ననుసరించి హాల్లోకి చేరు

కున్నాయి.

'ఏం నాయనా!...జ్ఞాపకం వున్నానా?' అని స్వాగతం పలికింది అమ్మ.

'ఆ...జ్ఞాపకం లేకపోతే ఎందుకు వస్తాడు? ఈ అమ్మకు ఎవరితో ఎలా మాట్లాడాలో తెలియదు. అంతకంటే తన్ను చూపించి 'ఈ అమ్మాయెవరో తెలుసా?' అనడిగితే బాగుండేది!' అనుకుంది రజని.

'అదేమిటి! అలాగంటావ్!...మిమ్మల్ని మర్చిపోవటమంటూ వుంటేగా జ్ఞాపకం వుంచుకోటానికి!.. ఇంతకూ జరిగిందేదో జరిగిపోయింది. నాన్నగారి పంతంకోసం నేను దూరంగా వుండాల్సి వచ్చింది కాని మనసుమాత్రం మీదగ్గరే వుంది.' అన్నాడు బావ.

'సత్యం! నువ్వు ఆనాటికీ, ఈనాటికీ మా కోరివి.' అంది అమ్మ నిర్మలప్రవాహంలా నవ్వుతూ.

'ఈ అమ్మాయెవరు? రజనేనా? ఎంతగా ఎదిగింది! అప్పుడు చిన్నపిల్ల - వేలెడంత వుండేది. అసలు గుర్తుపట్టలేకపోయాను. మొదట్లో ఏ పొరుగింటి అమ్మాయో అనుకున్నాను. ఏం చదువుతోంది?'

సత్యం అలా ప్రశ్నలు వేస్తాడనుకుంది రజని - కాని అతని దృష్టిమాత్రం సరళరేఖలో సాగిపోయింది. రజని ఎవరో కొత్త మేష్టర్ని చూస్తున్న కళ్ళతో అతనివంక చూసింది. మనిషి బాగా పొడగరి-కంఠంలో కారిన్యం - ముఖంలో ఆకర్షణవున్నా ఆ ప్రశంసకటంచు మీసం పగాన్నిమిం గేసింది.

హాల్లో కూర్చుని బూట్లు విప్పుకుంటున్నాడు. రజని కుర్చీకి దగ్గరగా నిలబడింది. తానేమీ తప్పకుండా అనుకుంటాడు. అతను ఏదైనా అడిగితే తప్పజెప్పేందుకు తను నేర్చిన రెండో మూడు ఇంగ్లీషు పద్యాలు కూడా వల్లెవేసుకుంది. మాలతి కాఫీ గ్లాసుతో ప్రత్యక్షమైంది.

'ఎవరు? మాలతేనా? ఎంతగా ఎదిగింది! అప్పుడు చిన్నపిల్ల! నిజంగా గుర్తుపట్టలేకపోయాను. చిన్న రుబ్బురోలు పాత్రంలా వుండేది. ఎంత అల్లరి చేసేదో! ఎంతలో ఎంత మార్పు!'

ఆ మాలతి సిగ్గుపడి భూమిలో అణువులు లెక్కపెట్టింది. రజని తల భగభగమండి పోయింది! (రుజావు దొరక్కపోయినా నమ్మొచ్చు.)

సత్యం కాఫీ తాగుతూ ఏవేవో చెబుతున్నాడు. అతన్ని అసిస్టెంటు ఇంజనీరుగా ఈ వూళ్ళో వేశారట అయిదు వందలు జీతం - విదేశాల్లో ఇంజనీరై పోతాడట.

'అవును సత్యం! ఒక నాడు కాకపోయినా ఒక నాడైనా నువ్వు వస్తావని మాకు తెలుసు. నిష్కారణంగా బతుకు దేరిన తగవులు ఎంతో కాలం నిలిచివుండవు. మీ నాన్న మా వారికి పది పేజీల వుత్తరం రాసి క్షమించమన్నారు. రెండు నెల్లో వస్తానన్నారు నాకలాంటి పట్టింపులు లేవు...'

'అక్కయ్యా! తో మిద్దెన్నరైంది!' అంది రజని మూడుసార్లు - కాని ఎవరూ వినిపించుకోలేదు. గట్టిగా నిట్టూర్చింది. ఏదో సినిమాపాట కొంచెం గట్టిగానే పాడింది. రెండుసార్లు అటూ యిటూ తిరిగింది. గేదె చెవిలో వేదం పఠించినట్టు అంతా నిష్ప్రయోజనం - ముఖ్యంగా ఆ సత్యం అటునుంచి ఇటు తిరగడు.

కాఫీ తాగి స్నానానికి లేచాడు. అతను కాళ్ళు జారవిడుచుకోకుండా సబ్బిళ్ళ పెట్టె అందించింది. వంటింటిదాకా వెంబడించింది.

'ఎవరి గొప్ప రేతో! ... వెనకటి నక్షత్రకుడు ఇలాగే పట్టుకుని వదలేదట.' అన్నాడు రజనివంక చూస్తూ - ఏదో హాస్యం వొలకబోద్దామన్న అభిప్రాయం అతనిది.

'అది గొప్ప రేకేం ఖర్మ? బంగాళా గుంప! పెబల్ ఇడ్లీ! కుమ్మడికాయ!' అంటూ మాలతి చప్పట్లు చరిచింది. ఒక్కసారి హాసాన్ని చీల్చుకుని కలుక్కుమన్న నవ్వులదండ సత్యం మెడలో పడింది. అతనూ నవ్వాడు.

ఇతరులకపకారం కలుగుతుందని తెలిసి కూడా చేసే పనుల్లో స్వార్థం వుంటుంది. ఈ వర్తమాన వ్యక్తి హృదయంలో స్వార్థపు చింతలున్నా, అవి ఇతరులకు హాని కలిగిస్తాయని తెలియదు అంటే కీడు కలిగించదని కాదు. మాటలు, చేష్టలు - వీటి ఫలితాన్ని, లేక పరావర్తనను వూహించే శక్తి లేదు. మనసులో వుండే ఇతర శక్తులు నిద్రిస్తున్నప్పుడు ఈ శక్తికి బలం చేకూరవచ్చు. అంతే నిజానికి. రజన్ని ఏడిపించాలని మాలతికి లేదు. తనకూ సరదాగా మాట్లాడటం చేతనవునని సత్యానికి రుజావు చేయాలన్నదే ఆమె అభిప్రాయం. సత్యంకూడా అంతే - కాని రజని ఎంతగా బాధపడుతుందో ఎవరూ వూహించలేదు. అందుకవకాశం లేదుకూడా.

'నన్నేం ఆక్షేపించక్కర్లేదు ... మా స్కూల్లో మొన్న చూపించిన సినిమాలో హిట్లర్ మీలాగే వున్నాడు ... అందుచేత మిమ్మల్ని హిట్లరని పిలవొచ్చు - ఇంక అక్కయ్యకూ వున్నాయి పేర్లు. అవి...అవి.' అంటూ ఆగిపోయింది - రజనికి మాలతి మనసు కష్టపెట్టడం యిష్టంలేదు.

'గయ్యాళినుండి!' అంది అమ్మ ప్రేమతో.

'హిట్లరు మహామేధావి - ప్రపంచంలో మూడొంతులు జయించి అందర్నీ గడగడలాడించాడు. అతని నామధేయం నాకు దొరికినందుకు ఎంతో అదృష్టవంతుణ్ణి' అని తన విపుతినే తట్టుకుని మెచ్చుకున్నాడు సత్యం.

సత్యంలో సత్యోదయం

రజని పుస్తకాలు తీసుకుని ఒక్క విసురుతో వీధిలోకొచ్చింది.

చిన్నపిల్లల మనసు అతి సున్నితమైంది. అయస్కాంతపు సూదిలాంటిది. మరో అయస్కాంతపు ఉత్తర దక్షిణ ధ్రువాల సహాయంతో దాన్ని ఆకర్షించవచ్చు - లేదా దూరంగా తరిమికొట్టొచ్చు. అంతే కాక అదో మట్టిముద్దలాంటది. రజని ఆలోచిస్తూ నడుస్తోంది. ఆమెకు తీరని ఆశాభంగం - బాధంతో అసహ్యం వేసింది. ఆమె వూహించింది వేరు - జరిగింది వేరు - తనతో ప్రేమగా మాట్లాడతాడని - తన హాబీ పుస్తకం - అందులో వున్న రకరకాల, రంగు రంగుల పువ్వులు - జంతువులు - మేకలు - పొట్టిమనుష్యులు - చూపిద్దామనుకుంది. ఇంగ్లీషు పద్యాలు అందరికంటే తనకే ఎక్కువొచ్చు - కాని సత్యం దృష్టిలో ఆ యింట్లో వున్న వ్యక్తులు ముగ్గురే - మాలతి - ఆమె తలిదండ్రులు.

రజని అతని దృష్టిరేఖనుండి బయట పడింది.

రజని నాలుగుసార్లు తల నిలువునా ఆడించింది.

'ఛీ!...ఈ బావ మంచివాడు కాడు. అతని మూలంగా అక్కయ్యకూడా నన్ను వేళాకోళం పట్టిస్తోంది.' అనుకుంది.

సరే! మనసులో రేగుతున్న భావాలకు, కాలానికి ఏమిటి సంబంధం?

ఎవరికి వారే, యమునాతీరే—సూత్రం వచ్చింది.

స్కూలు ముగిసినట్టు గంటలు గణ గణ మనగానే రజని తిన్నగా మాలతి క్లాసు రూంకు వెళ్ళింది. ఆ గది బోసినోటితో నవ్వింది. క్లాసులో ఎవరూ లేరు. ఆశ్చర్యపోతూ ఫిఫ్త్‌ఫారం చదువుతూన్న ఓ అమ్మాయి నడిగింది.

'వాళ్ళకు ఆఖరు పీరియడు సెలవు - జాగ్రఫీ మేష్టారు రాలేదు,' అంది.

రజని తిన్నగా ఆడపిల్లల వెయిటింగ్ రూంకి దారితీసింది. అక్కడెవరో ఇద్దరు ముగ్గురమ్మాయిలున్నారు - అక్కయ్య మాత్రం లేదు. రజనిమీద ఎవరో ఐస్ వాటర్ కుమ్మరించినట్టుంది. అక్కయ్యెప్పుడూ ఒంటరిగా వెళ్ళదు. అలా వెళ్ళవలసి వచ్చినా తనతో చెప్పి మరీ కదిలేది. ఏదో ఆలోచిస్తూ నుదుటమీద పడుతున్న ముంగురుల్ని సరిచేసుకుంటూ వక్రరేఖలో నడుస్తోంది.

'పాపం!...అక్కయ్య తోడు లేదు!' అంది ఎదురింటి విశాల - ఈ విశాల తన వెనకాలే వస్తున్న సంగతి రజనికి తెలియదు.

'మీ అక్కయ్య రెండు పీరియడులు ముందుగానే వుడాయించింది. చివరి పీరి

యాకా ఎలాగూ సెలవు – ఆముందు పీరియడ్లో తనకు విపరీతమైన తలపోటని. ఒక్క క్షణంకూడా క్లాసులో వుండలేనని మేష్టారితో మనవి చేసుకుని వెళ్ళిపోయింది.'

'అదా సంగతి!' అనుకుంది రజని – అయినా తనతో ఓమాట చెప్పిపోవచ్చుగా! ఏమో! ఓ మూల తలపగిలిపోతుంటే ఈ ఆలోచనలు రావు – చిత్రం! అక్కయ్య కెప్పుడూ తలనెప్పిరాదు. ఆవేళ పెందలాడే లేచినందున నిద్ర చాలకపోవచ్చు – అదే కారణమై వుంటుంది. జ్వరం కూడా వుండాలి. రజని అడుగులు పరుగులెత్తాయి – వెనక ఎవరో మగపిల్లలు 'డబల్ ఇడ్లీ!... బొండాం!..బొండాం!' అంటూ గోలచేస్తున్నారు. అదంతా తన్ను ఏడిపించటానికే – ప్చ్!–ఏం అనుకుని ఏం లాభం? అక్కయ్య వుంటే వెళ్ళి పట్టుకుని దులిపేది. 'ఇంగ్లీషు మేష్టారుతో చెబుతాను' అంటే చాలు – గుండె పగిలి అక్కడే చస్తారు. ఆ మాటలు తనూ అనగలదు. కాని త్వరగా వెళ్ళాలి. అక్కయ్య కెలావుందో ఏమో! వీళ్ళతో మసిత పేచీ పెట్టుకుంటే 'రోజస్ వార్'లా అంతు వుండదు.

ఇక్కడ ఓ విషయం చెప్పాలి. మనస్తత్వ దృష్ట్యా అయితేనేం. వాతావరణం మూలంగానైతేనేం అక్క చెల్లెళ్ళ మధ్య నిజమైన అనురాగం–ప్రేమ–ఉండటానికి ఆస్కారం లేదు. ఎప్పుడూ ఏదో ఒకదానికి పోటీపడుతూంటారు. తలిదండ్రులు నగలు, నాణ్యాలు – నిష్పక్షపాతంగా పంచి మనస్పర్థల్ని తగ్గించవచ్చు. కాని ప్రకృతి ప్రసాదించే సౌందర్యం మాటేమిటి? ఈ సత్యం చిన్నపిల్ల కూడా కనిపెడుతుంది. కాని రజని సంగతి వేరు. ఆమెకు అక్కయ్య అంటే ప్రాణం – ఇంట్లో ఉన్నప్పుడు ఆమె వెంటే తిరుగుతుంది. ప్రపంచం బూడిదైనా అక్కయ్య నవ్వుతూవుంటే చాలు.

నుదుటిమీద అమృతాంజనం రాసుకుని, శాలువా కప్పుకుని అక్కయ్య మంచంమీద పడుకుని మూలుగుతూ వుంటుందని రజని వూహించింది. ఇంట్లో అడుగుపెట్టగానే పకపకలు, కికకికలు చెవుల్లోంచి దూసుకుపోయాయి...రజనికి వళ్ళు మండింది. అక్కయ్య ఓమూల వంట్లో బాగాలేక బాధపడుతూంటే ఈ బావ చేస్తున్న గోలేమిటి? తినబోతూ రుచెందుకని హాల్లో అడుగుపెట్టింది. రజని నిప్పుతొక్కినట్లు ఎగిరి గంతులేసింది. ఆ మీసాల బావ కుర్చీలో కూర్చుని చేతులూ, కళ్ళూ భరతనాట్య భంగిమలో కదలిస్తూ ఏదో చెబుతూంటే అతనికొద్దిదూరంలో చాపమీద కూర్చున్న మాలతి విరగబడి నవ్వుతోంది. రామాయణం తదేకదీక్షతో చదువుతున్న అమ్మ కూడా మధ్యమధ్య తన నవ్వు జతచేస్తోంది

'అక్కయ్యా! నీ తలనొప్పి అప్పుడే మాయమైందటే?' అంది రంగంలో ప్రవేశించిన రజని. ఆమె రాకను అంతవరకూ ఎవరూ గుర్తించలేదు.

'ఎవరికే తలనొప్పి? నీ మొహం చూస్తుంటే అదేదో నీకే వచ్చినట్టుంది.' అంది అమ్మ.

'పాపం! ఆ పొడుగాటిజడను మోయలేక కావచ్చు!'

అది బావ రిమార్కు – రజని జడ పొడవు పదకొండు అంగుళాలకన్నా వుండదని అతని మాటల అడుగున దాక్కున్న భావం.

'నీకేం తెలియదమ్మా! అక్కయ్య మూడింటికే ఎందుకు బడి వదిలింది?'

మాలతి ముఖంలో క్రమంగా నవ్వు మాయమై విషాదరేఖలు గజిబిజిగా అల్లుకోటం రజని గమనించలేకపోలేదు.

'ఎవరో ఇద్దరుముగ్గురు మేష్టర్లు రాలేదట' రజని విజయ గర్వంతో ఫక్కుమంది.

'పాపం! ఈవిడ తొందరగా ఇంటికి రావాలని మేష్టరుగార్లంతా కూడబలుక్కుని ఒక్కమ్మడిగా రావటం మానేశారు! అక్కయ్యోయ్! అసత్యము పలుకరాదు! తెలిసిందా?......అమ్మా! తన తల రెండు చెక్కలుగా పగిలిపోతోందని మేష్టారితో అబద్ధం చెప్పి, ఇంటికి వచ్చేసింది. ఉండు రేపు లెక్కల మేష్టారితో చెప్తాను.' ఆ లెక్కల మేష్టారికి రజనంటే ఓ ప్రత్యేకానురాగం–మాలతి హాపీల్–క్లాసులో మొహం మీదే ఆయన తిట్టిపోస్తాడు – అందుకని – ఈ నగ్నసత్యాలు తెలిసే రజని ఈ అస్త్రాన్ని వదిలింది

'అదికాదే అమ్మా!...' అంటూ మాలతి ఏదో చెప్పబోయింది.

విశాలంగా కనిపించి హఠాత్తుగా ముళ్ళపొదల్లో మాయమైన కంకరరోడ్డులా ఆమె మాటలు ఆగిపోయాయి



'చిత్రం: తులసీ భాస్కరరావు, కాకినాడ.

'ఎవరూ? ఆ రఘంగాడేనా మీ లెక్కల మేష్టారు? వాడు నాకు చిన్నప్పట్నుంచి స్నేహితుడు. మధ్యాహ్నం కూడా కనిపించాడు. నేను చెప్తాలే భయపడకు' అని అభయమిచ్చాడు సత్యం.

'అదికాదు సత్యం! అబద్ధం ఎందుకు చెప్పావే? అందులోనూ గురువుతోనా? ఇలా ఎన్నడూ అనలేదే!' అని మందలించింది అమ్మ.

పాపం మాలతికి చెబుదామనే వుంది. కాని ఎలా చెప్పటం? ఏమని చెప్పటం? మనోభావాల్ని క్రమపద్ధతిలో తార్కికంగా వివరించేందుకు కావలసిన భాష, వాస్తవికత, వుద్రిక్తత ఆమెకు లేవు. కళ్ళతో చూసిన వస్తువును వర్ణించవచ్చు. చెవుల్లో వినినపాటను తిరిగి పాడవచ్చు. కాని హృదయంతో చూసిన ఓభావానికి ఆకృతి, పేరు, వయసు నిర్ణయించటంఎలా? ఆకాశానికీ, భూమికీ ఆశతో ముడివేయటంలాంటిదది. రెండు హృదయాలమధ్యవున్న అనురాగాన్ని, ఆకర్షణను ప్రేమను ఏకవి వర్ణించలేడు. ఏ గాయకుడూ గానం చెయ్యలేడు. ఏ చిత్రకారుడూ చక్కటి చిత్రరూపంలో ప్రదర్శించలేడు. అది కనిపిస్తూ చేతికందకుండా దూరంగా వుండే ఓ అపూర్వవస్తువు. దాన్ని మాలతి ఎలా వివరించగలుగుతుంది?

'నాకు తెలుసు. సత్యంగారి హాస్యం విని పకపక నవ్వటానికి' అంది రజని.

'ఒక్కటేస్తాను' అంది వుడుకుమోత్తనంగా మాలతి.

'సత్యంగారేమిటే నీ మొహం! బావ అనలేవూ?' అని సరిదిద్దింది అమ్మ.

రజని మేడమీదకొచ్చింది.

తన పుస్తకాలూ, ఆటవస్తువులూ వుంచుకునే టేబిలుమీద ఏవేవో పెద్దపుస్తకాలు, యాళ్ళకర్రలు, డైరీలు వున్నాయి. తనకు సంబంధించిన ఏవస్తువూ లేదక్కడ. అక్కయ్య పుస్తకాలు, బట్టలు కూడా ఎక్కడో చెప్పకుండా ఎగిరిపోయాయి. స్టాండుమీద కోటు, పాంటు వున్నాయి. తెల్లగా చక్కగావున్న గోడమీద ఆ 'మీసాలరక్కసుడి' ఫోటో వుంది. రజని కుంపటిమీద అన్నంలా కుతకుతవుడికిపోతూ 'దభీదభీ' మని మెట్లుదిగింది.

'నేను ఇంజనీర్ని కనక చెప్తున్నాను. ఈ మేడమెట్లు అట్టే కాలం నిలిచేట్టులేవు' అన్నాడు సత్యం.

'అక్కయ్యా! నా టేబిలు మీద ఏవో బండపుస్తకాలు, కర్రముక్కలు వున్నాయి. అవెవరివో నాకు తెలియదు. వెంటనే తీసుకుపోతే మూటకట్టి వీధిలో గిరవాటేస్తాను.'

★ సత్యంలో సత్యోదయం ★

'ఏడిశావ్! నీవు అప్పుడే మొదలెడుతుంది జాగ్రత్త! ఇవేళ్టినుండి మేడమీద గదిలో బావే వుంటాడు. మీ పుస్తకాలు నాన్నగారి గదిలో వున్నాయి. ఇవేళ్టినుండి నువ్వక్కడే చదువుకోవాలి!' అని హుకుం జారీచేసింది అమ్మ. ఆమె ఆజ్ఞకు తిరుగులేదు. రజనికి భయం వేసింది. నాన్నగారు ఎదురుగా భూతంలా కూర్చుని పరీక్షగా చూస్తుంటే ఎలా చదవటం?...ఛీ!...ఇదంతా ఆ బావ మూలానే! ఆమెకతనిమీద కోపం రాలేదు. కాని అసహ్యం మాత్రం పెరిగింది.

* * *

రెండువారాలు గడిచాయి.

ఈ కొద్ది కాలంలో రజనికి—సత్యానికి మధ్యవున్న అగాధం వ్యాపిస్తూనే వుంది. ప్రతి చిన్న మాటకు సంఘటనకు రజని చిన్న మెదడు కల్పించుకునే అర్థాలు ఆమెలో విపరీత భావాల్ని రేకెత్తించాయి.

ఆ రాత్రి భోజనాలదగ్గర—

'దొండకాయకూర నాకొద్దు—' అనవించింది రజని.

ఆయింట్లో అదెవరికీ నచ్చదు. అందుకని పుష్కరానికోసారి కాని వండరు.

'తినవా? లేదా మానెయ్! మాకు అక్కర్లేదు' అంది అమ్మ.

'నాకిష్టం లేదని తెలిసికూడా ఎందుకీ కూర వండాలి?'

'ఇకముందు నీ యిష్టాయిష్టాలతో మాకు ప్రమేయం లేదు. బావకు ఆ కూరంటే ప్రాణం—అన్నం మానేసి ఆ కూర గంపెడు తినగలడట—' అని సమాధానమిచ్చింది మాలతి.

తొండముదిరి ఊసరవెల్లైనట్టు ఈ బావ అహంకారం భోజనాలదాకా వచ్చేసింది. ఏడుపు మొహం పెట్టి రెండుముక్కల మజ్జిగ పోయించుకుని నాలుగు మెతుకులు కొరికి వెళ్ళిపోయింది.

ఆ మర్నాడు సత్యం ఆఫీసునుండి టేప్ రికార్డర్ తీసుకువచ్చాడు. మాలతి సారంగలో ఏదో కీర్తన పాడింది. అమ్మ ప్రోత్సహిస్తే రజని కూడా రెండు పద్యాలు చదివింది. రికార్డర్ చేత మళ్ళీ పాడించినప్పుడు అక్కయ్యపాటను ఆకాశందాకా పొగడేసిన సత్యం రజనివంతు వచ్చేసరికి ఆముదం తాగిన మొహం పెట్టాడు. చివరకు 'గాడిద ఓండ్రించినట్టుంది—ఏం బాగా లేదు.' అన్నాడు. సత్యం ఆమెను వుడికించాలని అలా అన్నా రజని మరోలా అన్వయించుకుంది.

గవర్నమెంటు ఆఫీసులో పెండింగు పేపర్లలా ఈ సమస్యలిలా పెరుగుతుంటే మరో పరీక్ష ప్రశ్న ఎదురైంది. అక్కయ్య లెక్కల్లో కొంచెం మందమతి. అప్పుడప్పుడు ఈ లెక్కలవల్ల ప్రయోజనం ఏమీ లేదని ఆ సబ్జక్టును రద్దుచేయాలని తనలో నివేదించుకుంది. బావ ఎలాగూ వుండనే వున్నాడు కనక ఆ కోరిక నెరవేరదని తీర్మానించి వేళలో అక్కయ్యకు లెక్కలు చెప్పమంది అమ్మ. అనుకోకుండా సత్యం గారికిందుకు అమితంగా వుత్సాహంగిపోయి రాత్రి ఎనిమిది—ఒకొక్కప్పుడు తొమ్మిది—గంటలదాకా ఆల్జీబ్రా—జామెట్రీ బోధించేవాడు. దాని ఫలితంగా రజనికి అక్కయ్యతో మాట్లాడే అవకాశం—ముఖ్యంగా చంద్రమండలం—టెలివిజన్—సినిమాలు—వీటిని గురించి చర్చించే అవకాశం—పూర్తిగా నశించింది—అంతేకాక, క... స శరీరంమీద శిపుడున్నాడా లేడా? వుంటే ఎవ్వరికీ కనపడకుండా ఎక్కడ దాక్కున్నాడు? బ్రహ్మకి నాలుగు చేతులున్నాయి కనక రెండు ఎడమచేతులుండాలి. ఏ చేత్తో అన్నం తింటాడు? ఇలాంటి ప్రశ్నలు తీరని సమస్యలుగా వుండిపోయాయి. పోన్లే ఇంగ్లీషు - డ్రాయింగ్ అని చదువుదామంటే తొమ్మిదవుతుంది. ఆపైన సాయంత్రం స్కూలువిడిచాక సినిమాలు, షికార్లు, హాస్యపుకబుర్లు—తరువాత బావ ప్రవేశం—అక్కయ్యతో ఎప్పుడు మాట్లాడేది? ఒంటరిగా నాన్నగారి పర్యవేక్షణలో తను చదువుకోవాలి. ఛీ! అంతా తారుమారు!...

అంతటితో ఆగినా తృప్తిగా నిట్టూర్చేది... కాని అలా జరగలేదు.

అర్ధసంవత్సర పరీక్షలు పూర్తై ప్రోగ్రెసు రిపోర్టు చేతిలో పడింది. కంగారుగా లెక్కల మార్కులు చూసుకుంది. ముందు అనుకున్నదే కనక ఆశ్చర్యపడలేదు. ఏడవలేదు. 'నాకూ యాభైకి ఇరవై - అంటే నూటికి నలభై! హమ్మయ్య! ప్యాసైపోయాను.' అంటున్నా గానీ ఎందుకో—రజనికూడా తనకు యాభైకి వచ్చిన మార్కుల్ని రెండుతో గుణించి చూసుకుని నవ్వుకుంది. ఎందుతో గుణించినా ఆ మార్కులలాగే వుంటాయి.

ఈ విషయమై మాట్లాడుతూ క్లాసులో ఉపాధ్యాయిని ఇలా అంది: 'మన క్లాసులో ఇద్దరు ముగ్గురు విద్యార్థులకు కోడిగుడ్లు లభ్యమయ్యాయి. అదృష్టవంతులు. అసలు సున్న రావటం, ఫస్టుమార్కుతో సమానం. ఎందుకంటే వేయకూడనిదే వేసారు కొంచెమైనా

(53వ పేజీ చూడుము)



తెలివైన రైతు

పూర్వం గ్రామ్యాలో ఒక వ్యవసాయదారుడుండేవాడు. వాడు చాలా తెలివిగలవాడు. ఆపద సమయాల్లో ఎలా తప్పించుకోవాలో అతనికి బాగా తెలుసు. అతడు పొలానికి మామూలు ప్రకారము భూమి దున్నడానికై వెళ్ళాడు. ఎక్కడి నుంచి వచ్చిందో ఒక ఎలుగుబంటి వానిని సమీపించి "నేను నిన్ను తినడానికై వస్తున్నాను" అని బిగ్గరగా కేకపెట్టింది. అది రైతుని మొదట్లో కొంత హడలిపోయినప్పటికి అంతట్లో ధైర్యము తెచ్చుకొని 'ఎలుగుబంటీ! నీవు నన్ను చంపకు. నేను బంగాళదుంప పంట పండిస్తాను. వేళ్ళు మొదలయిన వాటిని నేను తీసుకొంటాను. మిగిలిన పైభాగమంతా నీవు తీసుకో' అని సమాధానమిచ్చాడు. "సరే మంచిది. కాని నన్నుగాని మోసగించావంటే నీకు చావుతప్పదు' అని ఎలుగుబంటి చెప్పింది. కొద్దిరోజులు గడిచింది. బంగాళా దుంపపంట పండింది. రైతు తనమాట ప్రకారం పైపంటంతయు ఎలుగుబంటికిచ్చివేసి అడుగు పంటంతయు, తాను తీసికొని బంగాళాదుంపలను బజారుకు తీసుకుపోవుటకై బండిమీద వేయించాడు ఈలోపున ఎలుగుబంటివచ్చి "ఏదీ నీ బంగాళదుంప ఎలాగుంటుందో చూస్తాన"ని రైతు నడిగింది. రైతు అంగీకరించి ఒక దుంప ఇచ్చాడు. దాని రుచి చూసి ఎలుగుబంటి 'నీవు నన్ను మోసగించావా' అని మీద పడబోయింది. అప్పుడు రైతు "సరే ఇకమీదట అడుగుపంట నీది పైపంట నాది" అని సమాధానపర్చాడు ఎలుగుబంటిని. దానికది అంగీకరించింది. రెండో సంవత్సరమున వరిపంట వేశాడు. పంట పండింది. వేళ్ళు అవన్నీ ఎలుగుబంటికిచ్చివేసి మిగిలిన ధాన్యమంతా ఇంటికి చేర్చాడు. అప్పుడు ఎలుగుబంటి వాటిని తిని కొద్దిరోజులకు జబ్బుచేసి చనిపోయింది. ఆ నాటి నుంచి రైతు ఆ ధాన్యంతో హాయిగా కాలంగడుపుతున్నాడు. ★


బి. వి. ప్రసాద్.

గేయకథా మంజరి

అందాల చేయి

రామూ, సోమూ
ప్రేమ నాడుకొను
చిన్నారి పాపలు,
అన్నాదమ్ములు.
తలవాకిట, పు
వ్వుల మొక్కలలో,
చిటి పొటి గంతుల
నటనలు చేసిరి.
కొళాయి జల్లుల
ఝలాన 'జిల్లు'ల,
చేతులూ ముఖాల్,
కడిగేసుకొనిరి.
తుమ్మి పూలబోల్
తమ అర చేతుల
రేకల, వింత వ
రీతి కన్గొనిరి.
'ఎంచక్కనివో,
యీ నాచేయ్', అని
యెవరికి వారే,
రవరవ నెరపిరి.
ఆక్షణమున, నొక
భిక్షువు చేరెను,
'అమ్మా ఆకలి'
అంటూ ముంగిట.
అందమైన దేది?
అరసి, చెప్పమని
పాపలాతనికి
చూపిరి చేతుల—
అంతలోనసే,
వారల చెల్లాయ్
శాంత వచ్చినది
చిరునవ్వులతో
బిచ్చగానికై
వచ్చడి అన్నం,
చిట్టిదోసిటను,
పట్టి వేసినది
'అందమైనదీ
అమ్మ చేయియే;
మీవి కావు, సు
మ్మా!' అనె భిక్షువు!
బిచ్చగాని నుడి
కాదంటారా?
మీరేమందురు?
బాలల్లారా!

సోమంచి సూర్యనారాయణశర్మ




2 (గతవారం తరువాయి)


జలజలను జాల్వారు వాగుల
సందడుల వినువిందులన్నీ
చెట్టుకొమ్మల గుట్టుతెలియని
చిట్టిపిట్టల పిలుపులన్నీ
చెంగుచెంగున పరుగులెత్తే
దొంగజింకల జంకులన్నీ
రోజురోజూ మోజులై పది
రోజు లిట్టే గడచిపోయెను.

దంహోరా మోత రాబిన్ గుండెల్లోనూ మోగింది. అయితే అండగా కండబలం గుండెబలం కల బలగం ఉండనే ఉంది. వాళ్ళతో నేస్తం తీయగా హాయిగా ఉంది. సందడిగా ఉంది. నిండుగా దండిగా ఉంది. వాళ్ళకు బాణాలే వీణలు. అడవులే మేడలు. చెట్లే దేవుళ్ళు. లేళ్లూ, జింకలూ ఆహారం. అప్పుడప్పుడు కలసి మెలసి తిరుగుతారు. విడిగా విచ్చలవిడిగా కూడా అడవంతా తిరుగుతారు. అంతా ఒకచోట చేరుకున్నప్పుడు ఎవళ్ల అనుభవాలు వాళ్లు చెప్పుకుంటారు. తప్పులు ఒప్పుకుంటారు. చేటన్నా, చెఱగన్నా తప్పుకుంటారు. వాళ్లని రాబిన్ అలా తయారు చేశాడు.

వీళ్లకు తలా ఒక కొమ్ముబూర ఉంది. దాంతో ఎంత దూరం నుంచైనా వాళ్లు తతిమ్మావాళ్లను పిలుచుకోవచ్చు. బారలు దూరమైనా బూరలు దగ్గరుంటే చాలు. వాళ్లకు అదే పదివేలు. ఇక బాణాలు నరేసరి. అవి వాళ్ళకు ప్రాణాలే! వీళ్లు పరగణాలో అడవిదొంగలని పేరుపడ్డారు. కాని వాళ్ళు దొరల్లా బ్రతికేవాళ్ళు ఎనిమిదివందల యేళ్ల క్రితంకూడా దొంగెవరో, దొర ఎవరో తెలిసేది కాదన్నమాట!

ఓసారి ఓ పదిహేను రోజులపాటు ఏ పని లేకపోయింది. రాబిన్ కు





ఏమీ తోచ లేదు. తింటం, తిరగటం తప్ప గొప్పపని యేమీ కనపడ లేదు ఏ బాటసారీ దారితప్పి ఆ దారిని రాలేదు సరదా, సందడీ, విందూ, వినోదం ఏమీ లేదు. బ్రతుకు విసుగ్గా వుంది.

ఆ రోజు ఉదయాన్నే పొగ మంచు దట్టంగా పట్టిబద్ధకంలా ఉంది. నిద్ర హాయిగా, మెలకువ విసుగ్గా ఉంది. రాబిన్ లేచి కూర్చుని ప్రక్కవాళ్ళను కూడా నిద్ర లేపాడు.

"చూడండి. కేవలం తింటూ ఊరికే ఎన్నాళ్ళు కూర్చుంటాం? మీ అందరికీ విసుగ్గా లేదూ? రోజులిలా గడిచిపోతుంటే మీరు కూడా చూస్తూ ఊరుకుంటారా? ఇలా తిని కూర్చోటం నా వల్ల కాదు. కావాల్సివస్తే మీరు కూర్చోండి. నేను పోతున్నాను. ఏ పిట్టయినా వలలో పడుతుందేమో! అవసరమొస్తే కొమ్ము బూర ఊదుతాను. కమ్ముకు రావాలి ... జాగ్రత్త," అని చెప్పి మరిబయలుదేరాడు రాబిన్.

బార్లీ పొడిలా మంచు రాలుతోంది. చిట్టిచిట్టి రాబిన్ పిట్టలు చిలిపిపాటలు పాడుకుంటూ చెట్టు చెట్టుకూ తిరుగుతున్నాయి. సెలయేళ్లు సందడిగా సరదాగా జారిపోతున్నాయి. లేతయెండ బంగారు వానలా ఉంది. చల్లగాలి హాయిగా ఉంది. రాబిన్‌కు ఎంతో ఆనందం కలిగింది. హుషార్‌గా అడవి దారి వెంటపడి పోతున్నాడు. కులాసాగా ఈలపాట పాడుకుంటున్నాడు.

కొంతదూరం పోయేసరికి బాగా పొద్దెక్కింది. నట్టడవిలోంచి చిట్టడవిలోకి వచ్చాడు అక్కడ పెద్ద చెట్లూ చేమలూ లేవు. తుప్పలూ, పొదలూ మాత్రం వున్నాయి. అంతవరకూ ఎవరూ ఎదురుపడ లేదు. కానీ తన ఎదట ఒక చిన్న

శుభశ్రీ

★ రాబిన్ హుడ్ ★

వాగూ, ఆ వాగుపైన బాటసాగులు దాటేందుకు వంతెనగా ఒక పెద్ద దూలం కనిపించాయి. రాబిన్‌కు ఎదురుగా అటుపక్కనుంచి వస్తున్న మరో మనిషి కూడా కనిపించాడు.

పదిహేను రోజులుగా మరో పరాయిమనిషిని రాబిన్ చూడనే లేదు.

ఎప్పుడూ అంతపొడుగు మనిషిని కూడా అతను చూడలేదు.

ఇటు రాబిన్‌హుడ్డూ అటు ఆ పొడుగు మనిషీకూడా వాగుకు ఒకే దూరంలో వున్నారు. ఇద్దరూ చాలా వేగంగానే నడుస్తున్నారు. ఒకేసారి ఇద్దరు దాటేందుకు వీలులేదు ఆదూలంమీద. తానుముందు దాటాలని రాబిన్ పరుగెత్తాడు. అలాగే అవతలమనిషీ పరుగెత్తాడు. ఒకళ్లకు తెలీకుండా ఒకళ్లు పోటీ పడ్డారు.

ఆ నిడివిమనిషిసంగతి ఇతనికి, ఈ అడివిమనిషిసంగతి అతనికీకూడా వింతగా వుంది

'ఆగు' అని గర్జించాడు రాబిన్‌హుడ్. 'ఇద్దరూ ఒక్కసారి దాటడానికి వీల్లేదు. నన్ను ముందురానీ' అన్నాడు.

'నువ్వే ఆగు ... నేనే ముందు దాటాలి' అన్నాడు పొడుగు మనిషి.

'నేనెవరో కళ్ళు కనపట్టంలేదా' రాబిన్ కోపంగా కళ్ళు పటపటలాడించాడు.

'నేనెవరో వళ్ళు తెలీటంలేదా' అంటూ పొడుగుమనిషి మొహం మటమటలాడించాడు. చేతులో ఓ కఱ్ఱ ఝుళిపించాడు

ఉడుకుమోతు రాబిన్‌కు ఉక్రోషం ఆగిందికాదు. ముఠానాయకుడుగా ఎన్నడూ అతనికి ఎదురుతిరిగినవాళ్లు లేరు. నేనెందుకు తగ్గాలి అనుకున్నాడు ఈ పొడుగుమనిషికి బుద్ధిచెప్పాలనుకున్నాడు. వెంటనే విల్లంబు గురిపెట్టి నిగలబడినవ్విడి 'ఇప్పటికయినా తప్పుకుంటావా లేదా' అన్నాడు హుంకరిస్తూ.

'అట్లే ఇంకా వాగేవంటే ఈ బాణం వెంటనే నీకు బుద్ధి చెబుతుంది జాగ్రత్త ...ఫోఅవతలికి ఫో...' అని ఒక వురుము వురిమాడు రాబిన్.

దీనికి ఆ పొడుగుమనిషి బెదిరిపోలేదు. బేజారైపారిపోలేదు. ఒక్కనవ్వునవ్వి 'పిరికివాడ బాణం గురిచేశావా? చేతులో ఆయుధం లేనప్పుడ నీ ప్రతాపం! భలే విగుడినే... చేతనయితే నువ్వూ తీసుకో లాఠీ... పడదాం పోటీ' అని ధైర్యంగా పిలిచాడు.

రాబిన్‌హుడ్‌కు భలే అవమానం వేసింది. ఇంతవరకు తనవెవ్వరూ "పి.. రి. .కి .వా...డు..." అనలేదు. జన్మలో ఆ మాట ఎవరైనా అంటారని కూడా అతను అనుకోలేదు అతని పౌరుషం దెబ్బతిన్నది. విల్లూ, అంబులూ నేలకు విసిరికొట్టి ఒరలోంచి కత్తిదూశాడు.

'ఒప్పుకున్నాం పొగబాటు... అయితే క్షణం ఆగు. నేనూ ఓ లాఠీ తెచ్చుకుంటాను. ఇక్కడే బలా

బలాలు తేల్చుకుందాం. ఎవడు పిరికి,... ఎవడు కాదూ... దెబ్బలో తేలిపోతుంది. సన్న నిమిషంలో వాగులో ముంచెత్తుతా చూస్కో — దెబ్బ' అని బొబ్బ పెరిచాడు రాబిన్. సరే కానిమ్మన్నాడు పొడుగుమనిషి.

ఆ పక్కనే ఒక ఓకుచెట్టు ఉంది. లాఠీకోసం రాబిన్ దాని కొమ్మ నరకసాగాడు. ఆ కొమ్మ నరికేటప్పుడు రాబిన్‌హుడ్ తన శత్రువు వైపు చూశాడు. అతను నిట్టాడిలా నిడివిగా భయంకరంగా ఉన్నాడు. తనే చాలా పొడుగనుకుంటే తనను మించిపోయాడా మనిషి! రాబిన్ ఆరడుగుల బారు. పొడుగు మనిషి ఏడడుగుల పొడుగున్నాడు. 'ఒడ్డూ పొడుగూ ఉంటేమాత్రం అడ్డూ ఆపూ లేకుండా వాగుతాడా వీడు' అని గొణుక్కుంటూ కొమ్మ నరికాడు రాబిన్ 'తనంత ఒడ్డూ పొడుగూ ఉంటేనే విరుగుడన్నమాట... కాకపోతే పిరికివాడే?... ఎంత పొగరు' అనుకుంటూ వచ్చి రమ్మని బొబ్బ పెరిచి పిలిచాడు రాబిన్

ఆ ఓకుకర్రలు ఆరడుగుల పొడుగున్నాయి. వాటిని మధ్యగా పట్టుకుని గిరగిర తిప్పుతూ ఇద్దరూ తలపడ్డారు. అదో రకం దెబ్బలాట. దాన్ని ఇంగ్లండులో 'క్వార్టర్ స్టాఫ్' అంటారు. ఎదటివాడి దెబ్బలు తప్పించుకుంటూ వాటంచూసి, వడుపుచేసి తలపైన గట్టిగా కొట్టడానికి ఇద్దరూ తంటాలుపడ్డారు. హోరాహోరీగా ఘోరంగా సాగింది యుద్ధం. గాలిలో 'రివ్వు'మంటూ లాఠీలు గోల చేశాయి. సామాన్యంగా ఈ కొట్లాటలో తల పగిలిపోతుంది దంతాలు విరిగిపోతాయి ఓడిపోయినవాడు పడిపోయి దయాభిక్ష కోరేవరకు కొట్లాట పూర్తి కాదు. ఇద్దరూ బలంలో పట్టుదలలో సమానంగా ఉన్నారు. కొయ్యవంతెనమీద గుర్రాలు పరుగెడుతున్నట్లు ఆ కర్రలు రెండూ కొట్టుకుని మోత పుట్టింది. 'హుం — హుమ్-హామ్'మంటూ ఇద్దరూ హుమ్మస్సుతో అరుస్తున్నారు. వాళ్ళకు తెలీకుండానే ఎంతో కాలం గడచిపోయింది. క్రిందవాగూ అలానే కదలిపోతోంది.

ఒక్కసారి రాబిన్ ఝుమాగా దెబ్బతీసి పొడుగు మనిషి ఎముకలు పొడిఅయ్యేటట్లు కొట్టాడు. దాంతో అతని దిమ్మ తిరిగిపోయింది. ఇలా అనుకుంటుండగానే రాబిన్‌కూ ఒళ్లు విరిగిపోయి, కళ్ళు తిరిగిపోయి, తల్ల క్రిందులైపోయింది తలలో ఆవిరులు పుట్టి వేడెక్కిపోయి-మరుక్షణంలో ఒళ్లంతా చల్లబడిపోయింది!

రాబిన్‌కు ఒళ్ళు తెలిసి కళ్ళువిప్పి చూసేటప్పటికి వాగులో మూడు మునకలు వేశాడు. పైన అడ్డదూలం మీదుంచి పొడుగుమనిషి వాగులోకి తొంగిచూసి "పిచ్చివాడ ...ఇప్పటికయినా తెలిసిందా ఎవరు ముందు వంతెన దాటేది...ఇన్ని గప్పాలూ కొట్టి ఎక్కడున్నావో ఇప్పటికయినా నీకు ఒళ్లు తెలిసిందాంట..." అన్నాడు మీసం దువ్వుతూ.

"నిజం. నువ్వే గెల్చావు. నువ్వే ముందు వంతెన దాటతావు. నీళ్లల్లో ఉన్నవాణ్ణి నేనెలా దాటుతాను?" అన్నాడు రాబిన్. అతని తలకు మంచిదెబ్బ తగిలింది. కాని తనబుద్ధి తక్కువకు నవ్వకుండా ఉండలేకపోయాడు. బొమగుడ్డల తలమీద బొప్పికట్టింది తన కావాలని జరిగిన సాహసంలో అపజయమైన ఆనందంగానే తీసుకున్నాడు రాబిన్.

మెల్లిగా ఒడ్డుకు చేరి రాబిన్‌హుడ్ కొమ్ముబూర మూడుసార్లు ఊదాడు. పొడుగుమనిషి నిలువునా నిశ్చేష్టుడైనాడు. ఏదో సన్నాహం ఉందనిపించింది-అర్థంకాలేదు. కాని యేమీ మాట్లాడలేదు.

బూరఊదిన కొద్దిక్షణాలకు ఎదర అడవిలోంచి ఓపన్నెండుమంది వీరులు విల్లంబులతో పరుగెత్తుకు వచ్చారు. చుట్టూ కమ్ముకున్నారు. రాబిన్‌కు ప్రియమిత్రుడు అయిన విల్ స్టట్లీ ఆదుర్దాగా దగ్గరకువచ్చి 'ఏమిటిదంతా మాస్టర్ - ఏమిటిది?' అంటూ ప్రశ్నించాడు 'ఏమిటీ ఒళ్ళంతా గలీజా? నీళ్ళగుంటలో ఊరేసిన పిండిబస్తాలా అయిపోయావ్! ఏమిటి సంగతి?' అని మళ్ళీ అడిగాడు.

రాబిన్ తాపీగా 'ఏంలేదు. పెద్దవిషయం. కాస్త ఒళ్ళుగట్టిపడ్డది అంటే ఆనుంచున్న పొడుగువీరుడూ, నేనూ తలపడ్డాం. నేను వాగులో పడిపోయాను' అన్నాడు

విల్ స్టట్లీ ఒళ్లు మండిపోయింది.

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి
రోజంతా నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి !

ఎందు చేతననగా: ఒకసారి తోముకుంటేనే
కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 వంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి, దుర్వాసన పోగొడుతుంది.

భోజనం చెయ్యగానే కాల్గేటును ఉపయోగించి బ్రష్‌తో పళ్ళు తోముకొన్నట్లయితే అనేకమందికి దంతక్షయం కావడం ఆగిపోతుందని, దంత వ్యాధుల చరిత్రలో ఇది అపూర్వ విషయమని, శాస్త్రీయ పరిశోధన వల్ల ఋజువైంది. అంతేకాదు. నోటినుంచి దుర్వాసన వచ్చేవారు దీనిని వాడినట్లయితే 10 మందిలో 7 మందికైనా వెంటనే గుణమిస్తుందనికూడా ఋజువైంది. ఒక్క కాల్గేట్ విషయంలోనే ఇవి ఋజువైనవి.

కాల్గేట్‌నుంచి నురగనురగమంటూ వచ్చేనురగ పళ్ళ సందుల్లోకి లోపలికంటా చొచ్చుకుపోయి, అక్కడ కుళ్ళి పోయి ఉండే ఆహార పదార్థాల కణములను బయటికి గిలా వేస్తుంది. పళ్ళు చాలా చెడిపోడానికి, దుర్వాసన రావడానికి కారణం ఆ కణములే.


కాల్గేట్‌తో పళ్ళు తోముకోవడమంటే పిల్లలకు చాలా సరదా: ఎందుకంటే దానినుంచి వచ్చే చాలా సేపు ఉండే పిప్పరమెంటు వాసనంటే వారు చెవి కోసుకుంటారు.



కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే,

- ✓ దంతక్షయం కాదు
- ✓ దుర్వాసన ఉండదు
- ✓ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి

మీకు పళ్ళపొడి అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా ఇన్ని లాభాలూ ఉన్నాయి ....ఒక డబ్బా కొన్ని నెలలు వస్తుంది!



తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం....ప్రపంచంలో మరే టూత్ పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.

DCG. 190T

★ రాబిన్ హుడ్ ★

గిర్రున పొడుగుమనిషి వంక తిరిగి చూసి'...సరే అయితే నీదుజన్మకు మరిచిపోకుండా సున్నంలోకి ఎముక లేకుండా సున్నికొడదాం...పొగరు బోతు దున్నపోతును వాగులో ముంచుదాం' అంటూ పైకి దూకబోయాడు.

'టాట్...ఆగు'అన్నాడురాబిన్ హుడ్.

'తొందరపడకు...ఇది మనకు పనికివచ్చే ఘటం. లాఠీయుద్ధంలో సాటిలేనిమేటి. మీబోటిగాళ్ళని ఓ డజనుమందిని తేలిగ్గా ఊదెయ్యగలడు తెలుసా? మన షెర్‌వుడ్ జట్టులో ఇతను చేరితే ఎంత బాగుంటుందో చూడండి...!' అని హెచ్చరించాడు.

ఆ డజనుమందికీ ఆ మాట 'అవును' అనిపించింది. 'నిజం... నిజం' అన్నారు.

రాబిన్‌హుడ్ ఆ పొడుగుమనిషి దగ్గరకు రెండడుగులు వేసి ఠీవిగా భుజంపైతట్టి 'భయపడకు మిత్రమా నా పేరు రాబిన్‌హుడ్' అన్నాడు.

ఆమాటకు కొంచెం ఆశ్చర్యపోయాడు ఆ పాతపడ్డ కొత్తమనిషి.

'వీళ్ళంతా నాజట్టులో వీరులు. నువ్వుకూడా మాతోకలిస్తే తాజా మాంసం తింటూ, మజాగా చుక్క వేసుకుంటూ, వేటదుస్తులు కట్టుకుంటూ నిశ్చింతగా హాయిగా మాతో ఉండిపోవచ్చు. అయితే యుద్ధానికి ఎప్పుడూసిద్ధంగా ఉండాలి. ఈ అడవుల్లో ఏ పుట్టలో ఏ పాము ఉందో తెలీదు. నాటింగ్‌హాం షెరీఫ్ మాకోసం చుట్టూ కాపుంచాడు. గుట్టుకనిపెట్టి పట్టుకుని ఉరికంబం ఎక్కించడానికి ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తున్నాడు. మేం కాకుల్నికొట్టి గద్దలకు వేయడం లేదు. కలవాళ్ళనికొట్టి లేనివాళ్ళకు పెట్టడమే మా జల్సా. అదే మా ఖులాసా. చుట్టుపట్ల బీదాబిక్కీ మమ్మల్ని చల్లగా ఎప్పుడూ దీవిస్తారు. సై అన్నావా సైదోడువై, తోడువై, నమయీడువై, సరిజోడువై హాయిగా ఉందాం. తిందాం. ఆడదాం...పాడదాం..ఏమంటావ్' అని ఆశగా అడిగాడు రాబిన్‌హుడ్.

ఈ మాటలకు అంత పొడుగు మనిషీ ఆనందంతో పొంగిపోయాడు.

'నే నెప్పుడో చేరిపోయాను మాస్టర్' అన్నాడు అతను.

ఒక్కసారి అందరికీ, ఆశ్చర్యం ఆనందం కలిగింది. అందులో కొందరికి ఏది ముందో ఏది వెనకో తెలీ లేదు. సంబరంగా చప్పట్లుకొట్టారు. ఎగిరి గంతేశారు. అల్లరిలో అంతా మొనగాళ్ళే! కొందరు నిక్షేపరాయుళ్లు పొడుగుమనిషిని పైకెత్తేసి ఆకాశానికి పోటీపెట్టారు!

'నేను నీపేరువిన్నాను చాలాసార్లు. కాని యింతమంచివాడవనుకోలేదు మాస్టర్. దెబ్బతినీకూడా ప్రేమ చూపిస్తున్నావు. అపజయం ఆనందంతో స్వీకరించావు. నా పేరు జాన్ లిటిల్ అంటారు. ఇవాల్టినుంచీ నీవాణ్ణి.' అన్నాడు అతను.

'కాదు'...'నీ పేరు సరికాదు.' అన్నాడు విల్‌స్టట్లీ. 'తల నెరసిన వాణ్ణి...నీకన్నా పెద్దవాణ్ణి...నీకు సరిఅయిన పేరు నేను పెడతాను. రాత్రికి మన రాజ్యంలో విందు జరిగేటప్పుడు అందరిముందూ నీ పేరు మారుస్తాను. మరోటి పెడతాను' అన్నాడు.

ఆ సాయంకాలం విందుకుముందు అంతా తప్పతాగి సరదాగా కుస్తీల్లోకి దిగారు. ఓ అరడజను మంది జాన్ లిటిల్ మీదికి కుప్పించి దూకారు. ఇటు ఈ అరడజను మందితో తనాబీలాంటి జాన్ లిటిల్ ఒక్కడూ పెనగులాడాడు. నట్టడవిలో నడిరేయి క్రూరమృగాలు కలబడినట్లు ఘోరంగా సాగింది పోరు. చిట్టచివరకి ఆ ఆరుగురు నిక్షేపరాయుళ్ళూ చచ్చి చెడి శాయంగల విన్నపాలై జాన్ లిటిల్‌ను ఓడించారు. అతన్ని నొక్కిపట్టి కూర్చొపెట్టి కొందరు మెడపైకి ఎక్కారు. విల్‌స్టట్లీ ఇదే సమయమని ఓ బొచ్చెతో సారాయి తెచ్చి జాన్ లిటిల్ నెత్తిన క్రుమ్మరించాడు. గమత్ గమత్‌గా ఏవేవో మంత్రాలు చదివాడు. నిక్షేపరాయుళ్ళంతా పగలబడి రాళ్లు గలపరించినట్లు నవ్వారు.

'ఏమిటీ గోల అబ్బబ్బబ్బ.' అన్నాడు ఉక్కిరిబిక్కిరై జాన్ లిటిల్.

'మరేం లేదు భయపడకు... వణక్కు...నీకు 'జాన్ లిటిల్' అనే పేరు మార్చి 'లిటిల్‌జాన్'గా నామకరణం చేస్తున్నాం. ఇహనించీ నీపేరు లిటిల్ జాన్' అన్నాడు విల్‌స్టట్లీ.

ఈ నిక్షేపరాయుళ్ల ఘనకార్యానికి వళ్ళుమండిపోయింది జాన్‌కి. కాని తర్వాత కోపమంతా ఖులాసాగా నవ్వేశాడు. అప్పటినించీ అతను లిటిల్ జాన్ అయిపోయాడు.

(ఇంకావుంది)★

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

17-2-1960 బుధవారం మొదలు

23-2-1960 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

మీ బుద్ధిబలంతో సమయానుకూలంగా ప్రవర్తించటంవల్ల మీ విరోధులుకూడా మీ మార్గానికి వచ్చేటట్లు చేసుకోగలుగుతారు. ఎంతభారమైన కార్యమైనా సులభంగా నెరవేర్చగల శక్తిసామర్థ్యాలు లభిస్తవి. బంధువర్గంలో చెలరేగిన కలహాలు ఈసమయంలో మీ కార్యక్రమాలకు ఆటంకం కావచ్చు. ప్రయాణాలు చేయవలసివస్తుంది. ధనవ్యయం అధికంగా కనిపిస్తుంది కాని అందుకు తగినంత ఆదాయం క్రమక్రమంగా పెరుగుతుంది. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. వృత్తివ్యాపారాలలో హోదా, మనస్సంతోషము బాగుంటవి సాధ్యమైనంతవరకు ఏ సందర్భంలోనూ తొందరపడి నౌకరీ మీద లయినవారితో కలహాలు పెట్టుకోవద్దు. వస్త్రాభరణాలు మొదలయిన విలువగల వస్తువులు కొంటారు. అనేకమంది అనేకరకాల సలహాలు చెబుతూ ఉంటారు. అంతమాత్రాన తొందరపడటం మంచిదికాదు. నిదానము, యోచన అవసరం. 18, 19 లలో విలాసవినోదాలు, బంధువులరాక, ధనప్రాప్తి.

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

స్వంతపనులలో కొంతశ్రమ. ధనవ్యయం కనుపిస్తున్నా, సంఘంలో పలుకుబడి, గౌరవము పెరుగుతవి. ఇతరులకు మీరు చెప్పిన మాటను ఏదోవిధంగా నిలబెట్టుకో గలుగుతారు. ఆదాయంకూడా బాగానే ఉంటుంది. పిల్లల ఆరోగ్యాన్ని గురించిన ఆందోళన ప్రారంభం అయ్యే సూచనలున్నవి. వ్యవహారరంగంలో పెద్దగా లాభించక పోయినా పరిష్కారమార్గాలు కనపిస్తవి. శుభ, పుణ్య కార్యాలు నిర్విఘ్నంగా జరుగుతవి. మీ మిత్రులు తమలోతాము కలహించుకుని చివరకు మిమ్ములనుకూడా అందులో దింపటానికి ప్రయత్నిస్తారు. వీలయినంతవరకు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మనస్సులో అనేక యోచనలు వస్తూ ఉండటంవల్ల ముఖ్య కార్యక్రమాలలో అకస్మాత్తుగా పొరపాట్లు జరిగే అవకాశాలున్నవి. వారాంతంలో విలువగల వస్తువులుగాని, డబ్బుగాని దొంగతనం పోవచ్చు. ఎవరువేమి చెప్పినా జాగ్రత్తగావిని. మీ విలు మానుకొని కార్యరంగంలో ప్రవేశించండి. 23, 24 లలో అనవసరమైన ఆందోళన. ఖర్చులు, శుభకార్య ప్రసంగాలు.

మిథునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర. పునర్వసు 1, 2, 3 పా.)

ఈ సమయంలో కార్యరంగంలో మీ బుద్ధిచాకచక్యము సమర్థత బాగా ప్రకాశిస్తవి బంధువర్గంలో ప్రాధాన్యత పొందగలుగుతారు మీ ఆరోగ్యం మాత్రం సంతృప్తికరంగా ఉండదు. అయితే బంధుమిత్రుల సహాయంతో మీ ప్రయత్నాలు సులభంగా నెరవేరుతవి. ఏ సందర్భంలోనూ మధ్యమనుష్యులద్వారా కలహాలు రాకుండా చూచుకోవటం అవసరం. మీకు ఇతరుల వద్దనుంచి రావలసినధనం వస్తుంది మీ శ్రమ వృధా అవుతుందేమోనని ఆందోళన కలుగుతుంది. కాని చివరకు అన్నివిధాలా సంతృప్తికరమైన ఫలితాన్ని పొందగలుగుతారు. అధికారులవల్ల జరగవలసినపనులు ఆలస్యంగా నెరవేరుతవి. కాని ఫలితం బాగుంటుంది. పాటివారివల్ల తగినంత ఆదరాభిమానాలు లభించకపోవటంవల్ల మనస్సులో విచారం కలుగుతుంది. పుణ్యకార్యక్రమాలలో పాల్గొంటారు. బంధుమిత్రులకు వ్రాసే ఉత్తర ప్రత్యుత్తరాలలో పొరపాట్లు రాకుండా చూచుకోవాలి 23, 24 లలో గౌరవలాభం. వృత్తిలో అభివృద్ధి, విశేషశ్రమ.

> **గ్రహస్థితి**
>
> కన్యలో రాహువు; ధనుస్సులో గురు శనులు, మకరంలో కుజ శుక్రులు కుంభంలో సూర్య బుధులు; మీనంలో కేతువు, కన్య తులా వృశ్చిక ధనుస్సులలో చంద్రుడు.

కర్కాటకం:

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

ఎందువల్ల ఏ సందర్భంలో బండి ఎక్కడ నిలుస్తుందోనని ఆందోళనమాత్రం మిమ్ములను బాధిస్తూ ఉంటుంది. కాని జరుగవలసిన కార్యక్రమాలు యథాప్రకారంగా సాగిపోతూ ఉంటవి. ఈ సమయంలో పనులలో ముందువెనుకలు కనుపిస్తూ ఉండటంవల్ల ధన విషయంలో కొంతశ్రమపడవలసివస్తుంది. మొత్తంమీద మీ గౌరవానికి లోపం రాకుండా కాపాడుకోగలుగుతారు. సమాజంలో పెద్దమనుష్యుల సహాయం లభిస్తుంది. వాహనాలు ఎక్కటం. యంత్రసంబంధమైన పనులలో నిదానం. జాగ్రత్త అవసరం. ముఖ్యంగా ఇతరులతో కలిసి చేయుపనులలో సాధ్యమైనంతవరకు భేదాభిప్రాయాలు రాకుండా చూచుకోవటం అవసరం. దక్షిణదిక్కునుంచి ప్రతికూలవార్తలు తెలియవచ్చు. పైకి మిమ్ములను గౌరవిస్తున్నట్లు నటిస్తు మీవల్ల కార్యం సాధించుకుందామనే మనుష్యులు వినయం నటిస్తు దగ్గరకు చేరతారు. జాగ్రత్తగా గమనించుకోవటం అవసరం 17, 18 లలో సుఖసంతోషాలు, ఇష్టవస్తుప్రాప్తి, మిత్రలాభం.

సింహం:

(మఖ పుబ్బ. ఉత్తర 1 వ పాదం)

ఇంతకుముందు మీమాటను నిరాదరణతో చూస్తున్న మనుష్యులు కూడా ఈ సమయంలో మిమ్ములనుగౌరవిస్తారు. సంఘంలో మీ బుద్ధిబలంతో ఉన్నతస్థితిని పొందగలుగుతారు. ఆదాయం ఒక్కసారి పెరగకపోయినా క్రమక్రమంగా సంతృప్తికరమైన స్థితికి వస్తుంది తలపెట్టినపనులు సకాలంలో సులభంగా సాధించకోగలుగుతారు [illegible] ప్రయాణాలు చేయవలసిరావచ్చు. విశేషంగా విలాసవినోదాలతో కాలం జరుగుతుంది. ఇతరులవల్ల నష్టకష్టాలు కలిగే సూచనలు కనిపిస్తవిగాని, దైవికంగా అటువంటి పరిస్థితి తొలగిపోయి మనశ్శాంతి లభిస్తుంది. ముందుముందు బాగా లాభించగల పనులకై డబ్బు పెట్టుబడి పెట్టవలసివస్తుంది. మిమ్ములనుగురించి ఎవరు ఏమనుకున్నా వాటిని లక్ష్యపెట్టకుండా ధైర్యంతో మీ ప్రయత్నాలను సాగించుకోగలుగుతారు. వారాంతంలో నీచులతో కలహాలురాగల అవకాశాలున్నవి. 23, 24 లలో కారణంలేని ఆదుర్దా. సుఖభంగం. అనవసర ప్రసంగాలు.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఒక ప్రక్క కారణంలేకుండా వచ్చే మాటలు మీ మనస్సును కలవరపెడుతున్నా, వృత్తి ఉద్యోగాలలో లోపం రాకుండా మీ ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చుకో గలుగుతారు. విద్యావంతులు, ఉన్నతస్థితియందున్నటువంటి పెద్దమనుష్యులు అన్నివిధాలా అండగా నిలుస్తారు. ఆదాయంకూడా పెరుగుతుంది. ఇతరుల కార్యభారం కొంతవరకు మీ పైన పడుతుంది. కుటుంబంలో ఖర్చులు పెరుగుతవి. అయితే ధన విషయమైన చింతమాత్రం ఉండదు. ప్రయాణ కార్యక్రమాలు ఆగిపోయే అవకాశాలున్నవి. శుభకార్యప్రయత్నాలు

ఒక నిర్ణయానికి వస్తవి. సాధ్యమైనంతవరకు ప్రతిపనీ శ్రద్ధతో నిర్వహించే తోటివారియొక్క ఆదరాభిమానాలను పొందగలుగుతారు. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. వారాంతంలో మీ ఆరోగ్యం పిల్లల ఆరోగ్యంకూడా లోపించవచ్చు. ఒక ప్రక్క మనస్సులో ఆందోళన మరొకప్రక్క అనుకూలత, పట్టుదల, కార్యదీక్ష కనుపిస్తు ఉంటవి. 17, 18 లలో అకస్మాద్ధనలాభం. అలంకార వస్తుప్రాప్తి, పడమరదిక్కునుంచి శుభవార్తలు.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

మనస్సుకు, దేహానికి కూడా విశ్రాంతి అవసరం. తత్కాలికంగా బాధ కనుపించకపోయినా ముందు ముందు కొంత అనారోగ్యం చేయగల అవకాశాలున్నవి. మొదట్లో ఆలోచించకుండా పెట్టుకున్న పనులు ఈ సమయంలో మానసికంగా కుంగదీయగలవు. గౌరవం బాగుంటుంది. ఆదాయం ఎంతవస్తున్నా కర్పూరం కూదిరి హరించుకుని పోతూ ఉంటుంది. పూజనీయులు మహాత్ములు మొదలయిన వారి దర్శనం. ధర్మకార్యములు నిర్వహించటం అనుకూలంగా జరుగుతవి. కొన్ని సమయాలలో పెద్దమొత్తాలుగా ధనం చేతికిరాగల అవకాశాలున్నవి. ప్రయాణాలు చేయవలసిన సూచనలు మాత్రం కనుపిస్తవి. కాని ఇతర కారణాలవల్ల నిలుపుకోవటం జరుగుతుంది. బంధుమిత్రులవల్ల కొన్ని సమయాలలో సహాయం లభిస్తుంది. కాని. మరొక ప్రక్క మానసికంగా బాధకనుపిస్తు ఉంటుంది. తలపెట్టిన పనులు మధ్యలో ఇబ్బందిగా తయారుకావచ్చు. కుటుంబంలోనివారి ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండవలసిన సమయం. 17,18,19లలో వృత్తిలో ఆడంబరం, ధనలాభం.

వృశ్చికం:

(విశాఖ4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

ఈ వారం మీ గౌరవ ప్రతిపత్తులు పెరిగే అవకాశాలున్నవి. మనస్సుల్లో ఇంతకుముందు ఉంటున్న భయాందోళనలు క్రమక్రమంగా తగ్గిపోయి మీ కార్యక్రమాలను సుఖంగా సాగించుకోగలుగుతారు, ఆదాయం కూడా బాగుంటుంది. కొన్ని సమయాలలో జరిగే ఖర్చులు తాత్కాలికంగా నిరుపయోగంగా తోచవచ్చు. కుటుంబంలోని వారికి స్వల్పంగా అనారోగ్యం కనుపించి వెంటనే నివృత్తి అవుతుంది. బంధుమిత్రులవల్ల ఆదరణ లభిస్తుంది. ధన సంబంధమైన లావాదేవీలలో ముందు జాగ్రత్త అవసరం. వారం రెండవ భాగంలో మీరు ఎంత జాగ్రత్తగా ఉందామనుకున్నా అకస్మాత్తుగా చేసిన పనులవల్ల శ్రమ, ధనవ్యయము భరించవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాదులలో డబ్బు అధికంగా పెట్టుబడి పెట్టవలసి రావచ్చు. ప్రయాణాలు సుఖంగా జరుగుతవి. స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన కాలం. 23, 24 లో పుణ్యకార్యాల నిమిత్తం ఖర్చులు, దుర్వార్తలు, శ్రమ.

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.

బాహ్య ఆడంబరం పెరుగుతుంది. మిమ్మలనుగురించి లోకులు ఎంతో గొప్పగా భావించేసమయం. అంగవల్ల ప్రస్తుతం ధనరూపంలో ఫలితం కనుపించకపోయినా తలపెట్టిన కార్యకలాపాలకు తగిన సహాయం లభిస్తుంది. అధికారులతో స్నేహం లభిస్తుంది. భూములు, ఇండ్లు. వాహనాలు మొదలయినవి కొనే ప్రయత్నాలు అనుకూలిస్తవి. బంధువులవల్ల నిష్ఠురాలు రాగల అవకాశాలున్నవి. కాని అందుకు భయపడవలసిన అవసరంలేదు. సంతానముయొక్క ఆరోగ్యం సరిగాయుండక ఆందోళన కలుగుతుంది. మీవల్ల ఉపకారంపొందిన మనుష్యులు మీ విరోధవర్గంలో కలియటంవల్లను, ఆప్తులుగా ఉంటున్న మనుష్యులు కూడా తటస్థభావంతో ప్రవర్తించటంవల్ల మనస్సుకు విచారం కలుగుతుంది. ఆదాయం బాగుంటుంది. వారాంతంలో ప్రయాణాలు సుఖంగా జరుగగలవు. విలువగల వస్తువులు కొంటారు. అకస్మాత్తుగా శారీరకంగా బాధ కనుపించగల అవకాశాలున్నవి. 20, 21 లలో తోటివారితో కలహాలు, పుణ్యకాలక్షేపాలు, అకస్మాద్ధనలాభం.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

మీరు ఎంత తొలిగి ఉందామనుకున్నా కొన్ని తప్పనిసరి బాధ్యతలు మీపైన పెట్టుకోవలసి రావచ్చు, వాటివల్ల అపకారము జరగదు. కాని లాభంకూడా అంతగా ఉండదు. పైకిమాత్రం తీరికగా ఉన్నట్లు కనుపించకుండా ఏదో ఒక కార్యక్రమంలో మునిగి ఉండటం జరుగుతుంది. ఆదాయాన్ని మించిన ఖర్చులు వచ్చిపడుతవి. అధికారులవల్ల అనుకూలత కలుగుతుంది. మొత్తంమీద మీ మనోనిబ్బరానికి పరీక్షవంటి సమయం. చాలారోజులకు ముందు మీకు ఇతరులవద్దనుంచి రావలసిన ధనం ఈ సమయంలో రాగల అవకాశాలున్నవి. వ్యవహార పరిష్కారాలకు అనుకూలమైన సమయం దూరంగున్న బంధువులవద్దనుంచి వచ్చేవార్తలు నిరుత్సాహంగా ఉంటవి. ఇంతకుముందు ఎంత యోచించినా మార్గంతోచకుండా ఉంటున్న కొన్ని ముఖ్యసమస్యలు సులభంగా నెరవేరి ఫలితం పొందగలుగుతారు. వారాంతంలో చోరభయం. 18, 19 లలో శుభసంతోష కార్యాలు, సంఘంలో గౌరవం, కోర్టు కచ్చేరిలలో అనుకూలత.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా శతభిషం,
పూ. భాద్ర 1, 2, 3 పా)

ఏ పనిలో దిగినా ముందు వివరాలు తెలుసుకోకుండా దిగటం మంచిదికాదు. కౌన భారం అధికం. మానసికంగా ఆందోళన కూడా అధికంకావటంవల్ల ముఖ్య కార్యక్రమాలలో పొరపాట్లు జరుగగల అవకాశాలున్నవి. చేతికి అందబోతున్నట్లు కనుపించిన ఫలితం తలవనితలంపుగా ఆటంకం రావటంవల్ల మనస్సుకు ఆదుర్దా కలుగుతుంది. ఇతరుల వ్యవహారాలలో ప్రవేశించి బాధ్యతలు పైన వేసుకుని సర్దుబాటు చేయగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో శ్రమ అధికంగా కనుపిస్తుంది. అయితే గౌరవభంగంరాకుండా నిర్వహించుకోగలుగుతారు. సుబ్రహ్మణ్య సహస్రనామ పారాయణం చేసుకోవడం మంచిది. మనశ్శాంతి, ధైర్యము లభిస్తవి. ధనాదాయం క్రమంగా పెరుగుతుంది. ప్రయాణాలు శ్రమలేకుండా సౌఖ్యంగా జరుగగల అవకాశాలున్నవి. వారాంతంలో మిత్రులసలహావల్ల అనుకూలత పొందగలుగుతారు. సాధ్యమైనంతవరకు మనస్సును ప్రశాంతంగా గడుపుకోవటానికి ప్రయత్నించటం మంచిది. 20, 21 లలో కలహసూచనలు, దండుగ ఖర్చులు, దైవకార్యాలు.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

అనేక విషయాలలో జీవితంలో అనుకూలమైన మార్పులు రాగల సమయం, ఈ కాలంలో ఒక ప్రక్క శుభసూచనలు కనిపిస్తున్నా మరొకప్రక్క భయాందోళనలు మిమ్ములను బాధిస్తు ఉంటవి. ఆరోగ్యం ఇంతకుముందుకన్న బాగుంటుంది. వ్యాపారంవంటిపనులలో ధనం పెట్టుబడి పెట్టవలసిన సమయం, ధర్మకార్యాలనిమిత్తం ఖర్చులు పెరుగుతవి, ఈ సమయంలో మీ శక్తికిమించిన పనులుకొన్ని వచ్చి పడుతవి కాని, నిదానంగా మీ బాధ్యతలను నెరవేర్చుకుని గౌరవం దక్కించుకుంటారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. కాని కొంచెం శ్రమకరంగా తోస్తుంది. విశేష కార్యభారంవల్లను, వేళకు నిద్రాహారాలు సరిగా అమరక పోవటంవల్లను, అనారోగ్యం చేయగల అవకాశాలున్నవి. ఇతర మనుష్యుల మాటలు నమ్మి ఉద్రేకంతో కలహాలకు దిగవద్దు 21,22,23 లలో అదృష్ట కాలం వృత్తిలో అభివృద్ధి అధికారుల పరిచయం. ★



వనితాలోకం

ఒక విమర్శ:

మధ్యతరగతి మగువలు

సరదాలు, కోరికలు, ఆశలు ఆడవారికి మాత్రమే పరిమితము గావు. మానవజన్మ యెత్తిన ప్రతి వారికీ పుట్టుకతోనే యివి కల్గుతాయి. భిక్షాధికారి నుంచి లక్షాధికారివరకు యింకా ఉన్నతదశ నందాలనే ఆశ, అది లభించక పోయేసరికి ఉన్నతదశలో వున్న వారినిచూచి యీర్ష్య కలుగుటసహజం. మధ్య తరగతి విద్యార్థికి సైకిల్ కొనుక్కోవాలనే ఆశ. సైకిల్ లో కాలేజికిపోయే విద్యార్థికి మోటార్ సైకిల్ కొనుక్కోవాలనే ఆశ కలుగుతుంది. కాని అవి లభించక పోయేసరికి, వున్నవారిని చూచి యీర్ష్య కలుగుతుంది. మన కోర్కెలు తీరుట మన అదృష్టాన్నిబట్టి వుంటుంది అని నా అభిప్రాయము. బీదయువకునికి ఉద్యోగము లభించాలనే కోరిక, ఉద్యోగము చేసేవారికి ఆఫీసరు ఉద్యోగము లభించాలనే కోరిక, ఆఫీసరుకు కారులో స్వేచ్ఛగా తిరుగక పోతిమే అనే కోరిక సహజం. కాని, మన కోరిక యెంతవరకు సఫలమవుతుందీ? అని యోచించి మరీ కోరుకోవాలి. "లక్షాధికారుల యింట్లో జన్మించి, కార్లలో తిరుగుతూ వుండక, యీ చిన్న ఉద్యోగం చేస్తూ ఆఫీసరుచేత అడ్డమైనవాళ్ళచేత చివాట్లు తినవలసివచ్చేనే అని మధ్య తరగతి మగవారు కూడా బాధపడుతుంటారు.

ఆడవారు పుట్టింట్లో తల్లిదండ్రులనే కల్పవృక్షముల నీడన పెరుగుతారు. బిడ్డ వసను యెక్కడ కష్టపడుతుందోనని తల్లిదండ్రులు తాము తినకుండా మిగిల్చి బిడ్డల కోర్కెలు తీరుస్తారు. ఆ కాలంలో వీరికి కష్టసుఖలు. ప్రపంచపు పోకడ తెలియదు. హాయిగా తింటూ తిరుగుతూ, ఊహా ప్రపంచంలో తేలిపోతుంటారు. "వివాహమైతే నేను గులాబిరంగు నైలాన్‌చీర కట్టుకొని, నీలంరంగు వెల్వెట్ బ్లౌజు వేసుకొని, కాళ్ళకు 'నధుబాల' చెప్పులు తొడుక్కొని, పెదవులకు లిప్‌స్టిక్, గోళ్ళకు నెయిల్ పాలిష్ వేసుకొని, సరదాగా మావారి చెయ్యి పట్టుకొని, చిలకా-గోరువంకల లాగా సినిమాకు వెళ్ళి, బాల్కనీలో కూర్చుంటే హాలులోని వారంతా మావైపే చూస్తుంటే......" అనుకుంటూ పగటికలలుకంటూ గాలి మేడలు కట్టుకొంటారు. తల్లిదండ్రులు యెక్కువ కట్నాలివ్వలేక పోయినందువల్ల నేమి. వేరే కారణంవల్లనైతే నేమి మధ్యతరగతి మగవానిని వివాహమాడవలసి వస్తుంది. ఇక దానితో వీరి వూహాలన్నీ తారుమారు అవుతాయి.

కొంతమంది స్త్రీలు, తాము తలిదండ్రుల వద్ద యెంతబీదతన మనుభవించారో తలంచరు. ఎంతసేపటికి పుట్టింటిని పొగడుతూ, అత్తింటిని తెగడుతూ వుంటారు. తమ భర్తలు వీరిని నెత్తినపెట్టుకొని పూజించాలని, ఇల్లాలు అర్ధాంగి గనుక భర్తలు తమమాట జవదాటరాదని తలంచి ప్రతినిత్యమూ భర్తలను వేధిస్తుంటారు. సినిమాలు చూడటం, నగలు వేసుకోవడం, పట్టుచీరలు ధరించడమే తమజీవితపరమావధిగా తలంచి భర్తలను పీడించే మగువలు కూడా లేకపోలేదు. ఇట్టి స్త్రీలంతా వివాహమాడేముందుగానే నే నేమి కలలుకన్నాను. కాబోయే భర్త నా కోరికలు తీర్చగలడా? నా కలలు సార్థకము చేయగలడా? అనే విషయం బాగుగా యోచించి వివాహం చేసుకోవాలి. అంతేగాని చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని ప్రయోజన మేమిటన్నట్లు, వివాహమైన తర్వాత, భర్తను, "నీవేమైనా ఎం. ఎ., చదివినావా లేక ఎం.బి.,బి.ఎస్ ప్యాసయినావా? లేక నీవేమైనా కలెక్టరుద్యోగము చేస్తున్నావా? నాకు నైలాన్ చీరకొని పెట్టుటకు కూడా నీకు గతిలేదు. ఎం. ఎ., ప్యాసయిన మా పక్కయింటి 'రాజా' నన్ను పరిణయమాడుమని బ్రతిమాలినాడు. మావూరి లక్షాధికారి కొడుకు రమేష్ నా అంద చందాలకు పరవశుడై నా జీవితం సార్థకము చేయమని ప్రణమిల్లినాడు" అంటూ తమ అందాన్ని గురించి, భర్తయొక్క అసమర్థతనుగురించి సూటిపోటి మాటలతో దెప్పుతుంటారు. ఆ మాటలు వినే భర్తకు అవి శూలములలాగా కర్ణకఠోరములుగా వుంటాయి. ప్రతి మానవునికి ఆత్మగౌరవం అనేది తప్పనిసరిగా వుంటుంది. అధముని దగ్గరనుంచి అధికుని వరకు తన ఆత్మగౌరవం కాపాడుకోవాలనే అభిలాష వుంటుంది. ఎవరైనా తన ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే సహించలేడు. అట్టిపరిస్థితిలో తన పోషణలో వుండేభార్య, తనను అగౌరవపరిస్తే తను సహించలేడు. అతనిలో వుండే

సరళ సలహా...

పుట్టింటి అభిమానం మగువకు మణిభూషణం. తను పుట్టి పెరిగి మానవతిగా ఎదిగిన ఆలవాలం అమృతమయం అని చెప్పుకోవడానికి ఆమెకు ఎంతో కుతూహలం.

కాని ఇటీవల కొందరు అభినవ భావధోరణులు గల మహిళలు పుట్టింటి అభిమానం మగువకు తగదంటున్నారు. వీరు మగోటి అంటున్నారు. మగవాడికి సైతం తనవారిపై అభిమానం తగదని! ఇటు ఈవిడకీ, అటు ఆయనకు కూడా [illegible]అభిమానం వారికి లేకపోతే ఆత్మాభిమానానికే భంగం కలుగుతుంది.

అభిమానం అందరికీ ధనం. ఆ ధనం పోగొట్టుకుంటే తిరిగి రాదు. ధనసాధన సంపత్తికన్నా అభిమానం అవసరం

మానవత్వం నశించి పశుత్వం ప్రవేశిస్తుంది. ఆ కోపములో అతడేమి చేస్తాడో అతడికే తెలియదు. తర్వాత భార్య అందరితో, "చూశారా, నాభర్త యెంతదుర్మార్గుడో, నన్ను పశువును బాదినట్లు బాదాడు. నేనెంత అమాయికనో మీకు తెలుసుగదా" అని తను అన్నమాటలు చెప్పకుండా, నిజంగా భర్త కొట్టకపోయినా కొట్టినట్లు యెదుటివారికి యెంతో జాలికలిగేట్లు వివరిస్తుంది. ఆమె మాటలు విన్నవారంతా భర్తను పరమదుర్మార్గుని క్రింద భావిస్తారు. భర్త అగౌరవమే తన అగౌరవము, భర్తలేని స్త్రీజీవితము అడవిన కాచిన వెన్నెలయేగదా అని భావించవలసిన భార్యలు పైవిధముగా తీవ్రప్రచారము చేస్తున్నారంటే వారిని తెలిసిన మూర్ఖులు అనవలసివస్తున్నది.

కొందరు పుట్టింటిని తెగపొగడుతుంటారని పైన చెప్పియున్నాను. ఇటువంటివారికి పుట్టిల్లుకూడ వున్నవూరిలోనే వుంటే మొసలికి నీటిలోవున్నంత స్థానబలిమి వుంటుంది. కర్మచాలక తాను అడిగినరోజు భర్త సినిమాకు తీసుకొని వెళ్ళకపోయాడా, ఇక పుట్టింటికివెళ్ళి రిపోర్టులమీద రిపోర్టులు చెప్తారు. రెండవసారికూడ యిలాగా జరిగిందంటే, యిక చూసుకోండి. 'నేను సినిమాకు వెళ్ళి యెనిమిదిరోజులయింది. నేను చేయలేనండోయ్ యీ దిక్కుమాలిన కాపురం. నేను పుట్టింటికి పోతున్నానండోయ్' అంటూ బయలుదేరుతారే కాని వెళ్ళరు. విసుగువచ్చిన భర్త యేరోజైనా 'పుట్టింటికి వెళ్ళతానంటున్నావు. వెళ్ళుపో. నీవు లేకపోతే నేను బ్రతుకగలనులే.' అన్నాడా, 'అయ్యో నన్ను వెళ్ళగొడుతున్నాడండోయ్. అయినా వీళ్ళ వంశంలో యిది మామూలేగదా ఈయన మేనమామకు మేనమామ కొడుకుకూడ పెళ్ళాన్ని వెళ్ళగొట్టాడండోయ్' అని వూరంతా గొడవచేస్తారు.

ఆడవారిచేత వుద్యోగాలు చేయించి ఆదాయాన్ని అభివృద్ధిచేసుకోవాలి అని సోదరిమణి సూచించారు. కాని భర్తయొక్క సంపాదనను పొదుపుగా వాడుకొనే స్త్రీలు యెంతమందికి? అనవసరమైన డాంబికాలకు, ఫ్యాషన్లకు, సినిమాలకు భర్తయొక్క జీతంలో సగానికిపైగా వృథాచేసే భార్యలెంతమంది? మా స్నేహితురాలి ముప్పదియారవ పుట్టినరోజు పండుగకు కానుకలనీ, మావూరి మల్లయ్యగారి కుమారుడు పుల్లయ్యగారు యీవూరికి వచ్చారనీ, వారికి విందులనీ దుబారాఖర్చులుచేసే స్త్రీలు యెంతమంది? అనవసరపు ఖర్చులు తగ్గించి భర్తతో సహకరిస్తే నేటిసమాజంలో సగానికి పైగా మధ్యతరగతి కుటుంబాలు బాగుపడతాయి. అవసరమైతే ఆడవారు కూడ వుద్యోగాలు చేయవచ్చు. ఉద్యోగాలుచేసే ఆడవాళ్ళను తోటి స్త్రీలక్కలే హేళన

అనూరాధ డైరీ

నా డైరీ ఈమధ్య పెట్లోంచి దొంగతనంగా తీసి చూశాడు అన్నాయ్.

ఇడీ పని చేస్తాడని నాకు తెలీకపోతే నేను డైరీని కావాలని అందుబాటులో ఉంచేదాన్ని కాదు. వాడు చూడాలని నా అభిమతం. ఇన్నాళ్ళకి ముహూర్తం కుదిరింది.

ఆ డైరీ చూసేసరికి వాడికి గుండెల్లో పిడుగు పడ్డది! ఆ నాటకం వాడికి తెలుసు... నాకు తెలుసు. దొంగకి తేలు కుట్టినట్లయింది. దొంగకి వాడి దొంగతనమే సినిమా తీసి చూపినట్లయింది!

ఇంతకూ ఇక్కడ 'దొంగాటకం' ఏమిటికి? మూడేళ్ళ క్రితం సరిగ్గా ఒక శుభ దినాన అన్నాయ్ డైరీ ప్రారంభించాడు. వాడి సంకల్ప(నా)బలంవల్ల అది సాఫీగా సాగింది. అన్నాయ్‌కి మొదట్నుంచీ కలంలో సిరా ఉంటే చాలు. నిజం, నిజాయితీ అక్కర్లేదు. సాగిపోతుంది కలం.

తండ్రికన్నా మిన్నగా కనిపెట్టిన మామల్ని గురించి బాబాయిని గురించి ఏమిటో ఆ డైరీలో గిలికాడు. బాబాయి స్వతహాగా ప్రేమమయుడు. చేతి పెంపున ఎదిగిన దూడే ఆంబోతై డొక్కలో పొడిచినట్లు అన్నాయ్ ఆయనపట్ల బహిరంగంగా ప్రవర్తించాడు. ఆయన మనస్సెంతో క్షుభితమైంది. ఇది అందరికీ తెలిసిందే.

వాడి కసికొద్దీ డైరీలని పేరుపెట్టి ఇంటిల్లిపాదిని గురించీ కాగితాలమీదికి ఎక్కించాడు. ఆ డైరీ చాలా జాగ్రత్తగా దాచుకునేవాడు.

నిజం దాగదు. అబద్ధం ఆగదు.

ఓ రోజున అన్నాయ్ ఇంట్లో లేనప్పుడు ఇంట్లో పిల్లలు ఓ మంచి పాకెట్ బుక్‌తో ఆడుకుని చింపివేయడం చూశాను. ఆవేళ చుప్పు మాపుగా వెళ్ళాను. ఆ పుస్తకం తీసి చూసి నా కళ్ళను నేనే 'నమ్మలేకపోలేదు!' అన్నాయ్ బాబాయిని గురించి ఉపన్యాసాలే కాక, వ్యాసాలు కూడా రాస్తున్నాడని తెలుసుకున్నాను. నాకో ఊహ తట్టింది. ఆ అవిధేయతను, అమానుషాన్ని అక్షరాలా బాబాయికి చూపించాలనుకున్నాను.

నాలో ఏ బలహీనత ఏర్పడిందో ఆ క్షణంలో నా కలం మెరుపులా తోచింది. బాబాయిని గురించి ఆయన కుటుంబాన్ని గురించీ అందులో ఉన్న అమానుషమైన వ్రాతలన్నీ అక్షరాలా తెల్ల కాగితాలమీద వ్రాసుకున్నాను. ఆ డైరీ అక్కడే పడేశాను. వాటిని యథాతథంగా నేను నా డైరీలో ఎక్కించాను. దాపరికంలేకుండా డ్రాయర్లో ఉంచాను. నేను నా స్వంత వ్యాఖ్యానాలు మా ఆడబిడ్డమీదా, ఆయనమీదా, సువర్చలా మోహన్‌ల మీదా ఎన్నో చేశాను. అవన్నీ డైరీలోనే ఉన్నాయి. కానీ వాళ్ళు చూసినా నాకు భయంలేదు. ఉన్న నిజాలకి వాళ్ళు ఉలిక్కిపడ్డా, ఉషార్‌గా నవ్వేస్తారు.

ఓరోజున ఇది అన్నాయ్ చూసి ఆశ్చర్యపోయాడు. మనిషి చాటయితే వాడలా కొంశనాలు శోధించడం పరిపాటి. వాడు ఆ డైరీ తీసి చూడటం గమనించి నేనూ వెళ్ళాను. వాడు అందులోఉన్న అక్షరాలకి ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. 'అనూ ఏమిటిది' అన్నాడు. లేని డాంబికం తెచ్చుకుని 'బాబాయ్ నిజంగా ద్రోహమే... మహాద్రోహమే చేశాడు. ఇలా వ్రాయడం తప్పా' అన్నాను. నాకే ఆశ్చర్యం వేసింది. ఈ తిరున్నాయ్ అనుకున్న అన్నాయ్ ఎంతనటుడో అప్పుడు అర్థమైంది!!

'ఆరాతలేమిటో నాకన్న నీకు బాగా తెలుసేమో' అన్నాను వ్యంగ్యంగా. మొహం దాచుకోడానికి ప్రయత్నించాడు. ఉండబట్టలేక 'నా డైరీలు నిన్నెవరు చూడమన్నారు' అన్నాడు. 'పిచ్చివాడా ఆ ప్రశ్న అడగవలసింది నేను- మరచి నీవు అడిగేశావు' అన్నాను.

మర్నాడు తన పుస్తకంతీసి అజాగ్రత్తగా బయట పారేశారని ఇంటిల్లిపాదినీ ఎగిరపడ్డాడట!

రేపు అన్నాయ్ తన డైరీ చింపేసి 'ఇది కేవలం దీనికల్పనే' అని ప్రకటించవచ్చు. ఐనా కంటికి బాబాయ్‌ని తిడుతూ ఈ ప్రబుద్ధుడు రాసిన ఉత్తరాలెన్నో సురక్షితంగా ఉన్నాయి.

దున్న నిశ్చింతకు, మార్గానికి పెట్టింది పేరు. దున్నాయ్ దుశ్చింతకి దుర్భావలకూ ఎత్తిన అవతారం!

ఇక అనూరాధ నిరపరాధ. నిమిత్తమాత్రురాలు. చెప్పిన నిజాలే నాకు చేటు తెస్తే ఆ చేటు నాకు చేదు కాదు. సంతృప్తితో చావైనా పెళ్ళితో సమానమన్నాడు తాతయ్య! తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు సైతం బెదురుతాయా? అన్నాయ్ చాలా శ్రమపడతాడు. నన్ను మింగాలన్నంత కోపంవస్తుంది. కాని వాడి దుశ్చింతే వాడి గొంతుకు చివరకు అడ్డుపడుతుంది.

నగలపిచ్చి

చదువుపై ఆసక్తికలవారెవరికైనా ఏదైనా పుస్తకం చూస్తే చదివేవరకూ నిద్రపట్టదు. అలాగే నాకూ పుస్తకాలపిచ్చి చాలా ఎక్కువ. ఆరోజు "రేణుకాదేవి ఆత్మకథ" చదువుతున్నా. పోను పోను కథ చాలా కుతూహలంగా ఉండేసరికి మరీ పట్టుదలగా చదువుతున్నా. ఇంతలో తలుపు తట్టిన చప్పుడైంది. ఇంకా నాలుగు పేజీలే ఉంది ఎవరో ఉంటారులే అని ఇంకా చదువుతున్నాను. "లక్ష్మీ తలుపుతియ్యి" అని ఎంతో ఆతురతగా వినిపించింది కంఠం. అయిష్టంగానే వెళ్ళి తలుపుతీసాను. ఎదురుగా కళ్ళనీళ్ళతో నిల్చున్నది కుసుమ. ఆశ్చర్యపోతూ "లోపలకురా అలా ఉన్నావే" అన్నా.

"ఏముంది చెప్పటానికి నా సిగ్గుచేటు. నేను కాబట్టి ఆ మనిషితో కాపురం చేస్తున్నాను. ఇంకొకరైతే ఏనాడో ప్రాణం తీసుకునే వారు" అంది. "ఏమిటే? అసలు సంగతి చెప్పు. తొందరపడక" అన్నాను. "పెండ్లయ్యి ఆరేళ్ళయితే నల్లపూసలో తెల్లపూసలేదు. మూడు జతగాజులు చేయించుకోవాలని మా పెద్దపాప పుట్టినదగ్గర్నుంచీ అనుకుంటూ అలాగే అవుతున్నది. నాకు కట్నం ఇచ్చిన ఎకరంలో పంటపెట్టి ఈ ఏడు చేయించు

నూతక్కి ఝాన్సీలక్ష్మి

కుంటానంటే "నీతో రోజూ ఈ గోల భరించేకన్నా ఎక్కడికైనా వెళ్ళితే పోయి" అని నిన్న మధ్యాహ్నం వెళ్ళారు. ఇంతవరకూ రాలేదు" అంది కన్నీళ్ళుకారుస్తూ. ఆమెను చూస్తే ఒకప్రక్క జాలి కలిగింది. నగలమీద వ్యామోహముతో పరిస్థితులను కూడా అర్థం చేసుకోలేదేమిటి? అని కోపమూ వచ్చింది. తనేమో హయ్యర్ గ్రేడ్ టీచరు. భర్త డ్రిలుమాష్టరు ఇద్దరకూ కలసి జీతం 125-0-0. ఆ జీతంమీద ఆధారపడినవాళ్ళు తమ పిల్లలు నలుగురు, భర్త, భర్తతమ్ముడు, ఆయన తల్లి, ఆమె ఇంతమందిమీద ఏమి మిగులుతుంది. "కుసుమా ఎప్పుడూ నగలు, నగలు అని నీవు బాధపడి ఆయన్ని బాధపెట్టటం మినహా నీకన్నా తక్కువ సంపాదన కలవాళ్ళు నీకన్నా ఎంతో సుఖంగాను ఎంతో అన్యోన్యంగాను ఉంటున్నారో చూడు. స్త్రీకి నగలేనా ముఖ్యం? మనస్ఫూర్తిగా హృదయాన్నిచ్చి అనురాగంతో మాట్లాడుతూ లాలించే భర్త దొరకటం ఎంత అదృష్టం? కనీసం కాఫీ, చెక్కపొడి అలవాటైనా లేదు. అలాంటి సహృదయుణ్ణి పొంది ఆనందించటం చేతకాక ఆయన కనిపించినప్రతినిముషము నగలు నగలు అంటే ఎంతవరకు సహనం ఉంటుంది? ఇప్పుడు ఈ పుస్తకంలో చూడు "రేణుకకు కావలసిన నగలున్నాయ్, కారుంది, మేడలున్నాయ్, లక్షలున్నవి - కాని...పాపం ఆప్యాయంగా మాట్లాడించి అనురాగంతో దగ్గరకు తీసుకునే భర్త ప్రేమకు నోచుకోలేదు. ఎంతధనముంటేమాత్రం ఏమిలాభం? ఆఖరుకు తీరని మనోవ్యధకు గురైంది" కుసుమా ఇప్పటికైనా నగలమీద వ్యామోహం చంపుకొని ఉన్నదానితో సంతృప్తిపడి పిల్లల భవిష్యత్తును

★ మధ్యతరగతి మగువలు ★

ప్రజల దృక్పథంలో మార్పువచ్చి, దేశం పురోభివృద్ధి గాంచితేగాని ఆడవారు ఉద్యోగాలు చేస్తూ కూడ సమాజములో గౌరవప్రతిష్ఠలు పొందలేరు.

ఈ స్త్రీలలో, దిలేకపన్నెండు అంతకుయెక్కువ సినిమాహాల్సు వుంటాయి. నెలకు కనీసం 40 సినిమాలైనా ప్రదర్శింపబడుతాయి. కొంతమంది ఆడవాళ్ళకు అమితమైన సినిమా పిచ్చి వుంటుంది. ఏక్కడ రిలీజుఅయిన మొదటిరోజు మొదటి ఆటకే యెంతరష్‌గా వున్నాసరే, గాజులుపగిలి చేతులకు దెబ్బలు తగిలినాసరే చూసితీరాలి లేదా నాజీవితం వృధా అనుకొనే ఆడవారుకూడ లేకపోలేదు. సినిమాకు వెళ్ళివచ్చి, తాను మొదటిరోజు మొదటిఆటయే చూసివచ్చాను అని తోటి మహిళలతో దూకారా, నా ప్రతాపం. చంద్రమండలం చూసివచ్చాను అన్నంత గర్వంతో చాటుకొనే సోదరీమణులు చాలా మంది వున్నారు. అటువంటి స్త్రీలను ప్రతి సినిమా మొదటిరోజు మొదటి ఆటకే తీసుకొని వెళ్ళాలంటే మధ్యతరగతి మగవారికి సాధ్యమౌతుందా?

ఇంతకూ నా అభిప్రాయమేమంటే, తప్పులు అనేవి మగవారిలోను, ఆడవారిలోను వుంటాయి. విశేషించి ఆడవారిలో యెక్కువగా వుంటాయి. తప్పులు చేయుట మానవసహజమే గదా! ఎటొచ్చి తమ తప్పులు తెలిసికొని వాటిని దిద్దుకొనుట మన కర్తవ్యము. భార్యాభర్తలు అన్యోన్యంగా ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకొంటూ ఒకరితప్పులు మరొకరు హేళనపూర్వకంగా గాక సహకారంగా యెదుటివారికి చూపించాలి. పొదుపుగా సంసారజీవితాన్ని గడుపుకోవాలి. భార్యాభర్తలనే రెండు యెద్దులలో యేది పెడత్రోవ పట్టినా బండి తలక్రిందులవుతుంది. భర్త తప్పులు చేస్తున్నపుడు నీవుచేసే పని తప్పు అని సహేతుకంగా భర్తకు నచ్చచెప్పే తెలివితేటలు, ఓర్పు భార్యలో వుండాలి. అంతేకాని చీటికి మాటికి ఒకరి తప్పులు ఒకరు యెంచుకుంటూ, విభిన్న మనస్తత్వాలతో, ఉత్తరదక్షిణధ్రువాలలాగా కాలము గడపటం యిరువురికీ కష్టమే. సోదరీమణులు మగవారి తప్పులను మాత్రమే యెంచకుండా తమ తప్పులు కూడా సరిచేసుకొని జీవితాలు సుఖవంతం చేసుకుంటారని ఆశిస్తాను. ★

(హనుమావతిగారి వ్యాసం చదివినపై)

—ప్రసాద్.

ఎప్పుడూ ఇంతే—20 శంకర్.



వ్యాఖ్యలు:

ఇంటికి దీపం ఇల్లాలే

మొన్న జనవరి 20-వ తేది ఆంధ్ర సచిత్ర వారపత్రికలో శ్రీమతి కమలా చంద్రశేఖర్ గారు వ్రాసిన "ఇంటికి దీపం ఇల్లాలే" చదివాను. ఇన్నాళ్లకు ఇల్లు, ఇల్లాలు అంటే ఏమిటో సమగ్రంగా ఈ వ్యాసంలో తెలియ చెప్పారు. వనితలందరూ ఇల్లాలిని గూర్చి పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఆ వ్యాసం ఎంతో ఉపకరిస్తుంది.

అయితే ఇల్లాలినిగూర్చి యింకా చెప్పవలసినవి ఉన్నాయని నాకు తోస్తుంది. అసలు ఆడది అంటే ఏమిటి. ఆడదంటే లయంలయం అని ఒకరంటే అహా! అవనిలో దేవతఅన్నారుమరొకరు. ఆడబ్రతుకే మధురం అని ఒకరంటే ఆడబ్రతుకే నరకమని మరొకరన్నారు. ఆడదై పుట్టేకన్న అడవిలో మానై పుట్టడం మేలని ఒకరనగా కాదు ఆడది లక్ష్మి అని మరికొందరన్నారు.

ఇప్పుడు మనం తేల్చవలసినది ఇది అవునా, కాదాఅని కాదు. ప్రస్తుతపరిస్థితిని బట్టి గృహంలో గృహిణి స్థానం ఎటువంటిదో అని నిరూపించటం అవసరం. ఒక్క మాటలో చెప్పాలంటే సంసారమంతా స్త్రీదే. దాని ధన్యత, బరువు ఆమెదే. అలాగే దాని అభ్యుదయమున్నూ.

చిన్నయ్యగారు, భార్యను "గృహనీతి విద్యకు గృహము" అన్నారు. విశాఖదత్తుడు "భగవనీతి విద్య" అన్నాడు. దీనినిబట్టి గృహనీతి అంటూ ఒకటి ఉన్నదనీ తెలుస్తున్నది. బహుశః దండనీతి, రాజనీతి లాగానే సంసారం చేయడానికి కూడా ఒక నీతి ఉన్నదనీ దానినే గృహనీతి అంటారని మనము అర్థం చెప్పుకోవచ్చు. అంతేకాదు, నిజానికి అది అంతేకూడా.

"సునంద"

నగతెచ్చిన వగ

దృష్టిలో వుంచుకుని ఆయన ఇంటికిరాగానే నవ్వుతూ నాట్లానే ఆప్యాయంగా భోజనం పెడుతూ కబుర్లు చెప్పు. లేనిపోని మనస్పర్థలు పెంచుకొని జీవితాన్ని నాశనం చేసుకోకు. ఈ విషయం ఎప్పుడో చెబుదామని "ఆమాత్రం నీకు తెలియదా" అని ఊరుకున్నా. "సమయం వచ్చిందికాబట్టి చెప్పాను. ఏమీ అనుకోకు. ఇవాళో, రేపో ఆయనే వస్తారు. ఊరికే బాధపడకు. వెళ్లు" అని పంపించాను. ఆతరువాత 15 రోజులకనుకుంటా మధ్యాహ్నం అప్పుడువచ్చి గాఢాలింగనం కౌగిలించుకుని "లక్ష్మీ! నీ ఋణం జన్మలో తీర్చుకోలేను. నాకెంతో ఉపకారం చేశావు. ఇప్పుడు మేమిద్దరము ఎంతో సుఖంగా ఉంటున్నాము. ఆయన నీకు 'ధన్యవాదాలు' చెప్పమన్నారు" అంది. "నాకేముంది కుసుమా ఆ పరివర్తనం నీలో వచ్చింది. అంతే నీదే గొప్పతనం" అన్నా.

ప్రతిస్త్రీకి నగలమీద అపేక్ష ఉంటుంది. కానీ మన పరిస్థితులు, తాహతు ఆలోచించి నడచుకోవాలిగాని ఆమెకు నాలుగు జతలున్నాయి. ముత్యాలహారం ఉంది నాకు కావాలంటే ఎవరైనా ఎక్కడ్నుంచి తెస్తారు! ప్రతిదీ ఆలోచించి సంసారం పొదుపుగా గడుపుకొంటే భర్తఆనందంలో మన సుఖం లేదూ! ★

తెల్లవారి లేచింది మొదలు రాత్రి పడుకోబోయేవరకు ఆమెది అష్టావధానమైనా శతావధానమే. అనురాగవతిమైనా అసిధారావ్రతమే ఇటు జమాఖర్చుల లెక్కలు; బిడ్డల పెంపుసాంపులు. పనిపాటల బాగోగులు, భర్త యిష్టాయిష్టాలు, ఇరుగు పొరుగు సంబంధాలు. ఇలా ఇంటి మంచి చెడ్డలన్నీ ఆమె చూసుకోవలసిందేగా!

ఇట్టి ఇల్లాలు లేని ఇల్లు ఇల్లు ఎలా అవుతుంది. శ్రీమతి కమలా చంద్రశేఖర్ గారన్నట్లు "అది యిల్లుగాదు నిల్లు" నిజమే మనస్సులో ముల్లు.

ప్రకృతి పురుషుల సంయోగమే సహజీవన విధానమే ఈసృష్టికి మూలం. కుటుంబ జగత్తులోనూ, దాని సంగతి అంతే.

ఆర్యుడన్నట్లు "జీవితపు రేడియో సెటుకు భర్త ఏరియల్ భార్య ఎర్తు" అనేమాట అనుక్షణం జీవితంలో నిజమని తెలుస్తుంది. శాస్త్రీయ దృష్టితో చూస్తే కూడా స్త్రీ పురుషులు నెగటివ్, పాజిటివ్ లని, న్యూట్రాన్ ప్రోటాన్లని తేలుతుంది.

మహాకవి కాళిదాసు పార్వతీ పరమేశ్వరులను ఆది దంపతులుగా ఇలా అభివర్ణించాడు: "వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ" ఇట్టిదే భార్యా భర్తల ఏకత్వం కావలెనని ఆ కవ్యాత్మ ఆశీస్సు.

'దూరమునుండి ఎండబడి దూపిలి నింటికి నేగుదెంచు నాప్పారకిని వినయంబు, భయంబు తోలంపు చూడ్కి నిండారిన మోముతోడ ఎదురయ్యెడి తొయ్యలిడెంచి జెళ్ళి పంచారము చేతకొత పరిచారకులా నసమూ వృధా, వృధా' చతుర్విధ పురుషార్థములలో కామము ప్రధానమని, నవరసములలో శృంగారము ప్రధానమని ప్రాజ్ఞులు అంటారు. ఇటు కామానికీ అటు శృంగారానికీ కూడా భార్య ఆటపట్టు. "శిశు వేషరంభా" అన్నారు కాళిదాసుగారు. మానవుడు కామి కావాలి. "కామిగాక మోక్షగామి కాడు" అని మన కావ్యాలంటాయి. కనుక కామములో పరితృప్తిని పొందని వాడు ధర్మాద్యితర పురుషార్థములలో పరితృప్తిని పొందలేడు. భర్తృహరి మహాకవి "మాతగ మేదిని తాతమారుతః" అన్నాడు. స్త్రీ జీవితంలో రెండే మధుర ఘట్టాలు. ఆ రెండూ చాలు; ఆమె జీవితం పునీతం చేయడానికీ తన పవిత్రచరిత్రద్వారా అవనినే పావనం చేయడానికి. ఇల్లాలి జీవితం మాతృత్వమనే మహోన్నత స్థానమలంకరించినప్పుడు ఆమె దేవత అనిపిస్తుంది. తల్లిని మించిన దైవము లేదు. అందుకనే గీతలో అర్జునుడు "త్వమేవ మాతాచ పితా త్వమేవ" అని పరమాత్మని సంబోధించాడు. తైత్తిరీయములో "మాతృదేవోభవ, పితృదేవోభవ!" అని ఉన్నది.

అవును ఆమెదే ప్రథమ తాంబూలము. జీవితంలో ఏ మహత్ సాధనకైనా, ఒక్కటే శంఖారావం "వందేమాతరం." మహనీయమైన మాతృత్వం ధరించే ఇల్లాలు జగత్ కుటుంబాన్ని భరించే భూమాతవంటిదే. నిజం. ఇంటికి దీపం, కంటికి వెలుగూ ఇల్లాలే. ★

భార్య: దొంగా! దొంగా!

భర్త: ఏమిటే! నీగోల పడలేను.

భార్య: దొంగ వచ్చాడండీ.

భర్త: (నిద్రమత్తులో) నా నిద్ర పాడుచేయకుండా వాడ్ని తొందరగా పొమ్మను.

★ ఉత్తరాలు ★

(2-వ పేజీ తరువాయి)

విజ్ఞానాన్ని వెదజల్లి, అనాగరికతను, అంధకారాన్ని రూపుమాపుతున్న, గత మీ రెండు సంచికల్లో "పెన్సు సమస్య" ప్రచురణ చదవటానికి మీ వారపత్రిక పొగలా పెట్టకోవలసి వస్తున్నది.

కె. వి. నాగేశ్వరరావు,
వినుకొండ.

* * *

నేను ఒక సంవత్సరము బట్టి ఆంధ్రపత్రిక వినోదాత్మకముగా, విజ్ఞానాత్మకముగా పురోభివృద్ధి సాధించుతున్నాదని అనుకుంటూ ఉంటే, ఈ మధ్య ఒక సోదరుడు బొబ్బిలినుండి, ఆంధ్రపత్రికలో కథలు బాగు లేవు అని వ్రాసేరు. మంచి వ్యాసాలతోటి, హరివంశము, అన్వేషణ, సుభద్రా సదన్ లాంటి ఇంకా ఇంకా మంచి కథలతోటి, నుడికట్టుతోను, ఇంకా ఇంకా మంచి ఆకర్షణలతోను ఉంటే ఆయనకు ఎందుకు 'బోర్' కొట్టిందో అర్థం కావటం లేదు. బాగా నా మిత్రులతో చాలాసార్లు ఆంధ్రపత్రిక బాగుందంటే వాళ్ళుకూడా ఒప్పుకొన్నారు.

రమణ,
గుల్బర్గా.

* * *

"మీమనస్తత్వానికి గీటురాయి"

ఈ శీర్షిక బాగుంది. కథలు, సాంఘిక, నైతిక, రాజకీయములలో నేగాక, ఆరోగ్య విషయములుకూడ, మా వంటి పాఠకులకు, అందజేసినందుకు మీ కార్యాలయమునకు అనేక వందనములు సల్పుతున్నాను.

చందక ఈశ్వరరావు,
పాలూరు.

* * *

నుడికట్లు

8-2-1960 పత్రికలో మీ మనస్తత్వానికి గీటురాయి అనే శీర్షిక క్రిందవేసిన ప్రశ్నలు చాలా బావున్నవి. రాబిన్‌హుడ్ కథ సీరియల్ గా ప్రకటించుచున్నందులకు నా అభినందనములు.

మరియు నుడికట్టు ఎవరు వేస్తున్నారో తెలుసుకోవాలని నా మనస్సు ఉవ్విళ్ళూరుతోంది. కావున దయచేసి రచయిత పేరు తెలుపగలరు.

కె. వి. కృష్ణారెడ్డి,
నిర్మల (అదిలాబాదుజిల్లా).

ఈ వారం నుడికట్టులో 21 అడ్డం మీకు సమాధానం ఇస్తుంది.—సం॥]

మీ వారపత్రికలో ప్రచురించే ఆంధ్రపత్రిక గళ్ళనుడికట్టు చాలా ఆకర్షణీయంగా వుంటోంది. నిజంగా అది మెదడుకు మేతేను. 10-2-60 తేదీ సంచికలోని నుడికట్టులో నిలువు వరుసలో 10 వ ఆధారము ఏమిటో తెలియజెయ్యలేదు. అది అచ్చు పొరపాటా లేక రచయిత మరచిపోయారా?

అప్పుడప్పుడు ఇలాంటి పొరపాటులవలన నాలాంటి క్రమం తప్పకుండా పూరించే వారికి నిరుత్సాహం కలుగుతోంది. ఈ గళ్ళ నుడికట్టు ఇంకా కొంచెం కఠినమైన మాటలతో తయారుచేస్తే ఇంకా ఆకర్షణీయంగా వుంటుంది.

డా॥ మైలవరపు రామమూర్తి,
విజయవాడ.

* * *

8-2-60 ఆంధ్రవారపత్రిక నుడికట్టులోని 26 అడ్డానికి సమాధానం "తరువాత" అని కదా నుడికట్టు కర్తగారి సమాధానం? ఆ క్లూ అసలు అర్థంలేని క్లూ అంటాను. వారంవారం వచ్చే మీ గళ్ళ నుడికట్టులో కొన్ని అర్థం లేని క్లూలు వుంటూనే వున్నాయి!

ఓ. శ్రీనివాసరావు; గూడూరు.

* * *

'ఎప్పుడూ ఇంతే'

ఆంధ్ర వారపత్రికలో ప్రతివారం ప్రచురిస్తున్న శంకర్ గారి 'ఎప్పుడూ ఇంతే' చిత్రాలు హాస్యరసంతో కూడియుండి ఎంతో ఆనందపరుస్తున్నాయి.

కుమారి కోజ వెంకట కమల,
అడవులదీవి.

* * *

'చక్రనేమి'

27-1-60 నాటి సంచికలో సినిమా శీర్షిక క్రింద శ్రీ "ఆర్కే" గారు వ్రాసిన చిత్రకథా చక్రనేమి చాలా బావుంది. చదువుచున్నంతసేపూ నవ్వు వస్తూనే ఉంది. ఆ "చక్రనేమి" గతి చదువుతూంటే, గాని ఎంత ఆలోచించినా ఆ చక్రనేమిలో యిరుక్కున్న ఆ తెలుగు సినిమా ఏమిటో అర్థము కాలేదు. కాబట్టి దయయుంచి తెలియ చేస్తారా?

దిక్కాల గురునాథరావు, వాల్తేరు.

ఊఁహుఁ [సం॥]

* * *

నటుల రచనలు

మీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో రచయితలకన్నా, సినీనటులకే ఎక్కువ అవకాశమిస్తున్నారు. అందువల్ల చాలామంది తమ విలువగల కాలం వ్యయపరచి, ఉత్సాహంగా రాసి పంపిన కథలన్నీ ఈమధ్య తిరుగుముఖం పడుతున్నందువల్ల ఎంతో బాధపడుతున్నారు. ఇకపైనైనా, రచయితలకుకూడా తగిన అవకాశమిస్తారని ఆశిస్తున్నాను.

కుమారి బి. రాజ్యలక్ష్మి, హోస్పేట.

* * *

వనితావాణి

"ఏం చేసినా మారవి స్వభావాలు" అని వి. సత్యవతిదేవిగారు వ్రాసినవ్యాసం చాలా బావుంది. నిజంగా వారు ప్రస్తుతం జరిగే విషయమే వ్రాశారు. ఇంట్లోవాళ్ళకే అవమానం పనివాళ్ళని సాధించినట్లుగా సాధిస్తుంటే పడటం చాలా కష్టం. అయినా 24 గంటలు సాధిస్తు పొరిగింటివారిని పొగడుతు యింట్లో వున్నవాళ్లని గొడ్డుంత చేసినా తిట్టడం వల్ల వీరికి కలిసి వచ్చేదేమిటో? ఈ వ్యాసం చదివైనా అటువంటి స్వభావం కలవారు మానుకుంటే బావుంటుంది. అట్లా మానిన వారికి నా ధన్యవాదాలు.

డి. లత, ఆగిరిపల్లి.

* * *

కుమ్మా గారు వ్రాసిన "నేటి పెళ్లి సమస్యలు" అను వ్యాసము చాల బాగున్నది. ఇటువంటి వ్యాసము వ్రాసి ఆంధ్ర పాఠకులకు అందజేసిన కుమ్మాగారికి, ప్రచురించిన మీకు మా ధన్యవాదాలు. ఈ వ్యాసము ప్రజలకు బాగా గుణపాఠం నేర్పుతుంది. ఈ విధముగా కనువిప్పు కల్గేలాగ విజ్ఞానదాయకమైన వ్యాసాలు వ్రాయాలని కోరుతున్నాము. "సరళ సలహా" కూడ ముఖ్యంగా ఆకర్షించినది.

కుమారి దాసరి సాయిలక్ష్మి &
కుమారి దాసరి నందమణి, గుంటూరు.

* * *

అందాన్ని గురించి లలితగారు వెలిబుచ్చిన భావాలు ఎంతో అందంగా వున్నాయి. "ఎదటివారి హృదయాన్ని స్పందింపచేసే అందం పెంపొందించుకోవడం"లో నే జీవితానందం ఇమిడివుందని ఆమె అన్న మాటలు ఎన్నటికీ మరువరానివిగా వున్నాయి. "వనితాలోకం"లో ఇంతవరకు ప్రచురింపబడ్డ వ్యాసాలలో ఈ రచన నిస్సందేహంగా ఉత్తమశ్రేణికి చెందినట్టిది. మన సంఘంలో స్త్రీ పురుషులు సంస్కృతి, సంస్కారం పెంపొందించుకోగల్గేది ఇలాంటి రచనలను చదివినప్పుడే! ★

ఎస్. హెచ్. సీతారామశర్మ, గుంటూరు.

సత్యంలో సత్యోదయం

(38-వ పేజీ తరువాయి)

జాలి కలుగుతుంది. ఒకటో, అరో పాసేస్తారు అంతేకాని చూస్తూ చూస్తూ సున్న చుట్టరు!' రజని ఆ మాటలు నమ్మదల్చుకోలేదు. ఆ సాయంత్రం నాన్నగారు ఇంట్లో అడుగు పెడుతూ 'మీ ప్రోగ్రెసురిపోర్టులు తీసుకు రండి' అన్నారు.

మాలతి రెండడుగుల్లో వెళ్ళి ఒకే అడుగులో తిరిగివచ్చింది.

నాన్నగారిముఖం వికసించింది.

'మాలావులే! అమ్మాయికి నూటికిఎనభై అలా తెల్లబోతావేంకే ... అంతేలే! ఆశ్చర్యపడకతప్పదు. కిందటేడు మున్పైఅయిదు మార్కులు రావటంగొప్ప-ఏమైనా సత్యం ఘటికుడు. వాడి బుర్ర గట్టిది.'

మాలతి సిగ్గుతో తలవంచుకుంది.

'అహా అమ్మాయిగారికెంత సిగ్గో! ఆ దిశాలపేపర్లో కాపీ కొట్టటం సంగతి నాకు తెలియదని ఈవిడ నమ్మకంగామోలు!' అని స్వగతం పలుక్కుంది రజని.

'అక్కయ్యా! నువ్వంతగా సిగ్గుపడ్డానికి సత్యంగారిక్కడ లేరే?' అంది బహిరంగంగా.

'ఎవరు చెప్పారు ఈ రహస్యం గో[illegible]తోకగారు?' అంటూ సత్యంవచ్చాడు.

'ఏవిటీ? లెక్కల్లో సున్నా! రజనీ! ఏవిటిది; సున్నా?—'

'అంత స్పష్టంగా, గుండ్రంగా రాసుంటే ఈ నాన్నగారికింకా అనుమానమెందుకు?' అని విసుక్కుంది రజని. నాన్నగారు ఒక్క నిమిషం 'దీర్ఘాలోచన' లోపడి ఒడ్డుకు చేరి తలనిలువునా ఆడించారు 'సరే! సత్యం! ఇవేళ్టి నుండి దీన్నికూడా నీ శిష్యవర్గంలో చేర్చుకో, ఓచిన్న విషయం! మా రజని మొండిఘటం! పెంకితనం చేస్తే నాతో ఫిర్యాదు చేయనక్కర్లేదు. నేరానికి తగిన శిక్ష నువ్వే విధించు. నీకీవిషయంలో సంపూర్ణ స్వాతంత్ర్యం' అని సర్క్యులర్ జారీచేశారు. రజని గతుక్కుమంది. ఈ కొత్తశాసనాన్ని తను శిరసావహించజాలనని మొండికేద్దామనుకుంది కాని నాన్నగారు చండశాసనులు!...

ఆ రాత్రినుండే రజని సత్యం దగ్గర లెక్కలు చెప్పించుకోటం మొదలెట్టింది. కాబోతున్న పెళ్లాంకనక మాలతిమీద ఓవిధమైన ఆప్యాయతవుండేది. సరదాగా చెప్పేవాడు. రజనంటే అతనికి లక్ష్యం లేదు. ఏమాత్రం చిన్నతప్పుచేసినా మొట్టికాయల వర్షం కురిపించేవాడు. అంతేకాని, ఆచిన్న గుండెలోవున్న సందేహాలను—ప్రశ్నల్ని—అభిప్రాయాలను—ఓపిగ్గా అర్థంచేసుకుని వివరించేశక్తి అతనికి లేదు. అతని చర్యలు ఓ విషపుమొక్కను స్వేచ్ఛగా పెరగనిచ్చాయి.

అక్కచెల్లెళ్ళ పుట్టినరోజులు కూడబలుక్కుని ఒకనాడేవచ్చాయి. రెండు రోజులు ముందు ఆఫీసుపనిమీద మద్రాసు వెడుతున్న సత్యానికి పుట్టినరోజు బహుమతులు తెచ్చే భారంకూడా వప్పగించబడింది. 'దానికో చీర—జాకెట్టుగుడ్డ—రజనికి మంచిపరికిణీ-జాకెట్టు' అంది అమ్మ. సత్యం సరేనని సంతోషంగా తలవూపాడు. అమ్మమాటలు అతని చెవిని పూర్తిగా పడ్డాయో లేదోనని రజని అనుమానం. రేపు పుట్టినరోజనగా సాయంత్రం బహుమతులతో తిరిగివచ్చాడు. పాకెట్టు విప్పి గులాబీరంగుచీర-ఎర్రటి పువ్వుల్తోనవ్వుతూన్న తెల్లటి సిల్కుజాకెట్టు-ఓ మంచి పెన్ను-పెరిస్ స్వీట్సు. మాలతి ఆనందాన్ని ఎలా దాచుకోవాలో తెలియక కంగారుపడింది.

'మరి రజనికి?' అనడిగింది అమ్మ.

'రజనికూడా తెమ్మన్నావా?... నాకు తెలీదే!' అన్నాడు ఆశ్చర్యంతో.

ఇదంతా వింటున్న నాన్నగారు 'రజనీ! బావ పనితొందర్లో మర్చిపోయుంటాడు. నేను తీసుకొస్తాను' అని బజారుకు బయలుదేరారు.

'అతను తీసుకురాడని నాకు ముందే తెలుసు' అనుకుంది రజని. అలా ఎందుకు నిర్ణయించుకుందో ఆమెకే తెలియదు.

ఆవుదయం బావ ఎంతో వుత్సాహంగా (ఏనాడు లేదు కనక!) కనిపించాడు.

'మాలతీ! మెట్రోలో విక్టర్ మెచూర్ నటించిన చిత్రం వచ్చింది. ఎంత గొప్పగా వుంటుందో వందమంది ఆదిశేషులుకూడా వర్ణించలేరు. ఆదిశేషువచ్చే అవకాశం ఎలాగూలేదు కనక చూసిఆనందించాలి. సాయంత్రం ఐదున్నరకు రెడీగావుండు.'

మాలతి రానన్నట్టు చూసింది. అవును మరి. పెళ్ళంటూ కానిదే ఎలా వెడుతుంది?

'నువ్వెందుకు జంకుతున్నావో నాకు తెలుసు. నువ్వంటే ఒంటరిగా రానక్కర్లేదు' అంటూ రజనివంక చూశాడు.

రజనిముఖంలో వెయ్యినవ్వులు.

'హమ్మయ్య! ఈ నాటికైనా తెలివొచ్చింది. 'మీ రజనికూడా వస్తుంది' అంటాడు' అనుకుంది.

'మీ నాన్నగారుకూడా వస్తున్నారు. ఆయనకు ముందే చెప్పాను.'

రజనిముఖంలో వెయ్యి...ఏమిటో, మీరే వూహించుకోండి.

బడికి బయలుదేరుతుంటే 'రజనీ! స్కూలు విడిచిపెట్టాక తిన్నగా ఇంటికివచ్చెయ్. అక్కయ్యతో నువ్వూ సినిమాకు వెడుదువుగాని' అంది అమ్మ. రజని సగం మనసుతో తలవూపింది.

కాని, అనుకున్నట్టు అన్నీ జరిగితే జీవితం వుప్పులేనికూరలా చప్పగా వుంటుంది. ఏనాడూ లేనిది ఆనాడు రజని తెలుగు పద్యాలు వప్పజెప్పలేక పోయింది. ఆమెను మళ్లీ మరి నలుగురు మానవ్రతం సాధించారు.

"మీరందరూ సాయంత్రం స్కూలు విడిచిపెట్టాక ఈ నాలుగుపద్యాలూ ఒక్కొక్కటి పదిసార్లు రాసిచూపెట్టండి...మానీటరు కూడా వుంటాడు" అని శాసించారు మేష్టారు. పాపం, రజనిమాత్రం ఏంచేస్తుంది? స్కూలు అయిదింటికి విడిచిపెడతారు. ఎంత త్వరగా రాసినా అరగంటైనా పడుతుంది. అంటే అయిదున్నర. ఇల్లు చేరుకునే సరికి మరో పావుగంట - ఈలోగా టక్కుటిక్కుమని మాలతి సినిమాకు జారుకుంటుంది. తనకోసం వేచివుంటారు కనక! తెలుగు మేష్టారిమీద కొండంతకోపం వచ్చింది. కోరలూ, పెద్ద నోరూవుంటే నమిలి మింగేసేది. కాని మధ్యాహ్నం విశ్రాంతి సమయంలో రాణీ ద్రామా అంటే ఆ తెలుగుమేష్టారి అరడజను మంది గూఢచారులు వైర్ లెస్ కంటె ముందు పసిగట్టి వెళ్ళి అరహస్యం వూదేస్తారు. స్కూలు విడిచాక మాలతి, రజనికలిగిన కష్టాలకు బాధపడి సంతాపం తెలిపి తనదారిన

★ సత్యంలో సత్యోదయం ★

చక్కా బోయింది. రజని ఎందుకు పళ్ళు పటపట కొరుక్కుందో మీకే తెలుసు.

ఇంటికొచ్చేసరికి అనుకున్నట్టు అయిదూ-పలభై. మాలతి కాలు కాలినపిల్లిలా అరుగు మీద అటూఇటూ తిరుగుతోంది.

"మాబాగా అయింది! పాపం! ఒక్కటే వుడాయిద్దామనుకుంది."

రజని ముస్తాబై అరుగుమీద కొచ్చేసరికి ఆరైంది. బావ ఆఫీసు కారులో దిగాడు. రజని ఆశ్చర్యంగా చూసింది. నాన్నగారు కూడా వున్నారందులో.

"బయలుదేరు మాలతీ! ఇప్పటికే ఆలస్యమైంది."

అక్కయ్యకు ఐదడుగుల దూరంలో రజని వెంబడించింది, పిలవని పేరంటం.

"రజనీ! నువ్వు కూడా వస్తున్నావేమిటి? చంపావ్! నేను మూడుటిక్కెట్లే బుక్ చేశాను. పిక్చరు విడుదలై రెండు రోజులే అయింది. టిక్కెట్లు దొరకవు. సారీ!" అన్నాడు బావ.

"పోనిద్దూ! దానికి ఇంగ్లీషుసినిమా ఏం తెలిసేడుస్తుంది? రాత్రి బొమ్మలా కూర్చుంటుంది. మీరువెళ్ళండి" అందిఅమ్మ.

"నేనూ అదే అనబోతున్నా-" మాలతి మాటలు కారువేగంలో కలిసిపోయాయి.

* * *

అగ్నిపర్వతం ఎల్లకాలం మౌనంగా వుండలేదు-ఓనాడు బ్రద్దలవుతుంది.

ఏవో బొమ్మలకు రంగులు వేసుకురావాలని డ్రాయింగు మేష్టారు రెండురోజుల క్రితమే చెప్పారు. ఎంతవెతికినా రంగుల పెట్టె దొరకలేదు. ఆవేళ క్లాసులో చీవాట్లు-అందుకని సాయంత్రం వచ్చిరావటంతో పెట్టెకోసం గాలించసాగింది. నాన్నగారు నాలుగు రూపాయలు పెట్టికొనిచ్చారు. పోయిందని ఆయనతో ఎలా చెప్పటం?

'అతని గదిలో వుంటుంది' అనుకుంది రజని. మేడమీదనుండి పుస్తకాలు అవీ తెచ్చినప్పుడు రంగులపెట్టె తెచ్చినట్టు గుర్తులేదు. గబగబ వెళ్ళి సత్యం టేబిలుమీది పుస్తకాల్లో వెతికింది.

'ఎవరక్కడ? ఏం చేస్తున్నావ్?' అంటూ అనుకోకుండా సత్యం వచ్చాడు. రజని ఏదో తప్పుచేసినట్టు హడలిపోయింది. కంగారుగా వెనక్కి తిరిగినది. చేయితగిలి సిరాబుడ్డి తల్లక్రిందులై ప్రవాహంలా సిరా పాకింది. సత్యం టేబిలుదగ్గరకు వచ్చి చూశాడు. అతను కష్టపడి వేసిన ప్లాను సిరా పూసుకుంది. ఎంతో ఆలోచించి, లెక్కలు కట్టి, వారంరోజుల్లో ముగించగలిగాడు. రేపు చీఫ్ ఇంజనీరు చూస్తాడుకూడా. మళ్ళీ గీయటానికి వ్యవధి లేదు. అహంకారం చేతిలో కీలుబొమ్మై, ఆవేశంతో రజన్ని నాలుగు దెబ్బలు వేశాడు. రజని ఏడుపు దిగమింగుకుంది. ముఖమంతా ఎర్రబడి శరీరం చిన్నగా వణికింది.

'అసలు నిన్నిక్కడ కెవరురమ్మన్నారు? ఎందుకొచ్చావ్?'

రజని సమాధానంచెప్పకుండా వెళ్ళిపోయింది.

సత్యం కొద్దిగా ఆశ్చర్యపోయాడు. అంత గట్టిగా కొట్టినా ఏడవలేదు. ఆ తరువాత ఏ మూలో కూర్చుని, ఎవరికంట పడకుండా ఏడ్చి వుంటుందేమో - ఉద్రేకంలో చేసే పనికి మనుష్యులు బాధ్యులు కారు. అదో మహాప్రవాహం లాంటిది. మంచి - చెడు - కాలం - వెలుగు - చీకటి - అన్నింటిని సమానత్వంలోకి తీసుకువచ్చే శక్తి దానికుంది. సత్యం సిగ్గుపడ్డాడు. బాధపడ్డాడు. అంతర్యుద్ధం మొదలైంది, అసలు రజని తనగదికెందుకు రావాలి? సిరా ఎందుకొలక బోయాలి? ... చిన్నపిల్లకేం తెలుస్తుంది? ఆమెకు నువ్వంటే భయమేమో! ఎదురెదురు వాదాల సారాంశం యిది—

ఆరాత్రి భోజనాలదగ్గర రజని కనిపించలేదు.

'దానికి జ్వరంవచ్చింది.' అంది మాలతి.

సత్యానికి కరమైంది. నిజం చెబుదామనుకున్నాడు. కాని పిరికితనం నిజాన్ని దాచేసింది...

* * *

రజని కళ్ళు తెరిచేసరికి గడియారం పదకొండు కొట్టింది-

అమ్మ, నాన్న ఏదో మాట్లాడుకుంటున్నారు. మాలతి ఎప్పుడో నిద్రలో లీనమైంది. తను మేలుకున్నట్టు తెలిస్తే ఏముందో తాగమంటారన్న భయంతో కళ్ళు గట్టిగా మూసుకుంది. జ్వరంతో కళ్ళు పగిలిపోతోంది.

'నిన్న సత్యం నాన్న ఉత్తరం రాశాడు. రెండురోజుల్లో వస్తానన్నాడు. దాని పరీక్షలు పూర్తికాగానే ముహూర్తం పెడదాం.'

అది నాన్నగారి కంఠస్వరం-

'ఎవరికీ పెళ్ళి? ఎవరూ రావటం?' అనుకుంది రజని-

'చిన్నప్పట్నుంచీ అనుకున్నదేగా!— సత్యం, మాలతి ఒకరికోసం ఒకరు పుట్టారని...'

ఆ తరువాత అమ్మ ఏమందో రజనికి వినిపించలేదు.—ఛీ! ఈ బావకు అక్కయ్య నిష్టారట! ఇంకేమైనా వుందా? అతని సంగతి అక్కయ్యకు పూర్తిగా తెలియదు, పైకలా కనిపించినా లోపలంతా కపటమే! అక్కయ్య కేమీ కొనివ్వడు. చాల గొడతాడు, ఎప్పుడూ సినిమాకు తీసి కెళ్ళడు. అదంతా పెళ్ళయ్యేవరకే.

వివాహం దాని లక్ష్యాలు తెలియని రజని చిన్నిగుండెలో ఇలాంటి భావాలు అతి వేగంగా దొర్లిపోయాయి. అలా ఆలోచిస్తూ రాత్రి పన్నెండున్నర చేరుకుంది. నెమ్మదిగా అడుగులో అడుగులు వేసుకుంటూ హాల్లోకి వచ్చింది. గోడమీద కృష్ణుడిపటం వేలాడుతోంది. తియ్యతియ్యగా, ఆనందాన్ని పొదివి అలలుగా వదలేస్తూ మురళి వూదుతున్నాడు. గోపికలు పారవశ్యంతో, అనురాగపుటంచుల్లో నృత్యం చేస్తున్నారు. జీరోవాల్టు నీలంబల్బు సన్నగా వెలుగుతోంది. రజనికి గగుర్పొడిచింది. జ్వరతీవ్రత వల్ల కాదు, వివరించలేని విచిత్రానుభూతికి వశమై - రజని నమస్కరించింది.

'కృష్ణా! మాడు! అక్కయ్యను అతనికిచ్చి పెళ్ళి చేస్తారట. అక్కయ్యను తీసుకుపోతాడు. ఎన్నో బాధలు పడుతుంది. ఆ తరువాత అక్కయ్యను తల్చుకుని నేను ఏడుస్తూ కూర్చుంటాను. నువ్వలా చూస్తూ వూరుకోగలవా? అందుకని నువ్వామీ పాలమనిషికి...'

రజని ఆగిపోయింది. ఏం కోరుకోవాలో ఆమె ముందుగా నిర్ణయించుకోలేదు. అవును. సత్యానికి ఎంత శిక్ష విధిస్తే బాగుంటుంది? చెయ్యో కాలో విరిచేస్తే? కళ్ళు పోయేట్టు చేస్తే? ... రజని ఒడ్డు చేరుకుంది.

'పెద్ద జ్వరం వచ్చేటు చెయ్యి, ఆ పక్కింటి తాతగారికి మల్లే కాళ్ళూ, చేతులూ ఆడకుండా ఓమూల కూర్చోబెట్టు.

మరుక్షణం రజనికి భయం వేసింది. ఏదో తప్పు చేసినట్టు భావన - దేవుడు దయామయుడే! ... కాని ఇలా కోరుకున్నందుకు కోపగించుకుంటాడేమో? ...రజనికి రెండుగంటల దాకా నిద్దరా లేదు. అమర్నాడు ఉదయం ఆమె జ్వరం వచ్చినదారి మూసుకుంది. నెమ్మదిగా వంటింట్లోకి వచ్చింది. అమ్మ మిరియాల కషాయం పెడుతోంది.

'అమ్మా! నాకిప్పుడేం లేదు. ఎందుకీ కషాయం?' అంది.

'నిక్కాగులే - బాగకు తలనొప్పి - కొద్దిగా జ్వరం. పొద్దున్నే మొదలు - అతనేమో యిదరేదాకా డాక్టరు వద్దంటున్నాడు' రజనికి గుండె ఆగినట్టయింది. అయితే దేవుడు తన ప్రార్థన విన్నాడన్నమాట! సత్యం ఓయూలకూర్చునికదల్లేక ఏదోపచ్చిగా అంటున్నట్టు వూహించుకుని కంపించిపోయింది. అయితేనేం? ఇప్పుడు తనేం చేయలేదు. తన ప్రార్థనను వాపసుచేసుకోటం సాధ్యం కాదు.

అయినా, అతనికి జ్వరం రావలసిందే!

ఒకటి, రెండు, మూడు...

అలా పదిరోజులు దొర్లిపోయాయి. సత్యం మంచం వదల్లేదు. డాక్టరు అన్ని పరీక్షలు ముగించి 'టైఫాయిడ్' అని, స్థిరపరిచాడు. పత్రంలో రాసినట్టు అతనితండ్రి కూడా చేరుకున్నాడు.

'చిన్నప్పట్నుంచీ ముక్కు చీదియెరగడు. దుక్కలాంటి శరీరం. వీడికీ జ్వరం ఎలా వచ్చిందో నాకు తెలియదు.' అన్నాడు సత్యం తండ్రి.

'నాకు తెలుసు. నాకు తెలుసు' అనుకుంది రజని.

కాని రజని వూహించని మరోనిజం ఎదురుపడింది.

మాలతి సత్యాన్ని ప్రేమించిందన్న విషయం. వేళకు అన్నం తినదు. తిన్నగా తలదువ్వుకోదు. దిగులుగా వుంటుంది. క్లాసు పుస్తకాలు అసలు చదవదు. అమ్మ, నాన్న కూడా ఆమెను నిర్బంధించలేదు. అక్కడే రజనికేం అర్థంకాలేదు. రజని చంద్రమండలంవిషయం కదిపిచూసింది. కాని సమాధానంరాలేదు.

రజనికి అక్కయ్యంటే ప్రాణమని ముందే చెప్పాను. అనురాగమనే పువ్వును ఎండవానల కంటపడకుండా గుండెలో పదిలంగా దాచుకుంది. దాన్ని బలవంతాన లాక్కుని నలిపివేయాలని కాలం ప్రయత్నిస్తోంది.

ఆరాత్రి సత్యంవళ్లు తెలియకుండా ఏదో పలవరించసాగాడు.

అమ్మ కృష్ణుడిపటానికి నమస్కరించి 'నువ్వే కాపాడాలి తండ్రీ! మా యింటి కొచ్చాడు. మోసంచేసి అపఖ్యాతి తేను. అంతే కాదు-దాని మనసంతా వాడికే-' అంటోంది.

'అమ్మా! ఈ జ్వరం తగ్గదా?' అనడిగింది రజని భయంతో.

'ఎందుకుతగ్గదు? మరోవారంలో నయమవుతుంది.'

మాలతి ఏడుస్తోంది. సత్యం నాన్న బెంగతో అటూయిటూ పచార్లుచేస్తున్నాడు. ఇదంతా రజని సహించలేకపోయింది. ఈ రెండువారాలుగా ఆ ఇలంతా విషాదంలో మునిగివుంది.

'అమ్మా! అమ్మా!'

'ఎందుకే! చంపుకు తింటున్నావు!' అని విసుక్కుంది అమ్మ.

'జ్వరంపోయిందనుకో-ఆ తరువాత కాళ్లు, చేతులూ కదలకుండా పక్షవాతం వస్తుందా? అలావస్తే అక్కయ్యనిచ్చి...'

రజని చెంప ఛెళ్లుమంది. అమ్మ కోపంతో కంపించిపోతోంది.

'మళ్ళీ అలాంటి మాటలన్నావంటే పీకనులిమేస్తాను. తెలుసా? పక్కింటి తాతగారికి ఈ జ్వరం వచ్చాకే.'

అమ్మ ఆగిపోయింది.

రజనికళ్లు బెదురుగా నలుదిక్కులు పరికించాయి.

ఆరాత్రి రజని సరిగా నిద్రపోలేదు.

అన్ని పీడకలలు-బాధరహస్యం తెలుసుకుని ఎవరో చావమోదినట్టు-అక్కయ్య బావకోసం నూతిలో వురికినట్టు- రజనికి తను చేసినపని పొరపాటని తెలిసిపోయింది. కాని రైలుప్లాటుఫారం వదిలాక పరుగులెడితే మాత్రం ఏంలాభం? పోనీ మళ్ళీ దేవుణ్ణి వేడుకుంటే? అమ్మో! కోపంతో తన్నే శిక్షిస్తాడు!

తప్పుచేసిన మనసు ప్రశాంతంగా వుండలేదు. రజనికేం చేయాలో తెలియలేదు. ఆలోచించి, ఆలోచించి ఒనిర్ణయానికి వచ్చింది.

ఆ సాయంత్రం బెదరు బెదరుగా అమ్మ ముందు నిలబడింది.

'అమ్మా! ఓసంగతి చెప్తాను- ఏమీ అనవు కదా!'

అమ్మ తెల్లబోయింది. రజని ముఖం తెల్లకాగితంలావుంది.

'ఏం జరిగింది. చెప్పు.'

'మరి, మరి ...' అంటూ ఆగిపోయింది. మాలతి ఏదో చదవటానికి విఫలయత్నం చేస్తూ ఈ సంభాషణంతా వినటానికి యత్నిస్తోంది. రజని అమ్మచెవిలో అంతా చెప్పేసి శిక్షించమన్నట్టు నిలబడింది. అమ్మపూర్తిగా విశ్వసించలేకపోయింది. చిన్న పిల్లలు అమాయకులని, మంచిచెడ్డలు తెలియవని మాత్రమే ఆమెకు తెలుసు. అహంకారం, ఆశా, ఈర్ష్య-అసహ్యం-ఈ భావాలు కలిగించే ఫలితాన్ని ఏ క్షణాని కాక్షణం అనుభవించి మర్చిపోతారనుకుంది కాని ఇలా హృదయంలో పదిలపర్చుకుంటారనుకోలేదు. మాలతి, రజని చెప్పిన రహస్యం తెలియక అయోమయంగా చూసింది.

అమ్మ గబగబ వెళ్ళి నాన్నగారితో చెప్పింది. నాన్నగారు తలనిలువునా ఆడించి 'బాలవాక్యం బ్రహ్మవాక్యం!... ఇందులో నిజం వుండవచ్చు!' అన్నారు. కానిచిత్ర మేమిటంటే.

ఎవరూ రజనిని దండించలేదు. అందు కారణం వాళ్ళనే అడగాలి. ఒకవేళ వాళ్లనడిగినా 'ఏమో! మాకేం తెలుసు? అలా తోచింది మాకు." అంటారేమో!

అమ్మ ఆజ్ఞానుసారం రజని పొరపాటుకు దేవుడిముందర క్షమాపణ చెప్పుకుంది.

* * *

మాలతి పరీక్షలు పూర్తయ్యాయి.

మేడమీద సత్యం రజనితో ఏవో కబుర్లు చెబుతున్నాడు. మధ్య మధ్య రజని పగలబడి నవ్వుతోంది.

నాన్నగారు చెప్పుకుపోయారు.

'చిన్నపిల్లల మనసు అతి సున్నితమైంది. దాన్ని మన ఇష్టం వచ్చినట్టు మార్చవచ్చు. మన ప్రేమకు పదింతల ప్రేమ నివ్వగలరు. ఎప్పుడూ వెంట తిరుగుతూ మనం కనపడక పోతే బెంగ పెట్టుకుంటారు. మనకోసం ఏ త్యాగాన్నైనా చేస్తారు. కాని నిర్లక్ష్యం చేస్తే అంతా తారుమారౌతుంది. ప్రతి చిన్న విషయానికి అపార్థాలు కల్పించుకుని అసహ్యించుకుంటారు. మొక్కగా వున్నప్పుడే తుంచివేయకపోతే చివరకు మత్తిమాని బంట రాయవుతుంది. నువ్వు రజన్ని అచేతన వస్తువుగా చూశావు. దాని విపరీత పరిణామం చూశావా? ఇది నీకో గుణపాఠం. ఇకనైనా పిల్లల విషయంలో జాగ్రత. ఈ మాటు దాని పుట్టినరోజుకు మంచి బహుమతి తీసుకురా."

'మరో పుట్టినరోజుదాకా ఆగటమెందుకండి? మీ పెద్దమ్మాయి పెళ్ళి వస్తోందికదా! అప్పుడో బహుమతి ఇచ్చేస్తే సరిపోతుంది. అంతేనా రజనీ?' అన్నాడు మాలతికేసి చూస్తూ.

మాలతి ముసిముసి నవ్వులు నవ్వింది.

'అహో! అమ్మాయిగారి కెంత సిగ్గు! ఎంత సిగ్గు!' అంటూ రజని చప్పట్లు చరుస్తూ కోతిలా గెంతడం మొదలుపెట్టింది.

'ఆగ్ర తోక కాస్తా పీకేస్తాను' అంటూ మాలతి వెంటపడింది. ఏదో ఘనకార్యం చేసినట్టు గోడమీద కృష్ణుడు చిన్నగా నవ్వాడు. ★



సినిమా

గిరీశం ఉపన్యాసాలు -2

"ది ఎలెవెన్ కాజెస్ ఫర్ ది డీజెనరేషన్ ఆఫ్ తెలుగూ సినిమా"

అట్టే అట్టే కదలకండి. అలాగే నిలబడిపోండి...ఏదీ అలా— అలా ఇటుకేసి వోరకంట చూడండీ...శబాష్! సింప్లీ వండర్ ఫుల్. అచ్చు బైస్కోపులో అమ్మళ్లాగే ఉన్నారు. వెంకటేశం! అ హూమ్ ప్రొఫాఫ్ యువర్ సిస్టర్. మార్వలోయ్ గార్జిగాసర్డ్. డీట్రెక్ వీళ్ళంతా ఎందుకు పనికొస్తారీ రూరల్ బ్యూటీ ముందు— కొంత్రటాషు మా పెట్టడానికైనా కాక! అసలు వాళ్ళకి ఈ పాటైన ఇంత అతిలోక సుందరి రాటవుతున్న అమాకీ తెలిస్తే మళ్ళీ నగ్నమాస్కతో బైస్కోపు తీస్తురా అని. నో ఫుయ్ కౌంట్— మిస్ బుచ్చమ్మ రాకపోతే మా కెరన్ని అనవసరం అని మా నేదురు. అందుకేకదోయ్ నాలాంటి వాడింకా ఫీల్డులోకి జంప్ చెయ్యకుండా ఉన్నది.

ఎవరో ఒక గుండూ, వాహ సుందరి జతపడితే చాల్లని ఎగబడి పిక్చర్లు తీసేదామని ముందుకు దూకేసేవాళ్ళున్నందువల్లనే గదటోయ్ ఈనాడు మరీ ఇంతగుంటతప్పిపోయిన పిక్చర్లు వొచ్చిపడిపోతున్నాయి.

ఈ విషయమై రీసెంట్ గా ఇంటర్నేషనల్ ఫిలిం సెమినార్ లో "ది ఇలెవెన్ కాజెస్ ఫర్ ది డీజెనరేషన్ ఆఫ్ తెలుగూ సినిమా" అన్న సబ్జెక్టుమీద ఒక్క బిగిని నాలుగు ఘంటలు లెక్చరిచ్చేసరికి అక్కడున్న యావన్మందిన్నీ దంగైపోయారు. మళ్ళీ వాళ్ళని మేలుకొల్పడానికి స్మెల్లింగ్ సాల్టూ గట్రా పెట్టే నానా తంటాలూ పడవల్సొచ్చింది.

యస్. అపూర్వ వెహిమెంట్ లెక్చర్. అప్లెక్చరంటే నాకింక వొళ్ళెపై తెలీదు. మహా నిర్దాక్షిణ్యంగా యనలైజ్ చేసి ఈ కొక్క ఈ కొకదాని తోకా పీకి ఏకిపారేస్తాను. అఫ్ కోర్స్. ఐనో... ఐనో... నాకు తెలుసు కడుపు చించుకుంటే కాళ్ళమీద పడేదని. బట్ వాట్టూడూ!...డ్యూటీ ఫస్టన్నారు మరి.


చెప్పొచ్చినమాట. మరి ఆనాడలా ఢంకా బజాయించి లెక్చరిచ్చేసరికి మీటింగులో పోగైన యావన్మందిన్నీ విరగబడిపోయి గిరీశం డూమియే పిక్చరంటే డూమియే పిక్చరని కాళ్ళా వేళ్ళా బడ్డారంటే నమ్ము. నేనొప్పుకుంటానా. ఘనవిల్ల కొలు పొమ్మన్నా. మసరిండియాలోని ఓ మారుమూల కుగ్రామంలో రూరల్ బ్యూటీ ఒకటి రాటవుతోందోయ్ వాజమ్మల్లారా— ఆపడుచుని ఎక్స్ప్లాయిట్ చేస్తూ మానోహ తెలుగూ బయిస్కోపు తీసేగాని మరోవాటి—మీరు నిలువెత్తు ధనంపోసి నప్పుటకిన్నీ ఎడమ చేత్తో కూడా ముట్టనోయ్ అని చెప్పేశాను...బ్యూటీ ఫస్టన్నాను మరి

పోనీ అయితే ఆ కన్నెని హీరోయినుగా వేసుకుని తీసి పెట్టండి సార్ అని వాళ్ళంతా పాపం ప్రాధేయపడ్డారు. బట్ నో!... బుచ్చమ్మ ఈజ్ బ్యూటిఫుల్ తెలుగూ గర్ల్. పైగా విడో కూడా. ఎప్పుడూ మడీ తడీ అంటూ ఏడుస్తుంది. తెలుగతిప్ప సరోహ భావ భస్తి మాటాడదు అని చెప్పాను.

మహా బాగలాగే కొనిండే. ఆవిడకసలు డైలాగే లేకుండా పిక్చరు తీసుకుగానని బతిమాలాగోయ్. ఆమాటా రైటే

ది బర్నింగ్ ప్రోబ్లెం ఆఫ్ ఆల్ టైమ్స్— విడో మారియేజ్ మీద ఫస్టు పిక్చరులా గవతిల పారెయ్యమ్మ నిపించింది...ఎవరూ కరటకశాస్త్రిలవారా! ఏమి చెయ్యండి. మామా టే అనుకుంటున్నాం.

అచ్చే విడో మారెజిస్—అనగా వితంతూద్వాహములు అను ... పిక్చరు తీయమని హాలీవుడ్ దొరల కంపెనీ అఫరు



సారథీ స్టుడియోస్‌వారి "కులదైవం"లో జగ్గయ్య, అంజలీదేవి.

పంపింది — టెన్ థౌజండ్ డాలర్లు మీద. డాలరంటే వరహా అన్న మాట. మాతాతా వాళ్ళనాడు మహా ముందుకుపోయా రనుకుంటు న్నాము. మనం వరహాలు వదిలి రూపాయిలెక్కల్లోబడి ఇంతకాల మాయె గాని వాళ్ళింకా వరహా వరహా అంటూనే పాకులాడుతు న్నారు. విడో మ్యారేజనూ అంతే. అక్కడా ఉంది ఈ ప్రాబ్లెము. బ్యూటిఫుల్ యంగ్ విడోస్‌ని చూసి గుండె తరుక్కుపోయి ఘొల్లున ఏడిచేసేవాళ్ళు అక్కడా ఉన్నారు. అక్కడేమిటి ఎక్కడపడితే అక్కడే ఉన్నారు. ఇంగుకల రంగు లేరని వంకజ హాయి వలకు... నాట్చి క్వశ్చన్లాగే ఇదన్నీ. యూనివర్సల్ ప్రాబ్లెం ఆల్ టైమ్ ప్రాబ్లెం. విడోని పెళ్ళిచేసుకోడం ఎప్పుడూ మానవుడికి ప్రాబ్లెమే గాదండీ...అందుకే నేనీ సబ్జెక్టు తీసుకున్నాను మన పిక్చరుకి. దీన్ని ముందు మన మాతృభాషలో తీసి ఆమీదట, మీదటో హిందీ యేటకో వరల్డ్ లాంగ్వేజెస్ అన్నిటిలోకీ డబ్ చేసి అవతల పారేస్తే ఇహ మీరు అప్పుడొచ్చిపడే వరహాలు దాచుకునేం దుకి అగ్రహారం భూములన్నిటా మహళ్ళు కట్టించేయాల్సిందే మరి—

అందుకే నేను అహోరాత్రులు మొత్తుకుంటున్నాను తమరు పాటిమట్టి దిబ్బలు రొంపు తవ్వించి ప్రస్తుతానికి కొన్ని రోళ్ళకుం గాదాయించిలా విసిరేస్తే దాన్ని నేను మళ్లీ లక్షల్లోకి తర్జుమా చేసి దాఖలు చేసుకొంటానని.

మట్టిని బంగారం చేస్తానన్నాడు వెనకటికెవడో... మట్టి ఓ పటాన బంగారమవుతుందండీ దాంగుంప తెగా — అందులో ఏ గిరీశం జీనియస్సో, ఏ కరుంకళాసులిగరి సహృదయుమో కర్తీ అయితే తప్ప... ఇదిగో ఇలాగే మాట్చుకోవాలి మరి. చేతనది ఎన్నాళ్లు గున్ని గున్ని వడ్లమిల్లు కాగేస్తే అయినట్టూ— మరదొక పిక్చరు తీసిపారేశామనుకోండి ఇహ చాలుబాబోయ్ అని మొత్తుకు నేదాకా వసూలవుతుంటుంది.

ఇదిగో ఈ వర్ణనాతీతం మా బావగారికి ఎన్నిసార్లు చెప్ప బోయినా చెవినబెట్టరుగదా. ధుమధుమలాడుతూ లేచ్చెళ్ళి పోడమేగాని. మీరైనా సహృదయులూ, సరసులూ సినిమా కళ విలువలు తెలిసినవారున్నూ గాబట్టే ఇందులో స్వారస్యం లాగిం పసిగట్టారు...... మరోవాళ్ళైతే పురవేసినా పట్టుబడుతుం దంటారా? మీరే చెప్పండి. నేస్పబితే మళ్లీ అదుగో గిరీశంగాడు ముఖస్తుతి చేశాడేమిటి చెప్మా ఎన్నడూ లేనిదీ — అనుకుంటారు. మీరే చెప్పండి నా ఉద్యమంలో ప్రాశస్త్యం మీకొచ్చనక బట్టు మరో మహావానరము వుడికాను అని...నిన్న చెప్పినట్టు మీరు, వారు ఆలోచించుకుని ముందర సాదరుఖర్చులకి కంపెనీకి బిగినింగుకీ కొంత రొఖం ఇత్తరిస్తే నేను, వెంకటేశం స్క్రిప్టు మీద కూచుంటాం. అంతే ఆనక మీరిస్తానన్న ముట్టుకోం. కొంచెబ్బుకూడా కదపొద్దు. కదిపితే నామీదొట్టు. డిస్ట్రిబ్యూటర్లే లారీలమీద తోలించుకొస్తారండీ డబ్బు. అన్నట్టు మర్చిపోయా. వెనకటి నేనీ మారుమూల విలేజీలో ఇలా ఆలోచన చేస్తూన్నట్లుపుటే పాక్కిపోయింది దేశమంతా. అప్పుడే న్యూసుపేపరువాళ్లు పబ్లిసిటీ ఆరంభం చేశారు. చిత్తగించండి ... అరె. వెళ్లిపోతున్నారేం?

డామిట్. మరీ ఇడియట్ లాగున్నాడే మీ మామ! వెంకటేశం నోట్ బుక్కు తీసి రాసుకో ... రాసుగో చెప్తా. ది ఇగ్నోరెన్ కాజెస్ ఫర ది డిజెనరేషన్ అఫ్ తెలుగూ సినిమాలో పదలెం గున్నూ ... వన్, టూ, త్రీ, ఫోర్, ఫైవ్, సిక్స్, సెవెన్, ఎయిట్, నైన్, టెన్ — అండ్ దెన్ నంబర్ ఇలెవెన్ ...... ఏవైతే నేంలే. ఇప్పటికది చాలు.

ఆర్టిస్టు మాడీఫిడ్ చేయడానికి డబ్బు తొరగా ఇవ్వక పోవడం మోస్టింపార్టెంట్ రీజన్ అని—

అరె! మిస్ బుచ్చమ్మకూడా చెక్కేస్తోందే — గాడ్ సీన్‌లో హీరోయిన్‌లా ఫేసు పెట్టి!

డామిట్. ఒక్క దెబ్బకి రెండు పిట్టలెగిరిపోయాయి! ★

దేశదేశాల చిత్రాలు

నేర్చుకోదగిన అంశాలు

సప్రికిం సోవియెట్ సభ్యురాలు శ్రీమతి ఫర్ట్సేవా ఇటీవల బొంబాయిలో ఒక సభలో ప్రసంగిస్తూ భారతీయులు అధికంగా అమెరికన్ చిత్రాలనే చూస్తున్నారని, సోవియెట్ చారిత్రిక సాంస్కృతిక ప్రతిబింబాలైన చిత్రాలను కూడా చూడవలెనని అన్నారు.


ఐసెన్‌స్టీన్, పుడోవ్‌కిన్‌ల సినిమా సిద్ధాంతాలనుంచీ, "బాటిల్‌షిప్ పొటెమ్‌కిన్" లగాయతు (Battleship Potemkin) "ది క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్" (The cranes are flying వరకూ అప్పుడప్పుడు వచ్చిన రష్యన్ చిత్రాలనుంచీ చలనచిత్ర కళలో "ఏకలవ్యుని పాఠాలు" నేర్చుకొన్న భారత దేశంలో నేడు కొన్ని గొప్ప రష్యన్ చిత్రాలు ప్రదర్శనకు నోచుకోకపోవడం నిజంగా శోచనీయం. ఇవి చెకోస్లోవేకియా, యుగోస్లావియా, ఇటలీ, జపాన్ చిత్రాలూ ఇతర చిత్రాలవలె ప్రదర్శనకు అవకాశం పొంది వుండకపోవడం దురదృష్టం.

ఇక్కడ ప్రదర్శితమయ్యే విదేశీచిత్రాలలో నూటికి 97 అమెరికా, బ్రిటిష్ నిర్మాణాలే. వీటిలో కొన్ని గొప్పవే. అయితే వీటిలోని, మిగిలిన వాటిలోని విశిష్టాంశాలను కాక, సంస్కృతీ విరుద్ధమైన అంశాలను పెక్కుమంది భారతీయ నిర్మాతలు తమ చిత్రాలలో స్వంతం చేసుకొంటున్నందువల్ల మన దేశంలో మన చిత్రాలలో రాక్ ఎన్ రోల్, విదేశీ సంగీతం, క్లబ్బులలోను స్త్రీ వెంట అసాంస్కృతిక చేష్టలే కనిపిస్తున్నవి, వినిపిస్తున్నవి. కొన్ని హిందీచిత్రాలను, కొన్ని తెలుగు చిత్రాలలోని కొన్ని భాగాలను చూస్తూ వుంటే మనం ఏ దేశంలో వున్నామనే సందేహం కలుగుతూ వుంటుంది. శ్రీమతి రుక్మిణి అరండేల్ ఈ మధ్యనే మద్రాసులో ఒక సభలో మాట్లాడుతూ ఒక విదేశీ ప్రతినిధివర్గం భారతదేశంలో దేశీయ సంగీతంకన్నా రాక్ ఎన్ రోల్ సంగీతం ఎక్కువగా వినిపిస్తున్నదని వ్యాఖ్యానించగా బాధపడినానని చెప్పివున్నారు.

అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలను ఏర్పాటు చేసినట్లయితే విదేశ విశిష్ట చిత్రాలను సందర్శించ వీలవుతుంది. తద్వారా సదభిరుచి పెరుగుతుంది. ఈ సంవత్సరం విదేశాలలో నూటికిపైగా ఇట్టి ఉత్సవాలు జరుగనున్నవి. వెనీస్, కేన్స్ వంటి నగరాలలో ఏటా ఇవి జరుగుతవి. భారత దేశంలో 1951-52 తర్వాత నేటివరకు ఇటువంటి ఉత్సవాలు జరగనే లేదు. ఇటీవల దారితప్పి వచ్చిన కొన్ని విదేశీ చిత్రాల విశిష్టాంశాలను ఈ సందర్భంలో పరిశీలించదగును.

తూర్పుజర్మనీ చిత్రం

ఈ మధ్యనే ఒక వారం రోజులు మద్రాసులో ప్రదర్శించిన తూర్పు జర్మనీ చిత్రాలలో చాలామంది అంతగా పట్టించుకోని ఈస్ట్‌మన్ కలర్ చిత్రం ఒకటి వున్నది. మధ్యయుగం నాటి కథకల ఆ చిత్రం "ది డెవిల్ ఆఫ్ మాలెన్‌బర్గ్". కర్షకులు గ్రామికులు ఊరి "పెద్దమనుషులైన" దోపిడీవర్గాన్ని తుదముట్టించడం దాని ఇతివృత్తం. పట్టణం మేయర్, పన్నులు వసూలుచేసే అధికారి, పలుకుబడిగల భూస్వాములైన మిల్లు యజమాని రాత్రివేళల దయ్యాల వేషాలు వేసుకొని గ్రామంపై దాడిచేసి ధాన్యాలు దోచుకుపోతారు. పండిమురలకు నిప్పుపెట్టుతారు. గ్రామంలో నిజంగా దయ్యాలున్నవని అవే ఆ పనులు చేసినవని ప్రచారం చేస్తారు. బాధితులను పరామర్శించి. లేనికొణ్యా





రవ్రతూవారి "నిత్యకల్యాణం పచ్చతోరణం"లో సీత, నల్లరామ్మూర్తి......చలం



వరలక్ష్మీవారి "ధర్మవిజయం"లో కన్నాంబ, జమున.

కలకబోస్తూ తాము దొంగిలించినధాన్యాన్నే ఋణరూపంలో బాధితులకుయిచ్చి చక్రవడ్డీ గుంజుతారు.

గ్రామంలోని చిన్నతృణధాన్యం మర తగులబెడితే అందరూ మరఆడించుకోనేందుకు తనవద్దకు వస్తారని ఉబలాటపడిన మిల్లుయజమాని కోర్కె నెరవేరుతూ నెరవేరుతూ వుండగా ఆకస్మికంగా ఒక సంఘటన జరిగి "కథ అడ్డంతిరుగుతుంది". ఋణపరిహారం చేసుకోలేక ఒకపల్లెపిల్ల ఈ యజమాని యింటిలో ఊడిగానికి కుదురుతుంది. గ్రామంలోతన యింటినుంచి "దెయ్యాలు" అపహరించిన ఒకమూల గోధుమబస్తాలు ఈ యజమాని యింటిలో ఆమెకంటబడతవి. అంతటితో దెయ్యం అసలు రంగు బైటపడుతుంది. పల్లె ప్రజలకు పురపాలకులనిజస్వరూపం బైటపెట్టుతోంది. పురపాలకులే తృణధాన్యాల దొంగలంటుంది. పురపాలకులకు ఈ సంగతి తెలిసి, పల్లెపిల్లపైన పగబట్టుతారు. ఆమె ప్రియునిపైన కక్షకట్టుతారు కొరడాలతో ఇద్దరినీ బంధించి బల్లెముతో పొడవబోతూ వుంటారు ...అది మధ్యయుగంనాటి కథ కదా. ఆ కాలపు ప్రజలలో ఒకగట్టినమ్మకం వుంది. అమాయకులను స్వర్గస్థులైన వారి పూర్వీకులు ఒక కంట కనిపెట్టి రక్షిస్తూ వుంటారని వారి నమ్మకం...బలైపోవటకు గురికాబోతున్న ఆ అమాయక ప్రేమీ ప్రేమికులను వారి పూర్వీకులు గగనంనుంచి చూచి రక్షణగా వారిచుట్టూ అగ్నిచక్రం వేస్తారు. పురపాలకులు పరారౌతారు కాని తిరిగి గ్రామంపైపడి వడ్డీలు చెల్లించవలసిందని ఒత్తిడి చేస్తారు. గ్రామస్థులు తిరగబడుతారు. పరిస్థితి విషమిస్తున్న సమయంలో తిరిగి ఆ పూర్వీకులు స్వర్గంనుంచివచ్చి, అమాయకప్రేమీప్రేమికులను చాటుకు పిలచి గంపాతో బంగారమిస్తారు. పల్లెపిల ఆ బంగారాన్ని పురపాలకులకు వడ్డీగ యిచ్చి పెద్ద ఘర్షణ నివారిస్తుంది. బంగారం చేజిక్కడంతో పురపాలకుల మధ్యనే పోరు బయలుదేరుతుంది. స్వర్ణం మాదంటే మాదని తగవులాడతారు. మిల్లు యజమాని ఇద్దరు పురపాలకులను వధించి గుప్పెళ్లతో బంగారం ఎత్తుకొని పోతూవుండగా ఆ బంగారమే బండరాళ్ళ ప్రమాణమంత నిప్పులుగా మారిపోతుంది. నిప్పులు క్రిందపడి ఆ దురాశాపరుని, ఆయన మిల్లుని మసిచేసివేస్తుంది. ఒకరిమీదను తగులపెట్టిన మాలెస్‌బర్గ "దెయ్యాలు", ఆయన మరో నామరూపాలు లేకుండా పోతవి.

ఈ కథ చిత్రణం ఆద్యంతం ఉత్సుకతతో సాగింది. సామాజిక గాథలో పూర్వీకులు స్వర్గంనుంచి వచ్చి రక్షిస్తారనే జానపద అంశాన్ని మేలుగా జోడించారు. సాంఘిక జానపద ఇతివృత్తాలను ఇంత చక్కగా మేళవించడం బహుశా ఇదే మొదటిసారి. వినువీధినుంచిపూర్వీకులు, క్రింద అమాయకులు పడుతున్న బాధలను చూడడం ఒకే ఫ్రేములో సూపర్ ఇంపొజిషన్ పద్ధతిలో అద్భుతంగా చూపారు. అమోఘ ఛాయాగ్రహణం ఎంతైనా మెచ్చదగినది.

నీతిదాయకమైన ఇట్టి చిత్రాలు ప్రేక్షకులలో ఉన్నతాభిరుచులను రేకెత్తించక మానవు.

సోవియెట్ కార్టూన్ చిత్రం

ఈ మధ్యనే "ది స్నోవుమన్" ("The Snow Woman") అనే రష్యన్ కార్టూన్



చంద్రికావారి "శ్రీకృష్ణ రాయబారం"లో కర్ణుడు, కృష్ణుడు.

★ దేశదేశాల చిత్రాలు ★

ఫీచర్ చిత్రం మద్రాసు బాలల థియేటర్‌లో ప్రదర్శించారు. ఇందులో ఈ మంచు మహిళ ఒక దేవత. కన్ను తెరిస్తే మంచు ప్రళయం సంభవించి శీతల ప్రభంజనంతో పట్టణాలను పట్టణాలనే నిర్మూలించి వేస్తుంది. దేవలోకంనుంచి ఈమె ఒకసారి భూలోకానికి వచ్చినప్పుడు సాహసి అయిన ఒక ఆరేళ్ళ బాలుడు చూచి ఆమె రథం వెనుక ఎక్కి ఆమె లోకానికి వెడుతాడు. అక్కడ నానా బాధలూ పడుతాడు. అతని స్నేహితురాలు—ఆరేళ్ళబాలిక—అతని అన్వేషిస్తూ బయలు దేరుతుంది. ఈ అన్వేషణలో ఆమె పడే కష్టాలు వర్ణనాతీతం. మానవులు అసహ్యించుకొనే కాకులవంటి పక్షిజాలం సహాయంతో, తుట్టతుదకు ఈ బాలిక ఆ బాలుని దేవలోకంలో కలుసుకొంటుంది. ఆమె మొదట కినుక వహించినా కడకు కనికరించి బాలుని, బాలికను భూలోకానికి సురక్షితంగా తిరిగి పంపుతుంది. ఆరేడు వేల అడుగుల నిడివి వున్న ఈ కలర్ చిత్రంలో ఒక విశిష్టాంశం గమనార్హం. దేవత ఆగ్రహించినప్పుడు ఝుమ్మున బయలుదేరే శీతలమైన గాడ్పులను అత్యద్భుతంగా చిత్రీకరించగలిగారు. మంచు తుఫానుకు పట్టణాలకు పట్టణాలూ కదలిపోయిన దృశ్యం చక్కగా తీశారు. ఫీచర్ ఫిల్ముల లోనే బ్రహ్మాండమైన ఫ్యానులను ఉపయోగించినా ఇట్టి "ఎఫెక్ట్" తీసుకొనిరావడం కష్టం. అట్టిది కేవలం కొంచెంతో తుఫానును సాక్షాత్కరింపజేయడం విశేషం, విశిష్టం. భూలోకంనుంచి దేవలోకానికి ఎగురుతున్న దృశ్యాలు చూస్తూవుంటే ప్రేక్షకులు తాము సాక్షాత్తూ రాకెట్ విమానంలో ప్రయాణిస్తున్నామనుకొంటారు. కార్టూన్ "షాట్" చిత్రంలో దాదాపు త్రీ-డైమన్షనల్ ఎఫెక్ట్‌ను తీసుకొని రాగలిగారు. కార్టూన్ చిత్రాలలో ఇంతటి కళావిజయం అరుదు.

ఇంకా చెకోస్లోవాకియా "వప్పైట్" చిత్రాలు, "గేట్స్ ఆఫ్ హెల్", "రషోమాన్" వంటి జపాన్ ఫీచర్ చిత్రాలు, కొత్త వరవడి పెట్టిన ఫ్రెంచి యువ దర్శకుల చిత్రాలు భారత్‌లో ప్రదర్శితం కావడమే లేదు.

నీచాభిరుచులను ప్రేరేపించే కొన్ని చిత్రాలను తగ్గించి ఇటువంటి చిత్రాలను రెగ్యులర్‌గా ప్రదర్శించే ఏర్పాట్లు చేసినా, విడవక ఏటా అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలు నిర్వహించినా భారత చిత్రాలకు రాక్ ఎన్ రోల్ (Rock N' Roll) వంటి పిచ్చి ప్రభావం కొంతైనా తగ్గుతుంది. నాటి న్యూ థియేటర్స్, ప్రభాత్, వాహినీ చిత్రాలను అభిమానించినట్లు నేడు దేశానికి శుభప్రదమైన చిత్రాలను ప్రజలు అభిమానించే సత్సంప్రదాయం తిరిగి నెలకొంటుంది కూడా.

—బొమ్మకంటి సుబ్బారావు



అశ్వరాజ్ వారి "దీపావళి" చిత్రంలో ఎస్. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు

చిత్రలోక సంచారం

మరొక తెలుగుతార హిందీరంగంలో ప్రవేశించింది. తమిళరంగంనుంచి హిందీ రంగానికి అంగచాచిన ఎమ్. వి. రామన్ లోటస్ ఇండియా అనే సంస్థ పేరిట ప్రారంభించిన "అంగారీ" అనే చిత్రానికి శ్రీమతి ఎస్. జానకిని తీసుకొన్నారు. ప్రేమ్‌నాథ్ కథను రచించారు. రాజేంద్రకిషన్ మాటలు పాటలు సమకూర్చారు. రవి సంగీతదర్శకుడు.

పెక్కుమంది దక్షిణభారత తారలు హిందీరంగంలో ప్రవేశించగా శ్రీమతి జి. వరలక్ష్మి పంజాబీ చిత్రాలలో నటించేందుకు ప్రయత్నాలు జరుపుతున్నది. ఈమె తనభర్త అజిత్ సింగ్ (ప్రసిద్ధ పంజాబ్ వస్తాదు) రెండు పంజాబీ రెండు హిందీ చిత్రాలలో నటించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంగ్లండు సందర్శించేందుకు మరొక చెంపకృషి జరుగుతున్నది.

తెలుగుతారల బొంబాయి ప్రయాణం వింటున్న సమయంలోనే మరొక తెలుగు చిత్రం హిందీలో రూపొందనున్నట్లు తెలియవచ్చింది. చిలిపి రాజకపూర్ గా కనిపించిన నాగేశ్వరరావు, న్యూథియేటర్స్ సినిమాకు ప్రతిరూపంగా కొనవచ్చిన నాగయ్య "అశాంతి"లో "అ" తుడిచివేసిన కథయింది. "శాంతి నివాసం"ను హిందీలో నిర్మించేందుకు నిర్మాత శ్రీ సుందర్‌లాల్ నహాతా నిర్ణయించారు. ఎంతటి పెద్ద తారలున్నా త్వరితగతిని చిత్రం నిర్మించడంలో ఈయనది పెట్టింది పేరు "శాంతినివాసం" తెలుగుచిత్రం మూడు నెలల్లోనే తయారైంది.

ప్రసిద్ధ హిందీ సంగీతదర్శకుడు నాయకుడు కాబోతున్నాడు. శ్రీ సి. రామచంద్ర తాను స్వంతంగా నెలకొల్పిన ఫిలింసంస్థ ఆధ్వర్యాన రెండు హిందీ చిత్రాలు తలపెట్టారు. ఇందులో ఒకటి ప్రసిద్ధ ఛాయాగ్రాహక దర్శకుడు ద్వారకా దివేచ, రెండవది రాజా పరంజపాయె డైరెక్టు చేస్తారు. ఒక చిత్రంలో ఆయనే నాయకునిపాత్ర ధరిస్తారు.

సంగీత దర్శకులు తారలవుతుంటే ఒక తార అభ్యుదయకార్యక్రమానికి ఉపక్రమించింది. శ్రీమతి అంజలీదేవి దక్షిణభారత నటీనటుల (ఆర్టిస్ట్స్) సంఘం అధ్యక్షురాలి హోదాలో ఒక ప్రకటన చేస్తూ తమ సంస్థ భవనానికి నిధులు సేకరిస్తున్నామని, త్వరలో దివ్యభవనం ఉవ్వెత్తున లేవగలదని చెప్పారు. వృద్ధ కళాకారులకు, అంగవైకల్యం కలిగిన కళాకారులకు వినోదపుపన్నులో కొంత విరాళంగా ఇవ్వవలసిందని ఈ సంఘం మద

తాను ప్రభుత్వాన్ని కోరింది. ప్రాంతీయ సెన్సార్ బోర్డులో తమ ప్రతినిధులు యుద్దరైనా వుండవలెనని ఈ సంఘం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

చివరి ఘట్టంలో పడినచిత్రాలు


శ్రీ కె. కామేశ్వర రావుగారు డైరెక్టు చేస్తున్న సారణీవారి "కాళిదాసు"లో ఇంకా నాలుగైదు కాల్ షీట్ల పని మాత్రమే మిగిలివున్నది. చిరస్మరణీయం కాగల విధంగా నాగేశ్వరరావు ఇందులో నటిస్తున్నారు. శ్రీరంజని, లింగమూర్తి మున్నగువారు పాత్రధారణచేస్తున్న ఈచిత్రానికి పెంగలి కొలిపాలి మరొక బలం.

జగపతి పిక్చర్సువారి "అన్నపూర్ణ" 12 రీళ్ళు తయారైంది. ఇక పాటే నాలుగు రెట్లపైన పని, ప్యాచ్ వర్కు జరుగవలసి వుంది. దర్శకుడు వి. మధుసూదన రావు, జమున, గిరిజ, ఛాయాదేవి, జగ్గయ్య, రేలంగి, సి. ఎస్. ఆర్. రమణా రెడ్డి, ముక్కామల మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీ దక్షిణామూర్తి సంగీత దర్శకుడు.

రాజరాజేశ్వరీవారి ప్రభుత్వ బహుమతి చిత్రం "నవజీవనం" (తమిళం) ఆధారంగా వరలక్ష్మీ పిక్చర్సువారు తీస్తున్న "ధర్మవిజయం" షూటింగ్ పూర్తి అయినట్లే. కన్నాంబ, జమున, జగ్గయ్య, రేలంగి, రమణారెడ్డి, మిక్కిలినేని నటించిన ఈ చిత్రానికి శ్రీ నాగభూషణం దర్శకులు. ★

3-డి టెలివిజన్

టెలివిజన్‌లో త్రీ-డైమన్షనల్ ఫలితం సాధించడానికి లెవిన్స్ గాడ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కమ్యూనికేషన్స్ సంస్థ చేసిన పరిశోధనలు ఫలించినవి. ఈపద్ధతిలో రెండు టెలివిజన్ కెమెరాలు ఒక వస్తువును రెండు రూపాలలో టెలివైజ్ చేస్తవి. ఈ రెండు ఫ్రేములను విడివిడిగా రెండు కాథోడ్ రే ట్యూబుల ద్వారా టెలివిజన్ రిసీవర్ తీసుకొంటుంది. ఒక అద్దం, వస్తువు రెండు రూపాలను ఏకం చేయగా రిసీవర్ లో త్రీ-డైమన్షనల్ ఫలితాలు (పొడవు, వెడల్పు, లోతు కూడా) కన్పిస్తవి. లెవిన్స్ గాడ్ సంస్థ రంగులలో కూడా త్రీ డైమన్షనల్ టెలివిజన్ ప్రసారం చెయ్యగలుగుతున్నది. రెండు కెమెరాలతో కాక ఒక్క కెమెరాతో 3-డి ఫలితం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి.



"హీరోయిన్ గార్ని స్తంభానికి కట్టేందుకు తాడు చాలటం లేదుసార్ !"

సత్యజిత్‌రాయ్‌కి మరొక రెండు బహుమతులు

పథేర్ పాంచాలి. అపరాజిత. అపూర్ సన్సార్ — ఈ చిత్రత్రయంతో ప్రపంచంలో ఉత్తమోత్తమ దర్శకులలో ఒకరని పించుకున్న శ్రీ సత్యజిత్ రాయ్‌కి విదేశాల్లో బహుమతులు రావటం ఇంకా ఆగలేదు. కొత్తగా ఈయనకు రెండు బహుమతులు అమెరికాలో లభించాయి. ఒకటి:—వివిధ దేశాల ప్రజల మధ్య స్నేహభావం పెంపొందించటానికి తోడ్పడిన నాన్—అమెరికన్ చిత్రానికి ఇచ్చే 'సెల్జ్ నిక్ గోల్డెన్ లారెల్ ట్రోఫీ' రెండోది:—ఇక ఆశియానికి తోడ్పడే నాన్-అమెరికన్ చిత్రానికిచ్చే గోల్డెన్ లారెల్ బహుమతి. ఈ రెండుబహుమతులూ "అపరాజిత" చిత్రానికే వచ్చాయి. ఒక భారతీయ దర్శకుడు ఈ బహుమతులు పొందటం ఇదే మొదటిసారి. ఈ రెండు బహుమతులు ఒకరికే రావటంకూడా పదేళ్ల తరవాత ఇదే మొదటిసారి. అమెరికాలో 1958—1959 లో ప్రదర్శితములైన 300 విదేశీ చిత్రాలను పరిశీలించిన మీదట "అపరాజిత"కు ఈ బహుమతు లిచ్చారు.

నాజీ నియంతపై చిత్రం

పశ్చిమ జర్మనీ మరికొన్ని యూరోపియన్ దేశాలలో నాజీల గుర్తు స్వస్తిక తిరిగి తలయెత్తడం నిరసిస్తున్న ఈ రోజులలో నే నాజీ నియంత హిట్లర్ పై పశ్చిమ జర్మనీలో ఒక చిత్రం తయారైంది.

హాంబర్గ్ ప్రొడక్షన్ గ్రూపువారు "డాస్ లెబెన్ అడాల్ఫ హిట్లర్" (అడాల్ఫ హిట్లర్ జీవితం) అనే డాక్యుమెంటరీ చిత్రం తీశారు పూర్వపు జర్మనీ వార్తా చిత్రాలలోవున్న ఘట్టాలను, మరి కొన్ని ఘట్టాలను చేర్చి జీవితచిత్రం తీశారు. ఆయనవల్ల జర్మనీకి కలిగిన "మేలు" ఇందులో చిత్రితమైనది.

★ శమంతకమణికోసం

(12-వ పేజీ తరువాయి)

వుంటావుటయ్యా! ఇంతకూ ముహూర్తం అంటూ సిరపడితే వాడు చేసుకొనేదేమిటి! పలుగురం బలవంతంగానైనా వాడిచేత ఆ పిల్ల మెడలో మూడుముళ్లూ వేయిస్తాం" అని నాలుగూ ఘాటుగా అంటించి వాడలు కొట్టేశారు.

దాంతో వెంకట్రామయ్యగారికి తల తిరిగిపోయింది. 'నా వసెబ్బు లేకపోతే నేం కొడుకు ఎక్కి తేచాలు' అన్న తాపత్రయంలో పడ్డారు.

అంతే! వెంటనే శమంతకమణి పెద్దలను ఎక్స్‌ప్రెస్ వైరు చేసి పిలిపించడం వాళ్లు అన్న రెండు వేలకే ఒప్పుకోవడం, పదిహేనుకల్లా ముహూర్తం ఏర్పాటవడం అన్నీ ఆ సాయంత్రానికి స్పష్టంగా జరిగిపోయాయి. అందుకే కళ్యాణమొచ్చినా కక్కొచ్చినా ఆగదంటారు!

వాతావరణం కొంచెం చల్లబడ్డ తరువాత సత్యం మేనమామ ఇదంతా తెలియక తెలబోతున్న ఆ బెంగాలీ కుటుంబానికి, 'తండ్రీ కొడుకులమధ్య ఘర్షణ మరేం కాదనీ, సత్యం పెళ్లి ఇష్టపడ్డప్పుడే కదని పట్టు పట్టడం నుంచి అతన్ని ఒప్పించడానికే అంత గొడవ జరిగిందని' కూడా చెప్పేరు.

వాళ్లు మనస్సులు తేలికపడ్డాక మేం కొక, పెళ్లికూతురు ఫోటో చూసి మెచ్చుకొని అందరూ ముద్దు ముద్దుగా సత్యాన్ని నాలుగు కేకలు వేశారు.

సత్యానికి ఇదంతా ఏమ్సలాటగా ఉన్నా పైకి బెట్టుగానూ, పెళ్లంటే విముఖుడుగానే నటించేడు.

పెళ్లినాటికి తప్పక తిరిగివస్తామని ఆ బెంగాలీ కుటుంబం అమర్నాథ్ వెళ్లిపోయారు. వెంకట్రామయ్యగారు కూడా వాళ్లను రమ్మని మరీ మరీ కోరేరు.

* * *

శోభనంగదిలో సిగ్గుతో తలవొంచుకొని నిల్చున్న శమంతకమణిని సత్యం ఆప్యాయంగా ఆహ్వానించేడు. కాని ఆమె సిగ్గుతో మరింత ముడుచుకుపోయింది. నిజానికి ఆమె కూడా మాట్లాడుదామనుకుంటూనే ఉంది. కాని నోరువిడితేగా! ఎలాగయితేనేం కొసకు మంచంమీద కూర్చుంది. కాని సత్యం ఆమెను మాట్లాడిద్దామని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

కొసకు యుక్తిగా "చూశావా! ఆ నాడు శ్రీకృష్ణుడు ఎన్నో అవమానాలూ అపనిందలూ మోసి కష్టాలపాలై కొసకు శమంతకమణిని పొందేడు. మరి ఈ నాడు ఈ శమంతకమణికోసం, మన పెళ్లికోసం, ఎంత నాటకం ఆడవలసి వచ్చిందో!" అని అంతవరకూ జరిగింది జరిగినట్లు ఒక చిన్న కథలా తమాషాగా చెప్పేడు.

సత్యం కబుర్లన్నీ ఓపిగ్గా విన్న శమంతకమణి, మొహంపైని సిగ్గుతెరలు తొలగించుకుని చిరునవ్వుతో 'అయితే మీరు ఘటికులే' అంది. ★

హైదరాబాదు విశేషాలు

(8-వ పేజీ తరువాయి)

మహేంద్రనగరములో, నెల్లూరులో, కడపలో, ఇతరచోట్ల క్రమముగా ఆసుపత్రులు బాగుపడినవి. వెనకబడిన తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు ముందుకు వచ్చేట్లు అవశ్యము కొత్త మంత్రివర్గము పని చేయాల్సింది. అయితే ముందుకువచ్చిన జిల్లాలు అనేచోట ఉన్నచోట పూడ్చిపెట్టుకు పోయేదాకా ప్రభుత్వము చేతులుముడుచుకు కూర్చోవాలి అనే భావము కూడా మంచిది గాదు. ముందుకువచ్చిన జిల్లాలలో కూడా వెనకబడిన ప్రాంతాలు ఉన్నవి. వెనకబడిన ప్రాంతము ఎక్కువ ఉన్నా క్రమముగా బాగుచేయాల్సింది. కొన్ని ప్రాంతాలను నిర్లక్ష్యము చేశారు అనేభావానికి తావు ఇవ్వము అని కొత్త మంత్రులు కొందరు వారిప్రాంత ప్రజలకు హామీ ఇచ్చినదానిపై ఇంత గాలిదుమారము రేగడము అనవసరము.

—శర్మ. ★

మాయని మచ్చ (నవల)

రచన : పి. డి. ఎస్. రామయ్య, రత్నా పబ్లికేషన్స్, 1/48 నారాయణ మొదలివీధి, మద్రాసు-1, పాకెట్ సైజు, 96 పేజీలు, వెల : 60 న. పై.

వీరరాఘవరావుగారికి ఇద్దరు కొడుకులు. పెద్దవాడు సుబ్బారావు, రెండోవాడు సూర్యం. వీరరాఘవరావు భార్య జంధురాలు, సుబ్బారావు భార్య సుశీల. తనకు పెళ్ళికూతుర్ని చూపించకుండా పెళ్ళి య్యటంవల్ల సుబ్బారావుకు సుశీల అంటే కిట్టదు. అతను తాగుడుకూ, వేశ్యకూ లోబడతాడు! సూర్యం బి.ఏ. పాసయాడు. కథలుకూడా రాస్తాడు. వాళ్ళింట్లోనే చిన్నప్పట్నుంచీ పెరుగుతున్న చంద్ర అనే అమ్మాయీ, అతనూ ప్రేమించుకుంటూరు. తాగుడు క్లబ్బులో మిత్రుడంతా సుబ్బారావు భార్యకూ, సూర్యానికీ సంబంధం వున్నదని వానామాటలూ పుట్టించి - సుబ్బారావును పోళన చేస్తారు. తాగుడు మైకంలోవున్న సుబ్బారావు ఇంటికివెళ్ళి సూర్యాన్ని కొడతాడు. ఈ రభసవిని అక్కడికొచ్చిన తండ్రి ఈ వ్యవహారంచూసి (అంతకు ముందుగానే గుండె జబ్బు గలవాడవటంవల్ల) కేక పెట్టి చచ్చిపోతాడు! సుబ్బారావు వెళ్ళిపోతాడు! సుబ్బారావు పశ్చాత్తాప పడతాడా? సూర్యానికి చంద్రకూ వివాహం అవుతుందా? సుశీల ఏమవుతుంది? సుబ్బారావు దగ్గర డబ్బు లాగుతున్న వేశ్య దంచల చంద్రముఖి లాగా తయారవుతుందా? కథ చివరకు ఏమవుతుంది?— 'పుస్తకం'లో చదివి ఆనందించండి!

ఈ పుస్తకంలో వున్న సుగుణం ఏమిటంటే — ప్రారంభంనుంచీ, చివరవరకూ కథ చకచకా నడుస్తుంది. ఎక్కడా డొంక తిరుగుడులు తిరగదు. తికమకలు పెట్టదు. అనవసరమైన వర్ణనలూ, చర్చలూ లేవు. పుస్తకంలో వున్న 96 పేజీల్లోనూ కథ నడుస్తూనే వుంటుంది. కొన్ని చోట్ల వరుగెత్తుతుందికూడా.

'కనిపించిందల్లా కల్లా
వినిపించిందల్లా అబదం
తీరా - విచారించి తెలుసుకోవడమే
సత్యం—'

అని రచయిత 'ముందుమాట'లో రాశారు. దానిమీద ఆధారపడి ఈ పుస్తకాన్ని రచించారు.

"సుబ్బారావు ని దగ్గర మసలుతున్నాడని వినబడ్డాను;" "ఎనిమిది గంటల పర్యంతం వరకూ;" "ఆనందవిలుగు"—లాంటి లోపాలను ముమ్ముందయినా ఈ రచయిత సవరించుకోటం ఎంతైనా అవసరం!

—సుకుమార్.

నా ఉత్తరదేశ యాత్ర :

రచయిత : బులుసు వేంకట రమణయ్య
33, సింగరాచారివీధి, ట్రిప్లికేన్,
మద్రాసు-5.

వెల : రూపాయిన్నర; పేజీలు 131.

ఈ గ్రంథం యాత్రలో వున్న కష్టనష్టాలను తెలియపరుస్తూ యాత్రలో వున్న ఆనందాన్ని, సౌఖ్యాన్ని వ్యక్తపరుస్తుంది. యాత్రలు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చి సంపాదించుకొన్న వినోదము, విజ్ఞానము విధ నిర్వహణము చదువరులకు పరిచయం చేశారు.

మన దేశంలో ముఖ్యంగా తెలుగువారిలో జట్లుగా బయలుదేరి ఇన్ని వందలమైళ్ళ ప్రయాణం కలసిమెలసి చేయడం చాలా సంతోషకరమైన విషయం. మద్రాసు ఆగ్రా, మధుర, ఢిల్లీ, హరిద్వారం, అలహాబాదు, వారణాసి, గయ, కలకత్తా, పూరి జగన్నాథ్, బెజవాడ మళ్ళీ మద్రాసు వీరి ముఖ్య యాత్రాస్థలాలు. ఇది చక్కటి "రౌండ్ రూటు"

పూర్వం రోజుల్లో మూటాముల్లె కట్టుకొని కాలినడక మీద నడిచే యాత్రికులనే వారు, వాళ్ళని. ఇప్పటి కాలంలో ట్రంకు పెట్టెలు, సూటుకేసులు ఒక కెమేరా పట్టుకొని రైళ్ళలో, విమానాల్లో ప్రయాణాలు చేస్తే టూరిస్టులు అన్నారు. యాత్రలవల్ల ఇతర ప్రాంతాల జీవిత విశేషాలు తెలుసుకోవచ్చు. ఈ ఉపాధ్యాయుల గ్రూపు యొక్క అనుభవాలు గ్రంథస్థంగా ప్రకటించినందులకు ప్రజలకు మంచి ఉపయోగకారిగా వుండవచ్చు.

ముఖ్యంగా మనకు ఉత్తర హిందూదేశాన్ని గురించి తెలిసీ తెలియని వారు చెప్పిన విషయాలమీద ముఖ్యంగా యాత్రికులకు వర్తించిన వరకు— ఎంత ఆధారపడవచ్చో తెలియచేస్తుంది. ఆహార విషయాలలో దక్షిణాదివారి కష్టనిష్ఠూరాలను చక్కగా విపులీకరించారు. రైల్వే అధికారుల అజాగ్రత్త, అశ్రద్ధ ఎంతెంత వుంటుందో అక్కడక్కడ చిత్రించారు.

అన్ని విషయాలూ, విశేషాలు స్థలపురాణాలు, చరిత్రలతో సహా కరతలామలకంగా ఉదహరించారు. రచయిత స్వయంగా ఆయా ప్రదేశాలకు వెళ్ళి అనుభవాలను ప్రమరించారు. ఈ ప్రయత్నం కొనియాడ తగినది. ఎప్పుడూ యాత్రల సంగతి తలంచనివారికి గూడా ఈ గ్రంథం చదివిన తరువాత దేశం ఎందుకు చూడగూడదా అని అనిపిస్తుంది. ప్రతివారు చదువ దగినది, ప్రతి యింట నుండదగినది.

* * *

యాత్రా మార్గదర్శి

రచయిత: రాగం వెంకటేశ్వర్లు ప్రకాశకులు శ్రీ సీతారామనామ సంకీర్తన సంఘము. గుంటూరు వెల: రూపాయి; పేజీలు 132.

ఇంగ్లీషులో "టూరిస్టుగైడ్సు" అని వుంటవి. అవి యాత్రికులకు చాలా వుపయోగకరంగా వుండును. అట్టి పుస్తకాలు మనదేశంలో చాలా తక్కువ మనకు పూర్వం యాత్ర అనేది. ఒక ముఖ్యధర్మంగా వుండేది అది నానాటికి క్షీణించింది. ఈ పుస్తకం యాత్రికుల కుపకరించు గ్రంథమయి వున్నది.


ప్రయాణ సౌకర్యాలు వున్న ఈరోజులకు కష్టనష్టాలు భరించలేని ఆధునిక యుగం వారికి పుణ్యక్షేత్రములను దర్శించుటకు వాటినిగురించి తెలుసుకొనుటకు చాలా సహాయకారిగా వుండును. ఏయే ప్రదేశంలో ఏయే విశేషాలు చూడవలెనో స్పష్టీకరించి సమస్త విషయములను తెలియచెప్పిరి. ఈ పుస్తకం చేతులో వుంచుకొని అందు చెప్పిన రీతిగా యాత్రలను చేసినట్లయిన ఎవరిని ఏవిషయము ఎక్కడ అడుగనవసరం లేదు. వుండవు. ఈపుస్తకంలో హిమాచల ప్రదేశాలను గురించి రాశారు. ఆయాత్రికులకు ఎంతయో సహాయకారిగా వుండును.

పుస్తకం చివరమాములు జీవితానికి కావలసిన కొన్ని భాషా పదాలు 5, 6 భాషల్లో రాశారు కేవలం ఈపదాలమీద ఆధారపడి వుండాలెనని కాదు. కొంతవరకు ఆయా ప్రాంతాల్లో తిరగటానికి తేలికగా వుండును.

యాత్రికులు దగ్గరవుంచుకోదగ్గ పుస్తకం.

"రాము"

పత్రిక గళ్ళనుడికట్టు 16



ఆధారాలు

అడ్డము

2. పొలంలో ఆహారం.
3 సువాసనతో వాసనచూసేది.
6 రాజాగారు ఉండేచోటు
7. పాయసంలో పడే దినుసే...
8. చక్కని వదనమే అనుకూలమైనది.
10. రాగంలేనిది.
11. డిండిమము మోగిస్తే నాటకం వెయ్యొచ్చు.
12. ఆమె లతలాగా నాజూకుగా ఉన్న స్త్రీ.
14. ఢంకున మోగే ఒక వాద్యం.
18 నీటిపై పుట్టి నీటిపై తేలేది.
19 మిటారిచూపును అలాంటి దానితో పోల్చాలి.
20 అప్పుతో కొని తెచ్చుకొన్నది.
21 నుడికట్లు వేసేది.

నిలువు

1. మనం నడుమున ఉన్నప్పుడే ఆలోచన వస్తుంది.
2. 'ఫర్ గెట్ మి నాట్' అనే ఇంగ్లీషు పువ్వుకు తెలుగు సమాధానపత్రం.
4 మొండివాడు ఎంత చెప్పినా ఇచ్చే జవాబు
5. రసికుడు, పారసికుడూ అయిన కవి.
9 వరకబడిన నాయిక.
10 ఎనిమిది అడ్డానికి వ్యతిరేకం.
13 గంగ భూములలో దొరికేది.
15. స్నానము చెయ్యటానికి జలము పనికి వస్తుంది.
16. ముందు మనుపులె ఉండేది.
17. పని లేనప్పుడు కలిగేది.

15-వ నుడికట్టుకు జవాబులు

1 మం	2 దా	ర	3 ము	#	4 ఉ	మా	5 దే	6 వి
7 చి	ర	#	ది	#	రి	#	8 వ	రి
#	ణ	#	#	#	#	#	వై	#
9 చ	ము	టి	#	#	11 గి	రి	12 జ్జ	
వి	#	మా	#	#	ల	#		ర
#	13 జ	ల	#	#	14 క	15 వి	#	
16 వా	టి	#	#	17 ధ	#	#	18 ర	వి
#	ల	#	19 వె	ర	20 పు	#	సు	#
#	21 ము	స	లి	#	22 రి	పు	లు	#

★ న్యూఢిల్లీ లేఖ ★

(4-వ పేజీ తరువాయి)

చేసుకోవటానికి చైనా త్వరలో ప్రయత్నాలు చేయవచ్చునని సూచనలు కనబడుతున్నాయి. ఈ ప్రయత్నాలను భారతదేశం అరికట్టగలదా? భారతదేశపు పలుకుబడిలో ఉన్న ఈ మూడు రాజ్యాలూ చైనా సంధి వాంఛను త్రోసిపుచ్చగలవా? చైనాతో సంధికుదుర్చుకుంటే, ఈ మూడు రాజ్యాలనూ చైనా తనజేబులో వేసుకున్నట్లే.

నిజానికి భూటాన్, సిక్కిం రాజ్యాల వైదేశిక సంబంధాలు భారత ప్రభుత్వపు ఆధ్వర్యంలోనే ఉంటున్నాయని పాఠకులకు తెలిసినదే.

* * *

అధికారులలో అవినీతి

దర్యాప్తు సంఘాన్ని నియమించాలని ప్రధానమంత్రికి మాజీ ఆర్థికమంత్రి సర్ చింతామణ్ దేశ్‌ముఖ్ వ్రాసిన లేఖను గూర్చి ఇక్కడ ఇంకా చర్చలు చేస్తూనే ఉన్నారు. ఒక విచారణ న్యాయస్థానం నియమిస్తే కేంద్రమంత్రివర్గంలో ఎవరెవరిమీద తాను సాక్ష్యం ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానో సర్ చింతామణ్ స్థూలంగా సూచించారు.

రాష్ట్రపతికూడా ఉన్నత పదవులలో ఉన్నవారి పరిపాలన లోపాలను శోధనం చెయ్యాలని ఆదుర్దా వెల్లడించినట్లు వార్తలు వెలువడ్డాయి. సర్ చింతామణ్ వాదాన్ని సమర్థిస్తూ ఆయన ప్రధానికి ఉత్తరాలు కూడా వ్రాస్తున్నారు. తమకు అభిమాన విషయమైన హిందినిగూర్చికూడా ప్రభుత్వపు విధానాన్ని విమర్శిస్తూ ఆయన వ్రాస్తున్నారు.

ఈ సమస్య అంతకంతకు క్లిష్టమవుతున్నది. అసలు దర్యాప్తు సంఘమంటూ ఒకటి నెలకొల్పితే మొత్తం కేంద్రమంత్రివర్గాన్నే బర్తరఫ్ చేయాల్సి ఉంటుంది. కేంద్రమంత్రి ప్రవర్తనను ఒక దర్యాప్తు సంఘం విచారణ చేయుటానికి పూనుకొన్నది అంటేనే, ఆ మంత్రి అధికారంలో ఉండడం వాంఛనీయం కాదు.


అది అలా ఉంచి అవినీతి నిర్వచనాన్ని సర్ చింతామణ్ కొంత విస్తృతం చేశారు. దీన్నిబట్టి చాలా విషయాలు అవినీతి కిందికి వస్తాయి. ఇది చూస్తే—ఇప్పుడు సర్ చింతామణ్ వాదనను బలపరుస్తున్న వారిలో కొందరు ఈ అవినీతి నిర్వచనం కిందకిరాదా అని ప్రశ్నించవలసివస్తుంది.

ఈ విషయమై ఇంకా చర్చసాగుతూనే ఉంది. ★

చదరంగం

సమస్య 17

నలుపు 8



తెలుపు 7

తెలుపు ఆడి రెండెత్తులలో ఆటకట్టాలి

★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad



కనులకింపగు సొగసు
మీకు చల్లని, హాయి గలిగించే, "'హేజ్‌లైన్' స్నో,"
అత్యుష్ణ ప్రాంతములందు చర్మసౌందర్యమును
గలిగించుటకు దివ్యమైనట్టిది, వాడుచున్నప్పుడు, అది
అతిసున్నితమైన చర్మమును శమనపర్చుచూ, మృదువుగాను,
తెల్లగాను వుంచును. చోరనిరోధక ప్యాకింగ్
అసలైన సరుకును గ్యారంటీ చేయుచున్నది.
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"
ట్రేడ్ మార్కు
బర్రోస్ వెల్‌కమ్ ఉత్పత్తి
For the Skin
'HAZELINE' SNOW


ఫిబ్రవరి 19వ, తేదీ
విడుదల!
చంద్రికా పిక్చర్సు వారి
శ్రీకృష్ణరాయబారము
(శ్రీ తిరుపతి వేంకట కవుల పద్యరత్నములతో)
డైరెక్షన్.. జగన్నాథ్... నిర్మాత... వై.వి.రామానుజం
STUDIO Ketka
డిస్ట్రిబ్యూటర్స్: ఆంధ్ర పూర్ణా రిలీజ్. సీడెడ్: వసంతా పిక్చర్స్.. నైజాం: ప్రభాత్ పిక్చర్స్.. మైసూర్: ఈస్టిండియా ఫిలిం కంపెని..